23-01Pg1exHMNWJQEBVTROLCG.qxd:23-01Pg1exHMNWJQEBVTROLCG.qxd 1/1/02 6:14 AM Page 1




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం : fb.com/vaartha Digital

Published from Srikakulam ,Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

23-1-2026 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 352 పేజీలు: 12 వెల: 6.50


**గాజా శాంతి మండలి**
దావోస్ వేదికగా ట్రంప్ ప్రకటన
5లో

**చంద్రునిపై హోటల్!**
ముందుకొచ్చిన యుఎస్ స్టార్టప్

# ప్రతి పెట్టుబడికి భద్రత!

**యువశక్తి, సమర్ధ నాయకత్వం, పాలసీలతో పరిశ్రమల ఏర్పాటుకు భారత్‌లో అవకాశాలు**

**2025 దావోస్ ఎంవోయుల్లో ఇప్పటికే రూ. 2.50 లక్షల కోట్ల పెట్టుబడులు గ్రౌండింగ్**

**టాటాసన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్‌తో సిఎం చంద్రబాబు**



గురువారం దావోస్‌లో సిఎం చంద్రబాబుతో భేటీ అయిన టాటాసన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్

**విజయవాడ,జనవరి 23,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పెట్టే ప్రతి పెట్టుబడికి తమ ప్రభుత్వం పూర్తి భద్రత కల్పిస్తోందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. ముఖ్య మంత్రి చంద్రబాబుతో టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్‌తో మర్యాదపూర్వక గురువారం భేటీ అయ్యారు. ఈసందర్భంగా యువశక్తి, సమర్ధ నాయ కత్వం, పాలసీలకారణంగా నేడు ప్రతీ రంగంలో భారత్‌లో కంపెనీల స్థాపనకు అవకాశాలు పెరుగు తున్నాయని చంద్రశేఖరన్‌తో సిఎం తెలిపారు. వివిధ రంగాల్లో ప్రపంచ దిగ్గజ కంపెనీల ఆలో చనలు, తన అనుభవాలను పంచుకున్న టాటా సన్స్ ఛైర్మన్ విశాఖలో టిసిఎస్ డెవల్మెంట్ సెంటర్, అమరావతి క్వాంటం వాలీ, కర్నూలులో తలపెట్టిన సోలార్ పవర్ ప్రాజెక్టుల పురోగతిపై చర్చించారు. ఈ క్రమంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా చేపట్టే కార్యక్రమాల నిర్వహణ, టాటా ట్రస్ట్ నుంచి ప్రత్యేకంగా అధికారులను పంపి దీనిపై చర్చిద్దామని చంద్రశేఖరన్ సిఎం చంద్రబాబుకు చెప్పారు. రాష్ట్రంలో టాటా గ్రూపు చేపట్టిన టూరిజం ప్రాజెక్టులు వేగవంతం చేయాలని సీఎం చంద్రబాబు టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్‌ను కోరారు. రాష్ట్రంలో మూడు స్పోర్ట్స్ సిటీలు నిర్మించే ఆలోచనలో ఉన్నామని ఈ రంగంలో పెట్టుబడు లకు అవకాశాలను పరిశీలించాలని సిఎం కోరారు. రాష్ట్రంలో టాటా గ్రూప్ ప్రాజెక్టులను వేగవంతం చేయాలన్నారు. అన్నింటినీ సమీక్షి ంచి ప్రాజెక్టుల పూర్తికి సహకరిస్తామన్న టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్ ఈ ఏడాది దావోస్ పర్యటనపై సిఎంని అడిగి చంద్రశేఖరన్ తెలుసుకున్నారు. ప్రపంచ పారిశ్రామిక రంగంలో వస్తోన్న మార్పులు, పారిశ్రామికవేత్తల ఆలోచనలు తెలుసుకునేందుకు దావోస్ వేదిక ఎంతో ఉపయోగకరమని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఎపిని గ్లోబల్ బ్రాండ్‌గా నిలిపేందుకు, కొత్త పాలసీలపై మార్కెట్ స్పందన అంచనా వేయడానికి ఈ పర్యటన ఎంతో దోహదపడుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. 2025 దావోస్ పర్యటనలో నిర్వహించిన చర్చలఫలితంగా ఇప్పటికే రూ.2.50 లక్షల కోట్ల పెట్టుబడులు ఎపిలో గ్రౌండ్ అయ్యా యని సిఎం వెల్లడించారు. ఈ ఏడాది దావోస్ పర్యటనపై ముఖ్యమంత్రిని అడిగి చంద్ర శేఖరన్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా >>2



గురువారం దావోస్‌లో కాప్ జెమిని సిఇఒ ఐమన్ ఎజట్‌తో భేటీ అయిన మంత్రి లోకేష్

## విశాఖలో ఇంటిగ్రేటెడ్ ఐటి డెవలప్‌సెంటర్ ఏర్పాటు చేయండి

**క్యాప్ జెమిని సిఇఒ ఐమన్ ఎజట్‌కి మంత్రి లోకేష్ విజ్ఞప్తి**

**విజయవాడ, జనవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి:** క్యాప్ జెమిని సిఇఒ ఐమన్ ఎజ్జట్‌తో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ దావోస్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఐటి హబ్‌గా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నంలో ఇంటిగ్రేటెడ్ ఐటీ డెవలప్‌మెంట్ సెంటర్, జిసిసి, వర్టికల్ బిపిఎం కేంద్రాన్ని ఏర్పాటుచేయండి. డిజిటల్ టాలెంట్ పైప్‌లైన్ కో డెవలప్‌మెంట్, ఎమర్జింగ్ టెక్నాలజీ ల్యాబ్‌ల (ఎఐ, క్లౌడ్, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ ఇంజనీరింగ్) కోసం ఎపి విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యం వహించండి. డీప్ టెక్, ఏఐ, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ ఇంజనీరింగ్‌లో స్టార్టప్‌లకు మార్గదర్శకత్వం వహించేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్‌టిఐహెచ్)తో కలిసి పనిచేయాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. క్యాప్ జెమిని సిఇఓ ఐమన్ ఎజ్జట్ స్పందిస్తూ... భారత్‌లో ఏఐ క్లౌడ్‌రెడీ వర్క్‌ఫోర్స్‌ను నిర్మించడానికి 45వేల మంది ఉద్యోగుల నియామక ప్రణాళిక రూపొందిం >>2

**సోషల్ మీడియాలో మైనర్లకు నిషేధం** 2లో

## అమెరికా వాయుసేనలోకి ఎఫ్-47 ఫైటర్‌జెట్



**వాషింగ్టన్,జనవరి 22:** అమెరికా వాయుసేనలోకి ఆదేశ రక్షణ వ్యవస్థ అత్యంత శక్తివంతమైన ఎఫ్-47 సరికొత్త యుద్ధవిమానాన్ని తీసుకొచ్చింది. 6జెన్ యుద్ధవిమానం అమెరికా మిలిటరీకి ఇపుడు సేవలందించేందుకు సిద్ధం అయింది. ఈ విమానంలో ఇపుడున్న అధునాతన యుద్ధ విజ్ఞాన వ్యవస్థలన్నీ జోడించారు. పైలట్ టార్గెట్‌లను మరింత సమర్థవంతంగా ట్రాకింగ్‌చేసే వ్యవస్థ ఉంది. ఈ విమానం అదునాతన డిజైన్‌తో చిన్న రెక్కలు మాత్రమే కాక్‌పిట్ సమీపంలో ఉంటాయి. దీనివల్ల అకస్మాత్తుగా మలుపులు తిరిగేందుకు సైతం వీలవుతుందని అంచనా. అధునాతన క్షిపణులను మోసుకెళుతూ సుదూర లక్ష్యాలను సైతం ఛేదించే శక్తి ఈ విమానానికి ఉంది. ఎఫ్ 47 స్వయం చాలిత డ్రోన్లకు సమాంతరంగా పనిచేస్తుంది. ఈ డ్రోన్లు ఎఫ్-47కు మార్గనిర్దేశంచేసేవిధంగా ఈ ఫైటర్‌జెట్‌లో సాంకేతిక విజ్ఞానం ఏర్పాటుచేసారు. బోయింగ్ వైఎఫ్ 118జి డిజైన్ వ్యవస్థలను ఈ యుద్ధవిమానానికిజోడించారు. పాత యుద్ధవిమానాలకంటే ఎఫ్-47 యుద్ధవిమానాలు భారీ లక్ష్యాలను కూడా ఛేదిస్తుంది.

గత ఏడాది మార్చిలోనే యుఎస్ ఎయిర్‌ఫోర్స్ ఎఫ్-47ను తెస్తున్నట్లు వెల్లడించింది. ఆసియా పసిఫిక్‌ప్రాంతంలో చైనా దూకుడుకు ఎఫ్-47తో కట్టడిచేయవచ్చని అమెరికా భావిస్తోంది. రెండోప్రపంచ యుద్ధకాలంలో పి-27 అనే థండర్‌బోల్ట్ యుద్ధవిమానం వాడారు. ఆ తర్వాత ఈ విమానం కొన్నేళ్లవరకూ కొనసాగింది. ఆ తర్వాత ఈ విమానం హోదానే ఎఫ్-47కు మార్చినట్లు చెపుతున్నారు. పి అనే పదాన్ని తొలగించి ఎఫ్ చేర్చారు. 47 అంటే 1947 సంవత్సరాన్ని సూచిస్తోంది. అమెరికా ఎయిర్‌ఫోర్స్ అమెరికా ఆర్మీనుంచి స్వతంత్ర సర్వీసు వ్యవస్థగా కూడా ఆరోజుల్లోనే ఆవిర్భవించింది.



## జార్ఖండ్‌లో భారీ ఎన్‌కౌంటర్

**15 మంది మావోయిస్టులు మృతి**
**మృతుల్లో సెంట్రల్ కమిటీ సభ్యుడు**
**పతిరామ్ మాంజీపై రూ.5 కోట్ల రివార్డు**

**చర్ల, జనవరి22, ప్రభాతవార్త :** జార్ఖండ్ రాష్ట్రంలోని సింగ్‌భూమ్ జిల్లాలో కిరిభూమ్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో కేంద్ర కమిటీ సభ్యుడు పతీరామ్ మాంజీ అలియాస్ పాటిల్ మాంజీ అలియాస్ అనల్ మాంజి తోపాటు మరో 14 మంది మావోయిస్టులు మృతిచెందారు. కొన్నేళ్లుగామావోయిస్టు కూటమిలో అనల్ కీల కంగా కొనసాగుతున్నాడు. భద్రతా బలగాలపై భారీ దాడులకు అతడే వ్యూహరచన చేసినట్లు సమాచారం. మావోయిస్టులఏరివేత కొనసాగు తున్న క్రమంలో చనిపోయిన మావోయిస్టుల సంఖ్య మరింతగా పెరుగుతోంది. కోబ్రా బెటాలియన్ 209తో ఈ ఆపరేషన్ చేప ట్టారు. ఇప్పటికీ కాల్పులు కొనసాగు తున్నాయని ఆపరేషన్స్ ఐజి మైఖేల్ >>2



2లో

**మద్యం కుంభకోణం కేసు**

## విజయసాయి రెడ్డిపై ఇడి ప్రశ్నల వర్షం

**ఏడు గంటలపాటు విచారణ**
**హవాలా, షెల్ కంపెనీలపై ఆరా**
**డిజిటల్ పేమెట్స్ వసూళ్లపైనా..**
**మాజీ ఎంపీ స్టేట్‌మెంట్ రికార్డ్**

## డిసిసిబిలో 30 కోట్లు స్వాహా!

**నల్లపాడు శాఖలో భారీ ఆర్ధిక మోసం**

**రెండు కేసులు.. ఐదుగురు నిందితుల అరెస్టు**

**గుంటూరు, జనవరి 22, ప్రభాతవార్త ప్రతినిధి:** డిసిసిబి బ్యాంకులో అవకతవకలకు సంబంధించి బ్యాంకు అధికారులు ఇచ్చిన రెండు ఫిర్యాదులపై నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సౌత్ డిఎస్పీ భానోదయ సమగ్ర దర్యాప్తు చేపట్టారు. ఈ రెండు కేసుల్లో బ్యాంకు ఉద్యోగులు, బ్యాంకు కమిటీ ఛైర్మన్, సభ్యులు, కోల్డ్‌స్టోరేజ్ యాజమానులు, మిర్చి వ్యాపారులు, నకిలీ మిర్చి రైతులు సుమారు 270 మంది నిందితులుగా ఉన్నారని పోలీసులు గుర్తించారు. ఈ రెండు కేసులకు సంబంధించి ఇద్దరు బ్యాంకు ఉద్యోగులతోపాటు ముగ్గురు కోల్డ్‌స్టోరేజ్, మిర్చి వ్యాపారులను పోలీసులు అరెస్టు చేశారు. రెండు బృందాలతో ఈ రెండు కేసుల్లో దర్యాప్తు మరింత వేగవంతంగా సాగుతుందని ఎస్పీ తెలిపారు.

కాగా గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు నల్లపాడు శాఖలో జరిగిన రూ.30 కోట్లకు పైగా భారీ ఆర్థిక మోసానికి సంబంధించి, గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు సౌత్ డిఎస్పీ భానోదయ దర్యాప్తు చేపట్టి ఈరెండు ప్రధాన కేసులను నమోదు చేశారు. ఈ మోసంలో బ్యాంకు అధికారులు, సిబ్బంది, బ్యాంకు అప్పటి ఛైర్‌పర్సన్, కమిటీ సభ్యులు, కోల్డ్ స్టోరేజ్ యజమానులు, నకిలీ రైతులు కలిసి నేరపూరిత కుట్ర పన్ని, నకిలీ స్వయం సహాయక సంఘాలు, నకిలీ రైతులు, లేని మిర్చి నిల్వలపై తాకట్టు రుణాల మంజూరు చేయించి బ్యాంకు నిధులను అక్రమంగా దుర్వినియోగం చేసినట్టు దర్యాప్తులో తేలింది. దీనికి సంబంధించి మొదటి కేసుగా డిఆర్‌డిఎ, ఎంఇపిఎంఎ, జెఎండి పథకాల కింద నకిలీ స్వయం సహాయ సంఘాలు, నకిలీ రైతుల పేర్లపై రుణాలు, అలాగే ఆర్‌బిఐ నిబంధనలకు విరుద్ధంగా దీర్ఘకాలిక రుణాలు మంజూరు చేసి మొత్తం రూ,22,25,54.309 మేరకు డిసిసిబి బ్యాంకుకు నష్టం కలిగిందని గుర్తించారు. ఈ కేసులో ఇద్దరు బ్యాంకు ఉద్యోగులను అరెస్టు చేసి, జ్యూడీషియల్ రిమాండ్‌కు తరలించారు. అప్పటి డిసిసిబి బ్యాంకు నల్లపాడు బ్రాంచి మేనేజర్ దేవరకొండ అరుణకుమారి, డిసిసిబి బ్యాంకు సెంట్రల్ కమిటీ సభ్యుడు ధూమావత్ గోవింద్ నాయక్ ఉన్నారు. కాగా రెండో కేసుకు సంబంధించి కోల్డ్ స్టోరేజ్‌ల్లో లేని మిర్చి నిల్వలకు సంబంధించి >>2

## చింతలపూడి పూర్తి చేస్తాం

**ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాలకు నీరు అందిస్తాం**

**జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు**



గురువారం ఇరిగేషన్ శాఖపై సమీక్షిస్తున్న మంత్రి నిమ్మల

**విజయవాడ.జనవరి 22,ప్రభాతవార్తప్రతినిధి:** చింతలపూడి ఎత్తిపోతల పథకంపై తమకు చిత్తశుద్ధి ఉందని, దీనిని పూర్తి చేయడం ద్వారా ఉభయగోదావరి, కృష్ణాజిల్లాలకు నీరందిస్తామని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. చింతలపూడి ఎత్తిపోతల పథకానికి సంబంధించి విజయవాడ క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. చింతలపూడి పనులను పూర్తి చేయాలనే లక్ష ్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఈ పథకానికి ఉన్న అడ్డంకులను అధిగమించేలా చంద్రబాబు చొరవతీసుకుంటున్నారని చెప్పారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో 40శాతంకు పైగా పనులు పూర్తి చేస్తే, వైసిపి పాలనలో పూర్తిగా పనులను నిలిపేశారని విమర్శించారు. ఎన్జీటి 3నెలల్లో పర్యావరణ అనుమతులు తీసుకోవాలని సూచించినా వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. జగన్ పాలనా నిరక్ష ్యం కారణంగానే చింతలపూడి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులు నిలిచిపోయాయని ఆవేదన చెందారు. వరదల సమయంలో 90 రోజుల పాటు 53.50 టిఎంసిల నీటిని ఎత్తిపోసేలా గత టిడిపి ప్రభుత్వం ప్రాజెక్టుకు రూపకల్పన చేసినట్లు వివరించారు. ఇంత గొప్ప ఎత్తిపోతల పథకాన్ని జగన్ నిరక్ష ్యం చేసి నీరుగార్చడం దారుణమన్నారు. చింతలపూడి పూర్తయితే పశ్చిమ గోదావరి, కృష్ణాజిల్లాల మెట్టప్రాంతాలకు సాగు, తాగు నీరు సమస్య తీరుతుందన్నారు. సమీక్ష సమావేశంలో ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్సి నరసింహామూర్తి, ప్రాజెక్ట్ సిఇ, ఎస్ఇ, ఇఇ లు పాల్గొన్నారు.

## లోయలో పడ్డ ఆర్మీ వాహనం

**10 మంది సైనికులు మృతి**
**మరో ఆరుగురికి గాయాలు**
**ఉధంపూర్ ఆస్పత్రికి తరలింపు**
**కాశ్మీర్‌లోని దోడా జిల్లాలో ఘటన**

5లో



## కర్ణాటకలోనూ గవర్నర్ సీన్ రిపీట్

**రెండు వ్యాక్యాలు చదివి అసెంబ్లీ నుంచి వాకౌట్**
**బడ్జెట్ సమావేశాలకు ముందు కీలక పరిణామం**



## జగన్‌ది క్రిమినల్ క్రెడిట్ చోరీ

**మంత్రి అనగాని సత్యప్రసాద్**

**విజయవాడ, జనవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి:** అబద్దాలను అలవాటుగా చేసుకున్న మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి మరోసారి భూములు, రీ సర్వేపై అసత్యపు విషంకక్కారని రెవెన్యూ, శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్ తెలి పారు. రీసర్వేను2018లోనే జగ్గయ్య పేట మండలంతక్కెళ్లపాడు గ్రామంలో టిడిపి ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. అప్పుడే రీ సర్వేను అత్యా ధునిక టెక్నాలజీతోచేసేందుకు ఆర్వో ఆర్ చట్టంలో మార్పులు తీసుకువస్తూ గెజిట్ నోటిఫికేషన్ఇచ్చారని చెప్పారు. కానీ జగన్‌మాత్రం తానే రీ సర్వేను కనిపెట్టినట్లు క్రిమినల్ క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారని విమర్శించారు.


## ఈసారి స్మార్ట్ అగ్రికల్చర్ బడ్జెట్

**వ్యవసాయానికి రూ.1.50 లక్షల కోట్లు**
**2025-26 కంటే రూ.13 లక్షల కోట్లు ఎక్కువ**
**డిజిటల్ మార్కెట్‌ల బలోపేతమే లక్ష్యం**
**2026-27 అంచనా బడ్జెట్‌లో ప్రతిపాదనలు**

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** వచ్చే 2026-27 బడ్జెట్‌లో ప్రధానంగా సంప్రదాయ సాగు విధానాల నుంచి సాంకేతికత ఆధారిత స్మార్ట్ అగ్రికల్చర్ వైపు తీసుకెళ్లే మార్పును లక్ష్యంగా కేంద్రం పెట్టుకుంది. తాత్కాలిక సబ్సిడీలకు పరిమితం కాకుండా ఉత్పాదకత, స్థిరత్వం, మార్కెట్ ఆధారిత వృద్ధి దిశగా వ్యవసాయాన్ని తీసుకెళ్లే విధాన నిర్ణయాలు ఈ కొత్త బడ్జెట్‌లో రూపకల్పన చేస్తోంది. ఈ నేపథ్యంలో 2026-27 కేంద్ర అంచనా బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి మద్దతును పెంచడానికిగాను దాదాపు రూ.1.50 లక్షల కోట్ల మేర కేటాయింపులు జరపనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత 2025-26 అంచనా బడ్జెట్‌లో కేంద్రం రూ.1.37 లక్షల కోట్లు కేటాయింపులు చేసింది. దీనికన్నా ఈ సారి రూ.13 లక్షల కోట్లు అదనంగా కేటాయించనున్నట్లు సమాచారం. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖలోని ఒక సీనియర్ అధికారి వెల్లడించిన వివరాలు ప్రకారం ఈసారి బడ్జెట్‌లో సబ్సిడీ సంస్కరణలు, డిజిటల్ వ్యవసాయం, క్లైమేట్ రెసిలియంట్ పద్ధతులు, కోల్డ్‌చైన్ ఫుడ్ ప్రాసెసింగ్ మౌలిక సదుపాయాల కల్పన ప్రధాన ప్రాధాన్యతలుగా ఉండను న్నాయి. పశుపోషణ, మత్స్య సంపద, ఉద్యానవనాల వంటి అనుబంధ రంగాలపై దృష్టి పెట్టడంద్వారా రైతుల ఆదాయాలను గణనీయంగా పెంచేం దుకు చర్యలు చేపడుతుంది. కేంద్రబడ్జెట్ కోసం ప్రాథమిక నివేదికలు, అంచ నాల ఆధారంగా కేటాయింపుల పెంపుదల, డిజిటల్ స్వీకరణ, వాతావరణ స్థితి స్థాపక పద్ధతుల ద్వారా వ్యవసాయ రంగం బలోపేతంపై దృష్టి సారిస్తోంది. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద ప్రత్యక్ష నగదు ప్రయోజనాల కింద ప్రస్తుతం ఇస్తున్న రూ.6 వేల ఆర్థిక సాయాన్ని రూ.8 వేలకు పెంచడం ద్వారా చిన్న, సన్నకారు రైతులకు మద్దతు ఇవ్వనుంది. అలాగే కొత్త బడ్జెట్‌లో వ్యవసాయ రుణాన్ని పెంచే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. పాడి పరిశ్రమ, మత్స్య, పశుసంవర్ధక రంగాలకు రుణాలను మరింత అందుబాటులోకి తీసుకు రావడంపై దృష్టి సారించి, పూచీకత్తు లేని రుణాల పరిమితిని పొడిగించనుంది. ముఖ్యంగా నకిలీ విత్తనాల అమ్మకాలను అరికట్టడం, రైతు లను నష్టాల నుండి రక్షించడానికి రూ.30 లక్షల వరకు జరిమానా మరియు 3 సంవత్సరాల జైలు శిక్ష విధించడం లక్యంగా ప్రభుత్వం కొత్త విత్తన చట్టాన్ని ప్రవేశపెట్టనుంది. దీంతో పాటు, మెరుగైన నాణ్యత గల, తెగులు నిరోధక, అధిక దిగుబడినిచ్చే విత్తనాలపై జాతీయ మిషన్ వైపు ముందుకు సాగడం, మౌలిక సదుపాయాలు, శీతలీకరణ, గిడ్డంగులను పెంచడం. పంటకోత తర్వాత నష్టాలను తగ్గించడానికి అవసరమైన చర్యలు తీసుకోనుంది. మెరుగైన ధరల కోసం మరిన్ని మండీలను ఈనామ్ ప్లాట్‌ఫామ్‌తో అనుసంధానించడం, సాంకేతికత, స్థిరమైన డిజిటల్ వ్యవసాయం (అగ్రిస్టాక్) అందుబాటులోకి తీసుకురానుంది. సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి రైతు డేటా, భూమి రికార్డులు మరియు మార్కెట్ ప్లాట్ ఫారమ్‌ల ఏకీకరణతో సహా డిజిటల్ కార్యక్రమాలకు నిధులను అందించడంలో ప్రధాన ప్రోత్సాహకాలు ఇవ్వనుంది.

## ప్రతిపక్ష హోదా ఇస్తే అసెంబ్లీకి వస్తా!

**స్పీకర్‌కున్న అభ్యంతరమేంటి?**
**మాజీ సిఎం వైఎస్ జగన్ ప్రశ్న**
**రీసర్వేలో చంద్రబాబుది క్రెడిట్ చోరీ అంటూ విమర్శలు**



**విజయవాడ,జనవరి 22,ప్రభాతవార్తప్రతినిధి:** అధికార కూటమి ప్రభుత్వ అక్రమాలను, తప్పుడు పనులను సభలో ఎండగట్టాలంటే ప్రతిపక్ష హోదా తప్పనిసరి అని వైసిపి అధినేత, మాజీ సిఎం జగన్ వ్యాఖ్యానించారు. తనకు ప్రతిపక్ష నేత హోదా కల్పిస్తే తప్ప అసెంబ్లీలో అడుగుపెట్టే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు. కూటమి ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయిందని విమర్శించారు. యేడాది తర్వాత పాదయాత్ర చేపట్టి ప్రజల్లోనే ఉంటానని పునరుద్ఘాటించారు. తన ఎమ్మెల్యేలు సభకు రాకపోవడంపై స్పీకర్ వ్యాఖ్యలకు జగన్ తీవ్రస్థాయిలో ప్రత్యుత్తరమిచ్చారు. ఆంధ్రప్రదేశ్ >>2

23-1pg2exHMNWJQE.qxd:23-1pg2exHMNWJQE.qxd 1/1/02 5:59 AM Page 1





గురువారం దావోస్‌లో మంత్రి లోకేష్‌ను సత్కరిస్తున్న తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి

# దావోస్‌లో తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డితో మంత్రి నారా లోకేష్ భేటీ

**విజయవాడ.జనవరి 22,ప్రభాతవార్తప్రతినిధి:** దావోస్ పర్యటనలో ఉన్న మంత్రి నారా లోకేష్.. అక్కడే ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో విద్యారంగంలో సంస్కరణలు, ఐటీ రంగ అభివృద్ధి, యువతకు నైపుణ్య శిక్షణ వంటి అంశాలపై వీరిద్దరూ చర్చించారు. పెట్టుబడుల కోసం రాష్ట్రాలు వేర్వేరుగా పోటీపడుతున్నప్పటికీ, పరస్పర సహకారం, సమన్వయంతో దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందే రాష్ట్రాలుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నిలవగలవన్న నమ్మకాన్ని లోకేశ్ వ్యక్తం చేశారు. వీరిద్దరి భేటీకి సంబంధించిన ఫొటోలను మంత్రి లోకేష్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఇక ఈసమావేశంలో మంత్రి నారా లోకేష్ తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డిని మంగళగిరి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి కూడా మంత్రి లోకేష్‌ను ఆత్మీయంగా సత్కరించారు. ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న ఎడ్యుకేషన్ మోడల్, దాని ద్వారా వస్తున్న ఫలితాలపై సిఎం రేవంత్ ఆసక్తిగా తెలుసుకున్నారు. తెలంగాణలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సిఎం రేవంత్ రెడ్డి మంత్రి లోకేష్‌కు వివరించారు. ముఖ్యంగా స్కిల్ డెవలప్మెంట్ రంగంలో టాటా సంస్థల సహకారంతో ఐటీఐలను ఆధునిక స్కిల్ క్యాంపస్‌లుగా తీర్చిదిద్దామని తెలిపారు. ఈ కార్యక్రమాలను ప్రత్యక్షంగా పరిశీలించాలని మంత్రి లోకేష్‌ను ఆహ్వానించారు. అలాగే ములుగు జిల్లాలోని మేడారం సమ్మక్కసారలమ్మ దేవస్థానం అభివృద్ధి పనుల గురించి సిఎం వివరించారు. కోట్లాది మంది భక్తులు దర్శించుకునే ఈ ప్రాంతంలో వందల కోట్ల రూపాయలతో రహదారులు, మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని చెప్పారు. దశాబ్దాలుగా ఏ ప్రభుత్వం చూపని చొరవతో ఆలయ ప్రాంతాన్ని ఆధునికంగా అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. పెట్టుబడుల ఆకర్షణలో తెలుగు రాష్ట్రాలు పోటీపడుతూనే, ఒకదానికొకటి సహకరిస్తే దేశానికే ఆదర్శంగా నిలవగలవని ఇరు నేతలు అభిప్రాయపడ్డారు. విద్య, ఐటీ, స్కిల్ డెవలప్మెంట్ వంటి రంగాల్లో పరస్పర అనుభవాలను పంచుకుంటూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. పరస్పర సహకారంతోనే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు వేగంగా అభివృద్ధి సాధిస్తాయని, పెట్టుబడుల సాధనలో కొత్త దిశానిర్దేశం చేయగలవని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి నారా లోకేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రతి పెట్టుబడికి భద్రత!

>> ముఖ్యమంత్రి స్పందిస్తూ... మూడు రోజుల పాటు నిర్వహించిన వేర్వేరు సమావేశాల ద్వారా గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ, ఎఐ, అగ్రికల్చర్, టూరిజం వంటి కీలక రంగాల్లో రాష్ట్రం సాధిస్తున్న విజయాలను వివరించారు. గతంతో పోలిస్తే భారత్ పట్ల ప్రపంచ దిగ్గజ కంపెనీలు మరింత ఆసక్తి చూపుతున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. యువశక్తి, సమర్థ నాయకత్వం, అనుకూల విధానాల కారణంగా నేడు ప్రతి రంగంలో భారత్‌లో కంపెనీల స్థాపనకు విస్తృత అవకాశాలు పెరిగాయని సిఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రపంచ దిగ్గజకంపెనీల ఆలోచనలు, తన అనుభవా లను టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్ ముఖ్యమంత్రితో పంచుకున్నారు. విశాఖలో టిసిఎస్ డెవలప్‌మెంట్ సెంటర్, అమరావతిలో క్వాంటం వాలీ, కర్నూలులో ప్రతిపాదించిన సోలార్ పవర్ ప్రాజెక్టుల పురోగతిపై ఇరువురి మధ్య చర్చజరిగింది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా చేపట్టే కార్యక్రమాల నిర్వహణపై ప్రత్యేకంగా టాటా ట్రస్ట్ నుంచి అధికారులను పంపి చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని చంద్రశేఖరన్ తెలిపారు. రాష్ట్రంలో టాటా గ్రూప్ చేపడుతున్న టూరిజం ప్రాజెక్టులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్రంలో మూడు స్పోర్ట్స్ సిటీల నిర్మాణానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని, ఈ రంగంలో పెట్టుబడుల అవకాశాలను పరిశీలించాలని టాటా గ్రూపును సిఎం చంద్రబాబు కోరారు. రాష్ట్రంలో టాటా గ్రూప్‌నకు సంబంధించిన అన్నిప్రాజెక్టులను వేగవంతంచేయాలని సిఎం విజ్ఞప్తి చేయగా, వాటన్నింటినీ సమీక్షి ంచి ప్రాజెక్టుల పూర్తికి సహకారం అందిస్తామని టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్ హామీ ఇచ్చారు.

**4 రోజులు...36కు పైగా సమావేశాలు**

నాలుగు రోజుల దావోస్ పర్యటన ముగించుకుని గురువారం సాయంత్రం సిఎం చంద్రబాబు స్వదేశానికి బయల్దేరారు. శుక్రవారం ఉదయం 8.25 నిమిషాలకు హైదరాబాద్‌కు చేరుకున్న అనంతరం అక్కడి నుంచి రాష్ట్ర సచివాలయానికి వెళ్తారు. మొత్తంగా నాలుగు రోజుల దావోస్ పర్యటనలో 36కు పైగా సమావేశాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. ఇజ్రాయెల్, యుఎఇ, స్విట్జర్లాండ్ దేశాల ప్రతినిధులతో 3 సమావేశాల్లో పాల్గొన్నారు. ప్రపంచ ఆర్థిక సదస్సు వేదిక వద్ద ఆర్సెలార్ మిట్టల్ ఛైర్మన్ లక్ష్మీ ్మమిట్టల్, గూగుల్ క్లౌడ్ సిఇఒ థామస్ కురియన్, ఐబిఎం సిఇఒ అర్వింద్ కృష్ణ సహా 16 దిగ్గజ పారిశ్రామిక వేత్తలతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. 9కిపైగా సెషన్స్, సమావేశాలకు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను మరింత విస్తరించేందుకు రాష్ట్రంలో అమలు చేస్తున్న వివిధ పాలసీలను అంచనా వేసేందుకు కూడా వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సు దోహదం చేసిందని సిఎం అభిప్రాయపడ్డారు. తన పర్యటనలో యూరప్‌లోని తెలుగు ప్రజలతో మమేకం అవుతూ తెలుగు డయాస్పోరా ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం నింపారు. దావోస్ వేదికగా జాతీయ, అంతర్జాతీయ మీడియా సంస్థల ప్రతినిధులకూ ప్రత్యేక ఇంటర్వ్యూలు ఇచ్చారు.

## సామూహిక ఆత్మహత్యకు యత్నించిన కుటుంబం

**జగద్గిరిగుట్ట, జనవరి 22, ప్రభాతవార్త :** జగద్గిరిగుట్ట ఇబ్బందులు తాళలేక కుటుంబం ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విషాద సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. సీఐ బి. వెంకటేశం తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీ చిత్తూరు జిల్లా మదనపల్లెకు చెందిన సతీష్‌కుమార్ కొన్నేళ్ల క్రితం నగరానికి వచ్చి ఆల్విన్ కాలనీ సమీపంలోని విజయనగర్ కాలనీలో భార్య ఆమని, కుమారుడు నితిష్‌కుమార్, కుమార్తె శ్రీ జావళి (18)తో నివాసముంటున్నాడు. సతీష్ కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ తీవ్ర మనస్తాపానికి గురై కుటుంబంతో కలిసి ఆత్మహత్య చేసుకోవాలనుకున్నాడు. రెండు రోజుల క్రితం దివ్యాంగురాలైన కుమార్తెను చంపేశారు. మిగితా ముగ్గురూ బుధవారం చేతులు కోసుకొని ఆత్మహత్యకు యత్నించారు. ఈ విషయాన్ని నితీశ్ తన స్నేహితుడు భాస్కర్‌కు సమా చారం అందించాడు. దాంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రాణా పాయ స్థితిలో ఉన్న ముగ్గురిని స్థానిక ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా వారు చికిత్స పొందుతున్నారు. పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.




గురువారం దావోస్‌లో బ్లాక్ స్టోన్ ఛైర్మన్ స్టీఫెన్‌తో మంత్రి లోకేష్ భేటీ

# సోషల్ మీడియాలో మైనర్లకు నిషేధం

## ఆస్ట్రేలియా తరహాలో ఆంక్షలు విధిస్తాం

## ఆదిశగా ఆలోచనలు చేస్తున్నాం

## దావోస్ వేదికగా మంత్రి లోకేష్ ప్రకటన

**విజయవాడ, జనవరి 23,ప్రభాతవార్తప్రతినిధి:** ఆస్ట్రేలియా తరహాలో 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆలోచిస్తోందని ఎపి మానవవనరుల శాఖా మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఈ విషయాన్ని దావోస్‌లో ఎపి మంత్రి నారా లోకేష్ వెల్లడించారని ఓ వెబ్‌సైట్ ప్రస్తావించింది. పిల్లల భద్రత దృష్ట్యా కఠిన చట్టాలు తీసుకురావాలని భావిస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా ఈ తరహా ఆంక్షలపై కేంద్రం ఇంకా స్పష్టత ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాలు చట్టపరమైన, సాంకేతిక సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఆస్ట్రేలియా ప్రభుత్వం 16 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియా వాడకుండా నిషేధం విధించింది. ఈ చట్టం ఇప్పటికే అమల్లోకి రావడంతో.. భారత్‌లో కూడా అమలు చేస్తే బావుంటుందనే వాదన తెరపైకి వచ్చింది. తాజాగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆస్ట్రేలియా తరహాలోనే 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియాను బ్యాన్ చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు చర్చ జరుగుతోంది. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సులో.. ఎపి ఐటీ, విద్యాశాఖ మంత్రి ఈ విషయాన్ని తమతో చెప్పినట్లుగా లోకేష్ బ్లూమ్ బర్గ్ అనే న్యూస్ వెబ్‌సైట్‌తో పాటే మరికొన్ని వార్తాసంస్థలు వెల్లడించాయి.ఆస్ట్రేలియాలో ఉన్న అండర్16 చట్టాన్ని మేము అధ్యయనం చేస్తున్నాము. అవును మేము ఒక బలమైన చట్టాన్ని తీసుకురావాలని నమ్ముతున్నాము అని నారా లోకేష్ దావోస్‌లో జరిగిన ప్రపంచ ఎకనామిక్ ఫోరమ్‌లో వారితో చెప్పినట్లుగా బ్లూమ్ బర్గ్ తెలిపింది. కొంత వయస్సు (టీనేజర్లు) లోపు పిల్లలు సోషల్ మీడియాలో ఉండకూడదని నేను గట్టిగా భావిస్తున్నాను. వారు ఏమి చూస్తున్నారో వారికి అర్థం కాదు. భారతదేశంలో ఇప్పటికే మైనర్లు సోషల్ మీడియాను యాక్సెస్ చేయడానికి తల్లిదండ్రుల నుంచి నియంత్రణ ఉంది. అయితే ఈ విషయంలో విస్తృతమైన ఆంక్షలపై కేంద్రం ఇంకా ఎలాంటి అభిప్రాయాన్ని వ్యక్తం చేయలేదు అన్నారు.

# ఐటి డెవలప్‌సెంటర్ ఏర్పాటు చేయండి

>> చినట్లు చెప్పారు. ఏఐఆధారిత నిర్వహణసేవలు, ఆటోమోటివ్, ఏరోస్పేస్, ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్, ఎంటర్‌ప్రైజ్ క్లౌడ్ ఆధునీకరణ, నియంత్రిత రంగాలకు సైబర్ భద్రతపై దృష్టిసారించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని ఐమన్ ఎజ్జట్ చెప్పారు.

**మిక్స్డ్ యూజ్ డెవలప్ మెంట్ ప్రాజెక్టుల్లో పెట్టుబడి పెట్టండి**

బ్లాక్ స్టోన్ ఛైర్మన్, సిఇఒ, సహ వ్యవస్థాపకుడు స్టీఫెన్ ఎ.స్క్వార్జ్‌మాన్‌తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ దావోస్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఎంబసి ఆఫీస్ పార్క్స్, నెక్సస్ సెలక్ట్ ట్రస్ట్ వంటి సంస్థల ద్వారా విశాఖపట్నంలో గ్రేడ్ ఎ ఆఫీస్ స్పేస్, ఇంటిగ్రేటెడ్ మిక్స్‌డ్ యూజ్ డెవలప్‌మెంట్‌లో పెట్టుబడులు పెట్టే అంశాన్ని పరిశీలించండి. మ్యానుఫ్యాక్చరింగ్ లెడ్ సప్లయ్ చైన్స్, పోర్టు లింక్డ్ లాజిస్టిక్స్, రీజనల్ డిమాండ్‌ను లక్ష ్యంగా చేసుకుని చెన్నై - బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ (సిబిఐసి), విశాఖపట్నం- చెన్నయ్ ఇండస్ట్రియల్ కారిడార్ (విసిఐసి)ల పరిధిలో ఇండస్ట్రియల్, లాజిస్టిక్ పార్కుల అభివృద్ధిపై దృష్టిసారించండి. పెరుగుతున్న పట్టణీకరణ, వ్యవస్థీకృత రిటైల్ వృద్ధి, కార్యాలయాల ఆధారిత వినియోగాన్ని అందిపుచ్చుకోవడానికి, అమరావతితో సహా ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన పట్టణకేంద్రాల్లో సంస్థాగతస్థాయి రిటైల్, బహుళవినియోగ ఆదాయాన్ని సృష్టించే వాణిజ్య సముదాయాల ఏర్పాటును పరిశీలించండి. తీరప్రాంత కనెక్టివిటీ, స్కేలబుల్ విద్యుత్ లభ్యత, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, టెక్నాలజీ హబ్‌గా ఉన్న విశాఖపట్నంలో హైపర్‌స్కేల్ డేటాసెంటర్ పెట్టుబడులను పరిశీలించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. బ్లాక్ స్టోన్ ఛైర్మన్ స్టీఫెన్ ఎ. స్క్వార్జ్‌మాన్ స్పందిస్తూ... పంచశీల్ రియల్టీతో కలిసి, నవీ ముంబైలో సుమారు 500 మెగావాట్ల హైపర్‌స్కేల్ డేటాసెంటర్ క్యాంపస్‌ను అభివృద్ధి చేస్తున్నామని, దీనిపై సుమారు రూ.20వేల కోట్ల పెట్టుబడి పెడుతున్నట్లు చెప్పారు. ఎపి ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని తెలిపారు.

**ఆర్‌టిఐహెచ్‌తో కలిసి స్టార్టప్‌లకు మార్గదర్శకత్వం వహించండి**

టెక్ మహీంద్ర సిఇఒ ఎండి మోహిత్ జోషితో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దావోస్‌లో భేటీ అయ్యారు. విజయవాడలో టెక్ మహీంద్ర ఐటీ క్యాంపస్ (5నుంచి 10వేలమంది ఉద్యోగులతో), విశాఖపట్నంలో డెలివరీ విస్తరణ పనులను వేగవంతం చేయండి. ఏఐ ఎంఎల్, క్లౌడ్ ఐఒటి, సైబర్ సెక్యూరిటీ, ఇండస్ట్రీ 4.0 కోసం విజయవాడ లేదా వైజాగ్‌లో టెక్ మహీంద్రా స్కిల్లింగ్ క్యాంపస్ ఏర్పాటు చేయండి. ఎపి బేస్డ్ టెక్నాలజీ స్టార్టప్‌లకు మార్గదర్శకత్వం, స్కేల్ చేయడానికి రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్‌టిఐహెచ్)తో భాగస్వామ్యం వహించండి. స్మార్ట్ మ్యానుఫ్యాక్చరింగ్, అడ్వాన్స్‌డ్ ఇండస్ట్రియల్ ఆటోమేషన్‌పై దృష్టిసారించి తిరుపతి ఐటీలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయండి. టెక్ మహీంద్రా-స్ట్రేంజ్‌వర్క్స్ తో అనుసంధానించిన అమరావతి క్వాంటం వ్యాలీలో క్వాంటం కంప్యూటింగ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయండి. ఏఐ ఎంఎల్, క్వాంటం టెక్నాలజీల్లో ఆచరణాత్మక శిక్షణ, అప్లైడ్ రీసెర్చ్, టాలెంట్ పైప్‌లైన్ కోసం ఎపిలోని విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యం వహించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. మోహిత్ జోషి స్పందిస్తూ... టెక్ మహీంద్రా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో భాగస్వామ్యం కుదుర్చుకుని, భారతదేశపు మొట్టమొదటి రాష్ట్రవ్యాప్త సైబర్ సెక్యూరిటీ ఆపరేషన్స్ సెంటర్ (ఎపిసిఎస్‌ఒసిని) నెలకొల్పిందని తెలిపారు. ఎపి తాజా ప్రతిపాదనలను పరిశీలిస్తామని మోహిత్ జోషి పేర్కొన్నారు.

## 30 కోట్లు స్వాహా!

>> నకిలీ పత్రాలు సృష్టించి, నకిలీ రైతుల పేర్లపై తాకట్టు రుణాలు పొందటం ద్వారా రూ.8,34,46,000 మేరకు బ్యాంకు నిధులను వ్యక్తిగత ఖాతాలకు మళ్లించినట్టు దర్యాప్తులో వెల్లడైంది. ఈ కేసులో ఎ1గా మిర్చి వ్యాపారి బచ్చనబోయిన రామచంద్రరావు, ఎ2గా రాఘవేంద్ర కోల్డ్ స్టోరేజ్ మేనేజర్ వణుకూరి వెంకటేశ్వరరెడ్డి, ఎ589గా రాఘవేంద్ర కోల్డ్‌స్టోరేజ్ మేనేజింగ్ డైరెక్టర్ చల్లా శివ నాగిరెడ్డిలను అరెస్టు చేశారు. ఈ రెండు కేసుల్లో ఇప్పటి వరకు మొత్తం 270 మందిని నిందితులుగా గుర్తించగా, వారిలో అయిదుగురు ప్రధాన నిందితులను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. మిగిలిన నిందితులపై దర్యాప్తు కొనసాగుతుందని గుంటూరు జిల్లా పోలీసు అధికారులు తెలిపారు.

## వారం - వర్జ్యం

23-01-2026, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మాఘమాసం,ఉత్తరాయణం
శిశిర ఋతువు, శుక్లపక్షం,ఉత్తరాషాఢ కార్తె
పంచమి తె.5.59
పూర్వాభాద్ర మ.2.33
వర్జ్యం : రా.7.06-9.14
దు.ఉ.8.56-9.41, 2) 12.42-1.27
శుభసమయం: ఉ.10.10-10.40,సా.5.30-6.00
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. ఇంటా బయటా అనుకూల కాలం. ఆభరణాలు కొనగోలు.

**వృషభం:** ఉద్యోగాలలో ఎదురైన ఆటంకాలను అధిగమిస్తారు. భూవివాదాలు పరిష్కారదశకు చేరుకుంటాయి.

**మిథునం:** అరుదైన ఆహ్వానాలు ఆశ్చర్యం కలిగిస్తాయి. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది.క్రయ విక్రయాలలో లాభాలు.

**కర్కాటకం:** కోర్టు కేసుల నుండి బయటపడుతారు. ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న అవకాశాలు లభిస్తాయి.

**సింహం:** మాటల చాతుర్యంతో ఎదుటివారిని ఆకట్టుకుని పనులు పూర్తి చేస్తారు. పోటీ పరీక్షలలో విజయం.

**కన్య :** వృత్తి, ఉద్యోగాలలో మీ బుద్ధికుశలత బాగా లాభిస్తుంది. ఇంటర్వ్యూలలో పాల్గొంటారు. ప్రయాణాలు లాభిస్తాయి.

**తుల :** సంతాన విషయమై ప్రత్యేక శ్రద్ధను కనబరుస్తారు. క్రమశిక్షణను పాటించడం వలన లాభపడతారు.బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తారు.

**వృశ్చికం:** మీలోని ప్రతిభాపాటవాలు వెలుగు చూసేదిశగా ప్రయాణం సాగిస్తారు. వస్తు కొనుగోలు. నూతన కార్య క్రమాలకు శ్రీకారం చుడతారు.

**ధనుస్సు:** ఒకానొక రహస్య సమాచారం తెలుసుకుంటారు. సంఘసేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.వాహనసౌఖ్యం.

**మకరం:** జీవిత భాగస్వామితో చర్చలు జరిపి కొన్ని ముఖ్య నిర్ణయాలు చేస్తారు. యాత్రలు సంభవము.

**కుంభం:** విదేశీ వస్తువులు ఆకర్షణ నుండి బయటపడుటకు జాగ్రత్త వహించండి. ఆర్థిక పరిస్థితి అనుకూలం.సకాలంలో ఋణాలు తీరుతాయి.

**మీనం:** నూతన పెట్టుబడుల విషయంలో మెలుకువతో వ్యవహరించండి. వాహన సౌఖ్యం. కొన్ని అవ కాశాలు అప్రయత్నంగా కలిసివస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మహిళా ప్రీమియర్‌లో గుజరాత్ జైంట్స్ గెలుపు

## 45 పరుగుల తేడాతో యూపివారియర్స్ ఓటమి

**వదోదర, జనవరి 22:** మహిళాప్రీమియర్‌లీగ్‌లో 14 మ్యాచ్‌లో గుజరాత్ జైంట్స్ చెలరేగిపోయింది. 45 పరుగుల తేడాతో యుపి వారియర్స్‌జట్టుపై గెలిచి తన సత్తా చూపించింది. తొలుత బ్యాటింగ్‌చేపట్టిన గుజరాత్ జట్టు ఎనిమిది వికెట్ల నష్టానికి 153 పరుగులుచేసింది. తదనంతరం బ్యాటింగ్‌చేపట్టిన యూపి జట్టు 108 పరుగులకే పరిమితం కావడంతో గుజరాత్ మహిళలు 45 పరుగుల తేడాతో విజయం సాధించారు. గుజరాత్ జట్టులో సోఫీ డివైన్ 42 బంతుల్లో రెండు ఫోర్లు మూడు సిక్స్‌లతో 50 పరుగులుచేసి కీలక ఇన్నింగ్స్ ఆడింది. బెత్‌మూనీ 34 బంతుల్లో 38 పరుగులుచేసి రాణించగా డాని వ్యాట్ హాడ్జ్ 14, అనుష్కశర్మ 14, కష్వీగౌతమ్ 11 పరుగులుచేసారు. యూపి బౌలర్లలో క్రాంతిగౌడ్ 2, సోఫి ఎకిల్‌స్టోన్ రెండు, దీప్తిశర్మ క్లోట్రయాన్ చెరొక వికెట్ తీసారు. యూపి వారియర్స్ హ్యాట్రిక్‌పై కన్నేసినా ఫలితం రాబట్టుకోలేకపోయింది. గుజరాత్ ఐదు మ్యాచ్‌లు ఆడి రెండు విజయాలుసాధిస్తే ఇపుడు మూడో విజయం సాధించింది. లక్ష్యఛేదనలో యూపి 17.3 ఓవర్లలో 108 పరుగులకే ఆలౌట్ అయింది. లిచ్‌ఫీల్డ్ 32, ట్రయాన్30 పరుగులుచేయగలిగారు. గుజరాత్ బౌలర్లలో రాజేశ్వరి గైక్వాడ్ మూడు, రేణుకాసింగ్,సోఫీ డివైన్ చెరొక రెండు వికెట్లు తీసారు. కష్వీగౌతమ్, ఆష్లీ గార్డ్‌నర్ తలొక వికెట్‌తీసారు.

# విజయసాయి రెడ్డిపై ఇడి ప్రశ్నల వర్షం

**విజయవాడ,జనవరి 22,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి లిక్కర్ స్కామ్‌కు సంబంధించిన కేసులో మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ఎదుట హాజరయ్యారు. హైదరాబాద్‌లోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కార్యాలయంలో ముగ్గురు అధికారులతో కూడిన ఇడి బృందం.. రూ.3500 కోట్ల లిక్కర్ కుంభకోణంలో జరిగిన అవకతవకలపై మాజీ ఎంపీని ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. అక్రమంగా వచ్చిన నగదును విదేశాలకు తరలించడం, హవాలా, షెల్ కంపెనీలపై ఇడి ఆరా తీస్తోంది. డిజిటల్ పేమెంట్స్ కాకుండా నగదు రూపకంగా ఎందుకు వసూలు చేశారని ఇడి ప్రశ్నించినట్లు సమాచారం. మద్యం పాలసీ రూపకల్పనపై మూడు సార్లు తన సమక్షంలోనే సిట్టింగ్‌లు జరిగాయని.. కానీ ఈ పాలసీతో తనకు సబంధం లేదని విజయసాయి రెడ్డి వాంగ్మూలం ఇచ్చినట్టు తెలుస్తోంది. విధాన నిర్ణయాల నుంచి రహస్య ఆర్థిక లావాదేవీలపై ఇడి ఆయనపై ప్రశ్నల వర్షం కురిపిస్తున్నట్లు సమాచారం. ఈ కేసుకు సంబంధించి ఎపి సిట్ అధికారులు దర్యాప్తు చేసిన ఎఫ్‌ఐఆర్‌ను ఆధారంగా చేసుకుని ఇడి ఇసిఐఆర్ నమోదు చేసింది. ఈ స్కామ్‌లో భారీగా ఆర్థిక లావాదేవీలు జరిగాయని, షెల్ కంపెనీలకు అక్రమంగా నగదు తరలించారని, హైదరాబాద్ కేంద్రంగా మద్యం రూపకల్పన, భారీ స్థాయిలో అవినీతి జరిగిందని సిట్ గుర్తించింది. అయితే.. ఇందులో మనీలాండరింగ్ కోణం ఉందని ఇడి భావించింది. అందులో భాగంగానే విజయసాయిరెడ్డికి నోటీసులు పంపిన ఇడి.. వ్యక్తిగతంగా నేడు విచారణకు రావాల్సిందిగా పేర్కొంది.

# ఛత్తీస్‌గఢ్ స్టీల్‌ప్లాంట్‌లో భారీ పేలుడు

## ఏడుగురు మృతి, మరో పదిమందికి తీవ్రగాయాలు



**నయారాయ్‌పూర్, జనవరి 22:** స్టీల్ ప్లాంట్‌లో పేలుడు సంభవించింది. బొగ్గు కొలిమి అకస్మాత్తుగా పేలింది. ఈ ప్రమాదంలో ఏడుగురు కార్మికులు సజీవ దహనమయ్యారు. మరో తీవ్రంగా పదిమంది గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని బలోడా బజార్ జిల్లాలో గురువారం ఉదయం బకులాహిలోని రియల్ ఇస్పాట్ స్టీల్ ప్లాంట్ లో దుర్ఘటన జరిగింది. బొగ్గు కొలిమి ప్రాంతం చుట్టూ కొంతమంది కార్మి కులు శుభ్రపరిచే పనులు చేస్తుండగా అది పేలింది. మంటలు, దట్టంగా పొగలు చాలా దూరం వరకు కనిపించాయి. మండుతున్న బొగ్గు, అధిక వేడిమి వల్ల సుమారు ఏడుగురు కార్మికులు సజీవ దహనమయ్యారు. పది మందికిపైగా కార్మికులకు కాలిన గాయాలయ్యాయి. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మరోవైపు పోలీసులు, అధికారులు ఆ స్టీల్ ప్లాంట్ వద్దకు చేరుకున్నారు. కోల్డ్ ఫర్నేస్ పేలుడుపై దర్యాప్తు చేస్తున్నారు. ఆ ప్లాంట్‌లోని భద్రతా నిబంధనలను పరిశీలిస్తున్నారు. పేలుడు ధాటికి నల్లటిపొగ ఆకాశాన్ని కమ్మేసిన దృశ్యాలు వైరల్ అయ్యాయి. ఫ్యాక్టరీలో మంటలు చెలరేగి భారీ ప్రమాదం జరిగిందని ప్రమాదానికి గల కారణాలను అన్వేషిస్తున్నట్లు జిల్లా అదికారులు పోలీసులు తెలిపారు. తీవ్ర గాయాల పాలయినవారిని అత్యవసర చికిత్సలకోసం సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. ఫ్యాక్టరీలో భద్రతా లోపాలపైనా అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రతిపక్ష హోదా ఇస్తే అసెంబ్లీకి వస్తా!

>> అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావడంపై వైసిపి అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కీలక ప్రకటన చేశారు. ప్రతిపక్షహోదా ఇస్తేనే తనకు తగినంత సమయం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. అసెంబ్లీలో ఏకైక ప్రతిపక్షంగా ఉన్న వైసిపికి ఆ హోదా ఇవ్వడానికి స్పీకర్‌కు ఉన్న అభ్యంతరం ఏంటని ప్రశ్నించారు. 'అసెంబ్లీలో ఉన్నది ఒక్కటే ప్రతిపక్షం, అది వైసిపి మాత్రమే. మిగతా పార్టీలన్నీ ప్రభుత్వంలో భాగస్వాములే. మరి మాకు ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా స్పీకర్ ఎందుకు అడ్డుకుంటున్నారు? ఇది ప్రజాస్వామ్యమా అని మీరు స్పీకర్‌ను ప్రశ్నించాలి" అని జగన్ అన్నారు. అసెంబ్లీకి హాజరుకాని ఎమ్మెల్యేలకు "పని చేయకపోతే జీతం లేదు" (నో వర్క్, నో పే) విధానం అమలు చేయాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు నిన్న లక్నో సదస్సులో సూచించిన నేపథ్యంలో జగన్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. వైసిపికి చెందిన 11 మంది ఎమ్మెల్యేలు 2024 నుంచి అసెంబ్లీ సమావేశాలను బహిష్కరిస్తున్నారు.

**భూ సర్వేలో చంద్రబాబుది క్రెడిట్ చోరీ**

భూముల సమగ్ర రీసర్వే విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారని జగన్ తీవ్రంగా ఆరోపించారు. వైసిపి ప్రభుత్వం చేపట్టిన భూ రక్ష, భూ హక్కు పథకాలను చంద్రబాబు హైజాక్ చేశారని, ఈ బృహత్కార్యంలో ఆయన పాత్ర ఏమాత్రం లేకపోయినా ఘనతను దక్కించుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. తన పాదయాత్ర సందర్భంగా రైతులు భూ వివాదాలు, టైటిల్స్ సమస్యలపై తన వద్ద గోడు వెళ్లబోసుకున్నారని, అందుకే 2019 మేనిఫెస్టోలో ఈ అంశాన్ని చేర్చామని గుర్తుచేశారు. తమ హయాంలో రూ.6,000 కోట్లు ఖర్చు చేసి, దాదాపు 40,000 మంది సిబ్బందిని నియమించి అత్యాధునిక టెక్నాలజీతో సమగ్ర భూ సంస్కరణలు చేపట్టామని, ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ప్రశంసలు లభించాయని తెలిపారు. కానీ చంద్రబాబు అధికారంలోకి వచ్చాక, రైతులకు గతంలో ఇచ్చిన పట్టాదారు పాసుపుస్తకాలను వెనక్కి తీసుకుని, వాటి రంగు మార్చి మళ్లీ ఇస్తూ మొత్తం ఘనత తనదేనని ప్రచారం చేసుకుంటున్నారని ఆరోపించారు. ఈ కొత్త పాస్‌బుక్‌లలో తప్పులు ఎక్కువగా ఉండటంతో రైతుల కష్టాలు మరింత పెరిగాయన్నారు. అంతేకాకుండా, ఈ పథకం అమలును ప్రశంసిస్తూ కేంద్రం ఇచ్చిన రూ.400 కోట్ల నిధులను కూడా టిడిపి నాయకత్వం పక్కదారి పట్టించిందని ఆరోపించడం సంచలనం రేపింది.

**ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు**

కూటమి ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయిందని జగన్ ఆరోపించారు. సంక్రాంతి జూదం, గ్రామాల్లో విచ్చలవిడి మద్యం అమ్మకాలు, పైనుంచి కింది వరకు కమీషన్ల దందా నడుస్తోందని విమర్శించారు. ఇసుక ధరలు రెట్టింపు అయినా ప్రభుత్వ ఆదాయం పెరగలేదని, ఆ డబ్బు ఎక్కడికి పోతోందని ప్రశ్నించారు. అమరావతి పనుల్లో తమకు అనుకూలమైన కొద్దిమంది కాంట్రాక్టర్లకే అధిక రేట్లకు ప్రాజెక్టులు కట్టబెడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ వ్యతిరేకత గరిష్ఠ స్థాయికి చేరినప్పుడు, సరైన సమయంలో పాదయాత్ర చేస్తామని జగన్ తెలిపారు. ఏడాది తర్వాత పాదయాత్ర చేపట్టి, మరో ఏడాది పాటు ప్రజల మధ్యే రోడ్లపై ఉంటామని పార్టీ సమావేశంలో చెప్పినట్లు ఆయన స్పష్టం చేశారు.

# గ్లోబల్ టాప్ వర్సిటీగా బ్రిటన్ ఆక్స్‌ఫర్డ్

## టాప్ 100 జాబితాలో బెంగళూరు ఐఐఎస్‌సి

**లండన్,జనవరి 22:** ప్రపంచ స్థాయిలో కంప్యూటర్ సైన్స్ పరంగా అత్యున్నత విద్యాప్రమాణాలున్న యూనివర్సిటీగా ఆక్స్‌ఫర్డ్ వర్సిటీ నిలిచింది. అడ్వాన్సు కంప్యూటర్ విద్యలో యునైటెడ్ కింగ్‌డమ్ ఆధిపత్యాన్ని ఈ ర్యాంకింగ్ మరోసారి రుజువుచేసింది. 97.7 పాయింట్లతో ఆక్స్‌ఫర్డ్ వర్సిటీ టాప్ ర్యాంకులో నిలిచింది. అమెరికా, యూరోప్ దేశాల్లోని అన్ని యూనివర్సిటీలకంటే ఆక్స్‌ఫర్డ్ టాప్‌లో నిలవడం గమనార్హం. అమెరికా, బ్రిటన్ దేశాలనుంచి ప్రతి ఐదింటిలో నాలుగు వర్సిటీలు టాప్ ర్యాంకుల్లో నిలిచాయి. ఈటిహెచ్ జ్యూరిచ్‌లో కూడా ఒక వర్సిటీ స్విట్జర్లాండ్‌నుంచి టాప్ ర్యాంకు సాధించింది. కంప్యూటర్ సైన్స్, రీసెర్చి ఇన్నొవేషన్‌లో వర్సిటీకి ఈ ర్యాంకు లభించింది. అలాగే పంజాబ్‌లోని సెంట్రల్ యూనివర్సిటీ వైద్యవిద్య, ఆరోగ్యం కేటగిరీలో టాప్‌ర్యాంకులో సాధించింది. అలాగే బెంగళూరులోని ఐఐఎస్‌సి, అమిటి వర్సిటీ, జామియా మిలియా ఇస్లామియా వర్సిటీలు టాప్ గ్లోబల్ 100 యూనివర్సిటీల్లో స్థానం సాధించాయి. అయితే ఆసియాలోని చైనా, సింగపూర్, హాంకాంగ్, జపాన్, దక్షిణకొరియాలతో పోలిస్తే భారత్ ర్యాంకింగ్‌ల్లో వెనకబడింది.

# జార్ఖండ్‌లో భారీ ఎన్‌కౌంటర్



పతిరామ్ మాంజీ (ఫైల్)

>> రాజ్ వెల్లడించారు. కిరీబురు పోలీస్‌స్టేషన్ పరిధిలోని సారండా అటవీప్రాంతంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. కాగా అనల్ తలపై ఆరు రాష్ట్రాల్లో మొత్తం రూ.5 కోట్లవరకూ రివార్డు ఉంది. కొన్నేళ్లుగా కీలకంగా వ్యవహరించిన అనల్ మృతితో మావోయిస్టులకు షాక్ తగిలిందనే చెప్పాలి. మావోయిస్టు రహిత భారత్ లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం విధించిన గడువు మార్చి31తో ముగియనుంది. ఈ నేపథ్యంలో మావోయిస్టుల ఏరివేతకు కేంద్ర బలగాలు మరింత దూకుడును పెంచాయి. ఈ క్రమంలో వరస ఎన్ కౌంటర్లు జరుగుతున్నాయి. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన ఒడిశా, జార్ఖండ్‌లతో పాటు ఛత్తీస్‌గఢ్ తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో ఇప్పటికే కూంబింగ్‌ను తీవ్రతరం చేయడంతో ఆ ప్రాంతంలో మావోయిస్టుల సంచారం దాదాపుగా తగ్గింది. మరోవైపు ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్య ప్రాంతాన్ని ఇప్పటికే భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నా సంగతి విధితమే. ప్రస్తుతం మావోయిస్టు కేంద్ర కమిటీలో ఉన్న పలువురు అగ్రనేతలు వయో భారంతో ఉన్నారు. వారే లక్ష్యంగా ఛత్తీస్‌గఢ్ అటవీ ప్రాంతం సహా సరిహద్దు రాష్ట్రాల్లో కూంబింగ్‌ను తీవ్రతరం చేశాయి భద్రతా బలగాలు. నిర్దేశించుకున్న లక్ష్యం కోసం కేంద్రం ఆ దిశగా అడుగులు వేస్తోంది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ని దండకారణ్యంలో అడపాదడపా మావోయిస్టు కార్యక్రమాలు జరుగుతున్నా గత ప్రభావం కనిపించడంలేదు.

23-01Pg3exHMNWJQERC.qxd:23-01Pg3exHMNWJQERC.qxd 1/1/02 6:07 AM Page 1



# ఎల్లుండి ఏడుకొండల్లో 'మినీబ్రహ్మోత్సవం!

## - రేపటి నుండి 26వరకు సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు రద్దు



**తిరుమల,జనవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** రెండురోజుల్లో కలియుగవైకుంఠం తిరుమల కొండపై (ఎల్లుండి) ఆదివారం సూర్యజయంతి(రథసప్తమి) వేడుకలు అంగరంగవైభవంగా జరగనున్నాయి. ఉదయం 5.30గంటల నుండి రాత్రి 9గంటల వరకు ఒకేరోజు ఏడువాహనాలపై ఏడుకొండలదేవుడు భక్తులకు దర్శనమివ్వనున్నాడు. ఈ సందర్భంగా తిరుమల ఆలయంలో జరిగే అన్ని ఆర్జితసేవలు, ప్రత్యేకదర్శనాలతోబాటు సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు కూడా టిటిడి రద్దుచేసింది. భక్తులను వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్‌ద్వారా అనుమతించి దర్శనం కల్పించనున్నారు. ఆదివారం రథసప్తమి పర్వదినం ఏర్పాట్లు, భక్తులకు సౌకర్యాలు, భద్రత అంశాలపై ఇప్పటికే జిల్లా యంత్రాంగంతో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, విజిలెన్స్,పోలీసు విభాగాల అధికారులు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఆలయం ముందు, మాఢవీధుల్లో గ్యాలరీలు, జర్మన్‌షెడ్లను ఏర్పాటు చేశారు. ఎల్లుండి ఉదయం నుండి రాత్రి వరకు నిరంతరాయంగా భక్తులకు అన్నప్రసాదాలు, తాగునీరు. టీ,కాఫీ,పాలు అందించేలా శ్రీవారిసేవకులు, టిటిడి ఉద్యోగులను సమాయత్తం చేశారు. తిరుమలలో ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. అదనపు పార్కింగ్ ప్రదేశాలకు సూచిక బోర్డులు ఏర్పాటుచేశారు.ఆ రోజు పూర్తిగా భక్తులకు ఉదయం నుండిరాత్రి వరకు చలికి, ఎండకు ఇబ్బందులు కలగకుండా మాఢవీధుల్లో అవసరమైన ప్రాంతాల్లో ఆకట్టుకునేలా రంగవల్లులు తీర్చిదిద్దారు.

**- అన్ని దర్శనాలు రద్దు:** ఆదివారం అన్ని ఆర్జిత సేవలు, ఇతర ప్రత్యేక దర్శనాలు, సిఫార్సు దర్శనాలు,బ్రేక్ దర్శనాలు పూర్తిగా రద్దుచేశారు. ఆ రోజు ఉదయం ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులకు మాత్రమే బ్రేక్ దర్శనం కల్పిస్తారు. వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక దర్శనాలు రద్దుచేశారు.

ఒకరోజు మినీబ్రహ్మోత్సవం వీక్షించేందుకు తిరుమలకు అశేష సంఖ్యలో విచ్చేసే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని 24వతేదీ నుండి 26వరకు తిరుపతిలోని కౌంటర్లలో ఆఫ్‌లైన్‌లో సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు జారీని కూడా నిలుపుదలచేశారు. భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలకోసం 14రకాల మెనూ తయారీ చేసినట్లు తెలిపారు. గ్యాలరీల్లోని భక్తులకు 85ఫుడ్‌కౌంటర్ల ద్వారా ఉదయం నుండి రాత్రి వరకు అందజేసేలా చూస్తారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామన్నారు.



# ఆధ్యాత్మిక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్

## అరసవిల్లిలోనూ రథసప్తమి వేడుకలకు పూర్తి ఏర్పాట్లు

### మంత్రి ఆనం రామనారాయణ

**తిరుమల,జనవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రాన్ని ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని, దావోస్ నుండి రాగానే సూర్య జయంతి వేడుకలపై మంత్రులతో సమీక్షిస్తారని రాష్ట్రదేవదాయశాఖమంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధిచేసేందుకు ముఖ్యమంత్రి చేస్తున్న కృషికి సంపూర్ణశక్తిసామర్థ్యాలు ఇవ్వాలని ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని ప్రార్థించానన్నారు. ఇప్పటికే తిరుమలలో వైకుంఠ ఏకాదశి దర్శనాలను ప్రశాంతంగా అందరికీ సంతృప్తిగా కల్పించిన టిటిడి పాలకమండలి, అధికారులు ఆదివారం రథసప్తమి వేడుకలకు పూర్తిస్థాయిలో సిద్ధమయ్యారని తెలిపారు. ఒకరోజు అంధ్రబ్రహ్మోత్సవానికి ఏడువాహనాలపై ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఊరేగనున్నందున అన్ని రకాల టిటిడి సిద్ధమైందని, సంతృప్తికర సౌకర్యాలు, ఏర్పాట్లు పూర్తిచేశారన్నారు. రాష్ట్రంలోని శ్రీకాకుళంజిల్లాలో కూడా అరసవిల్లి సూర్యనారాయణస్వామి దేవస్థానంలో కూడా రథసప్తమి వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రప్రభుత్వం తరపున మంత్రి అచ్చెన్నాయుడు పట్టువస్త్రాలు సమర్పిస్తారని, అక్కడ ఏర్పాట్లు కూడా ఆయన పర్యవేక్షిస్తున్నారని మంత్రి ఆనం తెలిపారు. ఆ రోజు కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు కూడా ఆలయం వద్ద ఉండి భక్తులకు సంతృప్తికరంగా దర్శనం కల్పించేలా చూస్తారన్నారు. రాష్ట్రంలో హిందువుల సంప్రదాయాన్ని గౌరవిస్తూ సంక్రాంతి పండుగ కూడా అందరూ సంతోషంగా జరుపుకున్నారన్నారు. గురువారం ఉదయం కుటుంబసభ్యులతో కలిసి తిరుమలకు వచ్చిన దేవాదాయమంత్రి రామనారాయణరెడ్డి విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు.

# తిరుమల సమాచారం

# నేడు వసంత పంచమి శాస్త్రోక్తంగా వార్షిక విశేషపూజ



**తిరుమల,జనవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** వైఖానస ఆగమోక్తంగా తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వసంతపంచమి పర్వదినాన నేటిఉదయం వార్షిక విశేషపూజ శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. ప్రతి ఏడాది వసంతపంచమి పర్వదినాన ఈ పూజను సర్కార్(ఏకాంతంగా)టిటిడి నిర్వహించనుంది. గతంలో ప్రతి సోమవారం ఉదయం దేవదేవుని ఉత్సవ మూర్తులు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామికి విశేషపూజ ,స్నపనతిరుమంజనం జరిపించేవారు. ఉత్సవమూర్తుల అరుగుదలను అరికట్టి భవిష్యత్తు తరాలకు అందించేందుకు ఏడాదికోసారి మాత్రమే అభిషేకం నిర్వహించాలని జీయంగార్లు,అర్చకులు, ఆగమపండితుల సూచనలతో ఏడాదికోసారి జరిపించాలని నిర్ణయించారు. ఈ మేరకు ఈ విశేషపూజను శ్రీవారి ఆలయంలోని కల్యాణ మండపంలో వైభవంగా వేదోక్తంగా నిర్వహిస్తారు, చతుర్ధశ కళశావాహనంతో పుణ్యాహవచనం, వివిధ క్రతువులను నిర్వహి స్తారు. అనంతరం పూర్ణాహుతితో ఈ కార్యక్రమం ముగియనుంది.

# సంక్షేమ పథకాలు పరిపూర్ణంగా అమలవుతున్నాయి

## - తిరుమలలో అసెంబ్లీ కమిటీ ఛైర్‌పర్సన్ గౌరుచరిత



**తిరుమల,జనవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రభుత్వం అమలుచేస్తున్న స్త్రీశిశు,వృద్ధుల సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందుతున్నాయని శాసనసభ సంక్షేమ కమిటీ ఛైర్‌పర్సన్ ,ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి తెలిపారు. రాష్ట్రంలో అంగన్‌వాడీ కేంద్రాలు బలోపేతం అయ్యాయని, పిల్లలకు ఇస్తున్న పౌష్టికాహారం బావుందన్నారు. తిరుపతి జిల్లాలో సంక్షేమ పథకాలు అద్భుతంగా అమలవుతున్నాయన్నారు. అధికారులు అంకితభావంతో పనిచేస్తున్నారని ఆమె అభినందించారు. గురువారం ఉదయం అసెంబ్లీ కమిటీ ఛైర్‌పర్సన్ చరితారెడ్డి, సభ్యులు ఎమ్మెల్యేలు గల్లామాధవి, విజయశ్రీ, పల్లె సింధూరరెడ్డి, నాగమాధవి, సత్యప్రభ,కల్పలత, గ్రీష్మప్రసాద్ తదితరులు తిరుమలకు వచ్చారు. విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# బాలాజీ ఆరోగ్యవరప్రసాదినికి రూ.10లక్షలు విరాళం



**తిరుమల,జనవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి నిర్వహిస్తున్న పథకాలు,ట్రస్ట్‌లకు దాతలు విరాళాలందిస్తున్నారు. గురువారం చిత్తూరుకు చెందిన చింతల దివ్యాంత్‌రెడ్డి 10లక్షలు రూపాయలు విరాళాల డిడిని టిటిడి బాలాజీ ఆరోగ్యవరప్రసాదినికి టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు.

# ఎపి విద్యార్థులకు కేంబ్రిడ్జి కోర్సులు : మంత్రి నారా లోకేష్

## - యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డెబ్బీ ప్రెంటిస్‌తో మంత్రి సమావేశం

**విజయవాడ,జనవరి 22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యావిధానాన్ని అభివృద్ధి చేసేందుకు పటిష్టమైన కార్యచరణను అమలు చేస్తున్నామని రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేసారు.ప్రాథమిక పాఠశాల విద్యార్థి సైతం తనలోని సృజనాత్మక శక్తికి పదును పెట్టే దిశలో నైపుణ్యత పెంచే దిశలో విద్య అందుబాటులోకి తెస్తామన్నారు.దావోస్ పర్యటనల్లో భాగంగా గురువాం కేంబ్రిడ్జి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డెబ్బీ ప్రెంటిస్‌తో మంత్రి లోకేశ్ సమావేశమయ్యారు. ఏపీలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 810 తరగతుల విద్యార్థులకు వాతావరణ మార్పులు, సుస్థిరత, భవిష్యత్ నైపుణ్యాలపై కేంబ్రిడ్జి సర్టిఫైడ్ ఆన్‌లైన్ కోర్సులను ప్రారంభించాలని కోరారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలతో కలిసి జాయింట్ రీసెర్చ్, కరిక్యులమ్ డెవలప్‌మెంట్, ఫ్యాకల్టీ ఎక్స్‌ఛేంజ్ కార్యక్రమాల కోసం ఒప్పందం చేసుకోవాలని ప్రతిపాదించారు. ఆంధ్రా యూనివర్సిటీ, ఐఐటీ తిరుపతి వంటి సంస్థలతో కలిసి ఏఐ, డేటా సైన్స్ వంటి అధునాతన రంగాల్లో పరిశోధనలు చేపట్టే అంశాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రతిపాదనలపై స్పందించిన డెబ్బీ ప్రెంటిస్, భారత్‌లో తాము ఇప్పటికే క్లైమేట్ ఎడ్యుకేషన్, డిజిటల్ స్కిల్స్‌పై దృష్టి సారించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలను



సానుకూలంగా పరిశీలిస్తామని, త్వరలోనే తమ నిర్ణయాన్ని వెల్లడిస్తామని చెప్పారు.

# పోలీస్ సిబ్బంది పనితీరును మెరుగుపరచేందుకు అవసరమైన వనరుల కల్పనకు బడ్జెట్‌లో ప్రాధాన్యత: హోంమంత్రి అనిత



హోం శాఖ బడ్జెట్‌పై సమీక్షిస్తున్న మంత్రి అనిత

**విజయవాడ,.జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** పోలీస్ సిబ్బంది పనితీరును మెరుగుపరచేందుకు అవసరమైన వనరులు, మౌలిక వసతుల కల్పనకు బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇవ్వాలని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు.పోలీసింగ్ నూతన సాంకేతికతను వినియోగించడం,క్షణాల్లో నేరాన్ని ఛేధించడం వంటి అంశాల్లో నైపుణ్యతను పెంచుకోవాలన్నారు.ఇందుకు అవసరమైన టెక్నాలాజీకి వ్యయం చేయాల్సిన అంశంపై కీలకంగా ఆలోచించాలన్నారు.ఇందు కోసం కేంద్రం నుంచి సహకారం తీసుకోవాలన్నారు.హోం శాఖ వార్షిక బడ్జెట్‌పై హోం మంత్రి వంగలపూడి అనిత పోలీస్ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పోలీసు వ్యవస్థను ఆధునీకరించడమే లక్ష్యంగా బడ్జెట్ ప్రతిపాదనలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధుల రాకను వేగవంతం చేయాలని, నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవడంపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి అనిత అధికారులను ఆదేశించారు ఏపీఎస్‌పీ.,ఇతర విభాగాల అవసరాలపై కూడా చర్చించారు. పోలీస్ సిబ్బంది పనితీరును మెరుగుపరచేందుకు అవసరమైన వనరులు, మౌలిక వసతుల కల్పనకు బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి సూచించారు. పోలీసు వాహనాలు,

క్వార్టర్లు ఇతరంశాలపైన సమావేశంలో చర్చించారు.ఈ సమావేశంలో ఏ డి జి పి మధుసూధన్ రెడ్డి, ఐజీ రవిప్రకాష్, స్పెషల్ సెక్రటరీ విజయకుమార్, ఈగల్ విభాగం డైరెక్టర్ ఐజీ రవికృష్ణ, ఐజీ రాజకుమారి, ఏపీఎస్పీపి, డి ఐ జి సత్యయేసుబాబు తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నంద్యాల లో ఘోర ప్రమాదం - ముగ్గురు సజీవదహనం

## నెల్లూరు నుండి హైదరాబాదు వెళ్లుతుండగా ప్రమాదం - 15 మందికి గాయాలు 21మంది సేఫ్

**నంద్యాల, జనవరి 22,ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల జిల్లా శిరువెల్ల మెట్ల వద్ద ట్రావెల్ బస్సు ప్రమాదానికి గురైంది. ఈ దుర్ఘటనలో ముగ్గురు మృతి చెందగా, ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. ట్రావెల్ బస్సు టైరు పేలడంతో అదుపు తప్పి ఎదురుగా వస్తున్న కంటైనర్‌ను ఢీ కొట్టింది. దీంతో ఇద్దరు డ్రైవర్లు, క్లీనర్ స్పాట్‌లోనే మృతి చెందారు. ఏఆర్‌బీసీవీఆర్ ట్రావెల్స్ బస్ నెల్లూరు నుంచి హైదరాబాద్ వస్తున్నప్పుడు ప్రమాదానికి గురైంది. ప్రమాదం సమయంలో బస్‌లో 36 మంది ప్రయాణికులు ఉన్నారు. అర్ధరాత్రి నంద్యాల జిల్లా శిరివెళ్ల మండలం శిరివెళ్లమెట్ట వద్దకు వచ్చేసరికి ఘోరం జరిగింది. చాలా వేగంగా వెళ్తున్న బస్సు టైరు పేలడంతో దాన్ని డ్రైవర్ అదుపు చేయలేకపోయాడు. దీంతో డివైడర్‌ను దాటి అవతలివైపునకు దూసుకెళ్లింది.. డివైడర్‌ను దాటిన బస్సు అవతలి రూట్‌లో వస్తున్న కంటైనర్‌ను ఢీ కొట్టి ఆగింది. ఈ ప్రమాదంలో ట్రావెల్ బస్సు డ్రైవర్, లారీ డ్రైవర్, లారీ క్లీనర్ స్పాట్‌లోనే మృతి చెందారు. ప్రమాదాన్ని గమనించిన మరికొన్ని వాహనాల డ్రైవర్లు, ఇతరులు పరుగుపరుగున వచ్చి బస్సు అద్దాలు పగలగొట్టారు.అందులో ఉన్న ప్రయాణికులను రక్షించారు. వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారమిచ్చారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే బస్సు లో మంటలు వ్యాపించాయి. అవి పూర్తిగా బస్సు లో వ్యాపించక ముందే ప్రయాణికులను రక్షించారు. దీంతో వారంతా ప్రాణాలతో బయటపడ్డారు.



వారంతా బస్ నుంచి దిగిన వెంటనే బస్సు , లారీ రెండూ కూడా పూర్తిగా అగ్నికి అహుతైపోయాయి. ప్రాణాలు కాపాడుకునేందుకు బస్ నుంచి దూకిన పలువురికి స్వల్ప గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను నంద్యాల ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌కు తరలించారు. సంఘటన స్థలాన్ని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్, ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ కుమార్ పరిశీలించారు. చనిపోయిన వారి మృతదేహాలను పోస్టుమార్టానికి పంపించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బస్ ప్రమాదం గురించి తెలుసుకున్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. క్షతగాత్రుల్లో కొందరు ఇదే ట్రోమాలో ఉన్నారని చెప్పారు. వారంతా కోలుకునే వరకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

# త్వరలో 12 ప్రాంతాల్లో 1050 ఎలక్ట్రికల్ బస్సులు

## - ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట

### ఆర్టీసి ఎండి ద్వారకా తిరుమలరావు

**శ్రీకాకుళం, జనవరి 22 ప్రభాతవార్త** రాష్ట్రంలో త్వరలో 12 ప్రాంతాల్లో 1050 నూతన ఎలక్ట్రికల్ బస్సులను తీసుకు రావడం జరుగుతుందని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు స్పష్టం చేశారు. గురువారం శ్రీకాకుళం జిల్లా పర్యటనలో భాగంగా ముందుగా అరసవిల్లి శ్రీ సూర్యనారాయణ స్వామిని దర్శించుకుని అనంతరం శ్రీకాకుళం బస్ స్టేషన్ మరియు శ్రీకాకుళం రెండవ డిపోలను సందర్శించినారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం రెండవ డిపో గ్యారేజీ ఆవరణలో ఏర్పాటు చేసిన ఆదర్శ ఉద్యోగుల అభినందన సభలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలతో సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎండీ ద్వారకా తిరుమలరావు మాట్లాడుతూ ఆగస్టు 15న ప్రారంభించిన స్త్రీ శక్తి పథకం సత్ఫలితాలను ఇస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్త్రీ శక్తి పథకంపై సమీక్ష నిర్వహిస్తున్నామన్నారు. ఆధునిక బస్సులను తీసుకోవడంతో పాటు బస్ స్టేషన్లను ఆధునీకరించనున్నామన్నారు. బస్సుల్లో ఆకుపెన్సి రేషియోను పెంచి ఆదాయాన్ని పెంచే విధంగా ముందుకు వెళ్తున్నామన్నారు. ఆర్టీసీ ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆపరేషన్) అందవరపు అప్పలరాజు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, విజయనగరం జోన్1 విజయ గీత.

# మంత్రి నారాలోకేశ్ పేరున అన్నప్రసాద వితరణకు రూ.44లక్షలు విరాళం



**తిరుమల,జనవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశంపార్టీజాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ జన్మదినం సందర్భంగా శుక్రవారం ఆయన పేరున తిరుమలలో అన్నప్రసాదం వితరణ జరగనుంది. శ్రీవారి భక్తులకు ఒకరోజు పూర్తిగా అన్నప్రసాదానికి అవసరమైన 44లక్షల రూపాయలు విరాళాల డిడిని గురువారం సాయంత్రం భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు అందజేశారు. సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఛైర్మన్‌ను కలసిన దాత నేడు ఒకరోజు అన్నప్రసాదం నారాలోకేశ్ పేరున చేయించాలని కోరారు.

## దేవుని ఆశీస్సులతో అంతా శుభాలు జరగాలి - శ్రీవారిసేవలో ప్రముఖులు



**తిరుమల,జనవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సంతోషంగా ఉండాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. గురువారం ఉదయం తిరుమలకు విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో హిమాచల్‌ప్రదేశ్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్ అనిల్‌శర్మ సభ్యులు, సినీనటి సన, తెలంగాణ ఎమ్మెల్యే యాదయ్య, సినీనటుడు ఘట్టమనేని జయకృష్ణ వేర్వేరుగా ఆలయం మహాద్వారం వద్దకు చేరుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు స్వాగతం పలికిశ్రీవారి దర్శనం చేయించారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# అన్ని రకాల సేవలకు సిద్ధం

## - భక్తులకు అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు - మాడవీధులు తనిఖీ చేసిన ఛైర్మన్ నాయుడు



**తిరుమల,జనవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** ఒకరోజు ఏడువాహనసేవలు జరగనున్న అర్ధబ్రహ్మోత్సవంకు అన్ని రకాలుగా భక్తులకు సేవలందించేందుకు టిటిడి అధికారులు, జిల్లా పోలీసుయంత్రాంగం, అన్ని విభాగాలు సిద్ధమయ్యారని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు తెలిపారు. 25వతేదీ ఆదివారం ఉదయం నుండి రాత్రి వరకు ఆలయ మాఢవీధుల్లోని గ్యాలరీల్లో వేచి వుండే భక్తులకు అసౌకర్యం లేకుండా స్వామివారి దర్శనంతోబాటు మాఢవీధుల్లో వాహనసేవల వీక్షణను ప్రశాంతంగా ఏర్పాట్లు చేశామన్నారు. మాఢవీధుల్లోని గ్యాలరీల్లో భద్రతను కట్టుదిట్టం చేస్తున్నామన్నారు. గ్యాలరీల్లో, క్యూలైన్లలో భక్తుల తోపులాటలు, తొక్కిసలాటలకు అవకాశం లేకుండా నిరంతరాయంగా పర్యవేక్షణ ఉంటుందన్నారు. తిరుమలలో అనేక చోట్ల పార్కింగ్ ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. మాఢవీధుల్లోని గ్యాలరీల్లో వాహనసేవల వీక్షణకు 1.25లక్షలమంది భక్తులు ఉంటారని, వారికి అన్ని విధాలా టిటిడి విజిలెన్స్, ఆరోగ్యవిభాగం, పోలీసులు సేవలందిస్తారన్నారు.ఎక్కువమంది భక్తులకు శ్రీవారి దర్శనం కల్పించాలనే ఉద్దేశ్యంతో తిరుపతిలో 24వతేదీ నుండి 26వరకు స్లాటెడ్ సర్వదర్శనాలు టోకెన్లు జారీ రద్దుచేశామన్నారు. 1,300మంది పోలీసులు, 1,200మంది విజిలెన్స్ సిబ్బందితో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లుచేస్తున్నామన్నారు. భక్తులు టిటిడిసూచనలు పాటించాలని ఆయన కోరారు. గురువారం సాయంత్రం అన్నమయ్యభవనంలో టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఇతర అధికారులతో కలసి మీడియాతో ఏర్పాట్లు వివరాలు వెల్లడించారు.

# సర్వీస్ టీచర్లకు టెట్ మినహాయింపు!

**విజయవాడ.జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రభుత్వ పరంగా టెట్ మినహాయింపు చర్యలు తీసుకుంటున్నామని విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ తెలిపారు. విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్‌ను ఎపిటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి హృదయ రాజు, ఎస్ చిరంజీవి సచివాలయంలో బుధవారం కలిశారు. శశిధర్‌తో చర్చించిన అంశాలను వారు మీడియాకు విడుదల చేశారు. ఇన్ సర్వీస్ టీచర్లకు ప్రభుత్వపరంగా మినహాయింపు చర్యలు తీసుకోవాలని శశిధర్‌ను కోరారు. పదో తరగతి 100 రోజుల ప్రణాళికలో ఉన్న లోపాలను వివరించారు. టెట్‌పై ప్రభుత్వపరంగా సుప్రీంకోర్టులో ఇప్పటికే రివ్యూ పిటిషన్ దాఖలు చేశామని శశిధర్ నాయకులకు వివరించారు. ప్రభుత్వ పరంగా కూడా మినహాయింపు ఇచ్చే అంశంపై చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పదో తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. వచ్చే విద్యాసంవత్సరంలో పాఠశాలల్లో గణనీయంగా విద్యార్థుల సంఖ్య పెంచేందుకు అందరం కలిసి కృషి చేద్దామన్నారు.

# శివనామస్మరణతో మారు మోగాలి: ఫ్లెక్సీలకు స్వస్తి చెప్పండి

## సామాన్యభక్తుల మనోభావాలను పరిగణలోకి తీసుకోండి - అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి: సమీక్ష సమావేశంలో కలెక్టర్

**శ్రీకాళహస్తి,జనవరి 22 ప్రభాతవార్త** భారత దేశంలోని పంచభూత లింగాల్లో వాయు లింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్య క్షేత్రంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను భక్తుల మనోభావాలకు అనుగుణంగా నిర్వహించాలని తిరుపతిజిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వరన్ సూచించారు. వచ్చేనెల 10 నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సమీక్షా సమావేశం బ్రహ్మగుడి ఆవరణలో ఏర్పాటు చేసారు.ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా ఎస్‌పి సుబ్బరాయుడు, ఎఎస్‌పి రవిమనోహరాచారి,ఆలయ కార్యనిర్వహణాధికారి డి.బాపిరెడ్డి,ధర్మకర్తల మండలి ఛైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకటేశ్వరన్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా మహాశివరాత్రి పర్వదినాన సామాన్యభక్తులకు సుదర్శనం కల్పించాలన్నారు. అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.అందుకుతగ్గట్టు క్యూలైన్లను ఏర్పాటు చేసుకోవాలని ఇంజనీరింగ్



సమావేశం అనంతరం నాయకులు,అధికారులు

అధికారులకు సూచించారు. గత ఏడాది శాఖల మధ్య సమన్వయంతో బ్రహ్మోత్సవాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతం చేసారు.అందుకు అభినందించారు. పట్టణమంతా 'శివనామస్మరణతో మారుమోగాలి' అని కలెక్టర్ సూచించారు. ఉత్సవాల రోజులు ఫ్లెక్సీల సంప్రదాయానికి స్వస్తి చెప్పటానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఇక బాల్యవివాహాలను జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.మంచి వాతావరణంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించేలా పటిష్ట బందోబస్తును రూపకల్పన చేసుకొని ఆచరించాలని ఎస్‌పి సుబ్బరాయుడు సూచించారు. ఏ ఉత్సవాలైనా విజయవంతం కావాలంటే ఒక్కశాఖ పసని చేస్తే సరిపోదని అందరు కలసి కట్టుగా పని చేస్తేనే సాధ్యమౌతుందన్నారు. దేవస్థానం తరపున వివిధ శాఖలకు కావాల్సిన ఏర్పాట్లు చేస్తామన్నారు. అధికారులు సమన్వయంతో పని చేస్తే ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందని ఛైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్ అన్నారు.

# కోటప్పకొండ - కొత్తపాలెం రోడ్డు ప్రారంభం

## శివరాత్రిలోపు రోడ్డు సౌకర్యం కల్పిస్తామని హామీ నిలబెట్టుకున్న ఉప ముఖ్యమంత్రి



**గుంటూరు, జనవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కల్యాణ్ కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వరస్వామి వారి భక్తులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. కోటప్పకొండ-కొత్తపాలెం గ్రామాల మధ్య పంచాయతీరాజ్ శాఖ నిధులతో నిర్మించిన నూతన రహదారిని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. గురువారం కోటప్కొండ క్షేత్ర దర్శనం అనంతరం కొండ దిగువన ఉన్న శివస్థూపం వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రోడ్డుపై నడుస్తూ నాణ్యతను పరిశీలించారు. రూ.3.9 కోట్ల నిధులతో 8 కిలోమీటర్ల మేర ఈ నూతన రహదారిని నిర్మించారు. గత అసెంబ్లీ సమావేశాల్లో స్థానిక శాసన సభ్యులు డాక్టర్ అరవింద్ బాబు భక్తుల సౌకర్యార్థం ఈ రోడ్డు నిర్మాణం చేపట్టాలని పవన్ కల్యాణ్‌కి అర్జీ ఇచ్చారు. శివరాత్రి ఉత్సవాలలోపు రోడ్డు నిర్మిస్తామని ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. కోటప్పకొండ - కొత్తపాలెం మధ్య నిర్మించిన ఈ రోడ్డుతో శివరాత్రి ఉత్సవాలకు వచ్చే సుమారు లక్షన్నర మంది భక్తుల ప్రయాణ కష్టాలు తీరనున్నాయి. కొత్తపాలెం గ్రామ పరిసరాల్లోని రైతులకు, గోనేపూడి పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు ఇబ్బందులు తొలగనున్నాయి. రోడ్డు ప్రారంభోత్సవం సందర్భంగా గోనేపూడి పాఠశాల విద్యార్థులు పవన్ కల్యాణ్‌ని కలిసి తమ కోసం రహదారి సౌకర్యం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. గోనేపూడి జిల్లా పరిషత్ పాఠశాలకు క్రీడా మైదానంతోపాటు సౌకర్యాలు కల్పించాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, జనసేన నరసరావుపేట ఇంచార్జ్, రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలాని, జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా తదితరులు పాల్గొన్నారు.

గిరిప్రదక్షణ మార్గం లే అవుట్ పరిశీలన

త్రికోటేశ్వర స్వామి దర్శనానంతరం ఆలయ ప్రాంగణంలో కొండ చుట్టూ గిరిప్రదక్షణ మార్గం నిర్మాణానికి సంబంధించి రూపొందించిన లే అవుట్‌ని డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ పరిశీలించారు. పల్నాడు రేంజ్ డీఎఫ్ఓ జి. కృష్ణప్రియ అటవీ మార్గంలో రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయాల్సిన ప్రదేశాన్ని చూపించారు. అటవీశాఖ నుంచి ఇవ్వాల్సిన అనుమతుల ప్రక్రియను వివరించారు. కోటప్పకొండ గిరిప్రదక్షణకు వచ్చే భక్తుల సంఖ్య రాను రాను పెరుగుతున్న నేపధ్యంలో త్వరితగతిన గిరిప్రదక్షణ మార్గం నిర్మాణ ప్రక్రియ పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఈ సందర్భంగా పవన్ అధికారులకు ఆదేశించారు.

వనవిహారి పార్క్ సందర్శన

అనంతరం కోటప్పకొండ ఘాట్ రోడ్డులో అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వనవిహారి జింకల పార్కును పవన్ కల్యాణ్ సందర్శించారు. పార్కులోనికి వెళ్లి జింకలకు స్వయంగా ఆహారం అందించారు. ఈ జింకల పార్కులో మచ్చల జింకలు ఉన్నాయని, జింకల సంరక్షణకు, వాటికి ఇబ్బందులు కలగకుండా పర్యాటకుల సందర్శనకు ఏర్పాట్లు చేసినట్టు అటవీశాఖ అధికారులు ఆయనకు వివరించారు. వనవిహారి పార్కుకు అనుసంధానంగా ఉన్న అటవీ భూభాగాన్ని పార్కులో ఉన్న వివిధ రకాల పక్షి జాతుల వివరాలు తెలియజేశారు. పార్కులో ఉన్న వృక్ష జాతుల వివరాలు, వాటి వల్ల కలిగే ఉపయోగాలను పవన్ అటవీశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పార్క్ సందర్శన నిమిత్తం ఏర్పాటు చేసిన ట్రైన్ ను పరిశీలించి, దాని నిర్వహణ వివరాలు అడిగి తెలుసుకున్నారు.



# కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామిని దర్శించుకున్న డిసిఎం పవన్‌కల్యాణ్

### గురుబల ప్రాప్తి కలగాలంటూ ఆశీర్వదించిన అర్చక స్వాములు

**గుంటూరు, జనవరి 22 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రముఖ శైవ క్షేత్రం కోటప్పకొండను సందర్శించారు. గురువారం కోటప్పకొండలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు విచ్చేసిన ఆయన త్రికోటేశ్వరస్వామి వారిని దర్శించుకుని, మధ్యాహ్న వేళ ప్రత్యేక పాదాభిషేక సేవలో పాల్గొన్నారు. అర్చక స్వాములు మేధా దక్షి ణామూర్తి స్వరూపుడైన కోటయ్య స్వామికి పాదాభిషేకం చేసి, పుణ్య జలాన్ని శిరస్సుపై చల్లారు. పవన్ కల్యాణ్ స్వామి వారికి పట్టు వస్త్రాలు, ఫల ప్రసాదం సమర్పించారు. పాదాభిషేకానంతరం పవన్ కల్యాణ్‌కి వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. కొటప్పకొండ ఆలయ వంశపారంపర్య ధర్మకర్త శ్రీ రాజా మల్రాజు రామకృష్ణ ఆధ్వర్యంలో ఆలయ అధికారులు స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు. అంతకు ముందు ఆలయానికి విచ్చేసిన పవన్ కల్యాణ్‌కి ఆలయ ముఖ్య అర్చకులు, దేవాదాయశాఖ ఆర్జేసీ చంద్రశేఖర్ ఆజాద్, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖరరావు అధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సంప్రదాయబద్ధంగా తలపాగా చుట్టగా, ఆలయం చుట్టూ ప్రదక్షి ణ చేసి ఉత్తరద్వారం నుంచి లోనికి ప్రవేశించారు. శాస్త్రోక్తంగా పాదాభిషేకాదులు నిర్వహించారు. పవన్ కల్యాణ్‌తోపాటు ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, స్థానిక శాసన సభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ కళ్యాణం శివశ్రీనివాస్, పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా, మాజీ శాసన సభ్యులు కిలారు రోశయ్య, జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంటేశ్వరరావు, నియోజకవర్గ ఇంచార్జ్ సయ్యద్ జిలానీ తదితరులు స్వామివారి పూజలో పాల్గొన్నారు.

# ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన భార్య

### - బిర్యానీలో నిద్రమాత్రలు కలిపి తినిపించిన వైనం
### - గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం చిలువూరులో దారుణం

**గుంటూరు, జనవరి 22, ప్రభాతవార్త ప్రతినిధి:** అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భావించి తాళికట్టిన భర్తనే తన ప్రియుడి సహాయంతో హతమార్చిన భార్య వైనం వెలుగు చూసింది. వివరాలిలా ఉన్నాయి. గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం చిలువూరులో రెండు రోజుల క్రితం లోకం శివనాగరాజు అనే వ్యక్తి అనుమానస్పద మృతి చోటుచేసుకుంది. 2007లో లక్ష్మీ మాధురి అనే మహిళతో వివాహం జరిగింది. ఇద్దరు పిల్లలతో కలిసి శివనాగరాజు జీవనం సాగిస్తున్నాడు. కాగా లక్ష్మీమాధురి విజయవాడలోని ఒక సినిమా థియేటర్‌లో టికెట్ కౌంటర్‌లో పనిచేస్తున్న క్రమంలో గోపి అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. అదికాస్తా అతనితో వివాహేతర సంబంధానికి దారితీసింది. ఇదిలా ఉండగా, లక్ష్మీమాధురి తన భర్త చేస్తున్న ఉల్లిపాయల వ్యాపారం నచ్చక, భర్తను హైదరాబాద్‌లో గోపి నిర్వహిస్తున్న కారు ట్రావెల్స్‌లో ఉద్యోగం చేసేందుకు పంపించింది. కొద్ది రోజుల తర్వాత శివనాగరాజు సొంత గ్రామానికి తిరిగి రావటంతో, అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని ఎలాగైనా అతని అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలో రాత్రి బిర్యానీ వండి 20 నిద్రమాత్రలు కలిపి భర్తకు వడ్డించింది. భర్త గాఢనిద్రలోకి వెళ్లా ప్రియుడిని ఇంటికి పిలిపించి అతనితో కలిసి తన భర్తను హత్యచేసింది. శివనాగరాజు ఛాతీపై గోపీగా కూర్చొనగా, భర్త ముఖంపై దిండుతో కప్పేసి ఊపిరాడకుండా చేసి హతమార్చారు. దీన్ని గుండెపోటుతో తన భర్త మరణించాడని ఇరుగుపొరుగును నమ్మించే ప్రయత్నం చేసింది. చివరకు మృతుడి చెవినుంచి రక్తం రావటం గమించిన పోలీసులు భార్య మాధురిగా విచారించగా, హత్య చేసినట్టు తేలింది.

# భీమవరంలో నేడు కవి అఫ్సర్‌కు భావ కవితోద్యమ నేత ఉమర్ ఆలీషా స్మారక పురస్కారం ప్రదానం



**విజయవాడ,జనవరి 22.ప్రభాతవార్తప్రతినిధి:** భావ కవితోద్యమ నేతగా ప్రసిద్దులు ఉమర్ ఆలీషా స్మారక వార్షిక అవార్డు ఈ ఏడాది కవి.రచయిత, ఆచార్యుడు అఫ్సర్‌కు లభించింది.555 ఏళ్ళ పూర్వం పిఠాపురంలో నెలకొల్పబడిన శ్రీవిశ్వవిజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠానికి డాక్టర్ ఉమర్ ఆలీషా 1928 నుంచి 1945 వరకు షష్ఠ పీఠాధిపతిగా వ్యవహరించారు. భావకవిగా,వక్తగా అవధానిగా, ఎంపీగా ప్రసిద్దులు 33 ఏళ్ళగా ఆయన పేరిట డాక్టర్ ఆలీషా అవార్డులు ఆయన వర్ధంతి రోజు అందిస్తోంది.వీటితో పాటు శ్రీహుసేన్ షా పురస్కారాలు అందజేస్తారు.ప్రతి ఏటా జనవరి 23న(కరోనా కాలంలో తప్పించి) పశ్చిమగోదావరి జిల్లాలో అవార్డులను ఎంపిక చేసిన వారికి ప్రధానం చేస్తున్నారు.ఇప్పటి వరకు అభ్యుదయ రచయిత,సాహిత్య విమర్శకుడు డాక్టర్ అద్దేపలి రామ్మోహనరావు,మేడసాని మోహన్,ఆచార్య కొలవెన్ను మలయవాసిని, డాక్టర్ అచ్చయ్యకుమార్(మలేషియా), రావూరి భరద్వాజ, కాళీపట్టణం రామారావు,ఆవుల మంజులత,.కానుకుంట్ల చంద్రబోసు.మండలి బుద్ధప్రసాద్‌లకు తదితరులు శ్రీహుసేన్ షా పురస్కారాలు అందుకున్నారు.ఇక ఉమర్ ఆలీషా అవార్డులను డాక్టర్ గరికపాటి నరసింహారావు, శ్రీకిరణ్‌ప్రభ,విశ్రాంతి ఐపిఎస్ అధికారి వివి లక్ష్మీనారాయణ, విశ్వర్షి డాక్టర్ వాసలి వసంతకుమార్, సయ్యద్ నశీర్ అహమ్మద్, ఆచార్య బేతవోలు రామబ్రహ్మం అందుకున్నారు.ఈ ఏడాది ఉమర్‌ఆలీషా అవార్డును తెలుగు,ఆంగ్లకవి,సూఫీ సిద్దాంతకర్త ఆచార్య అఫ్సర్‌కు ఇస్తున్నట్లు నిర్వాహక కమిటీ ప్రతినిధి దాయన సురేష్ చంద్రజీ,త్సవటపల్లి మురళీకృష్ణలు తెలిపారు.

# న్యూసౌత్‌వేల్స్‌లో కాల్పులు.. ముగ్గురు మృతి

**న్యూసౌత్‌వేల్స్,జనవరి 22:** ఆస్ట్రేలియాలోని న్యూ సౌత్ వేల్స్ రాష్ట్రంలో కాల్పులు కలకలం రేపాయి. దుండగులు జరిపిన కాల్పుల్లో ముగ్గురు మృతి చెందారు. మరొకరు గాయపడ్డారు. కాల్పులు జరిగిన లేక్ కార్గేలిగో ప్రాంతంలో ప్రస్తుతం సహాయక చర్యలు జరుగుతున్నాయి. ఈ ప్రాంతంలో దాదాపు 15 వందల మంది నివాసం ఉంటున్నట్లు తెలుస్తోంది. గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరిపి అక్కడి నుంచి పరారైనట్లు సమాచారం అందుతోంది. మృతుల్లో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారు. ప్రస్తుతం నిందితుల్ని పట్టుకునే పనిలో పోలీసులు_ఉన్నారు. ఆస్ట్రేలియా మరోసారి కాల్పుల మోతతో అట్టుడికింది. గతేడాది డిసెంబర్ 14 న సిడ్నీలోని బోండీ బీచ్ లో కాల్పులు జరిగిన విషయం తెలిసిందే. ఈ ఉగ్రదాడిలో 16 మంది మృతి చెందారు. మరో 40 మంది గాయపడ్డారు. ఈ కేసులో తండ్రీకొడుకులే ఘటనకు పాల్పడినట్లు దర్యాప్తు సంస్థలు తేల్చాయి. అయితే సిడ్నీ ఉగ్రదాడి మృతులకు నివాళిగా ఆస్ట్రేలియా జాతీయ సంతాప దినం పాటిస్తున్న రోజే తాజాగా మరోసారి కాల్పులు జరగడం ఆందోళనకరంగా మారింది. ఆస్ట్రేలియా సౌత్ వేల్స్ రాష్ట్రంలోని లేక్ కార్గేలిగో ప్రాంతంలో కాల్పుల మోత మోగింది. ఈ కాల్పుల్లో ముగ్గురు మృతి చెందారు. మరొకరికి గాయాలయ్యాయి. మృతుల్లో ఇద్దరు మహిళలు కూడా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఇక ఘటనానంతరం దుండగులు అక్కడినుంచి పరారైనట్లు తెలుస్తోంది. ఈ ఘటన నేపథ్యంలో పోలీసులు.. స్థానికులను అప్రమత్తం చేశారు. ఘటన జరిగిన ప్రాంతం ఆస్ట్రేలియా రాజధాని సిడ్నీకు 611 కిలోమీటర్ల దూరంలో ఉంది. స్థానిక ప్రజలు ఇళ్లలోనే ఉండాలని బయటకు రావొద్దని అధికారులు సూచనలు చేశారు. ఇక గతంలో బోండీ బీచ్ ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో ఇది ఉగ్ర దాడేనా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

# హత్య కేసులో నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష

**సోమల, జనవరి 22 (ప్రభాతవార్త)** 10 సంవత్సరాల క్రితం చిత్తూరు జిల్లాలోని సోమల మండలం ఇరికి పెంట పంచాయితీ ఎర్రమిట్టలో జరిగిన దారుణ హత్య కేసులో నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ మదనపల్లి రెండవ అదనపు జిల్లా సెషన్ కోర్టు తీర్పునిచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి ఎర్ర మిట్టకు చెందిన కమలమ్మకు వీరపల్లి శ్రీనివాస నాయుడుకు భూతగాద ఉంది. ఈ క్రమంలో 2016 జనవరి 16వ తేదీ కమలమ్మ ఆమె కుమార్తెలు పొలం వద్ద ఉండగా ముందుగానే కత్తితో అక్కడికి వచ్చిన శ్రీనివాస నాయుడు ఆమెపై కత్తితో దాడి దిగాడు. దీంతో తీవ్ర గాయాలైన కమలమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో సోమల పోలీసులు హత్య కేసును నమోదు చేసి శ్రీనివాసన్ నాయుడు గంగులమ్మలను ముద్దాయిలుగా చూపారు. 10 సంవత్సరాల పాటు కేసు కోర్టులో నడిచింది. గురువారం కోర్టు తీర్పు వెలబడింది నిలబడింది. శ్రీనివాసులు నాయుడుకు యావజ్జీవ కారాగార శిక్ష మరియు గంగులమ్మకు 12వేల రూపాయలు జరిమానా తో పాటు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ కోర్టు తీర్పునిచ్చిందిముద్దాయిలను మదనపల్లి సబ్ జైలుకు తరలించారు

# కాణిపాకంలో శ్రీమహాసరస్వతి యాగముకు విస్తృత ఏర్పాట్లు

**కాణిపాకం, జనవరి 22 ప్రభాతవార్త:** మాఘ శుద్దపంచమి (వసంత పంచమి) సందర్భంగా సత్య ప్రమాణాల దేవుడు కాణిపాకం శ్రీవినాయకుని చెంత శుక్రవారం శ్రీమహాసరస్వతి యాగమును నిర్వహించనున్న సందర్భంగా దేవస్థానం అధికారులు భారీ ఏర్పాటు చేపడుతున్నారు. దేవస్థానం ఆస్థాన మండపంలో ఉదయం 9 గంటలకు ఈయాగమును అర్చకులు, వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. ఈఏడాది 10వ తరగతి పరీక్షలకు హాజరగు విద్యార్థిని విద్యార్థులు పెద్దఎత్తున తరలివచ్చే అవకాశం వుండడంతో వారికి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా దేవస్థానం ఏర్పాట్లు చేస్తోంది. ఈమేరకు ఆలయ ఛైర్మన్ వి.మణినాయుడు, ఈఓ పెంచల కిషోర్‌లు ఆలయ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో కలసి స్థానిక ఆస్థాన మండపంలో చేపట్టవలసిన ఏర్పాట్లను గురించి పరిశీలించారు. ఈసందర్భంగా ఈఓ ఇంజనీరింగ్ అధికారులు, ఆలయ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈఈ వెంకట నారాయణ, ఏఈఓ రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# అభ్యసన సామర్థ్యాలతో అబ్బురపరిచిన విద్యార్థులు

### ఆర్.బి.ఐ మాజీ గవర్నర్ ప్రశంస

**గజపతినగరం (విజయనగరం జిల్లా), జనవరి 22, ప్రభాతవార్త** తమ అభ్యసన సామర్థ్యాలతో ఆర్.బి.ఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు మనసును గెలుచుకున్నారు మండలంలోని గంగ చొల్లపెంట మోడల్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులు. గురువారం తన సందర్శనలో భాగంగా గంగ చొల్లపెంట ఆదర్శ పాఠశాలకు ఆర్బిఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు వచ్చారు. ముందుగా మూడవ తరగతి విద్యార్థులను గణితంలో సమస్యలను బోర్డుపై ఇచ్చి సమాధానాలు రాయమనగా విద్యార్థులు టకటక ఆన్సర్ చేశారు. అలాగే జనరల్ నాలెడ్జ్ పైన సంధించిన ప్రశ్నలకు అదే రీతిలో సమాధానాలు చెప్పిన విద్యార్థులు స్పందనకు సుబ్బారావు ముచ్చటపడ్డారు.ఐదవ తరగతి విద్యార్థులకు జామెంట్రీ, ఎల్సిఎం, హెచ్సిఎఫ్ లను రాయించారు. ఇలా ఏ ప్రశ్నలు అడిగినా విద్యార్థులు సమాధానాలు చెప్పడంతో విద్యార్థులను ఇందుకు కారకులైన ఉపాధ్యాయులను, అలాగే మండల విద్యాశాఖ అధికారులను సుబ్బారావు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి యు. మాణిక్యం నాయుడు, మండల విద్యాశాఖ అధికారులు ఎస్. విమలమ్మ,అల్లు వెంకటరమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రామచంద్ర యాదవ్ సెక్యూరిటీ కానిస్టేబుల్ ఆత్మహత్య

**పుంగనూరు, జనవరి 22 ప్రభాతవార్త** భారతీయ చైతన్య యువజన పార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం వై క్యాటగిరి కు చెందిన కానిస్టేబుల్ కేచెన్నారెడ్డి గురువారం రాత్రి తనకు కేటాయించిన గదిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. చిత్తూరు జిల్లా పుంగనూరు కి చెందిన బోడె రామచంద్ర యాదవ్ బీసీవై పార్టీ ఏర్పాటు చేసుకుని తన సంరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వాన్ని కోరడంతో ఆయనకు వై క్యాటగిరి రక్షణను కేంద్ర ప్రభుత్వం అందించింది. ఈ నేపథ్యంలో ఆయన వ్యక్తిగత సంరక్షకులలో కానిస్టేబుల్ హోదాలో ఉన్న చెన్నారెడ్డి తమకు కేటాయించిన గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఆయన సహచర సిబ్బంది గమనించారు. విషయం తెలుసుకున్న వెంటనే పుంగనూరు సిఐ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఆత్మహత్య చేసుకున్న చెన్నారెడ్డి భౌతిక కాయాన్ని పోస్టుమార్టం నిమిత్తం పుంగనూరు ప్రభుత్వ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. దీనికి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది.

# మొరాదాబాద్‌లో పరువు హత్య

### వేరే కులం వాడితో ఉందని తల్లితండ్రులు ఇద్దరినీ హత్యచేసిన వైనం

**మొరాదాబాద్,యుపి,జనవరి 22:** రాష్ట్రంలోని మొరాదాబాద్‌లో వేరువేరు కులాలకు చెందిన ఇరువురు ప్రేమికులు కలిసి ఉన్న తరుణంలో యువతి కుటుంబసభ్యులు ఒక్కసారిగా పట్టుకుని ముందు ప్రేమికుడిని తర్వాత యువతిని ఘోరంగా నరికి చంపేసారు. ఇద్దరూ క్షమాపణలు కోరినా అవేమీ పనిచేయలేదు. యువతి ఇంటికి వచ్చి ఆమెను కలిసేందుకు ప్రయత్నించిన యువకుడిని ముందు పట్టుకుని ఒకపారతో ముందు యువకుడిని తర్వాత యువతిని హతనయచేసారు. హత్య తర్వాత వారి మృతదేహాలు ఇంటినుంచి రెండుకిలోమీటర్ల దూరంలో ఉన్న గగన్ నది ఒడ్డున గొయ్యి తవ్వి పూడ్చిపెట్టారు. ఎదురెదురుగా ఉండే వీరి ఇళ్లల్లో ఈ సంఘటన కలకలం రేపింది. యువకుడి కుటుంబం మిస్సింగ్ ఫిర్యాదుచేయడంతో 24 గంటల తర్వాత ఈ ఉదంతం బయటపడింది. రెండువర్గాలసమస్యకారణంగా గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. మృతుడు అర్మాన్ సోదరుడు మహ్మద్ హనీఫ్ ఫిర్యాదు ఆధారంగా యువతి సోదరులు రింకు, రాజారాం, సతీష్‌లపై హత్యానేరం నమోదుచేసారు. సతీష్‌ను అదుపులోకి తీసుకున్నామని దర్యాప్తును ప్రారంభించినట్లు తెలిపారు. అర్మాన్ అదే గ్రామంలోని గణపత్‌కుమార్తె కాజల్‌తో రెండేళ్లుగా ప్రేమ వ్యవహారంలో ఉన్నట్లు తేలింది. ఆదివారం రాత్రి కాజల్‌ను కలిసేందుకు ఆమె ఇంటికి వెళ్లాడు. యువతి తల్లితండ్రులు గమనించి వారిని పట్టుకుని కొట్టారు. తప్పించుకోవాలనిచూసినా బందీలుగా పట్టుకున్నారు. ఆ తర్వాత ఇద్దరినీ హత్యచేసి దూరంగా పాతిపెట్టడం గ్రామంలో ఉద్రిక్తతలకు తెరలేపింది.

# రీసైక్లింగ్ పరిశ్రమలకు 40 శాతం రాయితీ


## ఎపి కాలుష్య నియంత్రణ బోర్డు చైర్మన్ కృష్ణయ్య




:ఆంధ్రప్రదేశ్ ఏపీ కాలుష్య నియంత్రణ బోర్డు చైర్మన్ డాక్టర్ పి. కృష్ణయ్య.ఇతర అధికారులు

**విజయవాడ,జనవరి 22,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీలో రీసైక్లింగ్ పరిశ్రమలను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం వరకు ప్రోత్సాహకాలను అందిస్తోందని ఆంధ్రప్రదేశ్ ఏపీ కాలుష్య నియంత్రణ బోర్డు చైర్మన్ డాక్టర్ పి. కృష్ణయ్య తెలిపారు. రాజస్థాన్
లోని జైపూర్ లో జరిగిన అంతర్జాతీయ మెటల్ రీసైక్లింగ్ కాన్ఫరెన్స్ ఎక్స్‌పోకు రాష్ట్రం తరపున డాక్టర్ పి. కృష్ణయ్య పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో దేశం నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా పలువురు నిపుణులు, పరిశ్రమల ప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు. కార్యక్రమం అనంతరం ఏపీ రీసైక్లింగ్ మోడల్ గురించి ఇంకా రాష్ట్ర కొత్త విధానాల గురించి ఆయన ఈటీవీ భారత్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు.
ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించడానికి పరిశ్రమలకు భూమి కేటాయింపులు, పలు రకాల సౌకర్యాలను ప్రభుత్వం అందిస్తున్నట్లు వివరించారు. ఇంకా ఇది ఒక ముఖ్యమైన అంతర్జాతీయ సమావేశం అని, ఇక్కడ పరిశ్రమలు, సాంకేతికత ఆవిష్కరణలకు సంబంధించిన వివిధ అంశాలను చర్చించామని వివరించారు. ఎగ్జిబిషన్ లో జరిగిన సమావేశంలో అధునాతన సాంకేతికతలను ప్రదర్శించారని ముఖ్యంగా, రీసైక్లింగ్‌కు సంబంధించిన ఆధునిక సాంకేతికతలు దృష్టిని ఆకర్షించాయని చెప్పారు. ఇటువంటి వేదికలు సాంకేతిక సమాచారాన్ని పంచుకోవడే కాకుండా రాష్ట్రాల తరపున ఒకరి అనుభవాలను మరొకరు నేర్చుకోవడానికి, తెలుసుకోవడానికి తోడ్పడతాయని చెప్పారు. రీసైక్లింగ్ అనేది పర్యావరణ అనుకూల ప్రక్రియ అని డాక్టర్ పి. కృష్ణయ్య వివరించారు. వ్యర్థాల నిర్వహణ, వనరుల పునర్వినియోగం పర్యావరణ పరిరక్షణకు ఎలా దోహదపడుతుందనే దానిపై ప్రజలకు అవగాహన కల్పించడమే ప్రాథమిక లక్ష్యమని వివరించారు. ఈ సమావేశం నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా వ్యవస్థీకృత రీసైక్లింగ్‌ను నిర్ధారించడానికి ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలో కొత్త రీసైక్లింగ్ విధానాన్ని అభివృద్ధి చేసిందని కృష్ణయ్య వెల్లడించారు.
రీసైక్లింగ్ ఆధారిత సాంకేతిక పరిజ్ఞానాలను అనుసరించడం వల్ల వ్యర్థాలను ఎలా వినియోగించుకోవాలో తెలుస్తుందని తద్వారా వాటిని సులభంగా పారవేయడానికి బదులుగా తిరిగి ప్రాసెస్ చేయవచ్చు అని డాక్టర్ కృష్ణయ్య అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం అలాగే విద్యాసంస్థలు, రీసైక్లింగ్ పరిశ్రమల చురుకైన భాగస్వామ్యం ద్వారా ఈ ప్రక్రియ మరింత సులభతరం అవుతుందని తెలిపారు. వ్యర్థాలు కేవలం నిరుపయోగకరంగా ఉండకుండా ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం రెండింటికీ ప్రయోజనకరంగా ఉండేలా చూసుకోవడమే ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని చెప్పారు. రాష్ట్రాలు, దేశాలను స్థిరమైన అభివృద్ధి వైపు ముందుకు తీసుకెళ్లడంలో ఇటువంటి అంతర్జాతీయ సమావేశాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని కృష్ణయ్య అన్నారు.

# టోక్యో ఆటోమోటివ్ వరల్డ్ ఎక్స్‌పోలో మెరిసిన శ్రీసిటీ



శ్రీసిటీ స్టాల్‌ని సందర్శిస్తున్న జపాన్, ఇండియా కంపెనీలు

**సత్యవేడు, జనవరి 22 ప్రభాతవార్త:** దేశంలోని ప్రముఖ పారిశ్రామిక నగరం శ్రీసిటీ, జపాన్‌లోని టోక్యోలో జరిగిన ఆటోమోటివ్ వరల్డ్ ఎక్స్‌పో 2026లో పాల్గొని ప్రపంచ స్థాయిలో ప్రధాన వ్యాపార గమ్యస్థానంగా తన ప్రాధాన్యతను చాటుకుంది. జనవరి 21 నుంచి 23 వరకు జరిగే ఈ ప్రదర్శన ఆసియాలోనే అతి పెద్ద ఆటోమోటివ్ టెక్నాలజీ ఎక్స్‌పో కాగా ఇందులో దాదాపు 1,850 కంపెనీలు పాల్గొనడంతో పాటు 92,000 మందికి పైగా సందర్శకులు హాజరయ్యే అవకాశం ఉందని నిర్వాహకుల అంచనా. ఇసుజు, ఆల్‌స్టోమ్ వంటి ప్రముఖ ఆటోమోటివ్ రంగ సంస్థలు, అనేక ఆటోమోటివ్ విడి భాగాల తయారీ సంస్థలతో, విభిన్న రంగాల మొత్తం 245 పరిశ్రమలకు గ్లోబల్ హబ్‌గా శ్రీసిటీ తన స్థానాన్ని చాటుకుంది. ఆధునిక మౌలిక సదుపాయాలు, బలమైన జపాన్ పెట్టుబడులతో శ్రీసిటీ ప్రస్తుతం భారతదేశంలో రెండవ అతి పెద్ద జపనీస్ ఇండస్ట్రీయల్ టౌన్‌షిప్‌గా నిలిచింది. ఇక్కడ ఇప్పటికే 35కిపైగా జపాన్ కంపెనీలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. దీనిపై స్పందించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, ఈ ఎక్స్‌పో ద్వారా శ్రీసిటీ బలాలను ప్రపంచానికి పరిచయం చేయడంతో పాటు ముఖ్యంగా జపాన్‌తో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకునే అవకాశం లభించిందన్నారు. ఎక్స్‌పోలో ఏర్పాటు చేసిన శ్రీసిటీ స్టాల్‌కి అంతర్జాతీయ ప్రతినిధుల నుంచి విశేష స్పందన లభించింది. మియామా ఎలక్ట్రిక్ సీఈవో యోషిదా, టోరే మాజీ చైర్మన్, జపాన్-ఇండియా అసోసియేషన్ జనరల్ సెక్రటరీ సుయెనాగా, పయోలాక్స్ మేనేజింగ్ డైరెక్టర్ తదితరులు శ్రీసిటీ స్టాల్‌ని సందర్శించారు. టయోటా, హోండా, నిస్సాన్, సుజుకి, టెస్లా, బోష్, డెన్సో, పానాసోనిక్, ఆటోమోటివ్ సిస్టమ్స్ వంటి ప్రముఖ గ్లోబల్ కంపెనీలు కూడా ఎక్స్‌పోలో పాల్గొన్నాయి. ప్రముఖ పారిశ్రామిక కేంద్రంగా శ్రీసిటీ ఖ్యాతిని మరింత పెంచిందని వ్యాఖ్యానించారు. ఆటోమోటివ్ సహా అనేక తయారీ రంగాల్లో శ్రీసిటీ వేగవంతమైన ప్రగతి, ప్రాధాన్యతను శ్రీసిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్(మార్కెటింగ్) ఆర్.శివశంకర్ వివరించారు.

# దుర్గమ్మ ఆలయంలో నేడు వసంత పంచమి వేడుకలు

**ఇంద్రకీలాద్రి, జనవరి 22, ప్రభాతవార్త :** దుర్గమ్మవారి ఆలయంలో నేడు వసంత పంచమి వేడుకలు నిర్వహిస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. సాక్షాత్తు చదువులతల్లి శ్రీ సరస్వతి మాత అలంకారంలో దుర్గమ్మవారు అనుగ్రహించే ఈ పర్వదినాన సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహిస్తామన్నారు. సాయంత్రం 7 గంటల వరకు యూనిఫారం, గుర్తింపుకార్డుతో వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు ఉచిత దర్శనం, 6వ అంతస్థులో శ్రీ అమ్మవారి ప్రసాదంగా పెన్ను, లడ్డూ ప్రసాదం, శక్తికంకణం, శ్రీ అమ్మవారి ఫోటో అందిస్తామన్నారు. 6వ అంతస్థులో ఉచితంగా 500 మందికి అక్షరాభ్యాసం చేసే అవకాశం కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా దుర్గమ్మవారు జ్ఞానప్రదాయిని శ్రీ సరస్వతి మాతగా దర్శనమిస్తారన్నారు. అలాగే సరస్వతి హోమం నిర్వహిస్తామన్నారు.

- శ్రీ అమ్మవారి సేవగా పారిశుద్ధ్యం:

దుర్గమ్మవారి ఆలయంలో పారిశుద్ధ్యం పని శ్రీ దుర్గమ్మవారి సేవగా చేయాలని ఇఓ వికె శీనా నాయక్ అన్నారు. గురువారం పారిశుద్ధ్య కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భక్తులకు ఆలయ ప్రాంగణంలో పవిత్రత, ఆద్యాత్మికతను అందించడానికి పారిశుద్ధ్య కార్మికులు నిరంతరం ఆలయాన్ని పరిశుభ్రంగా వుంచాలన్నారు. కార్మికులు తమ సమస్యలను తెలిపితే పరిష్కరిస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు.

- నిత్యాన్నదానానికి విరాళం:

దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన ఎ ద: కా ని కి రూ.1,00,000ల విరాళాన్ని విజయవాడ పోరంకికి చెందిన దోనేపూడి దుర్గాప్రసాద్ కుటుంబసభ్యులతో కలిసి గురువారం అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనం కల్పించిన అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటో అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.



దాతలకు దుర్గమ్మవారి చిత్రపటం అందిస్తున్న దృశ్యం

# కోడికత్తితో మహిళ ముక్కుకోసిన ప్రియుడు

**గుంటూరు, జనవరి 22, ప్రభాతవార్త ప్రతినిధి:** పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో ఘోరమైన సంఘటన చోటుచేసుకుంది. పిడుగురాళ్ల పట్టణం మారుతినగర్‌లో మహిళపై కోడికత్తితో దాడి చేసి ముక్కు కోసిన ప్రియుడు ఉదంతం వెలుగు చూసింది. కొంతకాలంగా ప్రియుడితో దూరంగా ఉండటంతో ...కక్ష కట్టి ఇంట్లో నిద్రిస్తున్న తనపై కత్తితో దాడి చేసి ముక్కు కోశాడని బాధితురాలు ఆరోపించింది.
స్థానిక 108కు సమాచారం అందించటంతో ఆమెను నరసరరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

23-1Pg5.qxd:23-1Pg5.qxd 1/1/02 5:57 AM Page 1



# కర్ణాటకలోనూ గవర్నర్ సీన్ రిపీట్

## రెండు వ్యాక్యాలు చదివి అసెంబ్లీ నుంచి వాకౌట్

## బడ్జెట్ సమావేశాలకు ముందు కీలక పరిణామం




**బెంగళూరు, జనవరి 22:** కర్ణాటక అసెంబ్లీలో ఇవాళ గందరగోళం నెలకొన్నది. గవర్నర్ థావర్‌చాంద్ గెహ్లాట్ కేవలం రెండు లైన్ల ప్రసంగాన్ని మాత్రమే చదివి వినిపించారు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనపై విమర్శలు చేసింది. కేవలం ప్రారంభ పంక్తులు మాత్రమే చదవి గెహ్లాట్ తన ప్రసంగాన్ని ముగించేశారు. ఆర్థికంగా, సామాజిక అభివృద్ధి పరిచేందుకు తన రాష్ట్రం కట్టుబడి ఉందని, జై హింద్ జై కర్ణాటక అని ఆయన హిందీలో ప్రసంగాన్ని చదివి వినిపించారు. గవర్నర్ థావర్‌చాంద్ తన ప్రసంగాన్ని అర్ధాంతరంగా ముగించడంతో కాంగ్రెస్ సభ్యులు విస్మయం వ్యక్తం చేశారు. షేమ్ షేమ్ అని కాంగ్రెస్ సభ్యులు నినాదాలు చేశారు. రాజ్యాంగాన్ని గవర్నర్ గెహ్లాట్ ఉల్లంఘించారని సిఎం సిద్ధరామయ్య అన్నారు. ప్రభుత్వం రాసిచ్చిన పూర్తి ప్రసంగాన్ని ఆయన చదవలేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వానికి కీలుబొమ్మగా గవర్నర్ గెహ్లాట్ మారినట్లు పేర్కొన్నారు. గవర్నర్ ప్రవర్తన పట్ల సుప్రీంకోర్టును ఆశ్రయించే ఆలోచనలో ఉన్నట్లు సిఎం సిద్ధరామయ్య తెలిపారు. కర్ణాటక సర్కారు రూపొందించిన ప్రసంగంలోని 11 పేరాలపై గవర్నర్ థావర్‌చాంద్ అభ్యంతరాలు వ్యక్తం చేశారు.

గవర్నర్ గెహ్లాట్ తీరుపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మండిపడుతుండగా బిజెపి ఎమ్మెల్యేలు గవర్నర్ సరైన నిర్ణయం తీసుకున్నారంటూ సమర్థిస్తున్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సభలో గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ ప్రసంగించాల్సి ఉంది. సాధారణంగా ప్రభుత్వం రాసిచ్చిన ప్రసంగం కాపీని గవర్నర్ సభలో చదువుతారు. ఈ సంప్రదాయం మేరకు సిద్ధరామయ్య ప్రభుత్వం గవర్నర్‌కు ప్రసంగం కాపీ అందించింది. అయితే, అందులో ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి చేసిన మార్పులను వ్యతిరేకించింది. కేంద్రం తీరుకు నిరసనగా రాష్ట్ర ప్రభుత్వం చేసిన తీర్మానాన్ని ఈ ప్రసంగం కాపీలో ప్రస్తావించింది.

దీనిని చదివేందుకు నిరాకరించిన గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ సింపుల్‌గా రాష్ట్రం ప్రగతి మార్గంలో నడుస్తోంది సమావేశాలు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నా అంటూ ప్రసంగాన్ని ముగించేశారు. ఆపై సభలో నుంచి వెళ్లిపోతుండగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆయనను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. గవర్నర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇది రాజ్యాంగ వ్యతిరేక చర్య అని సిఎం సిద్ధరామయ్య కూడా గవర్నర్‌పై మండిపడ్డారు. అయితే, కేంద్రానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాసిచ్చిన ప్రసంగాన్ని చదవకూడదని గవర్నర్ సరైన నిర్ణయం తీసుకున్నారంటూ బిజెపి ఎమ్మెల్యేలు సమర్థించారు. కేంద్ర ప్రభుత్వాన్ని అవమానించాలన్న కాంగ్రెస్ కుటిల ప్రయత్నాన్ని సరిగ్గా తిప్పికొట్టారంటూ గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్‌ను బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బీవై విజయేంద్ర కొనియాడారు. గవర్నర్ పట్ల కాంగ్రెస్ ఎమ్మెల్యేల ప్రవర్తనకు సిఎం సిద్ధరామయ్య క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# సిక్కు అల్లర్ల కేసులో సజ్జన్ కుమార్ నిర్దోషి

## ఢిల్లీ కోర్టు సంచలన తీర్పు



**న్యూఢిల్లీ, జనవరి 22:** సిక్కు వ్యతిరేక అల్లర్లకు సంబంధించిన మరో రెండు కేసులలో కాంగ్రెస్ మాజీ ఎంపీ సజ్జన్ కుమార్‌కు ఊరట లభించింది. ఆయనను నిర్దోషిగా ఢిల్లీ కోర్టు గురువారం ప్రకటించింది. ప్రత్యేక న్యాయమూర్తి దిగ్ వినయ్ సింగ్ ఈ తీర్పును వెల్లడించారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ హత్య తర్వాత సిక్కు వ్యతిరేక అల్లర్లు జరి గాయి. 1984 నవంబర్ 1న ఢిల్లీలోని జనక్‌పురిలో జరిగిన హింసలో సోహన్ సింగ్, ఆయన అల్లుడు అవతార్ సింగ్ హత్యకు గురయ్యారు. నవంబర్ 2న వికాస్‌పురిలో గురుచరణ్ సింగ్‌ను నిప్పంటించి చంపారు. నాడు ఢిల్లీలో కీలక కాంగ్రెస్ నేత, ఎంపీ అయిన సజ్జన్ కుమార్ సిక్కు వ్యతిరేక అల్లర్లకు కారణమని ఆరోపణలు వచ్చాయి. 2015 ఫిబ్రవరిలో ఈ రెండు కేసుల దర్యాప్తు కోసం సిట్ ఏర్పాటు చేశారు. 2023 ఆగస్ట్‌లో అల్లర్లకు పాల్పడటం, శత్రుత్వాన్ని ప్రోత్సహించడం వంటి అభియోగా లను కోర్టు సమర్థించింది. అయితే హత్య, నేరపూరిత కుట్ర నేరాల నుంచి ఆయనకు విముక్తి కల్పించింది. తాజాగా ఈ రెండు కేసుల్లో సజ్జన్ కుమార్ నిర్దోషిగా ఢిల్లీ కోర్టు పేర్కొంది. మరోవైపు ఢిల్లీలోని సరస్వతి విహార్ ప్రాంతంలో 1984 నవంబర్ 1న జస్వంత్ సింగ్, ఆయన కుమారుడు తరుణ్‌దీప్ సింగ్ హత్యలకు సంబంధించిన కేసులో గత ఏడాది ఫిబ్రవరి 25న ట్రయల్ కోర్టు సజ్జన్ కుమార్‌కు జీవిత ఖైదు విధించింది. అలాగే ఢిల్లీలోని పాలం కాలనీ ప్రాంతంలో జరిగిన సిక్కు వ్యతిరేక అల్లర్లలో ఐదుగురి మరణానికి కారణమైనందుకు సజ్జన్ కుమార్‌ను దోషిగా ఢిల్లీ హైకోర్టు నిర్ధారించింది. 2018 డిసెంబర్ 17న జీవిత ఖైదు విధించింది. దీంతో ప్రస్తుతం ఆయన జైలు శిక్ష అనుభవిస్తున్నారు. హైకోర్టు తీర్పుపై ఆయన దాఖలు చేసిన అప్పీల్ సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నది.

# భోజ్‌శాలలో హిందూ, ముస్లింలు ప్రార్థనలు చేసుకోవచ్చు



**దార్(ఎంపి),జనవరి 22:** సుప్రీంకోర్టు ఇవాళ కీలక తీర్పు ఇచ్చింది. మధ్యప్రదేశ్‌లోని దార్ జిల్లాలో ఉన్న భోజ్‌శాలకమల్ మోలా మసీదులో హిందువులు, ముస్లింలు కలిసి పూజలు, ప్రార్థనలు చేసుకోవచ్చు అని పేర్కొన్నది. శుక్రవారం వసంత పంచమి రానున్నందున కోరు తీర్పును వెలువరించింది. వసంత పంచమి రోజున సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు హిందువులు పూజలు చేసుకోవచ్చు అని, అలాగే ఆ రోజు మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల మధ్య ముస్లింలు ప్రార్థనలు చేసుకోవచ్చు అని సుప్రీం పేర్కొంది. నమాజ్‌కు వచ్చే ముస్లింలు జిల్లా యాజమాన్యం వద్ద తమ పేర్లను నమోదు చేయాల్సి ఉంటుందని కోర్టు ఆదేశించింది. వసంత పంచమి సందర్భంగా శుక్రవారం భోజ్‌శాలలో సరస్వతీదేవి పూజ నిర్వహించనున్నారు. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి, విపుల్ పాంచోలితో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలు ఇచ్చింది. రెండు వర్గాల ప్రజలు ఒకరికి ఒకరు సహకరించుకోవాలని, రాష్ట్ర, జిల్లా ప్రభుత్వ యాజమాన్యానికి సహకరించాలని కోర్టు పేర్కొన్నది. వసంత పంచమి సందర్భంగా దార్‌లో సుమారు 8వేలమంది పోలీసుల్ని మోహరించారు. అవాంఛిత సంఘటనలు జరగకుండా ఉండేందుకు చర్యలు చేపడుతున్నారు. విష్ణు శంకర్ జైన్ అనే వ్యక్తి పిల్ దాఖలు చేశారు. 2003లోనే ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా ముస్లింల ప్రార్థనల విషయంలో ఆదేశాలు ఇచ్చింది. శుక్రవారం రోజు మధ్యాహ్నం 1 నుంచి 3 మధ్య ప్రార్థనలు చేసుకోవడానికి వీలు కల్పించింది. వసంత పంచమి రోజున హిందువులు పూజలు చేసుకోవచ్చు అని, మంగళవారం కూడా పూర్తి స్థాయిలో పూజలు చేసుకునేందుకు ఏఎస్ఐ అనుమతి ఇచ్చింది.

# లోయలో పడ్డ ఆర్మీ వాహనం

## 10 మంది సైనికులు మృతి, మరో ఆరుగురికి గాయాలు

**శ్రీనగర్, జనవరి 22:** జమ్మూకశ్మీర్‌లోని దోడా జిల్లాలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. భద్రతా సిబ్బందితో వెళుతున్న ఓ వాహనం అదుపు తప్పి లోయలో పడిపోయింది. ఈ ఘటనలో 10 మంది ఆర్మీ సిబ్బంది ప్రాణాలు కోల్పోగా మరి కొందరు గాయపడ్డారు. భదేర్వాహ్ – చంబా రోడ్డులోని ఖన్నీ పర్వత ప్రాంతంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. లోయలో పడిపోయిన బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో 17 మంది భద్రతా సిబ్బంది ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. వెంటనే రంగంలోకి దిగిన ఆర్మీ, పోలీసులు సంయుక్తంగా రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. గాయపడిన వారిని ఉధంపుర్ మిలిటరీ ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు పేర్కొన్నారు.



# గాజా శాంతి మండలి

## దావోస్ వేదికగా ట్రంప్ ప్రకటన

## సభ్య దేశంగా పాకిస్థాన్!

**వాషింగ్టన్, జనవరి 22:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గాజా శాంతి మండలిని ప్రారంభించారు. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో దీనిని అధికారికంగా ప్రకటించారు. 'ప్రతి ఒక్కరు ఈ మండలిలో భాగం కావాలని కోరుతున్నాను. ఐరాసతో సహా అందరితో కలిసి పనిచేస్తాను' అని ఆయన వ్యాఖ్యానించారు. మండలి సభ్య దేశాల్లో పాకిస్థాన్ ఉండటం గమనార్హం. గాజా పునర్నిర్మాణాన్ని, పాలనను పర్యవేక్షించడం కోసం కొన్ని రోజుల క్రితం అధ్యక్షుడు దీని ఏర్పాటు గురించి ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ఈ మండలికి ట్రంప్ ఛైర్మన్. ఆ హోదాలో ఆయన కొంతమంది సభ్యులను మాత్రమే నియమిస్తారని తొలుత అంతా భావించారు. కానీ ఇప్పటివరకు ఆయన 50 మందికిపైగా దేశాధినేతలకు ఆహ్వానాలు పంపారు. ఇందులో భారత ప్రధాని నరేంద్ర మోడీ, రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ సహా పలు దేశాల అధినేతలు ఉన్నారు. ఐరాస స్థానంలో ట్రంప్ ఈ గాజా శాంతి మండలిని తీసుకువస్తున్నారనే చర్చ నడుస్తోంది. 'ఐరాస ఎంతో చేయాల్సి ఉందన్నది నా భావన. అలా చేసుంటే ఈ శాంతి మండలి అవసరమే ఉండేది కాదు' అని ఆయన చేసిన వ్యాఖ్యలతో ఇది గాజాకు పరిమితమైన మండలి కాదన్న విషయం స్పష్టమువుతోంది. ఇందులో శాశ్వత సభ్యత్వం పొందాలనుకునే దేశం ఒక బిలియన్ డాలర్లు (రూ. 9 వేల కోట్లకు పైగానే) చెల్లించాల్సి ఉంటుంది.

గాజా శాంతిమండలికి సంబంధించి ట్రంప్ ఆధ్వర్యంలో పలువురు నేతలు సంతకాలు చేశారు. వారిలో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. మిలిటెంట్ గ్రూప్ హమాస్‌కు వార్నింగ్ ఇచ్చారు. 'వారు ఆయుధాలు విడనాడేందుకు అంగీకరించకపోతే.. వారి అస్తిత్వానికే నష్టం' అని హెచ్చరించారు. ఇజ్రాయెల్–హమాస్ మధ్య ట్రంప్ కుదిర్చిన 20 సూత్రాల కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా దీనిని ఏర్పాటు చేశారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో బోర్డ్ ఆఫ్ పీస్ ఏర్పాటుపై ట్రంప ముఖ్య ప్రకటన చేశారు. ప్రపంచ దేశాధినేతలతో కలిసి ఆయన మీటింగ్ ఏర్పాటు చేశారు. బోర్డ్ ఆఫ్ పీస్ ఏర్పాటుపై గత ఏడాది ఆలోచనపుట్టింది. వాస్తవానికి గత సెప్టెంబర్‌లో గాజా యుద్ధం కోసం 20 సూత్రాల శాంతి ఒప్పందాన్ని ఆయన క్రియేట్ చేశారు. ఆ ప్లాన్‌కు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఆమోదం తెలిపింది. ఆ ప్రణాళికకు యూఎన్ అంతర్జాతీయ గుర్తింపు ఇచ్చింది. గాజా నుంచి మిలిటరీని వెనక్కి పంపేందుకు, ఆ పట్టణాన్ని మళ్లీ పునర్ నిర్మించేందుకు బోర్డ్ ఆఫ్ పీస్ అవసరమని పేర్కొన్నారు. ఈనేపథ్యంలోనే బోర్డ్ ఆఫ్ పీస్‌ను ఏర్పాటు చేశారు. బోర్డ్ ఆఫ్ పీస్‌ను అంతర్జాతీయ సంస్థగా గుర్తిస్తున్నారు. సంక్షోభ ప్రదేశాల్లో స్థిరత్వం, శాంతి, సుపరిపాలన లక్ష్యంగా ఆ బోర్డును ఏర్పాటు చేయాలని ట్రంప్ భావిస్తున్నారు. ఆ బోర్డుకు నిరవధిక ఛైర్మెన్‌గా ట్రంప్ వ్యవహరించే అవకాశాలు ఉన్నాయి. ఆ బోర్డు క్రియేట్ చేసుకున్న తీర్మానం ప్రకారం ఆయన సుదీర్ఘంగా ఆ పదవిలో కొనసాగే అవకాశాలు ఉన్నాయి. బోర్డ్ ఆఫ్ పీస్‌లో అల్లుడు జేర్డ్ కుష్నర్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో, దౌత్యవేత్త స్టీవ్ విట్‌కాఫ్, బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ ఉంటారు. బోర్డ్ ఆఫ్ పీస్ ప్రతిపాదనకు యుఎఇ, సౌదీ అరేబియా, ఈజిప్ట్, ఖతార్, బహరెయిన్, పాకిస్థాన్, టర్కీ, హంగేరీ, మొరాక్కో, కొసావో, అర్జెంటీనా, పరాగ్వే దేశాలు ఆమోదం తెలిపాయి. కజకిస్తాన్, ఉజ్బెకిస్తాన్, ఇండోనేషియా, వియత్నం దేశాలు కూడా ఓకే చెప్పినట్లు తెలుస్తోంది.

ఆ బోర్డులో ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమన్ నెతన్యూ ఉన్నారు. అర్మేనియా, అజర్‌బైజాన్ కూడా అమెరికా ప్రతిపాదిత శాంతి ఒప్పందాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాయి. బెలారస్ నేత అలెగ్జాండర్ లుకషెంకో, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇప్పటికే సంతకం చేశారు. బోర్డ్ ఆఫ్ పీస్‌లో చేరేందుకు పుతిన్ అప్పుడే బిలియన్ డాలర్ల ఫీజు చెల్లించేందుకు ఆసక్తిగా ఉన్నట్లు తెలిసింది. కొన్ని షరతులతో ఆ బృందంలో కలిసేందుకు కెనడా ప్రధాని మార్క్ కార్నే అంగీకరించారు. బోర్డ్ ఆఫ్ పీస్‌లో చేరేందుకు ఫ్రాన్స్, నార్వే దేశాలు వ్యతిరేకించినట్లు తెలుస్తోంది. చైనాకు ఆహ్వానం వెళ్లినా ఆ దేశం ఇంకా ఏమీ వెల్లడించలేదు. రష్యా మాకు శత్రువుకాబట్టి, ఆ బోర్డులో ఉండేది డౌటే అని జెలెన్‌స్కీ అన్నారు. బోర్డు మీటింగ్‌కు హాజరుకావడం లేదని ఇటలీ ప్రధాని మెలోనీ తెలిపారు. ట్రంప్ ఏర్పాటు చేసిన బోర్డ్ ఆఫ్ పీస్‌పై ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. కొత్త బోర్డు వల్ల యూఎన్‌కు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉన్నట్లు కొందరు విమర్శిస్తున్నారు. సభ్యత దేశాలు పర్మనెంట్ సీటు కోసం బిలియన్ డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది.

వసూల్ చేసిన నిధుల్ని గాజా పునర్ నిర్మాణానికి వినియోగించనున్నారు. బోర్డ్ ఆఫ్ పీస్ వల్ల ఐక్యరాజ్యసమితికి ఎటువంటి ప్రమాదం వాటిల్లదని ట్రంప్ అన్నారు. కానీ కొందరు నేతలు మాత్రం ఆ టెన్షన్‌లోనే ఉన్నారు. ఐక్యరాజ్య సమితికి ప్రత్యామ్నాయంగా బోర్డ్ ఆఫ్ పీస్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. బోర్డ్ ఆఫ్ పీస్ సంతకాల సెర్మనీ దావోస్‌లో జరిగింది. అర్జెంటీనా ప్రెసిడెంట్ జావియర్ మిలే, హంగేరి ప్రధాని విక్టర్ ఓర్బన్ పేపర్లపై సంతకాలు చేశారు. ఐక్యరాజ్యసమితి విధివిధానాలనే ట్రంప్ ప్రతిపాదిత బోర్డ్ ఆఫ్ పీస్ నిర్వహించే అవకాశాలు ఉన్నట్లు ముసాయిదా ద్వారా తెలుస్తోంది.

**బోర్డ్ ఆఫ్ పీస్‌లోకి ఏడు ముస్లిం దేశాలు!**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు పాకిస్తాన్ బహిరంగంగా మద్దతు ప్రకటించింది. తాజాగా చోటు చేసుకున్న పరిణామాలతో ట్రంప్ వైపు నిలవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. అక్కడితో దీనికి బ్రేకులు పడలేదు. మరో ఏడు దేశాలు ట్రంప్ కు జిందాబాద్ కొట్టాయి. గాజాలో శాశ్వత కాల్పుల విరమణ, పునర్నిర్మాణం, ప్రాంతీయ శాంతిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో డొనాల్డ్ ట్రంప్ ఏర్పాటు చేయతలపెట్టిన 'బోర్డ్ ఆఫ్ పీస్'లో చేరడానికి చేరాయి ఆయా దేశాలన్నీ కూడా. అందులో చేరికకు ఎనిమిది ఇస్లామిక్ దేశాలు మనస్ఫూర్తిగా అంగీకరించాయి.

సంపూర్ణ మద్దతు తెలిపాయి. గాజాలో శాంతి స్థాపన కోసం ట్రంప్ చేస్తోన్న ప్రయత్నాలను స్వాగతించడంతో పాటు అందులో తాము కూడా భాగస్వాములు కానున్నట్లు పేర్కొన్నాయి. పాకిస్తాన్, సౌదీ అరేబియా, ఖతార్, టర్కీ, ఈజిప్ట్, జోర్డాన్, ఇండోనేషియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ విదేశాంగ మంత్రులు సంయుక్త ప్రకటన విడుదల చేశారు.

# యూరోప్ సుంకాలపై వెనక్కి తగ్గిన ట్రంప్!

**దావోస్, జనవరి 22:** గ్రీన్‌ల్యాండ్‌ను తమదేశంలో విలీనంచేసుకునే విషయంలో తీవ్రంగా ప్రయత్నించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనూహ్యంగా వెనక్కితగ్గారు. గ్రీన్‌ల్యాండ్‌ను తమకు అప్పగించాలంటూ యూరప్ మిత్రదేశాలను బెదిరించిన ఆయన, ఇప్పుడు తన నిర్ణయాన్ని మార్చుకున్నారు. ఆర్కిటిక్ భద్రతకు సంబంధించి నాటోతో ఒక భవిష్యత్ ఒప్పందానికి మార్గం సుగమమైందని, ఈ నేపథ్యంలో యూరప్ దేశాలపై విధించాలనుకున్న టారిఫ్‌లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ ప్రకటనతో నాటో కూటమిలో తలెత్తిన తీవ్ర సంక్షోభానికి తాత్కాలికంగా తెరపడినట్లయింది. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సులో ట్రంప్ మాట్లాడుతూ గ్రీన్‌ల్యాండ్ 'హక్కు, టైటిల్, యాజమాన్యం' తమకు కావాలని, అయితే దాని కోసం సైనిక బలగాలను ఉపయోగించబోమని స్పష్టం చేశారు. రెండో ప్రపంచ యుద్ధంలో అమెరికా వల్లే యూరప్ నిలబడిందని, దశాబ్దాలుగా తాము చేసిన సాయంతో పోలిస్తే గ్రీన్‌ల్యాండ్‌ను అడగటం చాలా చిన్న విషయమని ఆయన వ్యాఖ్యానించారు. ట్రంప్ మాటలు నాటో కూటమి పునాదులను కదిలించేలా ఉండటంతో సర్వత్రా ఆందోళన వ్యక్తమైంది. ఆర్కిటిక్ మహాసముద్రంలో రష్యా, చైనాల నుంచి ఎదురవుతున్న ముప్పును ఎదుర్కోవాలంటే ప్రపంచంలోనే అతిపెద్ద ద్వీపమైన గ్రీన్‌ల్యాండ్ తమ నియంత్రణలో ఉండటం అత్యవసరమని ట్రంప్ చాలాకాలంగా వాదిస్తున్నారు. ఈ క్రమంలోనే గ్రీన్‌ల్యాండ్‌ను అప్పగించని పక్షంలో డెన్మార్క్‌తో పాటు మరో ఏడు మిత్రదేశాలపై వచ్చే నెల నుంచి 10 శాతం, జూన్ నాటికి 25 శాతం దిగుమతి సుంకాలు విధిస్తామని హెచ్చరించారు. అయితే, డెన్మార్క్ ప్రభుత్వం మాత్రం ఈ విషయంలో మొదటి నుంచి గట్టిగా నిలబడింది. అమెరికా భద్రతాపరమైన ఆందోళనలపై చర్చకు సిద్ధమే కానీ, గ్రీన్‌ల్యాండ్ సార్వభౌమాధికారం విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పింది. ట్రంప్ బెదిరింపులతో గ్రీన్‌ల్యాండ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. తాజా పరిణామాలతో ట్రంప్ టారిఫ్‌ల నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నప్పటికీ, ఆర్కిటిక్ ప్రాంతంపై పట్టుసాధించాలన్న వ్యూహం మారలేదని విశ్లేషకులు భావిస్తున్నారు.

# చంద్రునిపై హోటల్ నిర్మించేందుకు యుఎస్ స్టార్టప్ రెడీ!



**కాలిఫోర్నియా,జనవరి 22:** చంద్రునిపై ప్రపంచ దేశాలు అనేక ప్రయోగాలు చేస్తున్న తరుణంలో ఓ కంపెనీ చంద్రునిపై హోటల్ నిర్మించేందుకు రెడీ అయ్యింది. ఏకంగా హోటల్‌లో బస చేసేందుకు బుకింగ్స్‌ను కూడా ప్రారంభించింది. చంద్రునిపైకి వెళ్లగలమా అనే అనుమానాలకు ఫుల్ స్టాప్ పడనున్నట్లే అనిపిస్తుంది. ఒకప్పుడు సైన్స్ ఫిక్షన్ సినిమాల్లో మాత్రమే సాధ్యమని భావించినది ఇప్పుడు వాస్తవంగా మారడానికి దగ్గరగా ఉంది. ఒక అమెరికా స్టార్టప్ చంద్రునిపై హోటల్ బసల కోసం బుకింగ్‌లు తీసుకోవడం ప్రారంభించింది. చంద్రునిపై నివసించాలనే కల నెరవేరబోతున్నట్లు ఈ కంపెనీ తీరు చెపుతోంది. కానీ హోటల్ బుక్ చేసుకుంటే లక్షలాది రూపాయలు ఖర్చవుతుంది. కాలిఫోర్నియాకు చెందిన గెలాక్టిక్ రిసోర్స్ యుటిలైజేషన్ స్పేస్ అనే స్టార్టప్ 2032 నాటికి చంద్రుని ఉపరితలంపై మానవ స్థావరాన్ని నిర్మించాలని యోచిస్తున్నట్లు ప్రకటించింది. గత సంవత్సరం స్థాపించబడిన ఈ సిలికాన్ వ్యాలీ స్టార్టప్, ల్యూనార్ ఎకానమి ప్రారంభించడానికి చంద్ర పర్యాటకం మొదటి, అత్యంత ప్రభావవంతమైన మార్గం అని నమ్ముతున్నది. ఈ చంద్ర యాత్రకు చాలా డబ్బు అవసరం. కంపెనీ వెబ్‌సైట్ ప్రకారం, హోటల్ రిజర్వేషన్లు రూ.2.2 కోట్ల నుండి రూ.9 కోట్ల వరకు ఉండనున్నట్లు సమాచారం. ఇది కేవలం రిజర్వేషన్ మొత్తం మాత్రమే. మీరు నిజంగా చంద్రునిపైకి ప్రయాణించినప్పుడు, మొత్తం ప్రయాణానికి అయ్యే మొత్తం ఖర్చు రూ.90 కోట్లు దాటవచ్చని కంపెనీ అంచనా వేసింది. అదనంగా తిరిగి చెల్లించని దరఖాస్తు రుసుము 1,000డాలర్లు అవసరం. మీరు కొద్దిపాటి రుసుము చెల్లించడం ద్వారా చంద్రునిపైకి వెళ్లవచ్చని అనుకుంటే పొరపాటే. కంపెనీ ప్రయాణికులపై కఠినమైన బ్యా గ్రౌండ్ చెకప్స్‌ను నిర్వహిస్తుంది. ఈ సవాలుతో కూడిన ప్రయాణానికి మీరు శారీరకంగా, మానసికంగా సిద్ధంగా ఉన్నారని నిర్ధారించుకోవడానికి మిమ్మల్ని వైద్య నివేదికలు, ఆర్థిక పత్రాలు అడగవచ్చు. చంద్రునిపై హోటల్ ఎలా నిర్మిస్తారు ఇటుకలను చంద్రుడికి రవాణా చేయడం అసాధ్యం, కాబట్టి జిఆర్‌యు స్పేస్ ఒక ప్రత్యేకమైన సాంకేతికతపై పనిచేస్తోంది. వారు చంద్రుని ధూళిని ఇటుకలుగా మార్చాలని యోచిస్తున్నారు. కంపెనీ మొదటి పేలోడ్ 2029 లో చంద్రునిపై దిగుతుంది. చంద్రుని దుమ్ముతో తయారు చేసిన ఈ ఇటుకలను హోటల్‌ను రేడియేషన్, అక్కడి ప్రమాదకరమైన ఉష్ణోగ్రతల నుండి రక్షించడానికి ఉపయోగిస్తారు. ఇప్పటివరకు, 12 మంది మానవులు మాత్రమే చంద్రుని ఉపరితలంపై నడిచారు. ఈ ప్రాజెక్ట్ సాధారణ ప్రజలకు ఆ ఉన్నత సమూహంలో చేరడానికి అవకాశం కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## వెనిజులా దాడిలో రహస్య ఆయుధం వాడాం: ట్రంప్

**దావోస్, జనవరి 22:** వెనెజులా అధ్యక్షుడు నికొలస్ మదురోను బంధించేందుకు చేపట్టిన ఆపరేషన్ అబ్సల్యూట్ రిజాల్వ్‌లో రహస్య ఆయుధాన్ని వాడినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అంగీకరించారు. అమెరికా బలగాలు కారకాస్‌లోని మదురో నివాసంపై దిగి ఆయనను, ఆయన భార్య సిలియా ఫ్లోరెస్‌ను బంధించి అమెరికాకు తరలించారు. ఈ సందర్భంగా మదురో భవనంలో భద్రతా విధులు నిర్వర్తిస్తున్న గార్డులకు భయానక పరిస్థితి ఎదురైందని, అమెరికా సైనికులపై తలపడే శక్తిలేక నిర్వీర్యమయ్యారని అప్పట్లో వార్తలు వెలువడ్డాయి. అమెరికా రహస్య ఆయుధం ప్రయోగించడంతో మాలో చాలామంది నిర్వీర్యమయ్యారు. కొంతమందికి ముక్కు నుంచి రక్తం కారింది. మరికొందరు వాంతులు చేసుకుంటూ కుప్పకూలిపోయారు అంటూ ఓ గార్డు చెప్పిన మాటలు మీడియాలో వైరల్‌గా మారాయి. తాజాగా ఈ విషయంపై డొనాల్డ్ ట్రంప్ వాస్తవాలను వెల్లడించారు. వెనెజువెలా అధ్యక్షుడి నివాసంపై జరిపిన దాడిలో రహస్య ఆయుధం వాడిన విషయం నిజమేనని చెప్పారు. అయితే, అదేమిటనే విషయం మాత్రం ట్రంప్ వెల్లడించలేదు. అదొక్కటే కాదు.. అలాంటి రహస్య ఆయుధాలు తమ వద్ద చాలా ఉన్నాయని, వాటి గురించి ప్రపంచానికి తెలియకపోవడమే మంచిదని ఆయన అన్నారు.

# సంక్షిప్తంగా..

## మణిపూర్‌లో మెయిటీ యువకుడి కాల్చివేత

**ఇంఫాల్, జనవరి 22:** మణిపూర్‌లో మరో ఘోరం చోటుచేసుకుంది. మెయిటీలు, కుకీ తెగల మధ్య దాడులు ఆగడంలేదు. కుకీ తెగకు చెందిన తన భార్యను కలుసుకోవడానికి వెళ్లిన మెయిటీ యువకుడిని దుండగులు కాల్చి చంపారు. ఈ నెల 21న యువకుడిని కిడ్నాప్ చేసి అనంతరం హత్య చేశారు. దీనికి సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో పోస్టు చేశారు. మృతుడు నేపాల్‌లో పనిచేస్తున్నాడని, ఇటీవల రాష్ట్రంలో జరిగిన అల్లర్లతో అతడికి సంబంధం లేదని కుటుంబ సభ్యులు తెలిపారు. మెయిటీ సామాజిక వర్గానికి చెందిన మయాంగ్లబామ్ రిషికాంత సింగ్ అనే యువకుడు కుకీ సామాజిక వర్గానికి చెందిన యువతిని పెళ్లి చేసుకున్నాడు. మణిపూర్‌లో ఇటీవలి అల్లర్లకు ముందు వీరి వివాహం జరిగింది. కాక్చింగ్ ఖునో గ్రామానికి చెందిన రిషికాంత కొంతకాలంగా నేపాల్‌లో పనిచేస్తున్నాడు. ఇటీవల సెలవుపై గ్రామానికి వచ్చిన రిషికాంత పుట్టింట్లో ఉన్న భార్యను కలుసుకోవడానికి చుర్‌చంద్ పూర్ జిల్లాలోని గ్రామానికి వెళ్లాడు.

## విమానాశ్రయంలో మహిళ పట్ల అసభ్యప్రవర్తన

**బెంగళూరు, జనవరి 22:** బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. సెక్యూరిటీ చెక్ పేరుతో ఓ కొరియా మహిళపై లైంగిక దాడికి పాల్పడిన గ్రౌండ్ స్టాఫ్ సభ్యుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఎయిర్‌పోర్ట్‌లో ప్రయాణికుల భద్రతకే ముప్పు కలిగించిన ఈ ఘటన కలకలంరేపింది. ఈ నెల 19న ఓ కొరియా మహిళ తన స్వదేశానికి వెళ్లేందుకు విమానాశ్రయానికి వచ్చారు. ఇమ్మిగ్రేషన్ తనిఖీలు పూర్తి చేసుకుని టెర్మినల్ వైపు వెళ్తుండగా, ఎయిర్ ఇండియా శాట్స్ గ్రౌండ్ సర్వీసెస్‌లో పనిచేస్తున్న మహమ్మద్ అఫాన్ అనే ఉద్యోగి ఆమెను అడ్డగించాడు. ఆమె ఫ్లైట్ టికెట్ పరిశీలించి, చెక్‌ఇన్ లగేజీ నుంచి బీప్ సౌండ్ వస్తోందని, సమస్య ఉందని చెప్పాడు. తిరిగి స్క్రీనింగ్ కౌంటర్‌కు వెళితే విమానం మిస్సయ్యే ప్రమాదం ఉందని, తాను ప్రత్యేకంగా తనిఖీ చేస్తానని నమ్మించాడు. అనంతరం ఆమెను పురుషుల వాష్‌రూమ్‌సమీపంలోకితీసుకెళ్లి, అభ్యంతరాలు పెడుతున్నావినకుండా అసభ్యంగాతాకాడు. ఆమె ప్రతిఘటించడంతో ఆమెను కౌగిలించుకుని, థ్యాంక్యూఅని చెప్పి వెళ్లిపోయాడు. ఈ ఘటనతో షాక్‌కు గురైన ఆ మహిళ వెంటనే విమానాశ్రయ భద్రతా సిబ్బందికి ఫిర్యాదు చేసింది. వారు వెంటనే స్పందించి నిందితుడిని అదుపులోకి తీసుకుని పోలీసులకు అప్పగించారు.

## పెంపుడు కుక్క కోసం స్టేడియం ఖాళీచేయించిన ఐఎఎస్

**న్యూఢిల్లీ, జనవరి 22:** పెంపుడు కుక్క నడక కోసం ఒక ఐఎఎస్ అధికారి ఏకంగా స్టేడియాన్ని ఖాళీ చేయించడంపై విమర్శలు రావడంతో ఆయనను బదిలీ చేశారు. తాజాగా ఆ ఐఎఎస్ అధికారికి ఢిల్లీలో మళ్లీ కీలక పోస్ట్ దక్కింది. ఎంసిడి అని పిలిచే ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా ఐఎఎస్ అధికారి సంజీవ్ ఖిర్వార్ నియమితులయ్యారు. ఆయన భార్య రింకు కూడా ఐఎఎస్ అధికారిణి. 2022 మే 26న భార్య, పెంపుడు కుక్కతో కలిసి వాక్ చేసేందుకు ఢిల్లీలోని త్యాగరాజ్ స్టేడియాన్ని ఖాళీ చేయించారు. రాత్రి 8 గంటలకు పైగా శిక్షణ పొందే యువ క్రీడాకారులను రాత్రి 7 గంటలలోపు స్టేడియం నుంచి పంపించి వేశారు. దీనితో ఐఎఎస్ అధికారి తన పెంపుడు కుక్క వాకింగ్ కోసం కొన్ని రోజులుగా స్టేడియాన్ని ముందుగా ఖాళీ చేయించడంపై విమర్శలు వెల్లువెత్తాయి.

## ముంబయి మేయర్‌గా మహిళ.. ఎంపిక వివాదాస్పదం



**ముంబయి, జనవరి 22:** ముంబయికి ఓ మహిళ మేయర్‌గా రానున్నారు. అయితే ఈ ఎంపిక ప్రక్రియ మాత్రం వివాదాస్పదమైంది. ఈ పోస్టును ఏ కేటగిరికి కేటాయించాలనే దానిపై లాటరీ తీశారు. ఫలితాల్లో జనరల్ మహిళ కేటగిరీ ఎంపికైంది. ఈ లాటరీ ప్రక్రియ, ఫలితంపై ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇది గందరగోళ పరిస్థితులకు దారి తీసింది. మేయర్ పదవిని ఏకేటగిరికి కేటాయించాలనే దానిని నిర్ణయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం లాటరీ సిస్టమ్‌ను అనుసరిస్తుంది. ఈ లాటరీ ప్రక్రియ తర్వాత పుణె, ధూలే, బిఎంసి, నాందేడ్, నవీ ముంబయి, మాలేగావ్, మీరాభయందర్, నాసిక్, నాగ్‌పుర్ మేయర్ పోస్టులు మహిళలకు రిజర్వ్ అయ్యాయి. అయితే ముంబయి మేయర్ పదవిపై మాత్రం ఉద్ధవ్ శివసేన అభ్యంతరం వ్యక్తంచేసింది. బిఎంసిని ఒబిసి కేటగిరీ కింద ఎందుకు పరిగణించలేదని మాజీ మేయర్ కిశోరి ఫడ్నేకర్ ప్రశ్నించారు. గతంలో రెండు దఫాలుకూడా ఈ పోస్టు ఓపెన్ కేటగిరిలోనే ఉందని గుర్తు చేశారు.

# వైద్యవిద్యపరీక్షల నిర్వహణలో పారదర్శకత

### ఎన్టీఆర్ ఆరోగ్య వర్శిటీలో రిమోట్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

### - వర్సిటీ ద్వారా జరిగే అన్ని రకాల పరీక్ష ల పరిశీలన



మీడియా సమావేశంలో సత్యకుమార్ యాదవ్

**విజయవాడ.జనవరి 22,ప్రభాతవార్తప్రతినిధి:** వైద్య విద్య పరీక్షల్లో పారదర్శకతను పెంచే చర్యల్లో భాగంగా ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయంలో ఖిరిమోట్ కమాండ్ కంట్రోల్‌ఖిను ఏర్పాటుచేసినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. రాష్ట్రంలోని 37 ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కళాశాలల్లో జరిగే యూజీ, పీజీ మెడికల్ వార్షిక/సప్లిమెంటరీ పరీక్షల తీరును సీసీ కెమెరాల ద్వారా విశ్వవిద్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూము నుంచి పర్యవేక్షి స్తుంటారని తెలిపారు దీనివల్ల కాపీయింగ్ వంటి ఘటనలకు అవకాశం ఉండదని తెలిపారు. గతానుభవాల దృష్ట్యా వైద్య విద్య పరీక్షల్లో కాపీయింగ్ నిరోధానికి ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కళాశాలల్లోని పరీక్షలు జరిగే గదుల్లో ఉండే సీసీ కెమెరాలకు విశ్వవిద్యాలయంలోని రిమోట్ కమాండ్ కంట్రోలు రూముకు అనుసంధానం చేసినట్లు మంత్రి తెలిపారు. విశ్వవిద్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమును మంత్రి శ్రీ సత్యకుమార్ గురువారం మధ్యాహ్నం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి విలేకర్లతో మాట్లాడుతూ అన్ని కోర్సుల్లో కలిపి వార్షిక, సప్లిమెంటరీ పరీక్షల కింద ఏడాదికి సుమారు 60వేల మంది పరీక్షలు రాస్తుంటారని తెలిపారు. ఎంబీబీఎస్, పీజీ పరీక్షల నుంచి దశల వారీగా డెంటల్ ఆయుర్వేద, హోమియో, నర్సింగ్ ఇతర కోర్సుల్లో చదివే విద్యార్థులకు నిర్వహించే పరీక్షలను సైతం రిమోట్ కమాండ్ కంట్రోల్ రూము ద్వారా పర్యవేక్షి స్తామని వివరించారు. ప్రస్తుతానికి 5 వైద్య కళాశాలల్లో ప్రస్తుతం జరిగే పరీక్షల తీరును గమనించడం ప్రారంభించినట్లు తెలిపారు. కాలేజీల సంఖ్య క్రమంగా పెరుగుతుందన్నారు. ఈ రిమోట్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రస్తుతం ఉన్న విధానానికి అదనంగా ఉంటుందన్నారు. ఈ సెంటర్ ఏర్పాటుతో పరీక్షల నిర్వహణలో పాల్గొనే వారు మర్నిత అప్రమత్తం అవుతారని తెలిపారు. మానవ వనరులు వృధా కాకుండా ఉంటాయని చెప్పారు. కళాశాలలోని గదుల్లో పరీక్షలు రాసే విద్యార్థుల కదలికలు కమాండ్ కంట్రోల్ రూములోని కంప్యూటర్లలో నిక్షి ప్తమవుతాయి ఇక్కడ జరిగే రికార్డింగ్ (దృశ్యాలు) 70 రోజుల వరకు అందుబాటులో ఉంటుంది రికార్డింగ్లోని దృశ్యాలు చెడిపోని విధంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించారు. కళాశాలల్లోని గదుల సామర్థ్యాన్ని అనుసరించి సీసీ కెమెరాలను ఉపయోగిస్తున్నారు. ప్రతి వైద్య కళాశాలలో సగటున 25 సీసీ కెమెరాలు ఉంటాయి. కమాండ్ కంట్రోల్ రూములో మొత్తం ఆరు స్క్రీన్ల వీడియో వాల్ తోపాటు పది కంప్యూటర్లు ఉన్నాయి. వీటిని ఉద్యోగులు నిశితంగా పరిశీలన చేస్తుంటారు. కళాశాలల్లో సీసీ కెమెరాలు పనిచేయకుండా ఉన్నా... వెంటనే కమాండ్ కంట్రోల్ రూములోనికి వారికి ఏఐ ద్వారా తెలిసేలా చర్యలు తీసుకున్నారు. ఉద్యోగులకు ర్యాండమ్ విధానంలో విధులను కేటాయిస్తారు. ఒకవేళ కళాశాలలో ఇంటర్నెటు కనెక్షన్ పనిచేయని సమయంలో జరిగిన దృశ్యాలు సైతం కనిపించేలా చర్యలు తీసుకున్నారు. పరీక్షలు ముగిసిన అనంతరం ప్రస్తుత విధానంలో మాదిరిగా కళాశాలల యాజమాన్యాలు సీసీ కెమెరాల వినియోగ హార్డ్ డిస్కును విశ్వవిద్యాలయానికి పంపించాల్సి న అవసరం ఉండదు.

# అమరావతిలో గణతంత్ర వేడుకలకు ముమ్మర ఏర్పాట్లు



**విజయవాడ,జనవరి 22,ప్రభాతవార్తప్రతినిధి:** భారత గణతంత్ర దినోత్స వాలకు రాష్ట్ర స్థాయిలో జనవరి 26న ఏపీ ప్రభుత్వం అమరావతిలో నిర్వహిస్తోంది.దాంతో మరో అపూర్వ ఘట్టానికి ప్రజా రాజధాని అమరావతి వేదిక కానుంది. తొలి సారి గణంతంత్ర దినోత్సవ వేడుకలకు వైభవంగా జరుపుకునేందుకు సిద్ధమవుతోంది. రాజధాని ప్రాంతం నడిబొడ్డున తొలిసారి జరగబోయే వేడుకలకు శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. పరేడ్ గ్రౌండ్, సహా ప్రధాన వేదిక పనులు వేగంగా జరుగుతున్నాయి. తీర్చి దిద్దుతున్నారు. అతిథులకు ఎక్కడా చిన్నపాటి అసౌకర్యం కూడా కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారు. విశాల ప్రాంతంలో ప్రధాన వేదిక, పరేడ్ ట్రాక్ అండ్ గ్యాలరీ ఏర్పాటు పనులు తుదిదశకు చేరుకున్నాయి. రిపబ్లిక్ డేకు రెండు రోజుల ముందే పరేడ్ గ్రౌండ్ పనుల పూర్తి చేసేలా యంత్రాంగం ముమ్మర చర్యలు తీసుకుంటోంది. 20 ఎకరాల పైగా విస్తీర్ణంలో పరేడ్ గ్రౌండ్ ను శరవేగంగా నిర్మిస్తున్నారు. ఆకర్షణీయంగా వేడుకల నిర్వహణ ద్వారా రాజధానికి ప్రాభవం పెరిగేలా సరికొత్త నిర్ణయాలు తీసుకుని ప్రభుత్వం అమలు చేస్తోంది. అధికార పగ్గాలు చేపట్టిన నాటి నుంచి రాజధాని ప్రాంతంలో పరిపాలన పరమైన కార్యకలాపాలను ముమ్మరం చేసిన కూటమి సర్కారు గత ప్రభుత్వం మసకబార్చిన అమరావతి వైభవాన్ని పునరుద్దరించేలా కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఓ వైపు పాలనను పరుగులు పెట్టిస్తూనే మరోవైపు నిర్మాణాలనూ పరుగులు పెట్టిస్తోంది. ఏడాదిన్నరలోనే మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారుల భవన సముదాయాల నిర్మాణాలను దాదాపు పూర్తి చేసిన సర్కారు ప్రభుత్వ భవన సముదాయాల నిర్మాణాలు ప్రారంభించి శరవేగంగా పనులు చేస్తోంది. అమరావతి ప్రాభవాన్ని పెంచడమే లక్ష్యంగా మరో కీలక నిర్ణయం తీసుకుంది.

ఈసారి గణతంత్ర దినోత్సవాలను రాజధాని ప్రాంతంలోనే జరపాలని నిర్ణయం తీసుకున్న సీఎం చంద్రబాబు అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సీఎం ఆదేశాలతో రంగంలోకి దిగిన అధికారులు రాజధాని అమరావతి నడిబొడ్డున వేడుకలు ఘనంగా జరిపేందుకు ఏర్పాట్లు శరవేగంగా చేస్తున్నారు.

# పోలవరం నుంచి నల్లమల సాగర్ ప్రాజెక్టును అడ్డుకునేందుకు ప్రయత్నిస్తోంది

## - బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్ ఎదుట ఆంధ్రప్రదేశ్ వాదన

**విజయవాడ,జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:**నీటి కేటాయింపులకు సంబంధించి తెలంగాణ అవలం బిస్తున్న విధానాలు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్ ఎదుట ఆంధ్రప్రదేశ్ తన వాదనలను విన్పించింది. తెలంగాణ ఈ విషయంలో అనుసరికాదని స్పష్టం చేసింది. ట్రైబ్యునల్ వద్ద నీరు తీసుకోమంటూనే సుప్రీంకోర్టులో పిటిషన్లు వేస్తూ అడ్డుకుంటున్నారని ఎండగట్టింది. తెలంగాణకు నిర్దిష్ట విధానాలు లేవంటూ ఆక్షేపించింది. గోదావరి నుంచి 240 టీఎంసీలను తెలంగాణ మళ్లిస్తోందని వాదనలు వినిపించింది. కృష్ణా నుంచి ఏపీ నీటి మళ్లింపు తప్పదని ఇందుకు చట్టబద్ధ రక్షణలున్నాయని పేర్కొంది. ఢిల్లీలో బ్రిజేష కుమార్ ట్రైబ్యునల్ ఎదుట తెలంగాణ విధానాలను ఏపీ తీవ్రసాయిలో తిప్పికొట్టింది.. సీనియర్ న్యాయవాది జయదీప్ గుప్తా ఏపీ తరఫున వాదనలు వినిపించారు. గోదావరిలో మిగులు జలాలు ఉన్నాయని, ఇతర బేసిన్లకు ఏపీ మళ్లించుకోవచ్చని ట్రైబ్యునల్‌లో తెలంగాణ వాదిస్తోందని మరోవైపు పోలవరం నుంచి నల్లమలసాగర్ ప్రాజెక్టును అడ్డుకుంటోందని వాదించారు. డీపీఆర్ ను తయారుచేయకుండా నిలువరించాలంటూ సుప్రీంకోర్టులో కేసు వేసిందని గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వానికి నిర్దిష్ట విధానాలు లేవన్నారు. ఉమ్మడి ఏపీకి కృష్ణా ట్రైబ్యునల్ కేటాయించిన 811 టీఎంసీలకు సంబంధించి ఇప్పటికే అన్ని ప్రాజెక్టులూ ఉన్నాయన్నారు. తెలంగాణ వాదిస్తున్నట్లుగా కృష్ణా నది నుంచి ఇతర బేసిన్లకు నీటి మళ్లింపును నిలిపివేయడం సాధ్యం కాదని పేర్కొన్నారు. ఈ మళ్లింపునకు రెండు ట్రైబ్యునళ్లు, రాష్ట్ర విభజన చట్టం రక్షణలు ఉన్నాయని స్పష్టం చేశారు. బయటి పరీవాహానికి మళ్లించే నీటికి అంతర్గత పరీవాహక కేటాయింపులతో సమంగా రక్షణ కల్పించాలన్నారు. తెలంగాణ వాదనల్లో నిజాలు లేవంటూ ఒక్కో అంశాన్నీ ప్రస్తావిస్తూ జస్టిస్ బ్రిజేష్‌కుమార్, సభ్యులు జస్టిస్ రామ్మోహన్‌రెడ్డి, జస్టిస్ తాళపత్రల ఎదుట వాదనలు కొనసాగించారు. జయదీప్ గుప్తాకు సీనియర్ న్యాయవాది ఉమాపతి, న్యాయవాదులు ఎస్ సంజయ్, జె. శరత్‌చంద్ర సహకరించారు. పెన్నా పరీవాహకంలో మరే పరీవాహకంలో లేనంతగా నీటి లభ్యత తక్కువగా ఉందని, కరవు తీవ్రంగా ఉందని జయదీప్ గుప్తా వివరించారు. ఆ కరవు ప్రాంతాలకు నీటిని మళ్లిస్తే తప్పేమిటని ప్రశ్నించారు. కృష్ణా నుంచి నీటిని మళ్లించవద్దని, గోదావరి నుంచి తీసుకోవాలని, ట్రైబ్యునల్‌లో తెలంగాణ వాదిస్తోందని పెన్నాకు గోదావరి ప్రత్యామ్నాయ ఆధారమంటోందని గుర్తు చేశారు. అటు ప్రాజెక్టు డీపీఆర్ తయారు చేయడాన్నీ అడ్డుకుంటోందని పేర్కొన్నారు ఈ సందర్భంగా కలగజేసుకున్న ట్రైబ్యునల్ ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులను ట్రైబ్యునల్ ఖరారు చేస్తుందని, తెలంగాణ వాదించినట్లుగా ఆయా ప్రాజెక్టుల్లో నీరు ఆదా అవుతోందా అది నిజమేనా అని ప్రశ్నించింది. దీనికి స్పందించిన జయదీప్ ప్రతి ప్రాజెక్టుకూ సంబంధించి తెలంగాణ చేసిన వాదనలు ఏ రకంగా తప్పో స్పష్టంగా వివరిస్తామని బదులిచ్చారు. అందుకు అవసరమైన డాక్యుమెంట్లు సిద్ధం చేస్తున్నామని చెబుతూ వాదనలు కొనసాగించారు. పరీవాహకం బయటకు నీటి ప్రవాహాల మళ్లింపును కావేరీ జల వివాద ట్రైబ్యునల్ నిషేధించిదని తెలంగాణ వాదించిందని గుర్తుచేసిన జయదీప్ కావేరీ ట్రైబ్యునల్ అలాంటి నిర్ణయాలు వెలువరించలేదని తేల్చిచెప్పారు. బేసిన్ బయటకు నీటి మళ్లింపులను సుప్రీంకోర్టూ సమర్థించిందని స్పష్టం చేశారు. 1987, 2002, 2012 జాతీయ నీటి విధానాలు ఇతర బేసిన్లకు నీటి బదిలీలను అనుమతిస్తున్నాయని పేర్కొన్నారు. బచావత్ ట్రైబ్యునల్, బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్ రెండూ నీటి మళ్లింపులను చట్టబద్ధం.

# గ్రామీణ ప్రాంత పారిశ్రామికాభివృద్ధికి అధిక ప్రాధాన్యత

## - చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత

**విజయవాడ.జనవరి 23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో గ్రామీణ ప్రాంత పారిశ్రామికాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. యువతకు ఉపాధి కల్పనలో ఏపీ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు అందిస్తున్న సేవలు అద్వితీయమని కొనియాడారు. 2025 26 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యానికి మించి యూనిట్లు ఏర్పాటు చేయడంపై ఆ బోర్డు అధికారులను మంత్రి అభినందించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో చేనేత, జౌళి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్పీ సిసోడియాతో కలిసి ఏపీ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు అధికారులతో మంత్రి గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏపీ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు ఆధ్వర్యంలో చేపడుతున్న ఉపాధి కల్పనా వివరాలను ఆ బోర్డు సీఈవో సింహాచలం వివరించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 1,060 యూనిట్ల స్థాపన లక్ష్యం కాగా, టార్గెట్ కు మించి 3,744 యూనిట్లు ఏర్పాటు చేశామన్నారు. రూ.127.17 కోట్లు సబ్సిడీ రూపంలో అందజేశామని, దీనివల్ల 41,184 మందికి ఉపాధి లభించిందని సీఈవో సింహాచలం తెలిపారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, 202526 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యానికి మించి యూనిట్లు ఏర్పాటు చేయడంపై ఆ బోర్డు అధికారులను మంత్రి అభినందించారు. 2029 నాటికి 20 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. ప్రతి కుటుంబం నుంచి ఒకరిని పారిశ్రామిక వేత్తగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. దీనిలో భాగంగా గ్రామీణ ప్రాంత పారిశ్రామికాభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ఏపీ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు ద్వారా పట్టణ, గ్రామీణ ప్రాంత యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. స్థానికంగా యువతకు ఉపాధి కల్పించడమే కాకుండా వలసల నివారణే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజల అవసరాలు, డిమాండ్ ను దృష్టిలో పెట్టుకుని యూనిట్లు మంజూరు చేస్తున్నామన్నారు. ఆన్ లైన్లో యూనిట్ల ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నామని, అర్హులందరికీ యూనిట్లు మంజూరు చేస్తామని వెల్లడించారు. టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్కులు, కొవ్వొత్తులు, ఆకులతో కప్పులు, ప్లేట్ల తయారీపై కూడా శిక్షణ అందజేస్తూ యూనిట్లు మంజూరు చేస్తున్నామన్నారు. రూ.10 లక్షల వరకూ వ్యక్తిగత పూచీకత్తు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. మరింత యువతకు ఉపాధి కల్పించే దిశగా అడుగులు వేయాలని, ఇందుకోసం గ్రామీణ స్థాయిలో ఏపీ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు ద్వారా అందజేసే యూనిట్లపై విస్తృత ప్రచారం నిర్వహించాలని మంత్రి సవిత ఆదేశించారు. నియోజక వర్గాల స్థాయిలో ఎమ్మెల్యేలతోనూ, బోర్డు చైర్మన్, డైరెక్టర్లతోనూ సమన్వయం చేసుకుంటూ యూనిట్లను స్థాపించాలని సూచించారు. దీనివల్ల మరింత యువతకు ఉపాధి అందించే అవకాశం కలుగుతుందన్నారు. ప్రస్తుతం యూనిట్లు స్థాపించిన వారితో పార్లమెంట్ నియోజక వర్గాల వారీగా సమావేశాలు నిర్వహించాలన్నారు. అనంతరం రాష్ట్ర స్థాయిలో భారీ స్థాయి సమావేశం నిర్వహిద్దామన్నారు. యువతకు కూటమి ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధిపై ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఏపీ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డుఅధికారులపై ఉందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్పీ సిసోడియా, ఏపీ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు చైర్మన్ కె.కె.చౌదరి, డైరెక్టర్లు, సీఈవో సింహాచలం, వివిధ జిల్లాల ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు.

# రద్దీ ప్రాంతాల్లో లక్ష సిసిటివి కెమెరాలు ఏర్పాటు

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

విజయవాడ,జనవరి 23,ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వపరంగా వివిధ ముఖ్య కూడళ్ళు,ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉండే ప్రాంతాలు తదితర చోట్ల ఏర్పాటు చేసిన 14వేల సిసిటివి కెమెరాలన్నీ సక్రమంగా పనిచేసే విధంగా చూడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అధికారులను ఆదేశించారు.సిసిటివి ప్రాజెక్ట్స్,డాక్యుమెంట్ అప్లోడ్ ఫర్ ఏజెంట్ స్పేస్,పాజిటివ్ పబ్లిక్ పెరసెప్షన్ అంశాలపై గురువారం ఎపి సచివాలయం నుండి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు.రాష్ట్ర వ్యాప్తంగా లక్ష సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించగా ఇప్పటికే 14వేలకు పైగా కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది.ఇప్పటికే వివిధ ప్రాంతాల్లో నిఘా నేత్రాల సాయంతో పోలీసులు క్లిష్టమైన నేరాల గుట్టును విప్పుతున్నారు.రాష్ట్రాన్ని పూర్తిగా నిఘా నీడలోకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.ఈసందర్భంగా సిఎస్ విజయానంద్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా శాంతి భద్రతలను కాపాడేందుకు ముఖ్యంగా నేరాల నియంత్రణ,ట్రాఫిక్ క్రమబద్దీకరణ,ట్రాఫిక్ ఉల్లంఘనలు తదితరం అందుపు చేసేందుకు సిసిటివి కెమెరాలను రియల్ టైం గవర్నెన్స్ కేంద్రంతో అనుసంధానించి నిరంతరం పర్యవేక్షి ంచడం జరుగుతోందని అన్నారు.అంతేగాక రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ప్రతి సోమవారం ఆర్టిజిఎస్ పై సమీక్షి స్తున్నారని అన్నారు.కావున జిల్లాల్లో ఏర్పాటు చేసిన సిసిటివి కెమెరాలన్నీ సక్రమంగా పనిచేసేలా జిల్లా కలక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.విద్యుత్ సంబంధిత సమస్యలను తక్షణం పరిష్కరించి సిసిటివి కెమెరాలన్నీ పనిచేసేలా చూడాలన్నారు. ఈవీడియో సమావేశంలో రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్ మాట్లాడుతూ వివిధ పట్టణ ప్రాంతాల్లో 123 సిసిటివి కెమెరాలు పనిచేయడం లేదని గుర్తించామని వాటిని సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.అదనంగా మరో 188 కొత్త కూడళ్ళను గుర్తించి అక్కడ సిసిటివి కెమెరాలు ఏర్పాటుకు ఇప్పటికే ఏజెన్సీకి పనులు అప్పగించడం జరిగిందని,జిల్లా కలక్టర్లతో తరచు ఈఅంశంపై సమీక్షి స్తున్నట్టు చెప్పారు.ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసిన సిసిటివి కెమెరాలే కాకుండా సిఎస్ఆర్ నిధులతోను,ఇతర విధంగాను ఏర్పాటు చేసిన సిసిటివి కెమెరాలను కూడా నియంత్రణలోకి తీసుకుని సక్రమంగా పని చేసేలా చూడాలని కలక్టర్లకు చెప్పారు. ఆర్టీజిఎస్ ఎక్స్ అఫీసియో జాయింట్ సెక్రటరి మల్లికా గార్గ్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 14వేలకు పైగా సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేయగా వాటన్నిటినీ ఆర్టీజిఎస్ తో అనుసంధానించి నిరంతరం పర్యవేక్షణ చేయడం జరుగుతోందని పేర్కొన్నారు. ప్రస్తుతం రోజురోజుకూ సీసీ కెమెరాల ప్రాధాన్యత పెరుగు తున్నది గ్రామాల్లో నేరాల నియంత్రణ,ప్రజలకు భద్రత కల్పించేందుకు సీసీ కెమెరాల ఏర్పాటు.

# జనసైనికులు అన్ని వేళలా అప్రమత్తంగా ఉండాలి

## - డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్



**విజయవాడ,జనవరి 22,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేనపై ఎలాంటి దుష్టశక్తుల దృష్టి పడకుండా రక్షణ కవచంలా జన సైనికులు, వీర మహిళలు, నాయకులు సర్వదా ప్రశంసనీయులని డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కొనియాడారు. గురువారం అమరావతిలో జనసేన పార్టీకి చెందిన కొందరు నాయకులతో పవన్ సమావేశం నిర్వహించారు. పార్టీ సంస్థాగత విషయాలపై కార్యకర్తలకు పవన్ దిశానిర్దేశం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో వ్యక్తుల మధ్య జరుగుతున్న ఘర్షణలు, ఆర్థిక లావాదేవీలు, మానసిక బలహీనతలు, వ్యక్తిగత కుల విభేదాలను జనసేనకు ఆపాదించడానికి కిరాయి వక్తులు, మాధ్యమాలు కలిసి కుయుక్తులు పన్నుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా వివాహేతర సంబంధాల రచ్చను కూడా పార్టీపై రుద్దాలని మార్గాలను అన్వేషిస్తున్నాయని పవన్ తెలిపారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఇలాంటి ప్రచారాలను తీవ్రంగా ఖండించవలసి ఉందని పార్టీ నేతలకు సూచించారాయన. రాజ్యాంగ బద్ధంగా, ప్రజాసేవే పరమావధిగా జనసేన ప్రయాణం అప్రతిహతంగా కొనసాగుతుందన్నారు. ఈ ప్రయాణంలో తోడూ నీడగా ఉన్న జనసేన శ్రేణులకు జనసేనాని పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలియజేసారు.కూటమి ప్రభుత్వం సమిష్టి విజయాలను సాధిస్తుందన్నారు.సీఎం చంద్రబాబు నాయకత్వంలో మన ప్రభుత్వం సమర్దవంతంగా వ్యవహరిస్తోంది.ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని ప్రజలకు వివరించాలన్నారు.

# హోంమంత్రి అనితను కలిసిన కానిస్టేబుల్ జయశాంతి

## - ఆప్యాయంగా పలుకరించి, కుటుంబ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్న మంత్రి



కానిస్టేబుల్ జయశాంతి కుటుంబ సభ్యులతో హోంమంత్రి

**విజయవాడ, జనవరి 22,ప్రభాతవార్తప్రతినిధి:** కానిస్టేబుల్ జయశాంతి ఏపీ హోంమంత్రి వంగలపూడి అనితను గురువారం ఉదయం విజయవాడలో కలిశారు. ఆమెతో కలిసి మంత్రి అనిత అల్పాహారం చేశారు. రంగంపేటకు చెందిన జయశాంతి ఇటీవల విధి నిర్వహణలో లేకపోయినా బిడ్డను చంకనెత్తుకుని జాతీయరహదారిపై సంక్రాంతి వాహనాల రద్దీగా ఉన్న ట్రాఫిక్ ను చక్కదిద్దారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి అనిత రెండ్రోజుల క్రితం ఆమెకు ఫోన్ చేసి అభినందించారు. ఆ సంభాషణలో మంత్రిని కలవాలనుందని జయశాంతి కోరారు. ఈ నేపథ్యంలోనే కానిస్టేబుల్ ను ఆమెను పిలిపించుకొన్నారు మంత్రి అనిత.భర్తతో కలిసి వచ్చిన ఆమెతో కలిసి అనిత అల్పాహారం చేశారు. ఆమె కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.జయశాంతి పిల్లలతో మంత్రి సరదాగా ముచ్చటించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత కానిస్టేబుల్ జయశాంతి కుటుంబ సభ్యులను సత్కరించారు. మంత్రిని కలవడం పట్ల జయశాంతి ఆనందం వ్యక్తం చేశారు.

# ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం ప్రభుత్వ సేవలు ప్రశంసనీయం

## - ప్రతిష్టాత్మక ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ సమ్మిటల్లో వెల్లడించిన సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు

**విజయవాడ.జనవరి 22.ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం ఏపీ ప్రభుత్వం అత్యంత సమర్దవంతమైన కార్యక్రమాలను అమలు చేస్తుందని ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు తెలినారు.సమగ్ర, వినూత్న విద్యా సంస్కరణలను ఈ వేదికపై ప్రస్తావించారు. ఈ సమ్మిట్‌లో సమగ్ర శిక్ష ఎస్పీడీ గారు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేవలం మౌలిక వసతుల కల్పనకే పరిమితం కాకుండా, ఒక సంపూర్ణమైన ఖిసమగ్ర విద్యా ఎకోసిస్టమ్‌ఖిను నిర్మిస్తోందని వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్ట్ దృష్టి (దీళిళీబీగ్ఱ) ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం రూపొందించిన డిజిటల్ సమగ్ర విద్య నిర్వహణ వ్యవస్థ ద్వారా పారదర్శకమైన సేవలు, శిలీళీబీళి పాఠశాలల కింద రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆటిజం సెంటర్లు, డిజిటల్ పరికరాల పంపిణీ మరియు పాఠశాలల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన మౌలిక సదుపాయాలు తదితర అంశాలతో పాటు స్క్రైబ్‌రహిత పరీక్షల నిర్వహణ, సమగ్ర క్రీడలు, సాహస శిక్షణ కార్యక్రమాల ద్వారా పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపడం వంటి వినూత్న కార్యక్రమాల గురించి వివరించారు. "సమగ్ర విద్య అంటే పిల్లలను వ్యవస్థకు సరిపడేలా మార్చడం కాదు ప్రతి పిల్లవాడి అవసరాలకు అనుగుణంగా వ్యవస్థలనే మార్చడం." ఇదే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అసలు దృక్పథమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రం సాధించిన ఫలితాలు, సాంకేతిక ఆధారిత విద్యా విధానాలు దేశవ్యాప్తంగా ఉన్న విద్యా నిపుణులు, ప్రముఖుల ప్రశంసలు అందుకున్నాయి. ప్రత్యేక అవసరాలు గల పిల్లల హక్కులు, గౌరవం, వారి స్వతంత్రతకు ఆంధ్రప్రదేశ్ ఇస్తున్న ప్రాధాన్యతను సమ్మిట్ ప్రతినిధులు కొనియాడారు. ఏపీ ప్రదర్శించిన ఈ విద్యా మోడల్ ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని నిపుణులు అభిప్రాయపడ్డారు. జాతీయ స్థాయిలో లభించిన ఈ గుర్తింపు రాష్ట్ర విద్యాశాఖ చేపట్టిన కృషికీ, చిత్తశుద్ధికీ నిదర్శనమని అధికారులు పేర్కొన్నారు.

# ఫిబ్రవరి 6న అంతర్జాతీయ నాటక మహోత్సవం

## - నాటక అకాడమీ చైర్మన్ కళారత్న గుమ్మడి గోపాలకృష్ణ

**విజయవాడ.జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** భారత్ రంగ్ అంతర్జాతీయ నాటమ మహోత్సవం - 2026 ఫిబ్రవరి నెల 6 నుంచి 10వ తేదీ వరకూ నిర్వహించనున్నట్లు ఎపి నాటక అకాడమీ చైర్మన్, కళారత్న గుమ్మడి గోపాలకృష్ణ తెలిపారు. తాడేపల్లిలోని ప్రాతూరులో ఉన్న నాటక అకాడమీ కార్యాలయంలో గురువారం నాటక మహోత్సవ కరపత్రాన్ని ఆయన బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణ మాట్లాడుతూ.. నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ఆధ్వర్యంలో, గుంటూరులోని శ్రీ వెంకటేశ్వరా విజ్ఞాన మందిరంలో నిర్వహించే భారత్ రంగ్ నాటక మహోత్సవాలను విజయవంతం చేయడానికి అందరూ సహకరించాలని కోరారు. భారతీయ నాటక రంగానికి చెందిన పలువురు ప్రముఖులను ఈ సందర్భంగా సత్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వేదిక అధ్యక్షులు ముత్తవరపు సురేష్, సభ్యులు గుదే పాండు రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆ తొమ్మిది ఆసుపత్రుల్లోనే అవయవ మార్పిడి కేంద్రాలా?

## హైకోర్టు విస్మయం


**విజయవాడ.జనవరి 22,ప్రభాత వార్తప్రతినిధి:** రాష్ట్రంలోని తొమ్మిది ప్రభుత్వ ఆసుపత్రిల్లో మాత్రమే అవయవ మార్పిడి కేంద్రాలు ఉండడంపై హైకోర్టు విస్మయం వ్యక్తం చేసింది. వసతులు ఉన్న అన్ని ఆసుపత్రిల్లో అవయవ మార్పిడి కేంద్రాల ఏర్పాటుకు వైద్యులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించింది. రాష్ట్రంలోని ఇతర ఆసుపత్రిల్లో కూడా ఎక్కడెక్కడ ఏర్పాటు చేసే అవకాశం ఉందో వివరణ ఇవ్వాలని చీఫ్ జస్టిస్ దీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చల్లా గుణరంజన్ ధర్మాసనం ప్రభుత్వాన్ని ఇటీవల ఆదేశించింది. రాష్ట్రంలో ఉన్న వంద పడకలున్న అన్నీ ప్రభుత్వాసుపత్రులకు అవయవ మార్పిడి కేంద్రాల హోదానిచ్చేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ స్వచ్ఛంద సంస్థ గరీబ్ గైడ్ అధ్యక్షులు జి.భార్గవి తొమ్మిదేళ్ల క్రితం వేసిన పిల్‌పై విచారణలో భావంగా హైకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. తదుపరి విచారణను ఏప్రిల్ ఒకటో తేదీకి వాయిదా వేసింది.

# తిరుపతిలో తప్పిపోయిన భక్తుడు

**తిరుపతి,జనవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చి తిరుగుప్రయాణంలో తిరుపతిలో బసచేసిన బీహార్‌రాష్ట్రం దర్బంగ్‌కు చెందిన దేవీషాప్‌కుమార్ కుటుంబం నుండి అదృశ్యమయ్యాడు. అతను లాడ్జినుండి బయటకు వెళ్ళి తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు తిరుపతి ఈస్టు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బీహార్‌కు చెందిన 469మంది ప్రత్యేక రైల్లో తిరుపతికి వచ్చారు. శ్రీవారిని దర్శించుకుని తిరుమలనుండి తిరుపతికి దిగారు. ఆర్టీసిబస్టాండు సమీపంలోని ఓ లాడ్జిలో బసచేశారు. గురువారం ఉదయం అతను కనిపించకపోవడంతో కుటుంబసభ్యులు తిరుపతి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేశారు. అతని ఆచూకీ తెలిస్తే తిరుపతి పోలీసులకుగానీ 112,0877-2289006, 9440796748 నంబర్లకు తెలియజేయాలని ఎస్ఐ ప్రసాద్ కోరారు.

# ప్రజలకు సంబంధించిన సమస్యలను పార్లమెంట్ ఉభయ సభల్లో ధైర్యంగా ప్రస్తావించండి

## -వైఎస్సార్‌సిపి పార్లమెంటరీ పార్టీ సమావేశంలో మాజీ సిఎం వైఎస్ జగన్



వైఎస్సార్‌సీపీ పార్లమెంటు సభ్యులతో జగన్

**విజయవాడ.జనవరి23,ప్రభాతవార్తప్రతినిధి:**ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సంబంధించిన ప్రతి ముఖ్యమైన సమస్యను పార్లమెంట్ ఉభయ సభల్లో సమర్థవంతంగా, ధైర్యంగా ప్రస్తావించాలని వైఎస్సార్‌సీపీ ఎంపీలకు వైఎస్ జగన్ సూచించారు. రాష్ట్ర ప్రజల కష్టాలు, సమస్యలు, ఆకాంక్షలను జాతీయ స్థాయిలో వినిపించే బాధ్యత వైఎస్సార్సీపీ ఎంపీలదేనని గుర్తు చేశారు. రైతులు, యువత, మహిళలు, కార్మికులు, పేదలు, బడుగు బలహీన వర్గాల ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారన్న వైఎస్ జగన్... ఈ వర్గాలపై కూటమి ప్రభుత్వం చేస్తున్న నిరక్ష్యం, అన్యాయాన్ని పార్లమెంట్ వేదికగా ఎండగట్టాలని ఎంపీలకు సూచించారు. త్వరలో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాబోతున్నాయి. ఈ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఏపీలో విపక్ష వైఎస్సార్సీపీ ఇవాళ చర్చించింది. అధినేత జగన్ వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో ఎంపీలతో భేటీ అయ్యారు. ప్రజా సమస్యలను పార్లమెంట్‌లో బలంగా లేవనెత్తాలని ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. ఇందులో భాగంగా లేవనెత్తాల్సిన అంశాల్ని వారికి వివరించారు. అలాగే రాష్ట్రంలో పరిణామాలపై ఢిల్లీలో జాతీయ స్థాయి సంస్థల్ని కలిసి ఫిర్యాదు చేయాలని సూచించారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో అమలైన అనేక సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేయడం, ప్రజల హక్కులను కాలరాస్తున్న తీరును కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని ఎంపీలకు చెప్పారు.



# విశాఖ అభివృద్ధికి కంకణం..
# పెట్టుబడుల ఆకర్షణకు దిక్సూచి 'నారా లోకేష్'

**బడా ఐటీ సంస్థల ఏర్పాటులో కీలక పాత్ర -నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయం -రానున్న మూడేళ్ళలో రూపరేఖల మారనున్న విశాఖ -ఆర్థిక రాజధానిగా అవతరణ -డీఎస్సీ నియామకాలతో నిరుద్యోగ ఉపాధ్యాయుల కళ్ళల్లో వెలుగునింపిన 'చంద్రన్న' తనయుడు**

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

రాష్ట్రాభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తున్నారు ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్. అహర్నిశలు శ్రమిస్తూ.. రాష్ట్రాభివృద్ధిలో భాగంగా ప్రధానంగా విశాఖను అన్ని రంగాల్లో మరింత ప్రగతి సాధించేందుకు తమ వంతు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఏపీలో ఆర్థిక రాజధానిగా పేరొందిన విశాఖలో భారీ పెట్టుబడులను సమీకరించేందుకు ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు మంత్రి నారా లోకేష్. సీఎం నారా చంద్రబాబునాయుడు తనయుడిగా కాకుండా.. తనకంటూ ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకుంటున్నారాయన. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో జరిగిన తప్పులను ఎత్తుచూపితూ.. ఆ తప్పులను సరిదిద్దడంతో పాటు అభివృద్ధి నిర్ణయాలతో ప్రజలను ఆకర్షిస్తున్నారు నారా లోకేష్. గత ప్రభుత్వం హయాంలో డీఎస్సీ(ఉపాధ్యాయల పోస్టు భర్తీ)ను తూతూ మంత్రంగా చేపట్టే ప్రయత్నం చేసినప్పటికీ.. అది సాధ్యం కాలేదు. 2024లో అధికారంలోకి వచ్చిన 'కూటమి' ప్రభుత్వం.. డీఎస్సీ నియామకాలు అనతికాలంలో చేపట్టింది. డీఎస్సీ నియామకాలు చేపట్టడంలో విద్యా, ఐటీ శాఖా మంత్రిగా నారా లోకేష్ పాత్ర వర్ణాతీతం. దాదాపు మూడు నుంచి నాలుగు నెలల కాలంలోనే అవినీతికి అస్కారం లేకుండా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి.. శభాష్ అనిపించుకున్నారాయన. ముఖ్యంగా.. ఈ నియామకాలను పూర్తిచేసి నిరుద్యోగుల జీవితాల్లో వెలుగునింపారు నారా లోకేష్. ఓ పక్క రాష్ట్రాభివృద్ధిపై దృష్టిసారించిన నారా లోకేష్.. తమ పార్టీ 'తమ్ముళ్ళ' సమస్యల పరిష్కారంలోనూ తమదైన ముద్ర వేసుకుంటున్నారు. తెలుగు తమ్ముళ్ళకు నైతిక మద్దతు ఇస్తూ.. పార్టీని బలోపేతం చేయడంతో పాటు ఆ 'తమ్ముళ్ళ'కు చేదోడి వాదోడిగా వుంటున్నారు నారా లోకేష్. ఒకప్పుడు లోకేష్‌ను విమర్శించిన వారి నోటి నుంచే.. లోకేష్ 'పనితీరు శభాష్' అంటుండడం

## మైనస్ డిగ్రీల చలిలోనూ రాష్ట్ర భవిష్యత్తు కోసం
## అహర్నిశలు శ్రమిస్తున్న చంద్రబాబు, లోకేష్

**ప్రపంచ వేదికపై ఏపీ బ్రాండ్ రీబిల్డ్ -పెట్టుబడిదారుల్లో పెరిగిన విశ్వాసం : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు**



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

దావోస్‌లో మైనస్ 10 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్న తీవ్ర చలినీ లెక్కచేయకుండా, రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు తీసుకురావడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ--విద్య శాఖ మంత్రి నారా లోకేష్ మూడు రోజులుగా వరుస భేటీలు, కీలక ఒప్పందాలతో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి ముందు చలి గిలి ఒక లెక్కే కాదన్నట్టుగా చంద్రబాబు, లోకేష్‌లు దావోస్ వేదికగా దూసుకెళ్లారని అన్నారు. చలి కారణంగా దావోస్?కు వెళ్లలేదంటూ గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ నేతలు చేసిన వ్యాఖ్యలపై 8వ పేజీలో

## నేటి నుంచి విశాఖలో అంతర్రాష్ట్ర యువ సమ్మేళనం

**విశాఖకు రానున్న ఛత్తీస్‌గఢ్ యువత**

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

అంతర్ రాష్ట్ర యువ సమ్మేళనానికి మేరా యువ భారత్ (మై భారత్) సంస్థ సర్వసన్నద్ధమైంది. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో విశాఖపట్నం వేదికగా వారం రోజుల పాటు నిర్వహించే ఈ యువ సమ్మేళనంలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన 35 మంది యువతీ యువకులు భాగస్వామ్యం కానున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు, భాష, జీవనశైలి, ఆతిథ్య భావం, వంటకాలు, ఆటలు, పాటలు వంటి అనేక అంశాలను ఛత్తీస్?గఢ్ యువత ఈ సమ్మేళనం ద్వారా తెలుసుకోనుంది. మై భారత్ డిప్యూటీ డైరెక్టర్, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా యువ అధికారి గొర్రె మహేశ్వరరావు సారథ్యంలో సమ్మేళన ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయి. సాగరతీరంలోని యూత్ హాస్టల్స్ ఈ యువ సమ్మేళనానికి వేదికగా మారాయి. శుక్రవారం మధ్యాహ్నం సమ్మేళనం అధికారికంగా ప్రారంభం కానుంది. యువత కోసం ప్రతిరోజూ ఉదయం కర్రసాము సాధన, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అదేవిధంగా పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాల సందర్శన, సాహస క్రీడలు, ఉద్యోగ అవకాశాలు, వ్యక్తిత్వ వికాసం, ఆచార వ్యవహారాలపై ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేశారు. ఛత్తీస్‌గఢ్ యువత 8వ పేజీలో

## విశాఖలో గ్లోబల్ డెలివరీ సెంటర్ ఏర్పాటు చేయండి

**యాక్సెంచర్ సీఎస్ మనీష్ శర్మతో మంత్రి నారా లోకేష్ భేటీ**




విశాఖపట్నం- ప్రభాతవార్త

టెక్నాలజీ, డిజిటల్, కన్సల్టింగ్ సేవల్లో అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన యాక్సెంచర్ సంస్థ చీఫ్ స్ట్రాటజీ, సర్వీస్ ఆఫీసర్ మనీష్ శర్మతో రాష్ట్ర విద్య, 8వ పేజీలో






## పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా: చింతకాయల విజయ్











## మెట్రోరైలు ప్రాజెక్ట్ నిధుల సమీకరణపై సమీక్షించిన
## విఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్




(ప్రభాతవార్త-విశాఖపట్నం)

విఎంఆర్డీఏ సమావేశ మందిరంలో విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించి అవసరమైన రూ.2618 కోట్ల నిధుల సమీకరణ అంశంపై సమీక్షించిన ఎవీ=ణూ మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్, ఎన్.తేజ్ భారత్, తమ ఛాంబర్‌లో విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టు పురోగతి మరియు కీలక అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ప్రాజెక్టు ప్రస్తుత స్థితి, నిర్ణయించిన కాలపరిమితులు, అమలు సమయంలో ఎదురవుతున్న సవాళ్లు, అలాగే వేగవంతమైన అమలుకు అవసరమైన వివిధ శాఖల మధ్య సమన్వయం వంటి అంశాలపై ప్రధానంగా చర్చించారు. అదేవిధంగా ప్రాజెక్టుకు అవసరమైన నిధులను తక్కువ వడ్డీ రేటుకు కేటాయించే జాతీయ బ్యాంకులను గుర్తించాలని, ఋుణ చెల్లింపు కాలం కనీసం 5 సంవత్సరాల మోరటోరియం కల్పించే వెసులుబాటు ఉండే విధంగా రుణ ఒప్పందం చేసుకోవడం ప్రాజెక్టుకు అన్నివిధాలుగా లాభదాయకమని అభిప్రాయపడ్డారు. ఆర్బీఐ మార్గదర్శకాలకు లోబడి ఉన్న అన్ని బ్యాంకులు/ 8వ పేజీలో

## జిసిసి నూతన వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా ఎస్.ఎస్. శోబిక పదవీ బాధ్యతలు స్వీకరణ



పాడేరు,జనవరి22, ప్రభాతవార్త:

గిరిజన సహకార సంస్థ నూతన వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్‌గా ఎస్.ఎస్. శోభిక ఐ.ఎ.ఎస్.గురువారం భాధ్యతలు స్వీకరించారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎస్.ఎస్. శోభిక కు గిరిజన సహకార సంస్థ అధికారులు మరియు సిబ్బంది నూతన ఎండి కి సాదరంగా స్వాగతం పలికి చెప్పి పూల బోకెలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు. విధుల్లోకి చేరిన వెంటనే ఎండి శోభిక జి.సి.సి. అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, సంస్థ అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి వివిధ అంశములపై సుదీర్ఘముగా చర్చించారు. అరకువ్యాలీ కాఫీ, మార్కెటింగ్ మరియు ఇతర అంశములపై ప్రస్తుతం నెలకొన్న సమస్యలపై పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, జిసిసి ప్రధాన కార్యాలయం, క్షేత్ర స్థాయి సిబ్బంది 8వ పేజీలో











## స్టీల్ ప్లాంట్‌కు భూములు ఇచ్చేందుకు ముందుకు రావాలి: జిల్లా కలెక్టర్




(నక్కపల్లి, ప్రభాతవార్త

మండలంలోని అత్యంత ప్రతిష్టాత్మంగా ఆర్సిల్లాల్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ కు భూములు ఇచ్చేందుకు రైతుల ముందు కావాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆ ప్రాంతంలో ఉన్న నాయకులకు రైతులకు కోరారు. గురువారం నక్కపల్లి తాసిల్దార్ కార్యాలయానికి వచ్చిన ఆమె ఆ ప్రాంతాలకు చెందిన నాయకులు రైతులతో మాట్లాడారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో భాగంగా మండలంలోని పెద్ద బోధి గల్లం వద్ద నిర్మిస్తున్న గృహ నిర్మాణాల్లో భాగంగా ప్రస్తుతం ఇల్లు కోల్పోతున్నవారు త్వరగా ఖాళీ చేయాలని సూచించారు. ఈ మేరకు నాయకులు రైతులు పలు సమస్యలు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ఆర్డీవో వివి రమణ ,తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి, డిటి జివి నారాయణరావు, సర్వేర్ పొడగట్ల సత్తిబాబు ,ఆర? రవి తదితరులు ఉన్నారు.

# ప్రతి పోలీస్ స్టేషన్ పనితీరుపై సీపీ శంఖబ్రత బాగ్చి సమీక్ష

**రౌడీ షీటర్లపై పటిష్ట చర్యలకు సూచన -ట్రాఫిక్, క్రైమ్, లా అండ్ ఆర్డర్ విభాగాల పనితీరును పరిశీలించిన వైనం - పోక్సో, మహిళా భద్రతపై ప్రత్యేక ఆదేశాలు -సైబర్ క్రైమ్ నియంత్రణ, రాత్రి పూట నిఘా మరింత బలోపేతం**

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



నగరంలో శాంతిభద్రతలు, నేరాల నియంత్రణ మరింత పటిష్టంగా ఉండాలి అన్న లక్ష్యంతో నగర పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి గురువారం నగర పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో నెలవారీ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఏసీపీలు నుంచి ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులతో జరిగిన ఈ సమావేశంలో ప్రతి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పనితీరును సీపీ సమీక్షించారు. నగరంలోని ప్రతి స్టేషన్ పరిధిలో యాక్టివ్‌గా ఉన్న రౌడీ షీటర్లు, వారి పై కొనసాగుతున్న నిఘా చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే నిన్నటి వరకు నమోదైన ఎన్డీపీఎస్ కేసులపై సమీక్షించి, నగరం గుండా ఎటువంటి మాదకద్రవ్యాల రవాణా జరగకుండా పూర్తిగా నిరోధించాలని ఆదేశించారు. ట్రాఫిక్, క్రైమ్, లా అండ్ ఆర్డర్ విభాగాల పనితీరును సీపీ బాగ్చి సమగ్రంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్లలో లాంగ్ పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలు, పెండింగ్‌కు గల కారణాలను తెలుసుకొని, వాటిని సత్వరమే పరిష్కరించాలని, కోర్టు తీర్పులు వెలువడిన కేసుల పురోగతిని కూడా సమీక్షించారు. సీపీకి నేరుగా అందిన ఫిర్యాదుల ఆధారంగా సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, ఆయా స్టేషన్ ఎస్‌హెచ్‌వోలతో నిర్దిష్ట కాలంలో సమస్యలకు పూర్తిస్థాయి పరిష్కారం తీసుకురావాలని ఆదేశించారు. ప్రతి స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నివారించాలని, నిర్మానుష్య ప్రాంతాలు, సమస్యాత్మక ప్రాంతాల్లో విజిబుల్ పోలీసింగ్, పికెట్లు, అవసరమైతే డికాయ్ టీంలను ఏర్పాటు చేయాలని సూచించారు. గంజాయి, ఈవ్‌టీజింగ్, ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ వంటి ఘటనలకు ఎక్కడా అవకాశం ఇవ్వకుండా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. కేసుల నమోదు విధానం, ఫిర్యాదుదారులతో అధికారులు వ్యవహరిస్తున్న తీరు పై ఆరా తీసిన సీపీ తగు ఆదేశాలు జారీ చేశారు. పోక్సో కేసులు, మహిళా భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, మహిళలపై వేధింపులు, మిస్సింగ్ కేసుల్లో ఎలాంటి జాప్యం లేకుండా తక్షణమే స్పందించాలని, ఫ్రెండ్లీ పోలీసింగ్ పాటించాలని సూచించారు. నగరంలో క్రైమ్ రేటు తగ్గేలా రాత్రి పూట నిఘా మరింత బలోపేతం చేయాలని, వీఎంఎస్ (విజిటర్ మానిటరింగ్ సిస్టమ్)ను పూర్తి స్థాయిలో వినియోగించి నిందితులను వేగంగా గుర్తించాలని తెలిపారు. సైబర్ క్రైమ్ నియంత్రణకు మరిన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ఆధునిక సాఫ్ట్‌వేర్‌లను వినియోగించాలని సూచించారు. కోర్టు కేసుల్లో జాప్యం లేకుండా కన్విక్షన్ రేటు పెరిగేలా చర్యలు తీసుకోవాలని, లోక్ అదాలత్‌లో మరింత ఎక్కువ కేసులు పరిష్కరించేలా కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో న్యాయ సంబంధిత అంశాలపై చర్చించి అధికారుల సందేహాలను నివృత్తి చేశారు. వచ్చే నెల రివ్యూ మీటింగ్ నాటికి ప్రతి స్టేషన్ పనితీరు గత నెల కంటే మెరుగ్గా ఉండాలని, క్రైమ్ తగ్గేలా పోలీసింగ్ ఉండాలని సీపీ ఆదేశించారు. విధుల నిర్వహణలో పూర్తి పారదర్శకత పాటించాలని, చట్టవిరుద్ధ చర్యలు, అధికార దుర్వినియోగం, అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో డీసీపీ--01 (లా అండ్ ఆర్డర్) వి.ఎన్. మణికంఠ చందోలు, డీసీపీ--02 (లా అండ్ ఆర్డర్) డి. మేరీ ప్రశాంతి, డీసీపీ (క్రైమ్స్) లతా మాధురి, నగర ఏడీసీపీలు, ఏసీపీలు, స్టేషన్ ఎస్‌హెచ్‌వోలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 19 మంది పోలీసులకు పదోన్నతులు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



సిబ్బంది సంక్షేమానికి మొదటి ప్రాధాన్యం ఇస్తూ నగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి గురువారం నగర పోలీస్ కాన్ఫరెన్స్ హాల్?లో నిర్వహించిన కార్యక్రమంలో నగర పోలీస్ కమిషన రేట్‌కు చెందిన 19 మందికి పదోన్నతులు కల్పించారు. పదోన్నతి పొందిన సిబ్బందిని సత్కరించి, వారికి నూతన ర్యాంకులతో పాటు పోస్టింగ్ ఆర్డర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో 18 మంది హెడ్ కానిస్టేబుళ్లకు అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఏఆర్ఎస్ఐ)గా, ఒక ఏఆర్ కానిస్టేబుల్‌కు ఏఆర్ హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి కల్పించారు. సిబ్బంది సంక్షేమానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యం ఇస్తున్న సీపీ బాగ్చి పదోన్నతి పొందిన సిబ్బందిని వారి కుటుంబ సభ్యులతో కలిసి ఉడా చిల్డ్రన్స్ అరేనాకు ఆహ్వానించి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి స్వయంగా నూతన ర్యాంకులను, పోస్టింగ్ ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ బాగ్చి మాట్లాడుతూ, పోలీసు శాఖలో కష్టపడి విధులు నిర్వహించిన సిబ్బందికి సమయానుకూలంగా పదోన్నతులు ఇవ్వడం వారి మనోధైర్యాన్ని పెంచడమే కాకుండా, మరింత అంకితభావంతో సేవలందించేందుకు ప్రోత్సాహంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో నగర పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## 24న ఎన్ఆర్ఐపిఎ రజతోత్సవాలు


విశాఖపట్నం, జనవరి 22 ప్రభాతవార్త



నాన్ రెసిడెన్స్ ఇండియన్ పేరెంట్స్ అసోసియేషన్ సంఘాన్ని స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా రజతోత్సవాలు ఈనెల 24న మద్దిలపాలెం సమీపంలోని కాకతీయ ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్నట్లు సంఘ అధ్యక్ష, కార్యదర్శులు ఎల్ శ్రీనివాసరావు, ఎం సోమేశ్వరరావు తెలిపారు. ఏయూ హిందీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 24న ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖపట్నం నగర పోలీస్ కమిషనర్ శంఖ బ్రత బాగ్చి, గౌరవ అతిథిగా రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్. యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్‌లు హాజరవుతారని తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా సాంస్కృతిక, వినోద కార్యక్రమాలతో పాటు సంఘానికి ఆర్థికంగా సహాయ సహకారాలు అందించిన సభ్యులను సత్కరించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సంఘాన్ని 1999 లో తెలుగు నూతన సంవత్సర రోజున రాధాదేవి, పీహెచ్ ప్రసాదరావు దంపతుల సహకారంతో స్థాపించడం జరిగిందని సంఘ అధ్యక్షులు ఎల్ శ్రీనివాసరావు తెలిపారు. 2001లో సొసైటీ రిజిస్ట్రేషన్ చేసి పదిమంది సభ్యులతో స్థాపించిన ఈ సంస్థ నేడు 200 సభ్యులతో కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఈ సంస్థ స్థాపించిన దగ్గర నుండి సభ్యుల మధ్య స్నేహ సంబంధాలు ,పరస్పర సహకారం, విదేశాలలో ఉన్న పిల్లలకు స్నేహభావాన్ని కలిగించి సేవా కార్యక్రమాల్లో పాల్గొనే విధంగా చేయటం జరుగుతోందన్నారు. అలాగే ఉత్తరాంధ్రలో వరదలు, హుదుద్ తుఫాన్ వచ్చినప్పుడు బాధితులకు ఆపన్న హస్తం అందించినట్లు వివరించారు. సంఘ కార్యదర్శి ఎం.సోమేశ్వరరావు మాట్లాడుతూ సంఘంలో నిష్ణాతులైన డాక్టర్లతో సభ్యులకు ఆరోగ్యం పై అవగాహన సదస్సులు, ఆధ్యాత్మిక యాత్రలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే 2004 నుండి నూతన కార్యవర్గం అధ్యక్షులు, ఎల్ శ్రీనివాసరావు, కార్యదర్శి ఎం సోమేశ్వరరావు, కోశాధికారి జి రామచంద్రరావు, కార్యవర్గ సభ్యులు, ఇతర సభ్యులు సహాయ సహకారాలతో కొత్త ఒరవడిలో అవగాహన సదస్సులు, కొత్త సభ్యులను చేర్పించి పలు సేవా కార్యక్రమాల్లో అందరినీ భాగస్వామ్యం చేస్తూ.. కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో కోశాధికారి రామచంద్రరావు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మల్కాపురంలో వైభవంగా మరిడిమాంబ అమ్మవారి పరస మహోత్సవం

గాజువాక,జనవరి 22,ప్రభాతవార్త



జీవీఎంసీ 61వ వార్డు మల్కాపురంలో కీశే కాకి అప్పన్న జ్ఞాపకార్థం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ మరిడిమాంబ అమ్మవారి పరస మహోత్సవం గురువారం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు కుమారుడు మౌర్య సింహ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. 61వ వార్డ్ టీడీపీ అధ్యక్షులు మజ్జి సోమేష్ జింక్ ఆంజనేయ స్వామి ఆలయ ట్రస్టీ, టీడీపీ సీనియర్ నాయకులు కాకి పోలిరెడ్డి,నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా: చింతకాయల విజయ్

నర్సీపట్నం, జనవరి 22,ప్రభాతవార్త

నిరుపేదల ఆరోగ్యానికి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అన్నారు. గురువారం నర్సీపట్నంలో జరిగిన కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన తన చేతుల మీదుగా అందజేశారు. చింతకాయల విజయ్ మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతూ, ఖరీదైన వైద్యం చేయించుకోలేని పేదలకు సీఎం సహాయనిధి ఆపద్బాంధవిలా నిలుస్తోందన్నారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అర్హులైన బాధితులకు సత్వరమే సాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

**పంపిణీ చేసిన చెక్కుల వివరాలు:**

నర్సీపట్నం, మాకవరపాలెం, నాతవరం మండలాలకు చెందిన లబ్ధిదారులకు దాదాపు రూ. 4.50 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. నర్సీపట్నం శారదానగర్?కు చెందిన చిన్నారి వాగ్దేవి వైద్యం కోసం మంజూరైన రూ. 3,45,679 చెక్కును అందజేశారు. మాకవరపాలెం మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన శెట్టి దేముడుకు రూ. 36,327 చెక్కును అందించారు. మాకవరపాలెంకు చెందిన రుత్తల రామాయమ్మకు రూ. 31,843 విలువైన చెక్కును అందజేశారు. నాతవరం మండలం డి.ర్రవరం గ్రామానికి చెందిన రొంగలి నూకాలతల్లికి రూ. 36,084 చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాండవ చైర్మన్ కర్క సత్యనారాయణ, నాతవరం మండలం టిడిపి పార్టీ ప్రెసిడెంట్ నందిపల్లి వెంకటరమణ, మాకోడ్ పాలెం మండలం పార్టీ ప్రెసిడెంట్ ఆర్ వై పాత్రుడు, శెట్టిపాలెం సర్పంచ్ అల్లు నాయుడు, దుర్గా మల్లేశ్వరి ఆలయ కమిటీ చైర్మన్ జంపన నాగేంద్ర రాజు స్తానిక నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# 23,24 తేదీలలో ఏపీ అసెంబ్లీ పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ పర్యటన

**ప్రభుత్వ రంగ సంస్థల పనితీరుపై సమీక్ష -అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్య దేవర**

విశాఖపట్నం, జనవరి 22 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ శాసనసభకు చెందిన పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ ఈ నెల 23, 24 తేదీలలో శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాల్లో పర్యటించనున్నట్లు అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ రంగ సంస్థలు, విద్యా సంస్థల పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాటి ఆర్థిక క్రమశిక్షణపై సమీక్ష నిర్వహించడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. జనవరి 23 ఉదయం10-30 గంటలకు శ్రీకాకుళం జిల్లా కలెక్టరేట్‌లో డా.బి.ఆర్.అంబేద్కర్ యూనివర్సిటీ, జేఎన్టీయూ (విజయనగరం), ఆర్జీయూకేటీ (శ్రీకాకుళం) అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం 2-30గంటలకు శ్రీకాకుళం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, స్మార్ట్‌సిటీ కార్పొరేషన్, బొబ్బిలి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులతో సమావేశమవుతారు. రోడ్డు మార్గంలో విశాఖపట్నం చేరుకుని రాత్రి బస చేస్తారు. జనవరి 24 ఉదయం 10-30గంటలకు విశాఖ కలెక్టరేట్‌లో వీఎంఆర్‌డీఏ, గిరిజన సహకార సంస్థ అధికారులతో భేటీ అవుతారు. మధ్యాహ్నం 2:30 గంటలకు ఆంధ్రా యూనివర్సిటీ, ఏపీ ఈస్టర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ అధికారులతో సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. అదే రోజు రాత్రి 10:30 గంటలకు ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌లో తిరుగు ప్రయాణమవుతారని అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర తెలిపారు.

## పెట్టుబడుల ఆకర్షణకు దిక్సూచి 'నారా లోకేష్'

7వ పేజీ తరువాయి ..

విశేషం. ప్రతిపక్షంలో వున్న కొంతమంది నేతలు నుంచి కూడా నారా లోకేష్ ప్రశంసలు అందుకోవడం చూస్తుంటే.. 'అభివృద్ధి' పరంగా ఆయన దూరదృష్టి ఏమిటనేది ఇట్టే అవగతమవుతోంది.

**విశాఖలో భారీ పెట్టుబడులకు దిక్సూచి 'నారా లోకేష్'!**

విశాఖలో పలు సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయంటే.. అందుకు కారణం మంత్రి నారా లోకేషే అని పలువురు అంటున్నారు. ఎందుకంటే... ముఖ్యంగా ఇక్కడ బడా ఐటీ సంస్థలను ఏర్పాటు చేసేందుకు తమ వంతు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఇటీవల విశాఖలో జరిగిన పార్టనర్‌షిప్ సమ్మిట్‌లో భారీ పెట్టుబడులను తెప్పించే ప్రయత్నం చేయడం ద్వారా పలు సంస్థలతో ఎంఓయూలు చేయించుకున్నారు. ఇందులో భాగంగా ఆ ఎంఓయూల్లో భాగస్వామ్యమైన వివిధ కంపెనీలు త్వరిత గతిన ఏర్పాటుకావాలనే యోచనతో శ్రమిస్తున్నారు మంత్రి నారా లోకేష్. ఇప్పటికే టీసీఎస్ విస్తరణ, ఇన్ఫోసిస్, గూగుల్ ఏఐ హబ్, కాగ్నిజెంట్‌తో పాటు పలు సంస్థల విస్తరణ, మరికొన్ని సంస్థలు ఏర్పాటు చేసేందుకు తమ వంతు కృషిచేస్తున్నారాయన. ఇటీవల జరిగిన పార్టనర్‌షిప్ సమ్మిట్‌లో పలు కంపెనీలు చేసుకున్న ఎంఓయూలు అమలుతో పాటు కొత్తగా మరికొన్ని ఐటీ సంస్థలతో పాటు వివిధ రంగాలకు చెందిన వాటిని కూడా అత్యధికంగా విశాఖలో ఏర్పాటు చేయించేందుకు ప్రస్తుత దావోస్ పర్యటనలో భాగంగా ఆయా సంస్థల ప్రతినిధులతో సమావేశమవుతున్నారు నారా లోకేష్. ఇప్పటికే ఈ సమావేశాలు సత్ఫలితాలనిస్తున్నట్టు తెలుస్తోంది.

## మైనస్ డిగ్రీల చలిలోనూ రాష్ట్ర భవిష్యత్తు కోసం

7వ పేజీ తరువాయి ..

అప్పట్లో ప్రజల్లో ఎలాంటి విమర్శలు వెల్లువెత్తాయో రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిందేనని అన్నారు.

*ప్రపంచ మీడియా దృష్టిలో ఏపీ బ్రాండ్ రీబిల్డ్*

పాశ్చాత్య మీడియా సంస్థలు బ్లూమ్‌బెర్గ్, ఫైనాన్షియల్ టైమ్స్ ఆంధ్రప్రదేశ్ చేపట్టిన 'గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ', 'స్పేస్ సిటీ' ప్రాజెక్టులను హైలైట్ చేశాయని తెలిపారు. "భారతదేశపు సంప్రదాయ పారిశ్రామిక కేంద్రాలకు ఏపీ గట్టి పోటీ ఇస్తోంది" అని ఫోర్బ్స్ చేసిన విశ్లేషణ, చంద్రబాబు పాలనపై ప్రపంచానికి వచ్చిన నమ్మకానికి నిదర్శనమన్నారు. పెట్టుబడిదారులకు ప్రభుత్వం కల్పిస్తున్న 'పాలసీ గ్యారెంటీ'ని పాశ్చాత్య విశ్లేషకులు ప్రధాన ఆకర్షణగా పేర్కొనడం ఏపీ పాలనలో ఉన్న పారదర్శకతను చాటుతోందన్నారు. ఆసియా మీడియా సంస్థలు, ముఖ్యంగా నిక్కీ ఆసియా, విశాఖపట్నం--కాకినాడ పోర్ట్ కారిడార్‌ను ఆగ్నేయాసియా వాణిజ్యానికి ప్రధాన ద్వారంగా అభివర్ణించాయన్నారు. జాతీయ మీడియా అయితే దావోస్ పర్యటనను "మినీ ఇండియా పెవిలియన్‌లో ఏపీ ఘన విజయం"గా పేర్కొంటూ, 2.36 లక్షల కోట్ల పెట్టుబడులు, 1.33 లక్షల ఉద్యోగాల అంచనాలతో ఏపీ ఇతర రాష్ట్రాల కంటే ముందంజలో ఉందని విశ్లేషించిందన్నారు.

## విశాఖలో గ్లోబల్ డెలివరీ సెంటర్ ఏర్పాటు చేయండి

7వ పేజీ తరువాయి ..

ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దావోస్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నంలో మౌలిక సదుపాయాలు, ప్రతిభ లభ్యత, పెరుగుతున్న సాంకేతిక పర్యావరణ వ్యవస్థను ఉపయోగించుకుని ఏఐ, క్లౌడ్, డిజిటల్ కార్యకలాపాలపై దృష్టిసారించడానికి విశాఖలో గ్లోబల్ డెలివరీ సెంటర్ ఏర్పాటు చేయండి. యువతను భవిష్యత్తుకు సిద్ధం చేసే డిజిటల్ టాలెంట్ పైప్ లైన్ ను నిర్మించడం, యాక్సెంచర్ కు అవసరమైన వర్క్ ఫోర్స్ తయారీ, ఆంధ్రప్రదేశ్ లో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు ఫ్యూచర్ రైట్ స్కిల్స్ నెట్‌వర్క్ ద్వారా సహకారం అందించండి. క్వాంటం కంప్యూటింగ్ అప్లికేషన్లు, ఎకోసిస్టమ్ డెవలప్ మెంట్‌తో పాటు స్టార్టప్ లకు మద్దతు ఇచ్చేందుకు అమరావతి క్వాంటం వ్యాలీలో భాగస్వామ్యం వహించండి. జెన్ ఏఐ, ఎక్స్ ఆర్, బ్లాక్ చైన్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికలపై దృష్టి సారించిన యాక్సెంచర్ ఇన్నోవేషన్ ల్యాబ్‌ను రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ తో అనుసంధానించి సహ ఆవిష్కరణలపై దృష్టిసారించాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. యాక్సెంచర్ చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ మనీష్ శర్మ మాట్లాడుతూ... తమ సంస్థ 2023లో బెంగుళూరులో ఒక జనరేటివ్ ఏఐ స్టూడియోను ప్రారంభించింది. ఇది రాబోయే మూడేళ్లలో ఏఐపై ప్రపంచవ్యాప్తంగా వి3 బిలియన్ డాలర్ల పెట్టుబడిలో భాగమని అన్నారు. యాక్సెంచర్ సంస్థ ఏఐ, డిజిటల్ టాలెంట్ అభివృద్ధిపై గణనీయంగా పెట్టుబడులు పెడుతోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో 80వేల ఏఐ ఫోకస్డ్ ప్రొఫెషనల్స్ తయారు చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో అధికభాగం భారత్ పైనే దృష్టి పెట్టామని చెప్పారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై సంస్థ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

## నాలుగు పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ

అగనంపూడి, ప్రభాతవార్త



జివిఎంసి 85 వార్డు పెదమదకలో నున్న సర్వహిత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ మాజీ చైర్మన్ గశీధోలి నరసింగరావు వరలక్ష్మి దంపతుల ఆర్థిక సహాయంతో మంగళ పాలెం, కూర్మన్నపాలెం, దిబ్బపాలెం, కొండయ్యవలసల్లో నివసిస్తున్న రోజువారీ కూలీ కుటుంబ యజమానులు ఆకస్మిక మరణశీ వలన, అనారోగ్యం వలన, వార్ధక్యం వలన ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నాలుగు కుటుంబాలకు ఒకొక్క కుటుంబానికి 25 కేజీల బియ్యం, పప్పులు, పంచదార, నూనె, చింతపండు మొదలగు నెల వారి నిత్యావసర సరుకులు మరియు నూతన వస్త్రాలు అందజేశారు. నిత్యవసర సరుకులు లేక ఇబ్బంది పడుతున్నారని మా ట్రస్ట్ దృష్టికి వచ్చిన తక్షణమే కొందరి ఇంటికి వెళ్లి నిత్యవసర సరుకులు అందజే స్తున్నామని ట్రస్ట్ ప్రతినిధులు అన్నారు. ఈ సేవా కార్యక్రమంలో ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ గుదే సుశీల గజేంద్రరావు, ప్రధాన సలహాదారు పట్టా రామఅప్పారావు మరియు బత్తుల కాళిదాస్, కడిమి హనుమంతరావు, శీరశీశెట్టి గోవిందరావు, పొన్నగంటి కొండలరావు, బొండా ఈశ్వరరావు పాల్గొన్నారు.


## మెట్రోరైలు ప్రాజెక్ట్ నిధుల సమీకరణపై సమీక్షించిన

7వ పేజీ తరువాయి ..

ఆర్థిక సంస్థలతో మరింత విస్తృత స్థాయిలో సంప్రతింపులు జరపాల్సిన అవసరం ఉందని అన్నారు. అదేవిధంగా ప్రాజెక్టుపై రుణ భారం తగ్గించే దిశలో రాష్ట్ర పన్నులు, జీఎస్టీ మినహాయింపుల కోసం రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించాలని అన్నారు. భూ సమీకరణ వ్యయం విషయమై, స్టేషన్ల స్థానం, దిశ తదితర అంశాలను పునఃపరిశీలించి, భూ వ్యయాన్ని ఇంకా తగ్గించే మార్గాలను అన్వేషించాలని, ప్రాజెక్ట్ పురోగతిపై క్రమం తప్పకుండా తరచూ సమీక్షించుకోవాలని మెట్రోపాలిటన్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కమిషనర్ రమేష్, మెట్రోరైలు సీజీఎం ఫైనాన్స్ జీవీ రావు, యుజెఎం (ప్రాజెక్ట్) బ్రహ్మానందం, విశాఖపట్నం ఆర్డీఓ సుధా సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## నూకాంబికా దేవాలయ నిర్మాణ పనులను పర్యవేక్షించిన కొణతాల

అనకాపల్లి,జనవరి 25, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఇలవేల్పు నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో నూతన దేవాలయ నిర్మాణ పనులను మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ శుక్రవారం పర్యవేక్షించారు. ఆలయ కార్యవర్గం సిబ్బంది తొలుత కొణతాలను పూర్ణకుంభంతో మంగళ వాయిద్యాలతో ఘనస్వాగతం పలికారు, శ్రీశ్రీశ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కొణతాల పునః ప్రారంభం కానున్న అమ్మవారి దేవాలయం పనులను, అమ్మవారి నూతన దేవాలయ ప్రారంభోత్సవం నకు మిగిలి ఉన్న పనులను త్వరలో నిర్వహించే అమ్మవారి జాతర మహోత్సవ ఏర్పాట్లను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆలయంలో చేయవలసిన పనులను, జీవీఎంసీ జోనల్ కమిషనర్ కి, ఏపీ ఈపీడీసీఎల్ డి ఇ కి, జీవీఎంసీ డిఈ కి సూచనలు చేశారు. ఆలయ చైర్మన్ పీలా నాగ శ్రీను ధర్మకర్తలు సూరే సతీష్, పొలిమేర ఆనంద్, దాడి రవికుమార్, మజ్జి శ్రీనివాసరావు, కాంద్రేగుల రాజారావు,వడ్డాదిమంగ ,కార్యనిర్వాహణ అధికారి వై శ్రీధర్, ఏఈ లు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## జిసిసి నూతన వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా ..

7వ పేజీ తరువాయి ..

అందరు నిభద్ధతతో పనిచేయాలని, తద్వారా సంస్థ పురోభివృద్ధికి, గిరిజనుల జీవనోపాధుల కల్పనకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఎండి శోభిక కోరారు. ఈ సమీక్షా సమావేశానంతరం, గిరిజన సహకార సంస్థ లో విజిలెన్సు, ఫైనాన్సు, మార్కెటింగ్, రిటైల్ మార్కెటింగ్, కాఫీ, పరిపాలన, అకౌంట్స్, రవాణా శాఖలను పరిశీలించారు. సంస్థ నూతన ఉపాధ్యక్షులు మరియు మేనేజింగ్ డైరెక్టర్ గా ఎస్.ఎస్. శోబిక, ఐ.ఎ.ఎస్. పదవీ స్వీకారముపై సంస్థ సిబ్బంది హర్షాతిరేకాలు వ్యక్తపరిచారు.

## విధి నిర్వహణలో 'గ్రేటర్' ఎస్ఈ గోవిందరావు ఆకస్మిక మృతి.. ఆందోళనలో తోటి ఇంజనీర్లు

(ప్రభాతవార్త-విశాఖపట్నం)



జీవీఎంసీ సూపరింటెండెంట్ ఇంజనీర్(ఎస్ఈ) గోవిందరావు గురువారం గాజువాక జోనల్ కార్యాలయంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్‌కు సంబంధంచి సమావేశం జరుగుతుండగా.. ఆ సమావేశంలోనే అస్వస్థతకు గురై, ఆకస్మాత్తుగా మృతిచెందారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి సమక్షంలోనే అస్వస్థతకు గురవడంతో వెనువెంటనే అక్కడున్న ప్రయివేటు ఆస్పత్రికి తీసుకొనివెళ్ళడం.. అక్కడ నుంచి తిరిగి నగరంలో వున్న ప్రయివేటు ఆస్పత్రికి తీసుకొనిరావడం జరిగింది. అయితే.. గుండె నొప్పి కారణంగానే గోవిందరావు మృతిచెందినట్టు తెలుస్తోంది. మెకానికల్ విభాగానికి ఎస్ఈగా వున్న ఆయన.. విధి నిర్వహణలో వత్తిడికి గురికావడంతోనే మృతి చెందినట్టు తోటి అధికారులు, ఇంజనీర్లు వివరిస్తున్నారు. ఇటీవల కాలంలో మెకానికల్ విభాగంలో చోటుచేసుకున్న పలు పరిణామాల నేపథ్యంలోనే.. ఆయన్ని లక్ష్యంగా చేసుకున్నట్టు తెలుస్తోంది. గురువారం గాజువాక జోనల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎస్ఈ గోవిందరావును లక్ష్యంగా చేసుకున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వత్తిడిని భరించలేకనే ఆయనకు స్ట్రోక్ వచ్చినట్టు అక్కడున్న ఉద్యోగులు చెబుతున్నారు. ఏదైనప్పటికీ.. ఓ మంచి ఇంజనీరింగ్ అధికారి మృతిచెందడం పట్ల జీవీఎంసీ వర్గాలు ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి.

## పెందుర్తి పోలీస్ స్టేషన్‌కు "బెస్ట్ లా అండ్ ఆర్డర్ రన్నర్" అవార్డు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)




విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ ఆఫ్ పోలీస్ డా. శంఖబ్రత బాగ్చీ చేతుల మీదుగా 2025 సంవత్స రానికి గాను విశాఖపట్నం సిటీ స్థాయిలో "బెస్ట్ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ రన్నర్"గా పెందుర్తి పోలీస్ స్టేషన్ ఎంపికైనం దుకు గురువారం జ్ఞాపికను అందజేశారు. ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ మాట్లాడుతూ, ఈ ప్రతిష్టా త్మక గుర్తింపు సిబ్బంది సమష్టి కృషి, విధి నిర్వాహణలో అంకితభావం, క్రమశిక్షణ, ప్రజాసేవ పట్ల నిబద్ధత ఫలితమని పేర్కొన్నారు. ప్రజల శాంతి భద్రత, నేరాల నియంత్రణలో పెందుర్తి స్టేషన్ నిరంతరం ముందంజలో నిలుస్తూ, ప్రజల విశ్వాసాన్ని సంపాదించిందని, ఈ గౌరవం భవిష్యత్తులో మరింత ఉత్తమ సేవలకు ప్రేరణగా నిలుస్తుందని ఆయన తెలిపారు.

## వ్యాన్ బోల్తాపడి ముగ్గురికి గాయాలు... ఒకరి పరిస్థితి విషమం

ఆనందపురం, జనవరి 22, ప్రభాతవార్త:



ఆనందపురం మండలం లోని గంభీరం వద్ద ఐఐఎం రోడ్లో గురువారం వ్యాన్ బోల్తాపడిన సంఘటనలో ముగ్తూరు కూలీలు గాయ పడగా అంపులో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. స్థానిక పోలీ సులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. తగరపువలస కొండపేటకు చెందిన మూగడ రాము నాయుడు, మూగడ కృష్ణ, రామకృష్ణ అనే ముగ్గురు కూలీలుగా పని చెందు తున్నారు. వారు బొలెరో వ్యాన్‌లో ప్లైవుడ్ సీట్లును లోడ్ చేసుకొని గంభీరం ఆర్టీవో కార్యాలయం వద్ద ఉన్న ఫర్నిచర్ కంపెనీలో దించి వేచారు. అనంతరం అదే వ్యాన్ లో తిరుగు పయా ణమయ్యారు. ఆ వ్యాన్ ఐఐఎం పక్క నుంచి ఉన్న రోడ్లో వెళ్తుండగా ఏడుపు తప్పి బోల్తా పడింది. ముగడ రాము నాయుడుకు తీవ్ర గాయాలు కాగా ముగడ కృష్ణ, రామకృష్ణకు స్వల్ప గాయలయ్యాయి. ఈ మేరకు క్షత గాత్రులను చికిత్స కోసం అస్పత్రికి తరలించి ఆనందపురం పోలీసులు కేసుని దర్యాప్తు చేస్తున్నారు.

## జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విశాఖ జిల్లా జంతు హింస నివారణ సంఘం సమావేశం

విశాఖపట్నం, జనవరి 22, ప్రభాతవార్త:



జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి ఆధర్యంలో గురువారం జిల్లా కలక్టర్ కార్యాలయంలో విశాఖ జిల్లా జంతు హింస నివారణ సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వీధి కుక్కలు, వీధి సంచార పశువులు నియంత్రణ గురించి సుప్రీం కోర్టు న్యాయస్థానం వారి ఆదేశాలు అమలు పరిచే విధానాలు చర్చించి తగు ఆదేశాలు ఇవ్వడమైనది. ముఖ్యంగా వీధి కుక్కలలో జరిగే కుటుంబ నియంత్రణ ఆపరేషన్సు, సింహాచలం దేవస్థానం కోడే దూడల సంరక్షణ, వాటి బాగోగులు గురించి సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త సంచాలకులు డాక్టర్ డి.శంకర్రావు, సిటీ వెటెరినరీ ఆఫీసర్ డాక్టర్ రాజా రవి కుమార్, సింహాచలం దేవస్థానం ఏఈఓ రమణ మూర్తి, ఎస్పీసీఓ ప్రతినిధులు ప్రదీప్ కుమార్‌నాథ్, శారద, ప్రమోద్ వివిధ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేటి నుంచి విశాఖలో అంతర్రాష్ట్ర యువ సమ్మేళనం

7వ పేజీ తరువాయి ..

తమ సంప్రదాయ వంటలను తయారు చేయడంతో పాటు, స్థానిక వంటకాలను కూడా నేర్చుకోనుంది. ఆప్యాయత, అనురాగాలకు కేంద్రమైన విశాఖపట్నంలో వారం రోజులపాటు చత్తీస్?గఢ్ యువతీ యువకులు సందడిగా గడపనున్నారు. సమ్మేళనం ముగింపు కార్యక్రమంలో విశాఖపట్నం లోకసభ సభ్యులు ఎం. శ్రీభరత్ ముఖ్య అతిథిగా పాల్గొని యువతతో భేటీ అవుతారు. యువతకు సర్టిఫికేట్లు అందజేయనున్నారు.


**వార్త VAARTHA CLASSIFIEDS — CLASSIFIEDS — వార్త VAARTHA CLASSIFIEDS**

**CHANGE OF NAME**

★ **I, MIDATHANA RAM PRASAD** S/O MIDATHANA VENKATA RAMANA, previously called MIDATHANA RAMA PRASAD R/O VALASAMPETA, NATHAVARAM, ANAKAPALLI, now changed my name from MIDATHANA RAMA PRASAD to MIDATHANA RAM PRASAD. Henceforth I will be called as **MIDATHANA RAM PRASAD** for all purposes.
(Ro.No.39857)

★ **I, Yellapu Sailaja** W/O Yellapu Naga Kanaka Suresh born on 27/08/1976 residing at Flat No. 301, Vadlapudi Castle, Shivaji nagar, Gajuwaka, Vadlapudi, Visakhapatnam - 530046, have changed my name to **Yellapu Srivani Bhagyalakshmi Sailaja** vide affidavit dated 21/01/2026 at Visakhapatnam.
(Ro.No.39905)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

హోమ్‌లోన్ సెంటర్-1, పరిపాలన కార్యాలయం,బాలాజీనగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003

**స్వాధీనత ప్రకటన U/S 13(4)**

(రూల్-8(1) ప్రకారం) (చర & స్థిరాస్తుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హోమ్‌లోన్ సెంటర్-1, విశాఖపట్నం జిల్లా** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్13(2)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు: 1) శ్రీ సామల శ్రీకాంత్**, తండ్రి: గున్నదొర సామల లేటు, డి.నెం. 198/80/ఏ. గంటికొర్లాం, బుచ్చయ్యపేట, విశాఖపట్నం-531025. **2) సామల ప్రసన్న**, తండ్రి: గున్నదొర సామల లేటు, డి.నెం.198/80/ఏ, గంటికొర్లాం, బుచ్చయ్యపేట, విశాఖపట్నం-531025. **(HOME LOAN A/C NO: 34014630231)** వారు **తేది.10-11-2025** నాటికి **రూ.11,63,637/-** (అక్షరాల పదకొండు లక్షల అరవై మూడు వేల ఆరు వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే) + **తేది.11-11-2025** నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.10-11-2025న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది మరియు తేది:18.11.2025న ఈ నోటీసు వార్త మరియు ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రచురితమైనది.

ఋణగ్రహీత సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.19-01-2026**న **స్వాధీనత** తీసుకోవడమైనదని ఋణగ్రహీతకు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తుల విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.10-11-2025** నాటికి **రూ.11,63,637/-** (అక్షరాల పదకొండు లక్షల అరవై మూడు వేల ఆరు వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే) + **తేది.11-11-2025** నుండి భవిష్య వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు (ఏవైనా చెల్లింపులు ఉన్నచో మినహాయించబడును) **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హోమ్‌లోన్ సెంటర్-1, విశాఖపట్నం జిల్లా** వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతల తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

పెందుర్తి సబ్ డిస్ట్రిక్ట్, గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, పెందుర్తి గ్రామం, సర్వే నెం. 119/10, పట్టా నెం.331లో 633.33 చ॥గ॥లు లేదా 529.546 చ॥మీ॥ల విస్తీర్ణంల స్థలం రెండు ఐటమ్స్‌గా కలవు. **1వ ఐటమ్: 500 చ॥గ॥లు లేదా 418.065 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు** : శ్రీమతి మండవ వాణి గారి భూమి, **దక్షిణం** : 40 అ॥ల రోడ్డు, **పడమర** : శ్రీమతి కొమ్మిరెడ్డి పద్మశ్రీ గారి స్థలం, **ఉత్తరం** : శ్రీమతి మండవ వాణిగారి స్థలం. **కొలతలు : తూర్పు వైపు** : 60'.0" అ॥లు లేదా 18.28 మీ॥లు, **దక్షిణం వైపు** : 75'.0" అ॥లు లేదా 22.86 మీ॥లు, **పడమర వైపు** : 60.0" అ॥లు లేదా 18.28 మీ॥లు, **ఉత్తరం వైపు** : 75'.0" అ॥లు లేదా 22.86 మీ॥లు. **2వ ఐటమ్: 133.33 చ॥గ॥లు లేదా 111.481 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు** : కొల్లూరి దేవేంద్ర నాథ వరప్రసాదరావు గారి 305.55 చ॥గ॥ల విస్తీర్ణంల స్థలం, **దక్షిణం** : 40 అ॥ల రోడ్డు, **పడమర** : అంబటి వెంకటరమణమూర్తి గారి స్థలం, **ఉత్తరం** : శ్రీమతి మండవ వాణి మరియు నవేటి యర్రయ్య గార్ల భూమి. **కొలతలు : తూర్పు వైపు** : 60.0" అ॥లు లేదా 18.28 మీ॥లు, **దక్షిణం వైపు** : 20'.0" అ॥లు లేదా 6.09 మీ॥లు, **పడమర వైపు** : 60.0" అ॥లు లేదా 18.28 మీ॥లు, **ఉత్తరం వైపు** : 20'.0" అ॥లు లేదా 6.09 మీ॥లు.

ఈ దస్తావేజు ద్వారా, 30.15 చ॥గ॥లు లేదా 25.20 చ॥మీ॥లు అవిభాజ్య మరియు అనిర్దేశ్య వాటాతో స్లాబ్ స్థాయి వరకు నిర్మాణంలో వున్న "కాకర్ల క్లాసిక్ హోమ్స్" అనే పేరుతో గల అపార్ట్‌మెంట్, రెండవ అంతస్తులో 833 చ॥అ॥ల బిల్టప్ ఏరియా (అన్ని కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో సహా) మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 60 చ॥అ॥ల కార్‌పార్కింగ్‌తో సహా గల రెండు బెడ్‌రూమ్‌ల నివాస ఫ్లాట్ నెం.302. **హద్దులు: తూర్పు** : ఓపెన్ స్పేస్, **దక్షిణం** : ఓపెన్ స్పేస్, **పడమర** : మెట్లు & వరండా, **ఉత్తరం** : ఫ్లాట్ నెం.301.

**(రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.3715/2014, తేది.14.08.2014 ప్రకారం మరణించిన ఋణగ్రహీత - శ్రీమతి సామల వరలక్ష్మి గారి పేరున కలదు.)**

**తేది : 19-01-2026** సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## నేడు పలు గ్రామాలకు విద్యుత్ సరపరాలో అంతరాయం

ఆనందపురం, జనవరి 22, ప్రభాతవార్త

మండలంలోని గిడిజాల 33/11 కేవి సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ కొరకు శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని ఆపరేషన్ జోన్ -3 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, బి సింహాచలం నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. ఆ కారణంగా మండలంలోని గిడిజాల, వేమగొట్టి పాలెం, శొంఠ్యం, దిబ్బడిపాలెం, గుమ్మడివానిపాలెం, దిబ్బమేదపాలెం, నీళ్ల కుండిలు, మిందివానిపాలెం, ముచ్చర్ల, చిన్న గిడిజాల తదితర ప్రాంతాలలో గల గృహ వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.

## నేత్రపర్వంగా శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి 'స్వర్ణ పుష్పార్చన'

గోపాలపట్నం, జనవరి 22, ప్రభాతవార్త



శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి దివ్య క్షేత్రంలో గురువారం "స్వర్ణ పుష్పార్చన" సేవ అత్యంత వైభవంగా, ఆగమ శాస్త్రోక్తంగా జరిగింది. స్వామివారికి ఎంతో ప్రీతిపాత్రమైన ఈ సేవలో పాల్గొని భక్తులు తన్మయత్వం చెందారు. గురువారం వేకువజామునే అర్చకస్వాములు అప్పన్న స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి, నిత్యారాధనలు, ప్రాతఃకాల పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజ స్వామి వారి ఉత్సవ మూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి, ఆలయ కల్యాణ మండపంలోని ప్రత్యేక వేదికపై వేంచేపు చేశారు. వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారికి 108 బంగారు పుష్పాలతో (స్వర్ణ పుష్పాలు) అర్చన గావించారు. అర్చక స్వాములు ఒక్కో సువర్ణ పుష్పాన్ని ఆ దేవదేవుని పాదాల చెంత సమర్పిస్తూ, అష్టోత్తర శతనామావళిని పఠిస్తుండగా.. ఆ దృశ్యాన్ని వీక్షించిన భక్తుల మనసు ఆధ్యాత్మిక ఆనందంతో పులకించిపోయింది. పసిడి కాంతుల్లో మెరిసిపోతున్న స్వామివారిని దర్శించుకున్నారు. ఆర్జిత సేవలో పాల్గొన్న భక్తులు స్వామివారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకుని పునీతులయ్యారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు. సింహగిరి మాడవీధులన్నీ భక్తుల "గోవింద... గోవిందా" నామస్మరణతో ప్రతిధ్వనించాయి. ఈ కార్యక్రమంలో ఆలయ వైదిక సిబ్బంది, ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొని స్వామివారి సేవలో తరించారు.

## ఎన్ఏడి పరిధిలో రేపు పవర్ కట్

మాధవధార, జనవరి 22, ప్రభాతవార్త

ఏపీఈపిడిసిఎల్ ఆపరేషన్ డివిజన్ జోన్ 2లో ఎన్ఏడిఎల్ సెక్షన్‌లో మాధవధార 1,2 ఫీడర్ పరిధిలో విద్యుత్ నిర్వహణ పనుల నిమిత్తం జనవరి 24 శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆపరేషనల్ డివిజన్ జోన్-2 ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బికె నాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.దీంతో ఉడా కాలనీ, కళింగ నగర్, ఈస్ట్ పార్క్, వాంబే కాలనీ, ఆర్‌టిఓ ఆఫీస్ రోడ్డు, గోల్డ్ స్మిత్ కాలనీ, ఎన్ఏడి, మాధవధార, జర్నలిస్ట్ కాలనీ, లాన్సమ్ గ్రీన్స్ పరిధిలో శనివారం విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## గాజువాక ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ షేక్ హుస్సేన్‌కు మూడు అవార్డులు

గాజువాక,జనవరి 22 ప్రభాతవార్త



విశాఖపట్నం టెంపుల్ ఆఫ్ లెర్నింగ్ సమావేశ మందిరంలో గురువారం డిసెంబర్ నెల 2025 సంవత్సరానికి గాను నిర్వహించిన నేర సమీక్ష (క్రైమ్ మీటింగ్)లో గాజువాక ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ షేక్ హుస్సేన్‌కు మూడు ప్రతిష్టాత్మక అవార్డులు లభించాయి. సిటీ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఐపీఎస్ చేతుల మీదుగా ఈ అవార్డులు అందజేశారు. 2025 సంవత్సరానికి గాను ఉత్తమ దర్యాప్తు అధికారి అవార్డు, బెస్ట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అవార్డు, గాజువాక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ద్వితీయ ఉత్తమ పోలీస్ స్టేషన్ అవార్డులను షేక్ హుస్సేన్ అందుకున్నారు. ఈ సందర్భంగా గోల్డ్, సిల్వర్ మెడల్స్?తో పాటు ట్రోఫీలు బహుకరించారు. 2025లో కంచరపాలెం, ఎంఆర్ పేట లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన రెండు హత్య కేసులను విజయవంతంగా ఛేదించడంలో చూపిన ప్రతిభకు గాను బెస్ట్ ఇన్వెస్టిగేటింగ్ ఆఫీసర్గా గోల్డ్ మెడల్, ట్రోఫీ అందజేశారు. అదేవిధంగా గాజువాకలో ట్రాఫిక్ ఎన్ఫోర్స్‌మెంట్‌ను సమర్థవంతంగా అమలు చేస్తూ, వినూత్న పద్ధతుల్లో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి కృషి చేసినందుకు బెస్ట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అవార్డు కింద గోల్డ్ మెడల్, ట్రోఫీ ప్రదానం చేశారు. ఇక 2025 సంవత్సరానికి గాను విశాఖపట్నం సిటీ పరిధిలో గాజువాక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ద్వితీయ ఉత్తమ పోలీస్ స్టేషన్‌గా ఎంపికై సిల్వర్ మెడల్, ట్రోఫీ దక్కించుకుంది. ఒకే ఏడాదిలో మూడు అవార్డులు సాధించిన షేక్ హుస్సేన్?ను పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బంది అభినందించారు.

## పంచాయితీ అధికారులకు చెత్త నుంచి సంపద తయారీపై శిక్షణ

ఆనందపురం, జనవరి 22, ప్రభాతవార్త:



అనందపురం మండలం వెల్లంకిలో ఉన్న చెత్తతో సంపద తయారీ కేంద్రంలో జిల్లాలోని అందరూ పంచాయతీ అభివృద్ధి అధికారులకు, ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. శిక్షణా కార్యక్రమంలో భాగంగా అందరు అధికారులు శిక్షణ కాలం మూడు రోజులు కేంద్రంలోనే ఉంటూ చెత్తతో సంపద తయారీ కేంద్రంలో చేపట్టాల్సిన వివిధ రకాల పనులు, ఇంటింటి నుండి చెత్త సేకరణ, వాటిని వేరు చేయు విధానం, వర్మీ కంపోస్ట్ తయారీలో వివిధ దశలు, వర్మీ కంపోస్ట్ బెడ్ల తయారీలో వివిధ దశలను శిక్షణలో పాల్గొన్నవారే స్వయంగా చేసి నేర్చుకున్నారు. గ్రామ పంచాయతీలలో ఈ అనుభవంతో చెత్తతో సంపద కేంద్రాలను పరిపుష్టం చేసి చెత్త రహిత గ్రామాలగా తయారు చేయాలని అధికారులు సూచించారు. రాష్ట్ర అదనపు కమిషనర్ సుధాకర్ రావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణలో పాల్గొన్న వారికి మార్గ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి పరిశీలకుడు రమణ పాల్గొన్నారు. జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, డివిజనల్ అభివృద్ధి అధికారి నిర్మలాదేవి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జానకి, నాలుగు మండలాల ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, అనందపురం, భీమునిపట్నం, పద్మనాభం, పెందుర్తి మండలాల గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయి కమిటీల నియామకంతో వైసీపీ పునర్నిర్మాణం

పద్మనాభం,జనవరి 22, పభాతవార్త

గ్రామస్థాయి కమిటీల నియామకంతోనే వైసీపీ పునర్నిర్మాణం చెంది బలంగా మారుతుందని ఉత్తరాంధ్ర వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు,భీమిలి సమన్వయకర్త మజ్జి చిన్నశ్రీను,విశాఖ అధ్యక్షులు కె.కె.రాజు, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయకుమార్, ఉత్తరాంధ్ర పరిశీలికులు హర్షరెడ్డి అన్నారు. గురువారం ఎంపిపి రాంబాబు, మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మణరావు ఆధ్వర్యంలో నిర్వహించిన మండల కార్యకర్తల విస్తృత సమావేశంలో వారు మాట్లాడారు. పార్టీ బలోపేతం,భవిష్యత్తు కార్యాచరణపై దిశానిర్దేశం చేసారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైమదనే విషయాన్ని ప్రజలలోకి బలంగా తీసుకెళ్లడ వల్ల పార్టీ బలోపేతం అవుతుందని వారు కార్యకర్తలకు సూచించారు. ప్రజా సమస్యలపైన రాజీలేని పోరాటం చేయడానికి ముందుకు రావాలని అన్నారు. అలాగే పలు అంశాలను వారు కార్యకర్తలు నూరు పోసారు. జగన్ ఆదేశాలు మేరకు తాము ఎల్లప్పుడూ కార్యకర్తలను ఆదుకుంటారని వారు ధైర్యం నింపారు. ఎంపీపీ రాంబాబు మాట్లాడుతూ గతంలోలాగ కాకుండా కష్టపడిన కార్యకర్తలకు విలువనిచ్చే విధంగా పార్టీ కార్యాచరణ రూపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గిరిబాబు, చిన్నశ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు శిరమ్మ ,అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## మర్దపూడి పరదేశి ఆధ్వర్యంలో కూరసాలకు ఘన సత్కారం



గాజువాక,జనవరి 22,ప్రభాతవార్త :

జిల్లా వైకాపా పార్టీ కార్యాలయంలో నియో జక వర్గం, వార్డు అనుబంధ కమిటీ అధ్యక్షులు సమావేశం గురువారం నిర్వ హించారు. అనంతరం వైకాపా ఉత్తరాంధ్ర పరి శీలకులు కూరసాల కన్నబాబుని రాష్ట్ర ఎస్సి సెల్ నాయకులు మర్దపూడి పరదేశి ఆధ్వర్యం లో గాజువాక నియోజకవర్గం పార్టీనేతలు,వార్డ్ అధ్యక్షులు,ట్రేడ్ యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సత్కారం చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ జిల్లాలో పార్టీకీ ప్రతీ సభ్యుడు సైనికుల్లా కృషి చేయాలని అన్నారు. చంద్రబాబు చేసిన మోసాలు, బినామీలకు 99 పైసలకు ప్రభుత్వ భూములను కట్టబెట్టే దుర్మార్గాలను ప్రజలకు తెలియజేయడం ద్వారా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గాజువాక వైఎస్ఆర్సియా సి అధ్యక్షులు పిట్టా రెడ్డి, పల్లా చిన్నతల్లి, వార్డు అధ్యక్షులు గొందేశీ శ్రీనివాస్ రెడ్డి, రావాడ శివ, ధర్మపురి చక్రి, కంచర్ల శ్రీదేవి, శ్రీనివాస్, రమణ, సంతోష్ పాల్గొన్నారు.

## 35 వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**16.75 లక్షలతో యుజిడి వర్క్సుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే, స్థానిక కార్పొరేటర్ -ప్రసాద్ గార్డెన్స్ యుపిహెచ్ సిబ్బంది పని తీరు, అందుబాటులో మెడికల్ ఆఫీసర్ లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే -జీవీఎంసీ పాఠశాలను సందర్శించి, పరిసరాలను పరిశీలించిన ఎమ్మెల్యే -దక్షిణ నియోజకవర్గంలో నిరంతరాయంగా కొనసాగుతున్న అభివృద్ధి పనులు -నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటూ నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ**



దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ 35వ వార్డు లో పర్యటించారు. ఈ సందర్భంగా వార్డు పరిధిలో కళ్ళు పాకలు, ప్రసాద్ గార్డెన్స్, వేలంపేట, మేదర వీధి, పాండా వీధి, స్ప్రింగ్ రోడ్, పందుపుల్ల సందు, ఆయిల్ మిల్ వీధి, ఆరరంఆర్ రోడ్డు, పూర్ణా మార్కెట్ పరిసర ప్రాంతాల్లో సంబంధించిన పనులు పూర్తి చేయుటకు 16.75 లక్షలతో శంకుస్థాపన కార్యక్ర మం నిర్వహించారు. డ్యామేజ్డు మాన్ హోల్స్, రైసింగ్ మాన్ హోల్స్, అవసరానికి కావలసినటువంటి మాన్ హోల్స్‌తో పాటు యుజి డిపనులు పూర్తి చేయుటకు శంకుస్థాపన నిర్వహించారు. అదే విధంగా స్థానిక ప్రజలను సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ప్రసాద్ గార్డెన్స్‌లో ఉన్న యూపీహెచ్ పరిశీలించగా స్థానిక మెడికల్ అధికారులతో పాటు సిబ్బంది పనితీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సరైన రీతిలో యుపిహెచ్సి మెయింటెనెన్స్ లేదని సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు డిఎంహెచ్వోకు తెలియపరిచారు. మందుల కొరతతో పాటు మెడికల్ ఆఫీసర్ హాజరు కాకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా జీవీఎంసీ ప్రభుత్వ పాఠశాల సందర్శించి, స్థానిక హెడ్మాస్టర్ వినతి మేరకు ఆర్వో ఆర్వో వాటర్ ఏర్పాటుకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్స్ విల్లూరు భాస్కర్ రావు, స్టేట్ డైరెక్టర్ రామిరెడ్డి, జనసేన పార్టీ వార్డు అధ్యక్షులు లంక త్రినాథ్, బీజేపీ అధ్యకులు చిన్న, మాజీ కార్పొరేటర్‌లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కూటమి శ్రేణులు, కూటమి పార్టీల ఇంచార్జ్ శ్రీనివాస్, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, డిఈ, ఎఈ రాజశేఖర్ పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సమస్యలపై జివిఎంసి కమిషనర్ పర్యేక్షించాలి

గాజువాక,జనవరి 22,ప్రభాతవార్త



జీవీఎంసీ 68, 69వ వార్డుల పారిశుద్ధ్య కార్మికుల జనరల్ బాడీ సమావేశం షీలానగర్-తుంగ్లం అక్కిరెడ్డి పాలెం మస్టర్ పాయింట్ వద్ద జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ నాయకుడు గొలగాని అప్పారావు మాట్లాడుతూ, బదిలీలు, రిటైర్మెంట్లు, అనారోగ్యం తదితర కారణాల తో కార్మికుల సంఖ్య తగ్గి, ఉన్నవారిపై పని భారం పెరిగిందన్నారు. డైలీ వేజ్ కార్మికులకు నెలనెలా జీతాలు ఇవ్వకుండా ఆరు నెలలకు ఒకసారి బిల్లులు చెల్లించడం వల్ల గందరగోళం నెలకొందన్నారు. ఈ సమస్యలపై జివిఎంసి కమిషనర్ పర్యవేక్షించి చర్యలు తీసుకోవాలని, నిజాయితీ కార్మికులను ఆదుకోవాలని సమావేశంలో కోరారు. ఈ కార్యక్రమం పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రాజశ్యామల యాగం పూజలో కేఎన్ఆర్ రవీంద్ర

గాజువాక,జనవరి 22,ప్రభాతవార్త



గాజువాక 71వ వార్డు శ్రీరాంనగర్?లోని శ్రీ రాజశ్యామలాదేవి ఆలయంలో నిర్వహించిన రాజశ్యామల యాగం పూజలో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు రవీంద్ర, రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ కరణంరెడ్డి నరసింగ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాజువాక నియోజకవర్గంలో శ్రీశ్రీ రాజశ్యామలాదేవి అమ్మవారి ఆలయం అతి పురాతనమైనదని తెలిపారు. బ్రహ్మ నాయుడు దంపతుల ఆధ్వర్యంలో తొలిసారిగా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయని, జనవరి 28 వరకు అమ్మవారి ఉత్సవాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణంరాజు, మండల అధ్యక్షురాలు పావని, టీడీపీ వార్డు అధ్యక్షులు పప్పు శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ సూపరింటెండింగ్ ఇంజనీర్ గోవిందరావు మరణం ప్రజాపరిపాలనకు తీరని లోటు

### -ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

గాజువాక,జనవరి 22,ప్రభాతవార్త



జీవీఎంసీ సూపరింటెండింగ్ ఇంజనీర్ జి.గోవింద ‍రావు విధి నిర్వహణలో గురువారం అకాలంగా మరణించడం తనను తీవ్రంగా కలచివేసిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. నిజాయితీ, కర్తవ్యనిష్ఠ, అంకితభావంతో ప్రజాసేవకు తన జీవితాన్ని అంకితం చేసిన గోవిందరావు మరణం ప్రజాపరిపాలనకు తీరని లోటు అని పేర్కొన్నారు. పరమపదించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ విషాద సమయంలో శోకసంతప్తులైన కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ కఠిన సమయంలో తాను అన్ని విధాలా అండగా ఉంటానని పల్లా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు.

## గాజువాక జీవీఎంసీ సమావేశంలో కుప్పకూలిన ఇంజనీర్ గోవిందరాజు మృతి

గాజువాక,జనవరి 22,ప్రభాతవార్త



జీవీఎంసీ గాజువాక జోనల్ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో అకస్మాత్తుగా కుప్పకూలిన ఇంజినీరింగ్ విభాగం సెక్షన్ ఇంజనీర్ గోవింద్ రాజు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. సమావేశంలో గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, స్వచ్ఛంద కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్ హాజరై ఉన్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. కుప్పకూలిన వెంటనే తోటి ఉద్యోగులు ఆయనను హుటాహుటిన స్థానిక ఆసుపత్రికి తరలించారు. అనంతరం నగరంలోని హాస్పిటల్‌కి తరలించిన చికిత్స ఫలించలేదు. ఈ ఘటనతో జీవీఎంసీ కార్యాలయంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## వైభవంగా శ్రీ దానప్పతల్లి అమ్మవారి తీర్థ మహోత్సవం

గాజువాక, జనవరి 22, ప్రభాతవార్త



జీవీఎంసీ 87వ వార్డు పరిధిలోని వడ్లపూడి ఆర్?హెచ్ కాలనీ, దుగ్గపు వానిపాలెం గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ దానప్పతల్లి అమ్మవారి తీర్థ మహోత్సవం గురువారం ఘనంగా జరిగింది. అమ్మవారిని నగలు, పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గాజువాక వైఎస?ర్సీపీ ఇన్‌చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి, గ్రామ పెద్దలు, భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, భక్తులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## 203 మంది పోలీసులకు రివార్డులు మంజూరు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



సిబ్బంది సంక్షేమంతో పాటు వారు అందించిన సేవల్లో ప్రతిభను గుర్తిస్తూ నగర పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి గురువారం నిర్వహించిన క్రైమ్ రివ్యూ మీటింగ్‌లో 203 మంది పోలీస్ సిబ్బందికి రివార్డులు మంజూరు ఉత్తర్వులను అందజేశారు. గత నెలలో విధుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బంది సేవలను ప్రోత్సహించేందుకు ఈ రివార్డులు ప్రకటించారు. నగర పోలీస్ శాఖలో హోం గార్డు నుంచి సీఐ స్థాయి అధికారుల వరకు ప్రతి నెలా ఉత్తమంగా విధులు నిర్వహించిన వారికి తగిన గుర్తింపు ఇస్తూ రివార్డులు అందజేస్తున్నట్లు సీపీ పేర్కొన్నారు. దీంతో సిబ్బంది మరింత ఉత్సాహంతో, సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ తోటి సిబ్బందికి ప్రేరణగా నిలుస్తున్నారని తెలిపారు. గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తూ నగరం గుండా రవాణా అవుతున్న గంజాయిని సీజ్ చేసిన కేసులు, చోరీకి గురైన సొత్తు తదితర వస్తువులను రికవరీ చేసి నిందితులను అరెస్టు చేసిన కేసులు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి పేరుమోసిన నేరస్తులను పట్టుకున్న కేసులు, సైబర్ క్రైమ్ కేసుల్లో విశేష ప్రతిభ కనబరిచిన 203 మంది సిబ్బందికి రివార్డులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా నగర పోలీస్ ఉన్నతాధికారులు హాజరై అవార్డు గ్రహీతలను అభినందించారు. ఈ రివార్డులు సిబ్బందిలో మరింత ఉత్సాహాన్ని కలిగించి, అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరాన్ని మరింత సురక్షితంగా మార్చే దిశగా తోడ్పడతాయని సీపీ బాగ్చి పేర్కొన్నారు.

## పీఠాధిపతులను భారీగా ఊరేగించిన మద్దిగ్రామ ప్రజలు

పద్మనాభం, జనవరి 22, ప్రభాతవార్త



మండలంలో మద్దిగ్రామంలో ఈ నెల 23 నుండి జరగనున్న అఖిల ఆంధ్ర సాధు పరిషత్ మహాసభలకు ముందుగా గురువారం విచ్చేసిన పలు పీఠాధిపతులకు గ్రామ నాయకులు, ప్రజలు ఘనమైన స్వాగతం పలికారు. ముందుగా అనంతుని పుణ్యక్షేత్రంలో వేంచేసియున్న కుంతీమాధవస్వామిని సాధు పరిషత్ అధ్యక్షులు పరమాత్మనందగిరి స్వామి, పలువురు పీఠాధిపతులు దర్శించుకొని పూజలు చేసిన అనంతరం అక్కడ నుండి వారిని మద్దిగ్రామం వరకు ట్రాక్టరుపైన తీసుకొచ్చారు. అలాగే మద్దిగ్రామంలో వారిని కోలాటాలు, పులివేశాలు, చెక్కభజనలతో వారిని బారీగా ఊరేగించారు. ఈ సంబరాలతో గ్రామం దద్దిరిల్లింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాంబాబు, నాయకులు కోటి, నాగు, సన్నిబాబు, ప్రకాష్, బంగారునాయుడు పాల్గొన్నారు.

## రేపే న్యూఢిల్లీలో రైల్వే బోర్డు కీలక సమావేశం

**డిజి (హెచ్.ఆర్)తో ముగ్గురు సి.పి.ఓల భేటి - చోదక శక్తిగా కార్మిక శక్తి అదే భారతీయ రైల్వే శక్తి" : చలసాని గాంధీ : సీనియర్ రైల్వే జాతీయ కార్మిక నాయకులు**

విశాఖపట్నం, జనవరి 22, ప్రభాతవార్త



ప్రపంచంలోనే ప్రతిష్టాత్మకమైన, భారత దేశ ఆర్థిక వ్యవస్థకి వెన్నుముకగా నిల్చిన భారతీయ రైల్వే సంస్థని దశాబ్దాలుగా ప్రగతి పథంలో పరుగులు పెట్టించడంలో మానవ వనరుల పాత్ర అత్యంత కీలకం. ముఖ్యంగా అతిపెద్ద ప్రభుత్వ సంస్థ అయిన రైల్వేలో 3వ, 4వ తరగతి కార్మికులు, ఉద్యోగుల పాత్ర చాలా చాలా కీలకం. సాంకేతిక పరిజ్ఞానం ఆసరాగా ప్రధానంగా మానవ వనరుల మీదే ఆధారపడి భారతీయ రైల్వే సమర్థవంతంగా నడుస్తోంది. తాజాగా పురుడు పోసుకున్న దక్షిణ కోస్తా రైల్వే జోనుకి కూడా కీలకమైన మానవ వనరులను సమకూర్చడం యుద్ధ ప్రాతి పదికన జరుగుతోంది. విశాఖపట్నం ప్రధాన కేంద్రంగా పనిచేసే దక్షిణ కోస్తా జోన్‌కి ఇప్పటికే 952 మంది సిబ్బందిని కేటాయించారు. తూర్పు కోస్తా, దక్షిణ మధ్య రైల్వేల మధ్య ఈ సిబ్బంది సర్దుబాటు విషయమై ఇప్పటికే రెండు జోనల్ మేనేజర్లు ఉన్నతస్థాయి సమావేశం జరిపి పలు కీలక అంశాలు చర్చించి ఒక అవగాహనకి వచ్చారు. ఇక మరో ముఖ్యమైన సమావేశానికి ఈ నెల 23న న్యూ ఢిల్లీ రైల్వే బోర్డు కార్యాలయం వేదిక కానుంది. మధ్యాహ్నం 3గంటలకు జరిగే ఈ సమావేశానికి రైల్వే బోర్డు మానవ వనరుల విభాగం డైరెక్టర్ జనరల్ అరుణ నాయర్ అధ్యక్షత వహిస్తారు. దక్షిణ మధ్య, తూర్పు కోస్తా, దక్షిణ కోస్తా రైల్వే జోన్లు నుంచి చీఫ్ పర్సనల్ ఆఫీసర్లు ముగ్గురు ఈ అత్యున్నత స్థాయి సమావేశానికి హాజరు అవుతున్నారు. మానవ వనరుల సర్దుబాటు విషయంలో జోన్ల మధ్య ఏమైనా అభిప్రాయ బేధాలు ఉన్నా అవి అన్ని ఈ సమావేశంలో సర్దుబాటు అయ్యే అవకాశం ఉంది. రైల్వే బోర్డు అన్ని జోన్లను సమన్వయం చేసుకుని తదుపరి కార్యాచరణకి మార్గం సుగమనం చేస్తుంది. కార్మికులు, ఉద్యోగుల రాకతో కొత్త రైల్వే జోన్‌కి ఫుల్ జోష్ వస్తుంది. దేశ వ్యాప్తంగా పనిచేస్తున్న రైల్వే తెలుగు ఉద్యోగులు విశాఖపట్నం రావడానికి బాగా ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. రేపటి (శుక్రవారం)నాటి రైల్వే బోర్డు సమావేశం జోన్ కార్యాచరణకి కీలక మలుపు కానుంది.

## నగర పోలీసులకు ఉత్తమ పనితీరు పురస్కారాల ప్రదానం

**బెస్ట్ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌గా పీఎం పాలెం పిఎస్ -మొదటి బహుమతి అందుకున్న పీఎం పాలెం సీఐ బాలకృష్ణ**

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



నగర పోలీస్ శాఖలో గత ఏడాది కాలంలో విధుల్లో అత్యుత్తమ సేవలందించిన పోలీస్ అధికారులు, సిబ్బందికి ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో 2025 సంవత్సరానికి గాను "బెస్ట్ పర్ఫార్మెన్స్ అవార్డ్స్"ను నగర పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి గురువారం నిర్వహించిన క్రైమ్ మీటింగ్‌లో అందజేశారు. శాంతిభద్రతలు, నేర పరిశోధన, ట్రాఫిక్ నియంత్రణ, సైబర్ క్రైమ్, కోర్టు క్రాఫ్ట్, భద్రతా నిర్వహణ తదితర విభాగాల్లో విశిష్ట ప్రతిభ కనబరిచిన అధికారులను ఈ సందర్భంగా సన్మానించారు. ఉత్తమ శాంతిభద్రతల పోలీస్ స్టేషన్‌గా పి.ఎమ్. పాలెం పోలీస్ స్టేషన్‌కు చెందిన సీఐ జి.బాలకృష్ణ ప్రథమ బహుమతి పొందగా, పెందుర్తి సీఐ కె.సతీష్ కుమార్ రన్నరప్‌గా నిలిచారు. ఉత్తమ నేర పరిశోధన విభాగంలో పెందుర్తి క్రైమ్ ఎస్ఐ డి.సూరిబాబు ప్రథమ స్థానంలో నిలవగా, గాజువాక క్రైమ్ సీఐ కె.శ్రీనివాస రావు ద్వితీయ స్థానాన్ని దక్కించుకున్నారు.



ట్రాఫిక్ విభాగంలో ఉత్తమ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ అవార్డును దువ్వాడ ట్రాఫిక్ ఎస్ఐ లింగం దొర సాధించగా, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌లో గాజువాక ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ షేక్ హుస్సేన్ ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఉత్తమ ఇన్వెస్టిగేటర్‌గా కూడా షేక్ హుస్సేన్ ప్రథమ స్థానంలో నిలవగా, పెందుర్తి క్రైమ్ ఎస్ఐ డి. సూరిబాబు ద్వితీయ స్థానంలో నిలిచారు. సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎం.వి.సత్యనారాయణ (పీసీ-3054) ఉత్తమ సపోర్టింగ్ ఇన్వెస్టిగేటర్‌గా ఎంపికయ్యారు. ఉత్తమ హోం గార్డుగా ఎన్. సాయి శ్రీనివాస్ (హెచ్‌జీ-105) అవార్డు అందుకున్నారు. కోర్టు క్రాఫ్ట్ మరియు ప్రాసిక్యూషన్ విభాగంలో భీమునిపట్నం ఏపీపీ ఎం. అవతారం ప్రథమ బహుమతి సాధించగా, గాజువాక ఏపీపీ టి. వాణి రన్నరప్‌గా నిలిచారు. ఉత్తమ సెక్యూరిటీ మేనేజ్‌మెంట్ విభాగంలో పీఎస్ఓ వై.నూకరాజు (ఏఆర్‌పీసీ-1409) ప్రథమ బహుమతి పొందగా, బీడీ టీంకు చెందిన మొహమ్మద్ యాసిన్ అలీ (ఏఆర్‌హెచ్‌సీ-962) రన్నరప్‌గా నిలిచారు. ఉత్తమ మహిళా పోలీస్ అవార్డుకు 3 టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన వెంకట శ్రీలక్ష్మి తారాడ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి అవార్డు గ్రహీతలను అభినందిస్తూ, ప్రజల భద్రతే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ మరింత అంకితభావంతో పనిచేయాలని సూచించారు. తమ సేవలను గుర్తించి అవార్డులు అందజేయడం మరింత ఉత్సాహాన్ని, బాధ్యతను పెంచిందని సిబ్బంది పేర్కొన్నారు.

## వైభవంగా కీ.శే. కాకి అప్పన్న 'పరస' మహోత్సవం

గాజువాక, జనవరి 22,ప్రభాతవార్త



విశాఖ పశ్చిమ నియోజకవర్గం మల్కాపురంలోని శ్రీశ్రీశ్రీ మరిడి మాంభ ఆలయం ప్రాంగణంలో కీ.శే.కాకి అప్పన్న జ్ఞాపకార్థం నిర్వహించిన 'పరస' మహోత్సవం గురువారం వైభవంగా జరిగింది. కాకి అప్పన్న కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో తెల్లవారుజాము నుంచే భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు, బుర్రకథలు, డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. పరసలో ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శకులను ఆకర్షించాయి. ప్రతి ఏడాది కాకి అప్పన్న జ్ఞాపకార్థం ఈ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని, పాల్గొన్నవారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన మల్కాపురం పోలీసులకు కృతజ్ఞతలు, ప్రజలకు ధన్యవాదాలు అని నిర్వాహకులు, కాకి అప్పన్న కుటుంబ సభ్యులు, జింక్ ఆంజనేయ స్వామి ఆలయ మాజీ ట్రస్టీ, టీడీపీ జిల్లా నాయకులు కాకి పోలిరెడ్డి తెలియజేశారు.

## ఘనంగా జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గిరిబాబు జన్మదిన వేడుకలు

పద్మనాభం, జనవరి 22, ప్రభతవార్త



పద్మనాభం గ్రామంలో గురువారం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు జన్మదిన వేడుకలను నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అయన కేక్ కట్ చేసిన అనంతరం చిన్నశ్రీను, రాంబాబు, లక్ష్మణ రావు, సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు పుష్పగుచ్చాలు ఇచ్చి శాలువలతో సత్కరించారు.

## పెందుర్తిలో ఎండిఎంఏ డ్రగ్స్ పట్టివేత

**నలుగురు నిందితులు అరెస్ట్ - నాలుగు గ్రాముల ఎండిఎంఏ సింథటిక్ డ్రగ్స్ స్వాధీనం**

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



ఎండిఎంఏ సింథటిక్ డ్రగ్ రవాణా చేస్తున్న నలుగురు వ్యక్తులను పెందుర్తి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పెందుర్తి సీఐ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు సబ్-ఇన్స్పెక్టర్ ఎన్.వి. భాస్కర్ నేతృత్వంలో నిర్వహించిన దాడిలో 4 ప్యాకెట్లు ఎండిఎంఏ, పలు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ కలిగి ఉన్న నిందితులు షేక్ మొహమ్మద్ తాహీర్ (24), ఉల్లి రవి తేజ (25), రేగులవలస సునీల్ కుమార్ (25), సబ్బవరపు సుజేష్ జార్జ్ (26)లను అదుపులోని తీసుకొని వారిపై ఎన్‌డిపి ఎస్ యాక్ట్, 1985 కింద కేసు నమోదు చేశారు. అనంతరం నిందితులను రిమాండ్‌కు తరలించారు. మత్తు పదార్థాల వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటున్నామనీ, యువత మత్తు పదార్థాల నుండి దూరంగా ఉండాలని పెందుర్తి పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

vsp - 11_vsp - 11.qxd 1/22/2026 11:23 PM Page 1






## మండలంలో ఘనంగా అడవిరాజులు పండు

**గమాకవరపాలెం జనవరి 22 ప్రభాతవార్త :**
పలు గ్రామాల్లో అడవి రాజులు పండుగ ఘనంగా నిర్వహించారు. ఈమేరకు గురు వారం మండలంలో బుచ్చన్నపాలెం, ముసిడిపాలెం, పాపయ్యపాలెం గ్రామాల్లో అత్యంత సంప్రదాయ పద్దతిలో పండుగలు నిర్వహించారు. బుచ్చన్నపాలెంలో మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు రుత్తల రమణమ్మ పాల్గొని అడవి రాజులుబాబు గుడి వద్ద ప్రతేక పూజలు నిర్వహించారు. పాపయ్యపాలెం, ముసిడిపాలెం గ్రామాల్లో ప్రజలు అత్యంత సంప్రదాయం పద్దతిలో బాబులు పండుగలు నిర్వహించారు. గురువారం తెల్లవారు నుంచే అధిక సంఖ్యలో మహిళల గృహాలు అలంకరించి, అడవి రాజులుకు ప్రసాదాలు, నైవేద్యంగా సమర్పించారు.



## ఘనంగా వేల్పుల వీధి గౌరమ్మ సారే ఊరేగింపు

**అనకాపల్లి రూరల్, జనవరి 22( ప్రభాతవార్త)**
ప్రసిద్ధి చెందిన అనకాపల్లి లో 171 సంవత్సరాల చరిత్ర కలిగిన వేల్పుల వీధి శ్రీ గౌరీ పరమేశ్వరి మహోత్సవం ఈనెల 24 తేదీ శనివారం అత్యంత వైభవంగా జరగనుంది. ఈ మహోత్సవంలో భాగంగా గురువారం వేల్పుల వీధి మహిళలందరూ ఇంటి వద్ద తయారుచేసిన వివిధ రకాల పిండి వంటలను అమ్మవారి కి సమర్పించి సారి ఊరేగింపు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ఛైర్మన్ గరికి వెంకట్రావు, సెక్రటరీ నానేపల్లి రవి, కోశాధికారి పోతల రమణ, ఉత్సవకమిటీ సభ్యులు వేల్పుల వీధి పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.



## వెదురుపర్తిలో జంతు సంక్షేమ పక్ష ఉత్సవాలు

**కసింకోట, జనవరి 22, ప్రభాతవార్త;**
మండలంలోని వెదురుపర్తి గ్రామంలో జంతు సంక్షేమ పక్షోత్సవాలను డాక్టర్ సి.హెచ్ చైతన్యమని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పాఠశాలలో పిల్లలకు జంతు సంక్షేమం, జంతువుల సంరక్షణ, మానవ–జంతు స్నేహ సంబంధాలపై అవగాహన కల్పించారు. పిల్లల్లో జంతువుల పట్ల ప్రేమ, కరుణ పెంపొందించేందుకు వ్యాస రచన పోటీని నిర్వహించారు. పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని జంతు సంక్షేమంపై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమానికి పశువైద్యాధికారినితో పాటు జడ్పీ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు హాజరై పిల్లలను ఉద్దేశించి మాట్లాడారు. జంతువుల పట్ల దయ, బాధ్యతాయుతమైన ప్రవర్తనను అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లల్లో జంతు సంక్షేమంపై అవగాహన పెరిగిందని తెలిపారు.



## ఘనంగా శ్రీ ఆంజనేయ స్వామి వారి తీర్థం

**కసింకోట, జనవరి 22, ప్రభాతవార్త;**
మండలంలోని బయ్యవరం, భీమవరం గ్రామాల్లో గురువారం శ్రీ ఆంజనేయ స్వామి వారి తీర్థ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బయ్యవరంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. రాత్రికి గ్రామాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## గుడివాడ అమర్నాథ్ ను సత్కరించిన వైకాపా నాయకులు

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నాద్ జన్మదిన దినోత్సవం సందర్భంగా నక్కపల్లి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి శీరం నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ముందుగా మాజీ మంత్రి అమర్నాథ్ ఇంటికి చేరుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అమర్నాథను సత్కరించిన వారిలో మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎరుపల్లి నగేష్ ,సర్పంచులు వియ్యపు శ్రీను, కర్రీ శీను, గొర్ల నాగప్పలరాజు,గొర్ల బాబురావు, గొర్ల నరసింహమూర్తి, ఎంపీటీసీ లోడగల్ చంద్ర రావు, మనబాల దేవుళ్ళు, పిఏసిఎస్ మాజీ ఛైర్మన్ ఎలమంచిలి తాతబాబు, నియోజకవర్గ డాక్టర్ వింగ్ అధ్యక్షులు చొప్ప శీను, యువ నాయకులు అనిల్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.



## వ్యాసరచన పోటీలకు స్పందన.!

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**
జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండలంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు స్పందన లభించింది. నక్కపల్లి మండలంలోని 6 పాఠశాలలకు చెందిన 12మంది విద్యార్థులు పాల్గొన్నారు. మండల విద్యా శాఖ అదనపు అధికారి రుత్తల నాగన్న దొర ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.బాలాజీ, ఆంగ్ల ఉపాధ్యాయులు వై వి రమణ తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొనగా , న్యాయ నిర్ణేతలుగా మణి, ప్రసన్న , విజేతలుగా ఈ పోటీలలో కే. నందిని, చిన్నదొడ్డిగల్లు, వ్యాసరచన అంశంలో డి. ప్రసన్న, జడ్పీ బాలికోన్నత పాఠశాల, నక్కపల్లి విద్యార్థులుగా నిలిచారు. శుక్రవారం అనకాపల్లి జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా స్థాయి పోటీలకు హాజరవుతారని ఎంఈఓ దొర తెలిపారు.



## నియోజకవర్గ వైకాపా ఎస్సీ సెల్ అధ్యక్షులుగా "కాకర"

**నక్కపల్లి, ప్రభాతవార్త**
పాయకరావుపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా మండలంలోని జి. జగన్నాధపురం గ్రామానికి చెందిన విశ్రాంతి ఉద్యోగి కాకర వెంకట్రావు నియమితులయ్యారు. జిల్లా పార్టీ అధ్యక్షులు ,మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ నాయకత్వంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నియమించారు. తనకు పదవి రావడం పట్ల నియోజకవర్గ సమన్వయకర్త ,మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, మాజీమంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్, శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ,ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ ,మాజీ మంత్రి కురసాల కన్నబాబులతోపాటు కరణం ధర్మశ్రీ ,పైలా శ్రీనివాసరావు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ, పాయకరావుపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా వెంకట్రావును సీనియర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కరణం ఈశ్వరరావు, ఎల్లేటి సత్యనారాయణ అభినందించారు.



# జనవరి 29,30 తేదీలలో అనకాపల్లి ఉత్సవ్ నిర్వహణ

**- అనకాపల్లి ఉత్సవాన్ని విజయవంతం చేయాలి**

**అనకాపల్లి, జనవరి 22(ప్రభాతవార్త):**
జిల్లాలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అనకాపల్లి ఉత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, శాసనసభ్యులు కొణతాలరామకృష్ణ, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయకుమార్ తెలిపారు. ఈ నెల 29,30 తేదీలలో జిల్లాలో నిర్వహిస్తున్న అనకాపల్లి ఉత్సవం ఏర్పాట్లపై గురువారం కలెక్టరు కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ ఈ నెల 29, 30 తేదీలలో అనకాపల్లి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మూడు చోట్ల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కొండకర్ల ఆవ, తిక్కవానిపాలెం, అనకాపల్లిలలో కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమాలలో భాగంగా కొండకర్ల ఆవ వద్ద బోటింగు , జిల్లా సంస్కృతి సాంప్రదాయాలు, స్థానిక ఉత్పత్తులపై ప్రజలకు, విద్యార్థులకు సృజనాత్మకత, అవగాహన కలిగించేవిధంగా స్టాల్స్, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తిక్కవానిపాలెం వద్ద సాహస క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, పట్టణంలో కార్నివాల్, అనకాపల్లి బెల్లం మార్కెట్ యార్డు నందు ఫ్లవర్ షో, ఎన్.టి.ఆర్. స్టేడియం నందు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శన, బాణాసంచా కార్యక్రమాలు ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. ఎన్.టి.ఆర్. స్టేడియం వద్ద సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా 29వ తేదీన సింగర్ సునీత, 30వ తేదీన రామ్ మిరియాల సంగీత కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ కార్యక్రమాలలో కుటుంబ సమేతంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. శాసనసభ్యులు మాట్లాడుతూ అనకాపల్లి ఉత్సవ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ కొండకర్ల ఆవ పర్యాటక అభివృద్దికి ఎంతో అవకాశాలు కలవన్నారు. విద్యార్థులకు, ప్రజలకు స్థానిక ఉత్పత్తులపై అవగాహన కల్పించే విధంగా ఏటికొప్పాక బొమ్మలు తయారీ, కుండలు, వెదురుబుట్టలు, చేపల వలలు తయారీ విధానాలపై స్టాల్స్ ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు. శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ కార్యక్రమాలు ఏర్పాటుచేసే ప్రాంతంలో భద్రతా ఏర్పాట్లు పక్కాగా చేయాలన్నారు. పోలీసు బందోబస్తు, గజ ఈతగాళ్లను ఏర్పాటుచేయాలని తెలిపారు. శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న అనకాపల్లి జిల్లాకు బ్రాండింగు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ద్వారా ప్రత్యేక గుర్తింపును తీసుకురావాలని, సాంస్కృతిక కార్యక్రమాలలో స్థానికంగా ప్రతిభ గల యువతను ప్రోత్సహించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, ఆర్డిఒ షేక్ ఆయిషా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## జంగం కుటుంబీకులకు శివాలయం కమిటీలో స్థానం కల్పించండి

**చోడవరం, జనవరి 22, ప్రభాతవార్త**
చోడవరంలోగల అతి పురాతన స్వయంభు గౌరీశ్వర స్వామి వారి ఆలయ కమిటీలో జంగం కుటుంబాలకు అవకాశం కల్పించాలని చోడవరం గౌరీశ్వర జంగం సేవా సంఘం సభ్యులు కోరుతున్నారు. ఈ మేరకు గురువారం స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజును కలిసి సంఘ సభ్యులు వినతి పత్రం అందజేశారు. సుమారు వందేళ్లుగా తమ కుటుంబాలు చోడవరం శివాలయంలో శ్రీ శ్రీ శ్రీగౌరీశ్వర స్వామి వారికి సేవ చేసుకుంటున్నారని, ప్రతి ఏడాది జరుగు మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా కళ్యాణ, పుష్పాంజలి కార్యక్రమాలు వంశపారంపర్యంగా నిర్వహించుకుంటూ వస్తున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన తర్వాత మిలటరీ నాయుడు ఎమ్మెల్యేగా ఉన్న దగ్గర నుంచి మాకు శివాలయం ట్రస్ట్ బోర్డు మెంబర్ గా నియమించడం ఆనవైతిగా వస్తుందన్నారు. ఎన్ని రాజకీయ పార్టీలు మారినప్పటికీ కూడా ప్రతిసారి మా జంగం కుటుంబ సభ్యులకు ఒక ట్రస్ట్ బోర్డ్ మెంబర్ కేటాయిస్తూ వస్తున్నారన్నారు. అయితే ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మేనిఫెస్టోలో రాష్ట్రవ్యాప్తంగా శివాలయాల్లో జంగం కులస్తులకు ఎండోమెంట్ బోర్డులో ట్రస్ట్ బోర్డ్‌లో పాలకమండలి సభ్యులుగా నియమిస్తామని వాగ్దానం చేశారన్నారు. అయినప్పటికీ కూడా ఈ ఏడాది మా జంగం కుటుంబ సభ్యులకు చోడవరం శివాలయంలో అవకాశం దక్కలేదనీ ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి ఈ విషయాన్ని పునః పరిశీలించి మా జంగం కుటుంబ సభ్యుల లో ఒకరికి చోడవరం శివాలయంలో ట్రస్ట్ బోర్డ్ సభ్యులుగా నియమించాలని కోరుతున్నారు. అలాగే శివాలయంలో జరిగే అన్ని కార్యక్రమాలు తమకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జంగం సేవా సంఘం సభ్యులు పూతి కోటేశ్వరరావు, భువనగిరి గౌరీ శంకరరావు, కింతాడ శ్రీనివాసరావు గంటల అచ్చిబాబు అత్తిలి రాము అత్తిలి గౌరీ బిక్కవోలు చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.



## నేడు జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు

**చోడవరం, జనవరి 22, ప్రభాతవార్త**
రాష్ట్ర ఐటీ మంత్రి తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఈనెల 23న చోడవరం లో జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించ నున్నారు ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని గురువారం స్థానిక ఎమ్మెల్యే కే.ఎస్.ఎన్.ఎస్ రాజు ఆవిష్కరించారు. ఆయన ఆధ్వర్యంలోఖి నౌడు సుధాకర్ నాయుడు ఆర్థిక సహకారంతో చోడవరం వినాయకుడి గుడి వద్ద ఈ నెల 23న జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 15,000 వేల రూపాయలు,రెండవ బహుమతిగా 10,000 వేల రూపాయలు,3వ బహుమతిగా 8,000 వేల రూపాయలు,4వ బహుమతిగా 6,000 వేల రూపాయలు అందజేస్తారని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు కందర్ప రమణ మూర్తి ,నౌడు సుధాకర్ నాయుడు , చోడవరం సీఐ అప్పలరాజు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, నౌడు యూత్ పాల్గొన్నారు.



## చోడవరంలో ఘనంగా అమర్నాథ్ పుట్టినరోజు వేడుకలు

**చోడవరం, జనవరి 22, ప్రభాతవార్త:**
మాజీ మంత్రి అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, చోడవరం సమన్వయకర్త గుడివాడ అమర్నాథ్ పుట్టినరోజు వేడుకలు గురువారం చోడవరం నియోజకవర్గంలో గల అన్ని గ్రామాల్లోనూ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి.ఈ సందర్భంగా నాలుగు మండలాల్లో అభిమానులు కార్యకర్తలు కేక్ కట్ చేసి వివిధ సేవా కార్యక్రమాలను ఆలయాల్లో అభిషేకాలు పూజలు నిర్వహించారు. దాన్లో భాగంగా గోవాడ గ్రామంలో వైసీపీ నేత ఏడువాక సత్యారావు ఆధ్వర్యంలో ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. అలాగే చోడవరం పార్టీ కార్యాలయంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పేదలకు వస్త్రదానంతో పాటు ఆసుపత్రిలో రోగులకు పళ్ళు రొట్టెలు పంపిణీ అన్నవరంలో బియ్యం పంపిణీ, వినాయకుడి గుడి వద్ద కమ్యూనిటీ ఫ్రిడ్జ్ వద్ద ఏడువాక సత్యారావు,పందిరి శ్రీను, ఒరుగంటి నెహ్రూ, తవట్ల బాబురావు, బైన ఈశ్వరరావు, దేవరపల్లి సత్య తదితరులు ఆధ్వర్యంలో 400 మందికి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.



## కార్మికులు, కర్షకుల ఆకలి గోడు పట్టదా ఈ ప్రభుత్వానికి ?

**చోడవరం, జనవరి 22, ప్రభాతవార్త**



పాత బకాయిలు చెల్లింపులు కోసం 21 రోజులుగా పస్తులతో గోవాడ ఫ్యాక్టరీ వద్ద నిరసనలు చేస్తున్న, కార్మికులు కర్షకుల ఆకలి గోడు పట్టదా కూటమి ప్రభుత్వానికి అని ఏ.పీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు సూటిగా ప్రశ్నించారు. గురువారం ఆయన దీక్ష శిబిరం వద్ద మాట్లాడుతూ ఫ్యాక్టరీ యాజమాన్యం నుండి రైతుల, కార్మికుల బకాయిల కోసం రాష్ట్ర ఆర్థిక శాఖ వద్ద పెట్టిన నివేదికను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆమోదించి, నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతు,కార్మిక సంఘాలు, అఖిల పక్షాలు ఆధ్వర్యంలో ఫ్యాక్టరీ వద్ద చేస్తున్న నిరసనలు గురువారంతో 21వ రోజుకు చేరుకున్నాయి. టిడిపి, జనసేన రాజులు అండ్ కో రోజుకో డ్రామా ఆడుతూ కార్మికులు, కర్షకుల కుటుంబాలను నమ్మించి మోసం చేస్తున్నారని మండిపడ్డారు. గోవాడ ఫ్యాక్టరీ లో చెరకు క్రషింగ్ ప్రారంభించాలని, పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.పి. రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి కోన మోహన్ రావు, ఫ్యాక్టరీ కార్మిక సంఘం యూనియన్ నాయకులు శరగడం రామునాయుడు, రాయి సూరిబాబుల ఏ. పి. చెరుకు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేచలపు వెంకటరమణ గోవాడ జనసేన నాయకులు యేడువాక శ్రీనివాసరావు, రైతులు ఏడువాక శ్రీరాములు, తదితరులు మాట్లాడారు.

## 27న బ్యాంకు ఉద్యోగులు సమ్మె

**అనకాపల్లి రూరల్ జనవరి 22 :(ప్రభాతవార్త)**
నైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్స్ పిలుపుమేరకు బ్యాంకింగ్ ఉద్యోగులు మరొకసారి సమ్మెకు సిద్ధమవుతున్నారు. వారానికి ఐదు రోజులు పని దినాల కోసం ఈనెల 27న మంగళవారం దేశవ్యాప్తంగా సుమారు 8 లక్షల మంది ఈ సమ్మెకు దిగుతున్నారు. 2024 న మార్చిలో కుదిరిన వేతన ఒప్పందంలో ఇండియన్ బ్యాంక్ అసోసియేషన్ ఇందుకు వారానికి ఐదు రోజులు పని దినాలు ఒప్పుకున్నా ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని యూనియన్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కాండ్రేగుల హరికృష్ణ గురువారం తెలిపారు. అనకాపల్లిలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖల కార్యాలయం వద్ద ఉద్యోగులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు .ఈ సమ్మెలో యునైటెడ్ ఫారం ఆఫ్ బ్యాంకు యూనియన్ 9 సంఘాలు సమ్మె ప్రకటించాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాక్ ఉద్యోగులు , భవాని, శిరీష, సౌమ్య, మాలతి, ఆడారి రాము, తదితరులు పాల్గొన్నారు.ఈ సమ్మె జరిగితే బ్యాంకులు వరుసగా నాలుగు రోజులు సెలవులు జనవరి 24 నా నాలుగో శనివారం, 25 ఆదివారం, 26 గణతంత్ర దినోత్సవం, 27న బ్యాంకు ఉద్యోగులు సమ్మె మొత్తంగా నాలుగు రోజులు బ్యాంకులు మూత పడతాయని ఆయన తెలియజేశారు.




## పదోన్నతి పొందిన ఏఆర్ఎస్ఐలకు ఎస్పీ తుహిన్ సిన్హా అభినందనలు

**అనకాపల్లి, జనవరి 22:( ప్రభాతవార్త)**
పదోన్నతి అనేది బాధ్యతను పెంచుతుందని, నూతన హోదాలో మరింత అంకితభావంతో పనిచేసి జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆకాంక్షించారు. ఇటీవల ఏఆర్ఎస్ఐ లుగా పదోన్నతి పొంది, అనకాపల్లి జిల్లా ఆర్మ్డ్ రిజర్వు విభాగంలో బాధ్యతలు స్వీకరించిన 8 మంది అధికారులు గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఎస్పీ కి పూలమొక్కను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్పీ ని కలిసిన వారిలో డి.పి.పైడి నాయుడు, కె.జె.ప్రకాష్, డి.తాతం నాయుడు, ఎం.బ్రహ్మ, కె.ఎన్.మూర్తి, బి.వై.నాయుడు, ఎల్.సన్యాసినాయుడు, ఎం.ఎ.నయీమ్ ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పదోన్నతి పొందిన అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉంటూ, శాంతిభద్రతల పరిరక్షణలో తమ వంతు కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఉన్నతాధికారుల మార్గదర్శకాలను అనుసరిస్తూ జిల్లా పోలీసు వ్యవస్థ బలోపేతానికి సహకరించాలని కోరారు. తమపై నమ్మకంతో పదోన్నతి కల్పించినందుకు తమను అభినందించినందుకు ఏఆర్ఎస్ఐలు ఎస్పీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.




## ప్రేమ సమాజంలో గుడివాడ అమర్నాథ్ జన్మదిన వేడుకలు..

**ఎలమంచిలి జనవరి 22, ప్రభాతవార్త:**
మున్సిపాలిటీ పరిధిలోని కొక్కిరాపల్లి సమీపంలో గల ప్రేమ సమాజంలో మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ జన్మదిన వేడుకలు వైయస్సార్ సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాజీ ఎంపీపీ బోదుపు గోవిందు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పిల్లలకు భోజన సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు బొద్ధపు ఎర్రయ్య దొర, మున్సిపల్ వైస్ ఛైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు,త్రినాథ్ గుప్తా, కౌన్సిలర్లు సంతోష్, పిట్టా సత్తిబాబు, పిల్లా త్రినాథ్, దూది నరసింహమూర్తి, మర్రి రాజబాబు, ఎడ్ల వాసు, కసిరెడ్డి బుచ్చిరాజు, మోహన్, నాగు, శంకర్, పడాల నాని, గుర్రం నానాజీ, నరసింహారావు, రాజు, స్వామి, పైలా శ్రీను పాల్గొన్నారు.




## ప్రతి ఇంటికి ఇంటింటి కొళాయిలు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం

**అనకాపల్లి జనవరి 22( ప్రభాతవార్త) :**
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజలందరికీ రక్షిత మంచినీటి సరఫరా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని జిల్లా కార్యనిర్వాహక ఇంజనీర్ జే అనిల్ కుమార్ అన్నారు. గురువారం అనకాపల్లి నియోజకవర్గంలో ఉన్న అనకాపల్లి, కసింకోట మండలాల్లో జరుగుతున్న గ్రామీణ మంచినీటి సరఫరా పనులలో భాగంగా ఆయన అనకాపల్లి సబ్ డివిజన్ నందు జరుగుతున్న పనుల పురోగతిని తెలుసుకొని వాటిని పూర్తిచేసే దిశలో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నియోజకవర్గానికి 28.77 కోట్లు రూపాయలతో 184 వర్కులకు గాను పూర్తయిన పనులు 106, ప్రస్తుతం జరుగుతున్న పనులు 78 సకాలంలో పూర్తి చేసి రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఇంటికి కులాయి వెయ్యడమే లక్ష్యముగా క్షేత్రస్థాయిలో పరిశీలించి పనులు జరిపే విధంగా దిగువ స్థాయి అధికారులకు సూచనలు ఇస్తున్నట్లు తెలిపారు. మండలంలో మంచినీటి పథకాల మరమ్మత్తులు కొన్ని విధముగా సమ్మర్ క్రాస్ ప్రోగ్రామ్ని నిర్వహించవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పి ఎల్ న్ ప్రసాద్, డి ఈ ఈ, ఆర్డబ్ల్యూ ఎస్, అనకాపల్లి, పి. వనజాక్షి, ఏ ఈ ఈ, డివిజన్ ఆఫీసు, అనకాపల్లి, ఏ ఈ ఈ హిమబిందు, ఆర్డబ్ల్యూఎస్, అనకాపల్లి, కె. శ్రీనివాస్, ఏఈ, కశింకోట, సంబంధిత కాంట్రాక్టర్లు హాజరయ్యారు.



## పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా: చింతకాయల విజయ్

**మాకవరపాలెం జనవరి22 ప్రభాతవార్త :**
నిరుపేదల ఆరోగ్యానికి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిచింతకాయల విజయ్ అన్నారు. గురువారం నర్సీపట్నం లో జరిగిన కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సిఎంఆర్ఫ్) టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ చెక్కులను అందజేశారు.మాకవరపాలెం, నాతవరం, నర్సీపట్నం మండలాలకు చెందిన లబ్ధిదారులకు దాదాపు రూ.4.50 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు.నర్సీపట్నం శారదా నగర్‌కు చెందిన చిన్నారి వాగ్దేవి వైద్యం కోసం మంజూరైన రూ.3,45,679, చెక్కును అందజేశారు. మాకవరపాలెం మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన శెట్టి దేముడుకు రూ,36,327 చెక్కును అందించారు. మాకవరపాలెంకు చెందిన రుత్తల రామయమ్మకు రూ,31,843 విలువైన చెక్కును అందజేశారు. కార్యక్రమంలో మాకవరపాలెం మండలపార్టీ అధ్యక్షులు ఆర్.వై.పాత్రుడు,శెట్టిపాలెం సర్పంచి అల్లు రామునాయుడు,మాకవరపాలెం ఉపసర్పంచ్ లాలం రాము, టీడీపీ నాయకులు రుత్తల చినరాంబాబు, వబ్బలరెడ్డి గోవింద, రుత్తల నాని, పైల విక్రమ్,ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులు పాల్గొన్నారు.






# అరకు చలి ఉత్సవ్ 2026

**- ప్రజలు,పర్యటకుల భాగస్వామ్యంతో, అధికారుల సమన్వయంతో విజయవంతం చేయాలి**
**- జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**

**పాడేరు,జనవరి22: ప్రభాతవార్త:**



పర్యాటకులు,ప్రజల భాగస్వామ్యంతో,అధికారులసమన్వయంతో మూడు రోజుల పాటుఘనంగా అరకు చలి ఉత్సవ్ ను అత్యంత వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో అరకు చలి ఉత్సవ్ 2026 నిర్వహణ ఏర్పాట్లు పై ఆయన ప్రిలిమినరీ (ముందస్తు) సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అరకు అందాలను ప్రపంచానికి చాటిచెప్పేలా, స్థానిక సంస్కృతిని ప్రతిబింబించేలా ఈ వేడుకలు ఉండాలని పేర్కొన్నారు. ప్రతి విభాగం సమన్వయంతో పనిచేసి పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. మొదటి రోజు 30 జనవరి 2026 అడ్వెంచర్ కాంటెంపోరారీ కల్చర్ సాహస క్రీడలు, ట్రెకింగ్ మరియు ఆధునిక సాంస్కృతిక ప్రదర్శనలతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. పర్యాటకులను ఆకట్టుకునేలా ప్రత్యేక అడ్వెంచర్ జోన్‌లను ఏర్పాటు చేయనున్నారు. రెండవ రోజు 31 జనవరి 2026 యూత్, స్పోర్ట్స్ ట్రైబల్ లైఫ్ స్టైల్ యువత కోసం ప్రత్యేక క్రీడా పోటీలు నిర్వహిస్తారు. గిరిజన జీవనశైలిని ప్రతిబింబించేలా ప్రదర్శనలు, గిరిజన కళారూపాలు మరియు సంప్రదాయ వంటకాల ప్రదర్శనలు, స్టాల్స్ ఏర్పాట్లు ఉంటాయి.

**మూడవ రోజు (01 ఫిబ్రవరి 2026): ముగింపు వేడుకలు**

స్థానిక కళాకారుల ప్రదర్శనలు మరియు బహుమతి ప్రధానోత్సవంతో ఉత్సవాల కార్యక్రమాలు ముగుస్తాయి. ఉత్సవ్ వాలకు వచ్చే పర్యాటకుల కోసం రవాణా, తాగునీరు, మరియు భద్రతా ఏర్పాట్లలో ఎటువంటి లోటుపాట్లు ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ ఉత్సవ్ కార్యక్రమం ఏర్పాట్లు నోడల్ అధికారులు, జిల్లా అధికారులు,అనంతగిరి, డుంబ్రి గూడ, పాడేరు, ఎంపీడీవోలు మండల తాసిల్దార్లు, పర్యాటకశాఖ, డి ఆర్ డి ఏ, గిరిజన సంక్షేమ శాఖ, సంబంధిత శాఖలో నిర్వహణ లో భాగసమ్యం అవుతారని పేర్కొన్నారు.

## ఘనంగా అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం అల్లూరి జిల్లా నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

**పాడేరు,జనవరి22, ప్రభాతవార్త:**



అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం అల్లూరి జిల్లా నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం ప్రైవేటు హోటల్లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు జి.ప్రసాద్ రావు.టి.నాగేశ్వరరావు, కె.రామ్మూర్తి నాయుడు. గౌరవ అధ్యక్షులు జంపరంగి ప్రసాద్ ఆధ్వర్యంలో అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మాసాడ. ఈశ్వరరావు. ప్రధాన కార్యదర్శి ముఖి. శేషాద్రి. మహిళ ప్రధాన కార్యదర్శి శెట్టి శాంతకుమారి. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మినుముల ప్రసాద్ రావు. కార్యదర్శి కూడా రాంబాబు. ఆర్గనైజింగ్ కార్యదర్శి మఠం వెంకటరమణ నాయుడు. ఉపాధ్యక్షులు కురుస శివప్రసాద్.కోశాధికారి వలసినయిని కొండలరావు పాడేరుజోన్ 1అసోసియేట్ అధ్యక్షులు రేగంఅనిల్ కుమార్. వర్కింగ్ ప్రెసిడెంట్ పూజారి సింహాచలం .సెక్రెటరీ చప్పాలి యువరాజు.జాయింట్ సెక్రెటరీ కూడా ఈశ్వరరావు .మహిళా కార్యదర్శి పూజారి సత్యవతి. ఆర్గనైజింగ్ సెక్రెటరీ సాగేని కేశవరావు.అరకు జోన్.2అసోసియేట్ అధ్యక్షులు ఎస్ గురుదొర. వైస్ ప్రెసిడెంట్ దొంబేరి సన్యాసిరావు .వర్కింగ్ ప్రెసిడెంట్ పాంగినందో. కార్యదర్శి గెమ్మెలిరామ్ ప్రసాద్. జాయింట్ సెక్రెటరీ జే.సింహాచలం .మహిళా కార్యదర్శి జె. స్వాతి. ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఏ నాగభూషణ్ పెదబయలు జోన్..3అసోసియేట్ అధ్యక్షులు చెండా బాలకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ పి తిరుపతిరావు .వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ .కార్యదర్శి పి లింగన్న. మహిళా కార్యదర్శి శ్రీమతి రెడ్డి కమల కుమారి. చింతపల్లి జోన్.4 అధ్యక్షులు సిహెచ్ సతీష్ కుమార్. వైస్ ప్రెసిడెంట్ డి దేముడు. సెక్రెటరీ సాగేను కోటి బాబు. జాయింట్ సెక్రెటరీ ఎం వెంకటరమణ. మహిళా కార్యదర్శి రాము, ఆర్గనైజింగ్ సెక్రెటరీ సాగిన వెంకట్రావు కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేసారు.

## నేడు కూడా బస్సు సర్వీసులు నిలుపుదల:. డియం సత్యనారాయణ

**రాజవొమ్మంగి, జనవరి 22, ప్రభాతవార్త**



ఏలేశ్వరం మండలం జె. అన్నవరం నుండి రమణయ్య పేట వరకూ ఆర్ అండ్ బి రహదారి సమస్య పరిష్కారానికి నిరవధిక నిరసన గురువారం నుండి మొదలు అయిన నేపథ్యంలో శుక్రవారం మధ్యాహ్నం వరకూ కూడా బస్సులు నిలుపుదల చేస్తున్నట్లు ఏలేశ్వరం డిపో డి. యం. సత్యనారాయణ తెలిపారు. ప్రయాణికులు ఈవిషయాన్ని గమనించాలని అయన అన్నారు.

## నూతన జిల్లాకేంద్రంలో రిపబ్లిక్ వేడుకలకు ప్రజాప్రతినిధులు ఆహ్వానం

**రాజవొమ్మంగి, జనవరి 22, ప్రభాతవార్త**

పోలవరం జిల్లా కేంద్ర మైన రంపచోడవరంలో ఈనెల 26 తేదీన జరిగే రిపబ్లిక్ డే వేడుకలకు రాజవొమ్మంగి మండలంలో గల ఎంపిపి, జడ్పీటీసీ, సర్పంచ్ లు, యం పి టీసి లు, ఏ. యం. సి చైర్మన్, ఆదివాసీ నాయకులు అందరినీ ఐ. టి. డి ఏ పి. ఓ స్మరణ్ రాజు ఆహ్వానించినట్లు ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు.

## కూనవరం మండలంలో ఎమ్మెల్యే శిరీషా దేవి విస్తృత పర్యటన

*- నాలుగు స్వర్ణ సచివాలయ భవనాలు ప్రారంభోత్సవం*
*- ఆర్ బి కే మరియు హెల్త్ సెంటర్ల ప్రారంభోత్సవం*
*- పోలవరం ముంపుకు గురైన ప్రతి గ్రామానికి ప్యాకేజీ*

**కూనవరం, జనవరి 22, ప్రభాతవార్త:**



కూనవరం మండలంలో గురువారం రోజున రంపచోడవరం శాసన సభ్యురాలు, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ చైర్పర్సన్ మిరియాల శిరీషా దేవి పలు కార్యక్రమాల్లో పాల్గొంటూ విస్తృత పర్యటన చేశారు. మండలంలో కూటూరు, చిన్నార్కూర్, కూనవరం క్రో డ్రాజుపేట, నాలుగు స్వర్ణ సచివాలయాలు, ఆర్ బి కే మరియు హెల్త్ సెంటర్లకు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం మాజీ పార్లమెంట్ సభ్యుడు సోడి రామయ్య మనవడు మృతి చెందడంతో ఆ కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించడం జరిగింది. తర్వాత సినిమా హాల్లో నిర్వహించిన సభలో ఆమె పాల్గొని ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పోలవరం నిర్వాసితులకు ఈ ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందన్నారు. తాను మొట్ట మొదటిసారిగా అసెంబ్లీలో పోలవరం నిర్వాసితుల సమస్యలను తెలియజేసి కూటమి ప్రభుత్వం నుండి వెయ్యి కోట్లు రూపాయల నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. పోలవరం ముంపుకు గురైన ప్రతి గ్రామాన్ని ముంపు గ్రామాలుగా గుర్తించి ప్రతీ ఒక్క నిర్వాసితుడికి పూర్తి న్యాయం చేయడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో అనేక తప్పిదాలు జరిగాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నియోజకవర్గ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్, మండల తెలుగుదేశం అధ్యక్షులు యడవల్లి భాస్కరరావు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు, మాజీ జడ్పిటిసి కన్యకా పరమేశ్వరి, క్లస్టర్ ఇన్చార్జీలు మోసి రాము, ఎస్ కె రసూల్, మండల నాయకులు ఉమామహేశ్వరరావు, పలువురు సర్పంచులు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ...

**ఏటపాక: జనవరి 22 (ప్రభాతవార్త):**





మండల పరిధిలోని చోడవరం గ్రామ శివార్ ప్రాంతంలో ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొన్న సంఘటన గురువారం చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం ఒరిస్సా రాష్ట్రం బలిమెల కు చెందిన వారు తెలంగాణ రాష్ట్రం పాల్వంచ కు తమ ద్విచక్ర వాహనం పై వెళుతున్నారు అదే సమయం లో భద్రాచలం నుండి నెల్లిపాక వైపు వస్తున్న ద్విచక్ర వాహనం రెండు ఎదురెదురుగా ఢీకొన్నాయి.దీంతో ద్విచక్ర వాహనదారులకు గాయాలు అయ్యాయి.సంఘటన స్థలానికి స్థానిక ఎస్సై అప్పలరాజు చేరుకొని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసిన చైర్మన్ కోట్నీ బాలాజీ

**పాడేరు, జనవరి 22, ప్రభాతవార్త:**



జిల్లా సహకార సంస్థ మార్కెట్ సొసైటీ చైర్మన్ కోట్నీ బాలాజీ అల్లూరి జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ సుమర్యాదపూర్వకంగా కలిశారు.కలెక్టర్ కు పూలగుచ్చాన్నీ అందజేసి పలు అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు, టూరిజం డైరెక్టర్ కే. రమేష్ నాయుడు,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో ఘనంగా మండల స్థాయి క్రీడా పోటీలు

**అడ్డతీగల, జనవరి 22, ప్రభాతవార్త**







జనవరి 26 జరగబోయే గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని అడ్డతీగల మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల నందు మండల స్థాయి ఆటల పోటీలు ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీల్లో అడ్డతీగల మండలం లోని ఏకలవ్య పాఠశాలలు, గురుకుల పాఠశాలలు మరియు ఆశ్రమ పాఠశాలల నుండి సుమారు 100 మంది విద్యార్థులు 60 మంది బాలురు, 40 మంది బాలికలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏ టి డబ్ల్యూ ఓ, మండల విద్యాశాఖ అధికారులు ఎంఈఓ శ్రీనివాస్ మరియు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ హాజరై పోటీలను ప్రారంభించారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఈ నెల 23,24 తేదీలలో రంపచోడవరంలో నిర్వహించబడే డివిజన్ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటారు. డివిజన్ స్థాయిలో గెలుపొందిన విజేతలకు జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్, ప్రాజెక్ట్ అధికారి, ఇతర ఉన్నతాధికారుల సమక్షంలో బహుమ తులు అందజేయడం జరుగుతుంది. క్రీడలు విద్యార్థులలో క్రమశిక్షణను, పట్టుదలను పెంచుతాయని, గెలుపొందిన విద్యార్థులు డివిజన్ స్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరచాలని అతిథులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలోఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి కుమారి. బాలురు ఆశ్రమ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఆనంద్. ఏ పి పి ఏ ప్రెసిడెంట్ విండెల కృష్ణారావు, మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ బండారు మల్లేశ్వరరావు, గురుకుల పాఠశాల పీడీ కన్నారావు, వల్లి రెడ్డి, పీఈటీ మంగిరెడ్డి మరియు వివిధ పాఠశాలల పీడీలు, పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు సదుపాయం లేకే డోలిమోతలో మరణించిన గిరిజన యువతి

**హుకుంపేట, జనవరి 22, ప్రభాతవార్త:**



మండలంలోని బూర్జ పంచాయితీ సులిపకని గ్రామానికి చెందిన చట్టం త్రంజ్యోతిని డోలితో హాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది, ఆలస్యంగా అందిన వివరాల ప్రకారం చిట్టం జ్యోతి 21.వ తేది బుధవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో ఉన్నట్టుండి ఒక్కసారిగా కల్లుతిరిగి పడిపోయింది అంబులెన్సుకి సమాచారం ఇచ్చి,గ్రామస్తుల సహకారంతో సుల్లిపకని గ్రామం నుంచి మజ్జివలస 6 కిలోమీటర్ల మేర డాలీ మోతతో తరలించారు.చేసేది లేక దిక్కుతోచని స్థితిలో రెండున్నర గంటల పాటు అక్కడే పడిగాపులు కాచినా 108 అంబులెన్సు రాలేదు.అప్పటికే పరి స్థితి విషమించడంతో జ్యోతి మరణించింది.సమయానికి వైద్యసేవలు అందించి ఉంటే నా కుతురూ బతికేది అని కుటుంబసభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రహదారి సదుపాయం లేక,సమయానికి(108) అంబులెన్సు రాక జ్యోతి మరణించిందనీ వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే, ఇందుకు ప్రభుత్వమే బాధ్యతవహించాలన్నారు. రహదారి సదుపాయం లేక,సమయానికి అంబులెన్సు రాక చనిపోయిన జ్యోతి కుటుంబానికి 10లక్షల రూపాయిలు పరిహారం చెల్లించాలని సి పి ఎం పార్టీ మండల సంఘం కార్యదర్శి కాపుల కృష్ణారావు డిమాండ్ చేశారు. మరణించిన జ్యోతి కుటుంబాన్ని పరామర్శించి నివాళులర్పించారు. సులిపకన్,ఎగ సల్తంగి, దిగసల్తంగి,కొండైపాడు, సొంటారిపాడు గ్రామాలకు తక్షణమే తారు రోడ్డు సదుపాయం కల్పించి, గిరిజనుల ప్రాణాలు కాపాడాలనీ అన్నారు. జిల్లా వ్యాప్తంగా రోజు ఏదో ఒక చోట డాలీ మోతలు జరుగుతూనే ఉందన్నారు.ప్రభుత్వానికి ఎందుకు కనిపించలేదని ప్రశ్నించారు మెరుగైన రహదారి సదుపాయం కల్పించి,ఆదివాసులకు వైద్య సేవలు అందుబాటులో తీసుకురావాలన్నారు. డాలీ మోతలు లేని గిరిజన ప్రాంతం నిర్మించడమే ప్రభుత్వ ధ్యేయమని కూటమి ప్రభుత్వం ప్రచారాలు తప్పా ఆచరణ ఎక్కడ కనిపించలేదన్నారు. ప్రభుత్వం ప్రచారాలు ఆపి,రోడ్డు సదుపాయం లేని గ్రామాలకు మెరుగైన రహదారి సదుపాయం కల్పించాలని అన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వాడకపోతే ఆందోళనలు తప్పదని వారు హెచ్చరించారు.రాజారావు, గోపాల్ పడాల్ పాల్గొన్నారు.

## ఆలయాలను దర్శించుకున్న డిసిఎంఎస్ చైర్మన్ కోట్నీ బాలాజీ

**పాడేరు,జనవరి 22, ప్రభాతవార్త:**



జిల్లా సహకార సంస్థ మార్కెట్ సొసైటీ (డిసిఎంఎస్) చైర్మన్ కోట్నీ బాలాజీ మొదటిగా పాడేరు పర్యటించారు. ఈ సందర్భంగా శ్రీ మోద కొండమ్మ అమ్మ వారినీ శ్రీ అయ్యప్ప స్వామి ఆలయాలను దర్శించుకోగా ఆలయ మర్యాదలతో చైర్మన్ బాలాజీ స్వాగతం పలికి ఆయన పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం చైర్మన్ బాలాజీకి మాజీ మంత్రి మణి కుమారి టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు, కిల్లు రమేష్ నాయుడు, ఆలయ కమిటీ సభ్యులు రామకృష్ణ,సూర్యప్రకాష్,చంద్రమోహన్ కుమార్,సత్యనారాయణ అమ్మవారి చిత్రపటాన్న అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.అంతకు ముందు పాడేరు శ్రీ అయ్యప్ప స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు.అలాగే శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. చైర్మన్ బాలాజీ కి ఆలయధర్మకర్త కొట్టగుల్లి సుబ్బారావు సభ్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేసి తొలి సారిగా ఆలయాన్ని దర్శించుకున్న చైర్మన్ బాలాజీ శాలువా కప్పి ఘనంగా ధర్మకర్త సుబ్బారావు,సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు,టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గం సీనియర్లు మాజీ మంత్రి మత్స్యరాస మణి కుమారి, మాజీ జడ్పీ చైర్మన్ కాంతమ్మ ,రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు, టూరిజం డైరెక్టర్ కిలో రమేష్ నాయుడు, రైతు సంఘం సోభ శ్రీనివాస్, బీసీ సెల్ కొంతాల ప్రశాంత్, తెలుగు యువత కూడా సురేష్, టి ఎన్ ఎస్ ఎఫ్ వినోద్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## సిఆర్టిల సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాం

**- రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ హామీ**

**పాడేరు, జనవరి 22, ప్రభాతవార్త:**



గత 18 సంవత్సరాలుగా ఐటీడీఏ ఆశ్రమ, జిపిఎస్ పాఠశాలల్లో సిఆర్టి (ఏంటిఎస్) లుగా సేవలందిస్తున్న ఉపాధ్యాయులు డి ఎస్సీ 2026లో తమ పోస్టులను చూపించడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కి వినతిపత్రం గురువారం సమర్పించారు. అడవి ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు లేని పరిస్థితుల్లో గిరిజన విద్యార్థుల భవిష్యత్తు కోసం జీవితాలను అంకితం చేసి, తల్లిదండ్రుల మమకారాన్ని కూడా వదిలి సేవలందిస్తున్నామని సిఆర్టి లు తెలిపారు. సకాలంలో వేతనాలు అందకపోవడం, అధిక పని భారం, కుటుంబాలకు దూరంగా జీవించడం వంటి కష్టాల మధ్యన కూడా విద్యా వ్యవస్థకు నిబద్ధతతో సేవలందిస్తున్నామని పేర్కొన్నారు. డి ఎస్సీ 2026లో ప్రస్తుతం పనిచేస్తున్న సి అర్ టి (ఏం టి ఎస్) పోస్టులను చూపించడం వల్ల తమ కుటుంబాలు ఆర్థికంగా రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది తమ భవిష్యత్తుకు మాత్రమే కాకుండా, తమపై ఆధారపడిన పిల్లలు, వృద్ధ తల్లిదండ్రుల జీవనానికి కూడా ప్రమాదంగా మారుతుందని తెలిపారు. యాక్ట్ నెంబర్ 30/2023 మరియు జి ఓ నెంబర్ 114 ప్రకారం ఇప్పటికే 209 మంది సిఅర్టి లకు సర్వీస్ రెగ్యులరైజేషన్ జరిగిందని, ఇంకా 287 మంది మిగిలి ఉండగా, పాడేరు ఐటిడిఏ పరిధిలో అర్హతలు కలిగిన 85 మంది సి అర్ టి లు క్రమబద్ధీకరణకు అర్హులుగా ఉన్నారని వివరించారు. కాబట్టి డి ఎస్సీ 2026 నుండి ప్రస్తుతం పనిచేస్తున్న సిఆర్‌టి పోస్టులను మినహాయించి, 85 మంది సి అర్ టి లకు సర్వీస్ రెగ్యులరైజేషన్ చేసి, మిగిలిన 202 మందికి ఉద్యోగ భద్రత కల్పించాలని సిఅర్టి ల సంఘం విజ్ఞప్తి చేసింది.ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ సి అర్ టి ల సమస్యను సానుకూలంగా పరిగణించి, ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లి న్యాయం చేయడానికి ప్రయత్నిస్తామని శ్రావణ్ కుమార్ హామీ ఇచ్చారు.

## సర్టిఫికేట్ కోర్సు - ఎంబ్రాయిడరీ స్టిచింగ్ ప్రారంభించిన ప్రిన్సిపాల్ డా.చిట్టి అబ్బాయి

**పాడేరు, జనవరి 22, ప్రభాతవార్త:**





పాడేరుప్రభుత్వ డిగ్రీ కళాశాల, లో పీఎంఉషా పథకం సహకారంతో మహిళా విద్యార్థుల కోసం 15 రోజుల సర్టిఫికేట్ కోర్సు - ఎంబ్రాయిడరీ స్టిచింగ్ ను గురువారం కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. చిట్టబ్బాయి ప్రశ్నించారు. ఈ కార్యక్రమం మహిళా విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం మరియు ఆర్థిక సాధికారతను ప్రోత్సహించడం లక్ష్యంగా నిర్వహించబడింది. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యతో పాటు నైపుణ్యాధారిత శిక్షణ ఎంతో ముఖ్యమని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల్లోని మహిళలకు ఎంబ్రాయిడరీ వంటి సంప్రదాయ కళలు స్థిరమైన జీవనోపాధికి దోహదపడతాయని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. టి. ఎన్. రసూల్ మాట్లాడుతూ పీఎంఉషా పథకం ద్వారా ఇటువంటి వృత్తి నైపుణ్య శిక్షణలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి దిశగా ముందడుగు వేయాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఎక్సెలర్ విశాఖపట్నం నుండి వచ్చిన ట్రైనర్ ఇక్రాముల్లా మహిళా విద్యార్థులకు ఎంబ్రాయిడరీ స్టిచింగ్ పై ప్రాయోగిక శిక్షణ అందించి, ఉపాధి అవకాశాలపై విలువైన సూచనలు అందించారు. ఈ 15 రోజుల శిక్షణలో ప్రాథమిక స్టిచ్‌లు, డిజైన్ రూపకల్పన, ఫినిషింగ్ విధానాలపై ప్రాయోగిక శిక్షణ అందించారు. మహిళా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కళాశాల యాజమాన్యం మరియు అధ్యాపకుల సహకారంతో ఈ కోర్సు సాఫీగా నిర్వహించబడింది.

## జెన్‌కో అధికారులకు క్యాలెండర్ డైరీలు అందించిన 327 యూనియన్

**మోతుగూడెం ప్రభాతవార్త**





మోతుగూడెం లో ఉన్నా 327 ఐయన్ టియుసి కార్మిక సంఘం సబ్యులు నాయకులు 2026 డైరీ క్యాలెండర్ లను శుక్రవారం నాడు జెన్ కొ కార్యలయాల్లో పంపిణి చేసారు. లోయర్ సీలేరు చీఫ్ ఇంజనీర్ కె. వి.రాజా రావు సూపరింటెండ్ ఇంజినీర్ కామేశ్వర రావు ప్లాంట్ మేనేజర్ బి.బాలకృష్ణ సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ వి.ప్రసాద్ ఇతర జెన్ కో అధికారులకు యూనియన్ డైరి మరియు క్యాలెండర్ ఇవ్వడం జరిగిందని యూనియన్ నాయకులు రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ యం ఆర్ విరమణ బ్రాంచ్ సెక్రటరీ దుర్గా ప్రసాద్, బ్రాంచ్ ప్రెసిడెంట్ శ్రీను శర్మ లు తెలిపారు.ఈకార్యక్రమంలో రాము నూకరాజు శ్రీనువాసరావు రంగా రఘు సురేష్ చిన్నమ్మడు సుజాత ధనలక్ష్మి, వరలక్ష్మి శ్రీవాణి పద్మ అచ్చమ్మ ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

## మండి రవి మరణం పార్టీకి తీరని లోటు.. వైకాపా నాయకులు

**డుంబ్రిగూడ: జనవరి: 22:( ప్రభాతవార్త):**



మండలంలోని సొవ్వ పంచాయతీ మాలి వలస గ్రామానికి చెందిన మండి. రవి వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు అనారోగ్యంతో బుధవారం సాయంత్రం మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న మండల వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు బాకా.సింహాచలం, వైఎస్ఆర్సిపి అరకు నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ పా0గి. నర్సింగ్ రావు లు మృతుడి స్వగ్రామమైన మాలివలసకు వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరకు ఎమ్మెల్యే రేగ0. మత్స్యలింగం, అరకు ఎంపీ తనుజ రాణి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి జెండా పట్టుకున్న ప్రతి ఒక్క కార్యకర్త కష్టసుఖాల్లో మండల నాయకులు పాలుపంచుకుని వారి యొక్క యోగక్షేమాలను తెలుసుకోవాల్సిన బాధ్యత వైఎస్ఆర్సిపి కుటుంబం పై ఉందని ఎమ్మెల్యే ఎంపీలు చెప్పారన్నారు. మృతుడు రవి (సోనా యి) వా ద్యుడు పంచాయతీ పరిధిలో గల గ్రామాల్లో ఏ టువంటి లాభం ఆశించకుండా మంచి చెడుల్లో వృత్తిని న్యాయం చేస్తూ జీవనకాలం సాగించారని వారు గుర్తు చేశారు. మృతుడి కుటుంబానికి వైఎస్ఆర్సిపి అండగా ఉంటుందని వారు చెప్పారు. అనంతరం పోతంగి పంచాయతీ అమలగూడ గ్రామంలో వంతల తున్నాద్ భౌతికాయాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు.

## మా బంగ్లా.. మా హక్కు

- బోడి బంగ్లా పై బోడి పెత్తనం ఏమిటి ..??? బగ్గు మంటున్న బ్రాహ్మణ సంఘాలు

**చోడవరం,జనవరి 22, ప్రభాతవార్త:**




బ్రాహ్మణ సమాజానికి చెందిన చారిత్రక, శతాబ్దాలు కాలం నాటి శ్రాద్ధ కర్మల భవనం (బోడి బంగ్లా) అన్యాయంగా మూసివేయడాన్ని చోడవరం గాయత్రీ బ్రాహ్మణ ఐక్యవేదిక ఖండిస్తోంది. ఈ మేరకు గురువారం వారు ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. సుమారు 1902లో తెన్నేటి విశ్వనాథం ఆకెళ్ళ సుబ్రహ్మణ్యం జమీందారు కలిసి హిందూ బ్రాహ్మణ శ్రాద్ధ కర్మల కోసం ( ప్రస్తుతం విశాఖలోని శాలిపేట 30 వ వార్డు పరిధిలో) ఈ స్థలాన్ని కేటాయించినట్లుగా రికార్డులు చెబుతున్నాయని అప్పటినుండి నిరంతరాయంగా బ్రాహ్మణ అంతిమ సంస్కారాలు, శ్రాద్ధ కర్మలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సుమారు 120 సంవత్సరాలకు పైగా అంతిమ సంస్కారాలు, ధార్మిక కార్యక్రమాల కోసం నిరంతరంగా ఉపయోగంలో ఉందని, గత 10 రోజులుగా కొందరు అనధికార వ్యక్తులు భవనంపై హక్కుల్లేని జోక్యం చేసుకోవడం అన్యాయమని అన్నారు. నిందారోపణలు చేస్తూ, బ్రాహ్మణ సమాజ సభ్యులకు అడ్డంకులు సృష్టిస్తున్నారని, అత్యంత దారుణంగా, భవనాన్ని అనధికారంగా తాళం మూసివేయడం బ్రాహ్మణుల హక్కులకు భంగం కలిగించడమేనని అన్నారు. దీని వలన హిందూ బ్రాహ్మ ణశోక సంతప్త కుటుంబాలు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నాయని, పవిత్రమైన అంత్యక్రియలు నిర్వహించలేని పరిస్థితి ఏర్పడిందని తెలియజేశారు. శతాబ్దకాలంగా ధార్మిక ఉపయోగంలో ఉన్న సమాజ ఆస్తికి ఎవరూ ఒంటరిగా తాళం వేయడానికి లేదా అడ్డుకునే హక్కు లేదన్నారు. బోడి బంగ్లాగా పిలవబడే బ్రాహ్మణ శ్రాద్ధ కర్మల భవనంలో అంతిమ సంస్కారాలు నిర్వహించేందుకు భవనాన్ని వెంటనే తెరచి, తాళాలు సమాజానికి అప్పగించాలని విజ్ఞప్తి చేశారు.

## నూకాంబిక దేవాలయ నిర్మాణ పనులను పర్యవేక్షించిన కొణతాల

**అనకాపల్లి,జనవరి 25; ( ప్రభాతవార్త)**



ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో నూతన దేవాలయ నిర్మాణ పనులను మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ గురువారం పర్యవేక్షించారు. వీరికి ఆలయ కార్యవర్గం సిబ్బంది కొణతాలను పూర్ణకుంభంతో మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కొణతాల పునః ప్రారంభం కానున్న అమ్మవారి దేవాలయం



పనులను, అమ్మవారి నూతన దేవాలయ ప్రారంభోత్సవం నకు మిగిలి ఉన్న పనులను త్వరలో నిర్వహించే అమ్మవారి జాతర మహోత్సవ ఏర్పాట్లును పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో చేయవలసిన పనులను, జీవీఎంసీ జోనల్ కమిషనర్ కి, ఏపీ ఈపీడీసీఎల్ డిఇ కి, జీవీఎంసీ డిఈ కి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పీలా నాగ శ్రీను ధర్మకర్తలు సూరే సతీష్, పొలిమేర ఆనంద్, దాడి రవికుమార్, మజ్జి శ్రీనివాసరావు, కాంద్రేగుల రాజారావు, వడ్డాది మంగ, కార్యనిర్వాహణ అధికారి వై శ్రీధర్ , ఏఈ లు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## కోరుప్రోలు శ్రీ సీతారామస్వామి వారి భూముల కౌలు వేలం పాట

**(యస్ రాయవరం. జనవరి 22 ప్రభాతవార్త )**



మండలంలోని కొరుప్రోలు శ్రీ సీతారామ స్వామి వారి ఆలయ భూములు కౌలుకు వేలంను దేవాదాయ శాఖ అధికారులు నిర్వహించారు. గురువారం ఉదయం కొరుప్రోలు సీతారామ స్వామి ఆలయం వద్ద దేవాదాయశాఖ యలమంచిలి డివిజన్ ఇన్స్పెక్టర్ ఉమాదేవి నేతృత్వంలో వేలం పాటను నిర్వహించారు. శ్రీ సీతారామస్వామి ఆలయానికి చెందిన 12.26 ఎకరాలు మెట్టు భూమికి గతంలో 85,000 కౌలు పాట అయిందని, దానికి ముప్పై శాతం పెంచి ఈ ఏడాది ఒక లక్ష పదివేలుగా నిర్ణయించారు. పాటలో గ్రామానికి చెందిన రైతులు ప్రత్తిపాటి సత్యన్నారాయణ, బిక్కిన శ్రీను, కోరెడ్డి సుబ్బారావులు పాల్గొన్నారు. ఈ ఏడాది లక్ష యాభై వేల రూపాయలకు కోరెడ్డి సుబ్బారావు పాడుకున్నట్లు దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఉమాదేవి తెలిపారు. ఈ పాట ద్వారా మూడు సంవత్సరంలు పాటు ప్రతి ఏటా లక్ష యాభై వేలు చొప్పున శిస్తూ కట్టి, మరొక మూడు సంవత్సరాలకు ముప్పై శాతం కలిపి లక్ష తొంభై ఐదు వేలు కట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు కోరా రామారావు, ప్రత్తిపాటి దుర్గాప్రసాద్, యర్రా వెంకటరమణబాబు, కోరా జగదీశ్, ఆలయ కమిటీ సభ్యులు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి స్పెల్ బి పోటీల్లో ఎంపికైన విద్యార్థులు.

**(ఎస్ రాయవరం జనవరి 22 ప్రభాతవార్త )**



గురువారం విశాఖపట్నం తోట గరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మూడు జిల్లాల జోనల్ లెవెల్ స్పెల్ బి పోటీలలో అనకాపల్లి జిల్లా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భీమవరం విద్యార్థులు వడ్లమూరి గౌతమ్ రెండవ తరగతి మరియు చిటికెల భవ్యశ్రీ నాలుగో తరగతి విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. కార్యక్రమంలో ఆర్ జె డి విజయ భాస్కర్ విద్యార్థులను అభినందించారు. అమరావతిలో జరగబోతున్న రాష్ట్ర స్థాయికి పోటీలకు సన్నద్ధం కావాలని తెలియజేశారు. భీమవరం పాఠశాల ఉపాధ్యాయులు జి సునీల్ మరియు జి వెంకటరమణ విద్యార్థులను అభినందించారు.అధికారులు మరియు ఏ పి టి ఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు ధర్మారావు విద్యార్థులను మరియు పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు.

## ఈనెల 24 న నావిల్ బేస్ నిర్వాసిత మత్స్యకారుల సమస్యలు పరిష్కరిస్తాం

**( ఎస్ రాయవరం జనవరి 22 ప్రభాతవార్త)**



బంగారమ్మ పాలెం మత్స్యకారులకు ఎటువంటి అపోహలువద్దని అడ్డురోడ్డు ఆర్డీవో వివి రమణ అన్నారు.నేవల్ నిర్మాణంలో సముద్రంలో వరహానది కలయకవద్ద తాత్కాలిక బ్రిడ్జిని పర్మినెంట్ చేస్తే సముద్రంలో చేపలు వేటకు ఆటంక కలుగు తుందని. మూడు రోజులుగా మత్యకారులు ఆందోళనకు గురౌతూ చేస్తున్న పనులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. నిర్మాణ పనులు గేటు వద్ద ధర్నా చేసేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. విషయం తెలుసుకున్న. ఆర్డీవో వి వి రమణ, మత్యకారులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయితే ఎట్టకేలకు మత్యకారులు గురువారం సత్తమ్మ తల్లి గుడివద్ద ఆర్డీవో, అధికారులతో సమావేశం అయ్యారు.మత్యకారులు పడుతున్న ఇబ్బందులు నేవల్ నిర్మాణ సంస్థనుంచి రావాల్సిన పరిహారం, ప్రత్యామ్నచేపలవేటపై ఈనెల 24 న హోమ్ మంత్రి అనిత. జిల్లా కలెక్టర్.ప్రాజెక్టు డైరక్టర్ సమక్షంలో సమావేశం అయ్యి చర్చించి పరిష్కరిస్తామని చెప్పారు. గ్రామ పెద్దలు కూడా కమిటీ ఏర్పాటు చేసుకొవలన్నారు. ఈ సమావేశానికి మత్యకార పెద్దలు. గ్రామ ప్రజాప్రతినిధులు, యువకులు హాజరయితే పరిష్కార మార్గాలు చూపుతామని హామి ఇచ్చారు.ఈ సమావేశంలో సర్పంచ్ మైలపల్లి శ్రీనివాసరావు.మాజీ సర్పంచ్లు కారే కృష్ణ. ఉమ్మిడి రాంబాబు,తహసీల్దార్ రమేష్ బాబు. కోదండ,మైలపల్లి రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డిని కలిసిన ఎంపీ "గొల్ల బాబురావు"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని రాజ్యసభ సభ్యులు గొల్ల బాబు రావు తన కుమారుడు సాయి కార్తికేయ లు తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సాయి కార్తిక్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆశీర్వాదం తీసుకున్నారు. బాగున్నావా బాబురావు అన్న అని ఆప్యాయతగా జగన్మోహన్ రెడ్డి పలకరించారు. పాయకరావుపేట నియోజకవర్గం లో ఉత్సాహంగా ముందుకు వెళ్లాలని పార్టీ ను ప్రజలలోకి తీసుకొనివెళ్ళాలని పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి సూచించినట్లు తెలిసింది.

# ప్రాణాలు పోతున్నాయ్..

- రోడ్డు వేయాలంటూ రహదారిపై బైఠాయింపు
- రెండు జిల్లాల పోలీసులు భద్రతా విధులు







**రాజవొమ్మంగి, జనవరి 22, ప్రభాతవార్త**

కాకినాడ జిల్లా జె. అన్నవరం.. రమణయ్య పేట మధ్య ఆర్ అండ్ బి రహదారి అధ్వానంగా ఉండటం వల్ల అత్యవసర పరిస్థితుల్లో పోలవరం జిల్లా నుండి కాకినాడ ఆసుపత్రి వెళ్ళేలోపు చనిపోతున్నారని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం రహదారి సమస్య పరిష్కారానికి నిరవధిక నిరసన కార్యక్రమం ఏలేశ్వరం మండలం రమణయ్యపేట సమీపంలో ఆర్ అండ్ బి రహదారిపై చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి భారీగా జనాలు వెళ్లకుండా పోలవరం జిల్లాలో సి. ఐ.లు, ఎస్. ఐ లు, సిబ్బంది చెక్ పోస్టులు పెట్టి తనిఖీలను నిర్వహించారు. రోడ్డు పనులు ప్రారంభించాకే కదులుతాం.. పనులు ప్రారంభించాలి, పవన్ కళ్యాణ్ స్పందించినా చర్యలేవి అంటూ ప్లే కార్డులు పట్టుకుకొని నినాదాలు చేశారు. ఈసందర్బంగా రామారావు మాట్లాడుతూ ఈ రోడ్డు సమస్యపై నాలుగు సార్లు ధర్నా చేసినా కనీసం అధికారులు పట్టించు కోలేదన్నారు. ఆదివాసీయులను మనుష్యులు గా చూడాలన్నారు. రోడ్డు సమస్య పరిష్కారం అయ్యే వరకూ నిరసన ఆపమని అన్నారు. జడ్డంగి సర్పంచ్ కొంగర మురళీ కృష్ణ మాట్లాడుతూ ఈ రోడ్డు సమస్య పరిష్కరిస్తామని ఓట్లు వేయించుకొని గెలుపొందిన నేతలు ఇప్పుడు ఎక్కడ ఉన్నారని అన్నారు. కాకినాడ జడ్పీ సమావేశంలో పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకొని వెళ్లినా పట్టించుకోలేదని రాజవొమ్మంగి జడ్పీటీసీ వడుగుల జ్యోతి అన్నారు. రహదారి సమస్య పరిస్కారం కోసం అల్లూరి జిల్లా కలెక్టర్, అధికారులు దృష్టికి తీసుకొని వెళ్ళామని ఎంపిపి గోము వెంకట లక్ష్మీ అన్నారు. పెద్దాపురం డిఎస్పీ శ్రీహరిరాజు, ప్రత్తిపాడు సి. ఐ. సూరి అప్పారావు, ఏలేశ్వరం తహసీల్దార్ కుశరాజు లు రామారావు, మురళీకృష్ణ తో చర్చలు జరిపినా సమస్యపై స్పష్టమైన హామీ ఇవ్వాలన్నారు. రోడ్డు పనులు ప్రారంభించాలని కోరారు. రాత్రి కూడా నిరసన కొనసాగుతుంది. కార్యక్రమంలో లోతా రామారావు, జడ్పీటీసీ వడుగుల జ్యోతి, ఎంపిపి గోము వెంకటలక్ష్మీ, సి. ఐ. టి. యు నాయకులు మట్ల వాణిశ్రీ, సర్పంచ్ లు కుంజం జగన్నాదం, కోన్ల సూరిబాబు, సవిరాల చంద్రుడు, కించు వెంకట లక్ష్మీ, బీమిరెడ్డి సుబ్బలక్ష్మీ, అగూరి సుబ్బలక్ష్మీ, గిరిజన సంఘం సింగిరెడ్డి అచ్చారావు, పాండవులు సత్యనారాయణ, కాళ్ళ రాజబాబు, జర్తా రాజు, వైస్సార్సీపీ దాట్ల వెంకటేష్ రాజు, జుర్రా జాన్ బాబు, ఆధ్య రమేష్, దుర్గబాబు, ఈకా పార్వతి, అన్నవరం రమణ, భారీగా సంఘాలు, ప్రజలు పాల్గొన్నారు. రాజవొమ్మంగి మండలం చేరుకుంపాలెం వద్ద రాజవొమ్మంగి ఎస్. ఐ శివకుమార్ ఆధ్వరంలో తనిఖీలు చేశారు. పాలు, ఆసుపత్రులకు వెళ్ళేవారికి ఇబ్బంది లేకుండా చూసారు. రత్నాలపేట సమీపంలో జడ్డంగి ఎస్. ఐ చిన్నబాబు, లక్ష్మిపురం జంక్షన్ వద్ద ఎస్. ఐ లు వినోద్, షరీఫ్ లు, పార్థసారధి, సి. ఐ. లు గౌరీశంకర్, గోపి నరేంద్ర ప్రసాద్ లు, సిబ్బందితో కలిసి విధులను నిర్వహించారు నిరసన వద్ద పెద్దాపురం డి ఎస్ పి పర్యవేక్షణ లో ఏలేశ్వరం, ప్రత్తిపాడు, అన్నవరం పోలీసులు విధులను నిర్వహించారు. రాత్రి ఆరుగంటలు వరకూ డిఎస్పీ, ఏలేశ్వరం తహసీల్దార్ సాధన కమిటీ లోతా రామారావు, కొంగర. మురళీ కృష్ణతో చర్చలు జరిపినా సమస్య పై స్పష్టమైన హామీ కావాలన్నారు. ప్రజల ప్రయాణాలకు ఇబ్బందులు లేకుండా శాంతియుతంగా నిరసన కొనసాగిస్తామని జడ్పీటీసీ వడుగుల జ్యోతి, ఎంపిపి గోము వెంకటలక్ష్మి, సర్పంచ్ లు స్పష్టం చేశారు.

## వైభవంగా నిర్వహించిన ఎరికిరెడ్డి నాయుడు తీర్థ మహోత్సవం

**(రాంబిల్లి జనవరి 22 ప్రభాతవార్త)**





రాంబిల్లి మండలం లాలం కోడూరు గ్రామం లో గురువారం లాలం ఎరికిరెడ్డి నాయుడు తీర్థం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత స్వర్గీయ లాలం భాస్కరరావు కుటుంబం నిర్వహించే ఈ ఉత్సవాలు ప్రతి ఏటా వైభవంగా జరుగుతాయి, ఈ ఉత్సవానికి ప్రముఖులు, నాయకులు రావడంతో రహదారులంతా జన సంద్రోహంతో కిక్కిరిసిపోయాయి, ముందుగా తెదేపా జిల్లా అధ్యక్షుడు బత్తుల. తాతయ్య బాబు, మాజీ ఎంపీ పప్పల. చలపతిరావు, జిల్లా పరిషత్తు మాజీ చైర్పర్సన్ లాలం. భవానిభాస్కర్ ఎరికిరెడ్డి నాయుడు మరియు ఆదమ్మ దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, తాతయ్య బాబును, పప్పల చలపతిరావును నిర్వాహకులు సాలువలతో సత్కరించారు,తదనంతరం తాతయ్య బాబు, చలపతిరావు వైజాగ్, విజయనగరం, నెల్లిమర్ల, గాజువాక, చంద్రయ్యపాలెం నుండి వచ్చిన మహిళ కబడ్డీ క్రీడాకారులతో కరచలనం చేసి ఆటను ప్రారంభించారు, పోటా పోటీగా సాగిన ఈ పోటీల్లో వైజాగ్ వారియర్స్, నెల్లిమర్ల, గాజువాక జట్లకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కైవాసం చేసుకున్నాయి, ఈ పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులకు తెదేప మండల కమిటీ అధ్యక్షుడు లాలం భరత్ చేతుల మీదుగా నగదుతో పాటు బహుమతులు కూడా అందజేశారు, ఈ ఉత్సవాల్లో వేలాదిమందికి అన్న సమారాధన కూడా ఏర్పాటు చేశారు, అలాగే కబడ్డీ పోటీలతో పాటు కోలాటాలు, జానపద కళలు, సంస్కృతిక నృత్యాలు, జరిగాయి, ఊరంతా దీప అలంకరణలతో, డీజేలతో సందడి వాతావరణం నెలకొంది, ఈ కార్యక్రమానికి తెదేపా యువ నాయకులు గొంతిన వెంకటహరీష్, పిఎసిఎస్ అధ్యక్షుడు ఎరిపెల్లి చిట్టిబాబు,రాష్ట్ర కార్యదర్శి ధూళి రంగనాయకులు,రాజన రమేష్ కుమార్, ధర్మి రెడ్డి, మండల ఉపాధ్యక్షులు సూరాడా అప్పల రాజు,జనసేన నియోజకవర్గ నాయకుడు లాలం చందు, మాజీ సర్పంచులు లాలం సత్యప్రసాద్, లాలం రమేష్, పూడిమడక మెరుగు బాపు నాయుడు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





## ప్రియమైన మాస్టారికి ఆత్మీయ వీడ్కోలు....

- పాఠాలు నేర్పిన గురువుకి ఘనంగా వీడ్కోలు...
- ఉపాధ్యాయునికి ఆత్మీయ వీడ్కోలు...
- విద్యార్థులు, గ్రామస్తుల సమక్షంలో ప్రత్యేక సన్మాన సభ

**ఎటాపాక: జనవరి 22 ( ప్రభాతవార్త):**



ఉపాధ్యాయ వృత్తి అన్నింటికన్నా గొప్పదని, భావి భారత పౌరులను తీర్చిదిద్దే మహోన్నత వ్యక్తులని పీఎంసీ చైర్మన్ సారంగి సాయిసుధాకర్ అన్నారు. ఎటపాక మండలం గన్నేరుకొయ్యపాడు ఎంపీపీ పాఠశాలలో గత ఐదేళ్లుగా పనిచేసి ఇటీవల బదిలీ ఐన ఉపాధ్యాయుడు నవీన్ ను పాఠశాల యాజమాన్య కమిటీ, విద్యార్థులు, గ్రామస్తులు గురువారం ప్రత్యేక ఆత్మీయ వీడ్కోలు సన్మాన సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగ పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి, జ్ఞాపికతో పాటు గిఫ్ట్ అందించారు. ఈ సందర్భంగా స్థానికులు, పీఎంసీ కమిటీ సభ్యులు మాట్లాడారు. సమాజంలో చదువుకు ఎంతో ప్రాధాన్యత ఉందని, విద్యార్థులను సన్మార్గంలో నడుపుతూ వారి భవిష్యత్తుకు బాటలు వేసేది ఉపాధ్యాయులన్నారు. విద్యార్థికి గురువే నిఘంటువు అని గుర్తు చేశారు. ఐఏఎస్, ఐపీఎస్, ఇంజనీరు, డాక్టర్ ఎవరైనా ఓ ఉపాధ్యాయుడి ద్వారా జ్ఞానాన్ని పొందిన వాళ్లే అన్నారు. గురువు విద్యార్థులను మంచి పౌరులుగా చెక్కే శిల్పులన్నారు. సమసమాజ స్థాపనలో కీలకమైన వ్యక్తులు ఉపాధ్యాయులేనన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయిని సుమ శ్రీ,, అశోక్, స్పందన, సౌజన్య, అంగన్వాడీ కార్యకర్త అచ్చమాంబ, సహాయకులు సుస్మిత, సుభాషిణి, రమేష్, పద్మ, పుష్ప, లక్ష్మీ, రమ్య, దుర్గ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ కమ్యూనిస్టు యోధుడు జ్ఞాపకార్థం దుప్పట్లు పంపిణీ

**(రాంబిల్లి జనవరి 22 ప్రభాతవార్త)**



రాంబిల్లి మండలం కట్టుబోలు గ్రామంలో గురువారం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు, ప్రముఖ కమ్యూనిస్టు యోధుడు (సిపిఐ) స్వర్గీయ నర్సింగరావు జ్ఞాపకార్థం సుమారు 600 మంది పేద ప్రజలకు దుప్పట్లు మరియు తువాళ్లు పంపిణీ చేశామని మాజీ సర్పంచ్ వయోజన విద్య విశ్రాంత ఉపసంచాలకులు డబ్బిరు. కైలాసపతిరావు (శివ) అన్నారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వి. నూకు నాయుడు, పంచాయతీ సభ్యులు ఎం వెంకు నాయుడు, పెద్దలు డి.పి. సన్యాసిరావు, నాగ పరమేశ్వరరావు, రామన్, వి.ఎస్. ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

### పేటలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పదవుల పండుగ..

# పలువురిని సత్కరించిన" కంబాల, వీసం"







**(నక్కపల్లి/రూరల్ ప్రభాతవార్త)**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నియోజకవర్గ మండల స్థాయిలో ప్రకటించిన పార్టీ పదవులతో పాటు పార్టీ అనుబంధ సంఘాల పదవుల్లో పేటకు పెద్ద ఎత్తున అవకాశ రావడంతో మండలంలోని రాష్ట్ర పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ నాయకత్వంలో గురువారం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద పండగ వాతావరణం లాగా పదవుల పొందిన ప్రతి ఒక్కరిని ఘనంగా సత్కరించారు. ముందుగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం మాజీ మంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ జన్మదినోత్సవం సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గం సమన్వయ కర్త మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, వీసం రామకృష్ణ లు కేక్ కట్ చేసి అమర్నాథ్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జోగులు చేతుల మీదుగా పదవులు పొందిన జిల్లా పార్టీ కార్యదర్శి పొడగట్ల పాపారావు ,జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మన బాల తాతారావు, అనకాపల్లి జిల్లా మైనార్టీ విభాగపు అధ్యక్షులు తాజుద్దీన్ బాబా, రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి సూర కాసుల గోవిందు, మహిళా విభాగం జిల్లా కార్యదర్శి తుమ్మ కల్పన, పాయకరావుపేట నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకర వెంకట్రావు, నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షులు, మాజీ ఎంపిటిసి కొప్పిశెట్టి అప్పారావు (హరిబాబు), నియోజకవర్గ ఐటీ విభాగ అధ్యక్షులు పోతంశెట్టి రాజేష్, నియోజకవర్గం వాణిజ్య విభాగపు అధ్యక్షులు ఎల్లేటి సత్యనారాయణ, నియోజకవర్గ మైనారిటీ విభాగపు అధ్యక్షులు మొహమ్మద్ ఉమెన్, నియోజకవర్గ మహిళా విభాగపు అధ్యక్షులు సుభాను బేబీ ,డాక్టర్స్ విభాగపు అధ్యక్షులుగా చొప్ప శ్రీను ,విద్యార్థి విభాగపు నియోజకవర్గ అధ్యక్షులుగా ఎలమంచిలి చంద్రరావు, జిల్లా ఐటీ విభాగపు కార్యవర్గ సభ్యులుగా తూము దుర్గాప్రసాద్, చందిన ప్రసాద్ , మండల యువత అధ్యక్షులుగా వెలగా రమేష్ ,మంగళ మహిళా అధ్యక్షురాలుగా కుప్పిరెడ్డి రోహిణి రాణి లను వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జోగులు మాట్లాడుతూ 2029 సంవత్సరంలో జరిగే ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డిని జగన్మోహన్ రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిగా కూర్చుని పెట్టడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని పిలుపునిచ్చారు. రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పనితీరు మీద ప్రజలు పూర్తిగా విసిగిపోయారని వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కోరుకుంటున్నారని అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా మండల పార్టీ నాయకులు జెడ్పిటిసి గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, అయినంపూడి బంగారు రాజు (మణి రాజు), వీసం రాజు, గొర్ల గోవిందు, గంటా తిరుపతిరావు, సాదిరెడ్డి శ్రీను, దేవరపు సత్తయ్య, పిక్కి తాతీలు, తోట సత్తిబాబు ,పొడగట్ల వెంకటేశ్వరరావు, గొడుగుల బంగారాజు, అల్లాడ కొండబాబు, వంకా కృష్ణ ,సత్తికొండ, ముద్దా శ్రీను ,తల్లా భార్గవ్, కరణం ఈశ్వరరావు, మేస్త్రి నానాజీ తోపాటు పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

## ప్రజలు ఇకపై పోలీస్ స్టేషన్కు వెళ్లాల్సిన అవసరం లేదు

**వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పోలీసు సేవలు ఇప్పుడు మీ చేతిలోనే ఎస్కె షేక్ ఫకృద్దీన్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన**

గరుగుబిల్లి, జనవరి 22ప్రభాతవార్త



ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయాలన్న లక్ష్యం తో రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ విభా గంలో మరో ముందడుగు వేసింది... మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ వేదికగా పోలీసు శాఖకు సంబంధించిన కీలక సేవలను అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. ప్రజలు ఇకపై పోలీస్ స్టేషన్ కు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం తీసుకు వచ్చిన వాట్సాప్ యాప్ గవర్నెన్స్ ద్వారా పోలీస్ సేవలు ఇప్పుడు మీ చేతిలోనే...రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సంక్రాంతి నుండి అన్ని ప్రభుత్వ శాఖల సేవలను డిజిటల్ రూపంలో ప్రజలకు అందించాలన్న దిశగా అధికార యంత్రాంగం చర్యలు చేపడుతున్నారు. ఇప్పటికే కొన్ని శాఖలకు సంబంధించిన సేవలు మన మిత్ర ద్వారా అందుతుండగా తాజాగా పోలీసు శాఖ సేవలు కూడా ఈవేదికలో చేరాయి. వాహనం యొక్క రిజిస్ట్రేషన్ నెంబర్ ను నమోదు చేస్తే పెండింగ్లో ఉన్న చలానా వివరాలు తక్షణమే లభిస్తాయన్నారు. చలానాలను ఆన్లైన్లో చెల్లించే సౌకర్యం కూడా అందుబాటులో ఉందని ఎస్ కె షేక్ ఫకృద్దీన్ తెలిపారు. ప్రస్తుతం ఆయా గ్రామ పంచాయతీలతోపాటు ప్రధాన రహదారుల జంక్షన్లో ప్రజలకు, వాహన చోదకులకు అవగాహన కల్పించడం జరుగుతుందని షేక్ ఫకృద్దీన్ వెల్లడించారు.



## ప్రతి పేద మహిళ ఆర్థిక పరిపుష్టి సాధించాలి

గరివిడి జనవరి,22 ప్రభాతవార్త

ప్రతి పేద మహిళ ఆర్థిక పరిపుష్టి సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని గరివిడి మండల వెలుగు ఏపీఎం ధనలక్ష్మీ అన్నారు. ఈ నారి మహిళలకు, సిఆర్పిలకు శిక్షణ కార్యక్రమం స్థానిక వెలుగు కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం రూపొందించిన ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని పేద మహిళలకు అందేలా ఈనారీలు, సి ఆర్ పి లు కృషి చేయాలని అన్నారు. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తున్నదని ఆమె వివరించారు. వెలుగు గ్రామ సమాఖ్యలు చురుకుగా పనిచేసి ప్రభుత్వ లక్ష్యాల సాధనకు తోడ్పడాలని ఆమె సూచించారు. గ్రామ సమాఖ్యలు సోషల్ క్యాపిటల్ను పెంచుకునేందుకు కృషి చేయాలని అన్నారు. శిక్షణ కార్యక్రమాలతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి పేద మహిళ అవసరాలు గుర్తించి కావలసిన చేయూత అందించేందుకు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీలు,వివో ఏలు పాల్గొన్నారు.

## ప్రతి మహిళ పరిపూష్టాత సాధించాలి ఎంపిడివో రత్నం

రామభద్రపురం, జనవరి,22 ప్రభాతవార్త



?ప్రతి గ్రామంలో ఉండవలసిన వంటి మహిళా సంఘ సభ్యులకు అన్ని ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన కలిగేటట్లు చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీ. రత్నం కోరారు. స్థానిక వెలుగు మండల సమాఖ్య కార్యాలయంలో జరిగిన శిక్షణ కార్యక్రమంను ప్రారంభించిన అనంతరం జరిగిన సమావేశంలో వ-నారి లు అందరు మీకు కేటాయించిన సీఆర్పీ సభ్యులను చైతన్యవంతులను చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. ఉల్లాస్ కార్యక్రమంలో జరుగుతున్న అక్షరాస్యత కార్యక్రమంలో అభ్యర్థులకు చదువు నేర్పించే కార్యక్రమంను మీరందరూ విజయవంతం చేయాలని సభ్యులను కోరారు. సింగరాజు, రాము, కరుణా కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## పారిశుధ్యానికే. ప్రాధాన్యత..

చీపురుపల్లి జనవరి 22 ప్రభాతవార్త

చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధిలో సర్పంచ్ మంగళగిరి సుధారాణి, ఉప సర్పంచ్ శ్రీదేవి ఇలా ఆదేశాల మేరకు పారిశుధ్యానికి ప్రధాని ప్రాధాన్యత కల్పిస్తూ పట్టణంలోని పలు వీధులను పరిశుభ్రం చేస్తున్నారు. ప్రత్యేకించి ముగిసిన సంక్రాంతి వేడుకలతో పాటు రానున్న కనకమాలక్ష్మి జాతరకు సంబంధించి ఎటువంటి అవంతరాలు ఎదుర్కాకుండా పట్టణ పరిధిలోని పారిశుద్ధ కార్యక్రమాలను మమ్మల్ని చేశారు. ఎంపీడీవో ఐ సురేష్ ఆదేశాల మేరకు సూపర్వైజర్లు ఎన్ రామ్మోహన్రావు సిబ్బంది తదితరులు ఆధ్వర్యంలో వీధుల వారీగా పేరుకుపోయిన చెత్త నెలలను తొలగిస్తున్నారు. అంతేకాకుండా బ్లీచింగ్ ఫినాయిల్ వంటిని పెద్ద జల్లుతూ ముందస్తు జాగ్రత్తగా రోగా నివారణ చర్యలను చేపడుతున్నారు. గురువారం నాడు చీపురుపల్లి పట్టణంలోని లావేరు రోడ్డులో విజయ కాలనీ రెడ్డి పేట శివరాం రోడ్ తదితర ప్రాంతాలలో చెత్త నిలువలను తొలగించారు ఈ కార్యక్రమంలో స్థానిక పారిశుధ్య సిబ్బందితో పాటు పంచాయితీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ తిరుపతిరావు మంత్రి ఘన నివాళులు

బొబ్బిలి జనవరి 22 ప్రభాతవార్త



మండలంలో చింతల వాడిని పేట గ్రామానికి చెందిన తప్పిట తిరుపతిరావుకు జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు ఘన నివాళులర్పించారు. గురువారం ఇటీవల రోడ్డు ప్రమాదం గురైన గజపతినగరం పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న తప్పిట తిరుపతిరావు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు పాలైతుది శ్వాస విడిచిన విషయం తెలుసుకున్న జిల్లా స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ మినిస్టర్ కొండపల్లి శ్రీనివాసరావు చింతల వారి పేట గ్రామానికి విచ్చేసి తిరుపతిరావు కుటుంబానికి భరోసా కల్పిస్తామని ఓదార్చి చితి వద్దకు వెళ్లి పుష్పగుచ్చాలను సమర్పించారు. పోలీస్ లాంఛనాలతో వందన సమర్పణ నిర్వహించారు అనంతరం ఆ కుటుంబానికి ప్రభుత్వం ద్వారా అందజేయవలసిన సౌకర్యాలను అందజేస్తుందని భరోసా కల్పించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా..

శృంగవరపుకోట,జనవరి22,ప్రభాతవార్త..

ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 24వ తేదీన మెగా జాబ్ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ కేశవరావు తెలిపారు.18 సంవత్సరాల నుండి 25 సంవత్సరాల లోపు ఉన్న విద్యార్థిని, విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ అలాగే ఒక పాస్ ఫోటోతో కళాశాల సెమినార్ హాల్ కి రావలసిందిగా ఆయన కోరారు.జాబ్ మేళాలో పది మెగా కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని ఆయన తెలిపారు.ఈఅవకాశాన్ని విజయనగర జిల్లా పరిసర ప్రాంత నిరుద్యోగ యువతి,యువకులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఇంకా పూర్తి వివరాల కోసం 7995691295, 8722655686 నెంబర్లను సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

## ప్రతి పేద మహిళ ఆర్థిక పరిపుష్టి సాధించాలి : డి.ఆర్.డి.ఎ ఏ.పీ.డి సావిత్రి




నెల్లిమర్ల, జనవరి 22, ప్రభాతవార్త

ప్రతి పేద మహిళ ఆర్థిక పరిపుష్టి సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని డి.ఆర్.డి.ఎ ఏ.పీ.డి కె.సావిత్రి అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో వెలుగు ఈ- నారి, సిఆర్పి లకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండో రోజు గురువారం శిక్షణా కార్యక్రమాన్ని ఎపిడి సావిత్రి సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షణా కార్యక్రమం లో ఆమె మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం రూపొందించిన ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని పేద మహిళలకు అందేలా ఈనారీలు, సిఆర్పిలు కృషి చేయాలని అన్నారు. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తున్నదని ఆమె వివరించారు. ప్రతి పేద మహిళ అవసరాలు గుర్తించి కావలసిన చేయూత అందించేందుకు ముందుకు రావాలని సూచించారు. హెచ్. ఆర్ డిపిఎం సీతారామయ్య, ఐబీ ఎపిఎం విశ్వేశ్వరరావు, అప్పలనాయుడు, శ్రీను, విజయలక్ష్మి, సూరీడమ్మ, వివో ఏలు పాల్గొన్నారు.


## తెలుగుదేశంపార్టీకి పునాది కార్యకర్తలే : మంత్రి సంధ్యారాణి

పాచిపెంట,జనవరి 22, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీకి పునాది కార్యకర్తలే అని గిరిజన సంక్షేమ మరియు శిశు సంక్షేమ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. పాచిపంట మండలం పి . కోనవలస గురుకుల పాఠశాల సమీపంలో గల మామిడి తోటలో గురువారం కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం మండల టిడిపి అధ్యక్షులు జి యుగంధర్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యకర్తల సమావేశంలో పాల్గొని, రోజంతా వారితోనే ఉండి, స్థానిక పరిస్థితులు అడిగి తెలుసుకున్న మంత్రి శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి తెలుసుకున్నారు. మండల టిడిపి, అధ్యక్షులు జి యుగంధర్, ఎం సి చైర్మన్ ముఖ్య సూర్యనారాయణ మండల టిడిపి ప్రధాన కార్యదర్శి బలరాం పలువురు మండల స్థాయి నాయకులు ఎంపీటీసీలు సర్పంచులు ఏం సి డైరెక్టర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్సార్ కాలనీని చుట్టిముట్టిన పోలీసులు



గరివిడి జనవరి,22 ప్రభాత వార్త

మండల కేంద్రంకి సమీపం, కోడూరు పంచాయతీలో గల వై ఎస్ ఆర్ కాలనీని గురువారం పోలీసులు ఆకస్మికంగా చుట్టుముట్టారు. పొద్దు పొడవక ముందే బూటు చప్పుళ్ళు విన్న కాలనీ వాసులు ఉలిక్కి పడ్డారు. పోలీసులు రాక తో కాలనీ ప్రజలు ఒక్కసారిగా ఏమైందని ఆలోచన లో పడ్డారు. కాగా చీపురుపల్లి డి ఎస్ పి సూరాడ రాఘవులు నేతృత్వంలో నిర్వహించిన కార్డాన్ సెర్చ్ ఆపరేషన్ అని తెలుసుకున్న ప్రజానీకం ఊపిరి పీల్చుకున్నారు. సెర్చ్ ఆపరేషన్ లో డిఎస్పీ తో పాటు సి ఐ శంకర రావు, గరివిడి ఎస్ ఐ బి.లోకేశ్వర రావు పాల్గొన్నారు. కాలనీ లో నాలుగు మోటార్ సైకిళ్లను పోలీసులు సీజ్ చేశారు.అనుమానితులను వారు తనిఖీ చేశారు. దొంగతనాలు,సైబర్ నేరం,మాధకద్రవ్యాల వినియోగం, ట్రాఫిక్ నిబంధనలు పై పోలీసులు ప్రజానీకానికి అవగాహన కల్పించారు.

## రాష్ట్ర టీడీపీ అధ్యక్షులును కలసిన టూరిజం డైరెక్టర్..



శృంగవరపుకోట,జనవరి22,ప్రభాతవార్త..

విశాఖలోని గాజువాకలో టీడీపీ పార్టీ కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ ను రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ బోర్డు డైరెక్టర్,వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాణి గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈసందర్భంగా నియోజకవర్గంలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు అలాగే నియోజకవరం ఉన్న పలు సమస్యలు, స్థానికంగా జరుగుతున్న ప్రస్తుత రాజకీయ పరిణామాలు,రానున్న స్థానిక ఎన్నికలు గురించి ఆయనకు డైరెక్టర్ సుధారాణి వివరించారు.ఈకార్యక్రమంలో భాగంగా ముందుగా పార్టీ అధ్యక్షులును సాలువతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వరరావు, ఎస్.కోట సర్పంచ్ సంతోషి కుమారి, మాజీ ఎంపీపీ ఒంటి అప్పారావు, సర్పంచ్ యాళ్ల రమణ,పలువురు నాయకులు పాల్గొన్నారు.

## 100 గిరిజన కుటుంబాలు టిడిపి లోచేరిక -మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

పాచిపంట, జనవరి 22 ప్రభాతవార్త

పాచిపెంట మండలం, మూటకుడు గిరిజన పంచాయతీ పరిధిలోని 100 గిరిజన కుటుంబాలు తెలుగుదేశం పార్టీ (టిడిపి)లో రాష్ట్ర మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి పసుపు జెండాలు వేసి పార్టీలో చేర్చుకున్నారు. ఈ కార్యక్రమం గురువారం మండల స్థాయి దేశం కార్యకర్తలు తో నిర్వహించిన మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో గిరిజనులు పార్టీలో చేరినట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమానికి పలువురు టిడిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గిరిజనులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, “టిడిపి ప్రభుత్వం ప్రజలకు మంచి పాలన అందించేందుకు కట్టుబడి ఉంది. ప్రజా సంక్షేమం, అభివృద్ధి, యువత భవిష్యత్? బాగుండేలా నిర్ణయాలు తీసుకోవడమే మా లక్ష్యం. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ప్రజలు గట్టి నమ్మకంతో టిడిపిలో చేరుతున్నారు.

## రాష్ట్రంలోనే మేటి పర్యాటక కేంద్రంగా కుశలోయ జలపాతం



కురుపాం, జనవరి 22ప్రభాతవార్త

ప్రకృతి ఒడిలో ఒదిగి ఉన్న కుసులోయ జల పాతం భవిష్యత్తులో రాష్ట్రంలోనే అత్యంత ఆకర్షణీ యమైన పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందు తుందని కురుపాం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి, జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి పేర్కొన్నారు. ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని వెల్లడించారు. గ్రామస్థుల శ్రమదానంతో రూపుదిద్దుకున్న రహదారిని, జలపాతం వద్ద చేసిన ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ గ్రామస్తులను అభినందించారు. గుమ్మలక్ష్మి పురం మండలం కుశ లోయలో గల ఐదు జలపాతాలు, స్వయంభూ శివలింగం ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధులుగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ఒక్క రూపాయి కూడా ఆశించకుండా, పర్యాటకుల సౌకర్యం కోసం సొంతంగా మట్టి మెట్లు, సపోర్ట్ కర్రలు ఏర్పాటు చేసిన కుసులోయ గ్రామస్థులపై ప్రశంసల జల్లు కురిపించారు. డబ్బు కంటే ముందే బాధ్యతను చాటుకున్న మీరు, ఇప్పుడు ప్రభుత్వ సహాయం పొందడానికి పూర్తి అర్హులని కొనియాడారు. జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్రెడ్డి సబ్ కలెక్టర్లు ఆర్.వైశాలి, పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ప్రత్యేక అధికారి ఐసీడీఎస్ పీడీ డా.టి.కనకదుర్గ, డీఈఓ పి.బ్రహ్మజీ, డిఐఈఓ వై.నాగేశ్వరరావు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా.ఎస్.మన్మధరావు, డిఐపిఆర కె.బాలమాన్ సింగ్, తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంఈఓ, గ్రామ సర్పంచ్, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఇతర జిల్లా అధికారులు, మండల అధికారులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో రెండు చోట్ల చోరీ

మక్కువ జనవరి 22 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ప్రధాన రహదారి కి అతి సమీపంలో బుధవారం రాత్రి చోరీ జరిగింది. వివరాల్లోకి వెళితే పాలవలస ఇందిరమ్మ అనే వ్యక్తి ఇంట్లో చోరీ జరిగినట్లు, అదేవిధంగా మక్కువ గ్రామ మధ్యలో ఉన్న కన్యకా పరమేశ్వరి ఆలయంలో కూడా చోరీ జరిగినట్లు సమాచారం. అయితే ఆలయంలో అమ్మవారికిరీటం హుండీలోంచి కొంత నగదు దొంగలించబడినట్లు, ఇందిరమ్మ ఇంట్లో నగదు బంగారం పోయినట్లు సమాచారం. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి విచారణ చేస్తున్నారు. ఇందిర ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎం వెంకటరమణ తెలిపారు

# చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ మృతి

## ఘనంగా అంత్యక్రియలు..హాజరైన మంత్రి కొండపల్లి

గజపతినగరం, జనవరి 22 (ప్రభాతవార్త)



స్థానిక పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా పనిచేస్తూ, రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టీ. తిరుపతిరావు గురువారం మృతి చెందారు. ఈనెల 14వ తేదీన ముచ్చర్ల గ్రామంలో విధులు ముగించుకుని, తిరుగు ప్రయాణంలో గజపతినగరం వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో తిరుపతిరావు తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే విశాఖపట్నం అపోలో ఆసుపత్రికి తరలించారు. ఆ తరువాత ఈనెల 20వ తేదీన విజయనగరం ప్రభుత్వ కేంద్ర ఆస్పత్రిలో చేర్పించగా, అప్పటినుంచి చికిత్స పొందుతున్న తిరుపతిరావు గురువారం తుది శ్వాస విడిచారు. దీంతో తిరుపతిరావు కుటుంబ సభ్యులు, గజపతినగరం సర్కిల్ పోలీసుల్లో తీవ్ర విషాదఛాయలు నెలకొన్నాయి. తిరుపతి రావుకి భార్య దమయంతి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. స్వగ్రామమైన కింతలవానిపేట గ్రామంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బొబ్బిలి డిఎస్పి భవ్య రెడ్డి ఆధ్వర్యంలో సాయంత్రం పునరల్ గార్డ్ తో దహన సంస్కరణములు నిర్వహించారు. ఈ అంత్యక్రియల్లో రాష్ట్ర మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్, బొబ్బిలి డిఎస్పి భవ్య రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.ఏ.వి రమణ, ఎస్సై కిరణ్ కుమార్ నాయుడు పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. తిరుపతిరావు మృతి వార్త తెలిసి రాష్ట్ర హోం శాఖ మాత్యులు వంగలపూడి అనిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దహన సంస్కరణల ఖర్చులు నిమిత్తం పోలీస్ శాఖ తరపున లక్షరూపాయలు తిరుపతిరావు కుటుంబ సభ్యులకు అందజేశారు.

## పజలందరు నేరాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలి

## సిఐఆర్ నారాయణ రావు



రామభద్రపురం, జనవరి 22ప్రభాతవార్త

ఈరోజు పల్లె నిద్రలో భాగంగా విసిటెడ్ జన్ని వలస విలేజ్ రామభద్రపురం మండలం సి ఐ, ఎస్ఐ కండక్టెడ్ మీటింగ్ విత్ విలేజ ర్స్, క్రియే టెడ్ అవేర్నెస్ ఆన్ డిజిటల్ అరెస్ట్/సైబర్ క్రైమ్స్, రోడ్డు ఆక్సిడెంట్స్, క్రైమ్ ఎగైనెస్ట్ విమెన్ అండ్ చిల్డ్రన్, బెల్ట్ షాప్స్, ల్యాండ్ ఇష్యూస్, శక్తి అప్స్, సీసీ కెమె రాస్ ఇన్స్టలేషన్, అప్కమింగ్ లోకల్ బాడీ ఎలక్షన్స్ సిఐ నారాయణ రావు, ఎస్ఐ వి.ప్రసాద్రావు పాల్గొన్నారు.

## విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25



## ఈనారీలకు రెండవ రోజు శిక్షణ

మెరకముడిదాం, జనవరి 22 (ప్రభాతవార్త)

మెరకముడిధాం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఈ నారీ , సి. ఆర్. పి. లకు రెండవ రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సెర్ప్ ద్వారా అమలు జరుగుతున్న కార్యక్రమాలు మహిళా సభ్యులకు మరిత చేరువ కావాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ నారీ, సి. ఆర్. పి లను గుర్తించి శిక్షణా కార్యక్రమం చేపడుతుందని, మహిళా సభ్యులు వాడుతున్న రుణాలు జీవనోపాదులు వినియోగం, మన డబ్బు మన లెక్కలు , ఆరోగ్యం పోషణ , వాడుతున్న రుణాలు రికవరీలు, పుస్తక నిర్వహణ అంశాలు మరింత సమన్వయం తో వి ఓ ఎ లు గ్రామాల్లో నిర్వహించేందుకు దోహదపడాలని ఎ.పి. ఎం. ఎంవి రాజశేఖర్ రావు తెలిపారు. ఇందులో సీసీజీ శాంత రావు, ఎంఎంఎస్ అధ్యక్షులు టి. స్వాతి, వివో ఏ లు, హాజరయ్యారు.

## 24న జిల్లా స్థాయి పాటల పోటీలు :కలెక్టర్ డా. ఎన్ ప్రభాకర రెడ్డి

పార్వతీపురం, జనవరి 22, ప్రభాతవార్త:



మండల స్థాయిలో నిర్వహించిన పాటల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ఈ నెల 24వ తేదీన జిల్లా స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఎన్ ప్రభాకర రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం మధ్యాహ్నం 12:00 గంటల నుండి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మన్యం కళావేదిక వద్ద ఈ పోటీలు ప్రారంభమవుతాయి. మండల స్థాయిలో ప్రతిభ చాటి ఎంపికైన అభ్యర్థులందరూ ఈ పోటీలకు హాజరుకావాలని కలెక్టర్ సూచించారు. ఈ పోటీలను పాత మరియు కొత్త పాటలు అనే రెండు కేటగిరీల్లో నిర్వహిస్తారు. ముఖ్యంగా ఈ పోటీల్లో సినిమా పాటలు పాడటానికి వీలులేదని కలెక్టర్ స్పష్టం చేశారు. కేవలం సాంస్కృతిక, జానపద లేదా ఇతర కళాత్మక గీతాలకు మాత్రమే అవకాశం ఉంటుంది. అర్హులైన అభ్యర్థులు నిర్ణీత సమయానికి వేదిక వద్దకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులన్నారు.

## మహిళలు ఆర్థిక అభివృద్ధి చెందాలి..

కొత్తవలస, జనవరి 22 ప్రభాత వార్త



ప్రతి మహిళా అర్ధిక అభివృద్ధి సాధించాడామే లక్ష్యేమముగా కృషి చేయలని కొత్తవలస ఎపిఎం . వెంకటరమణ అన్నారు. గురువారం కొత్తవలస వెలుగు కార్యాలయం లో సంతపాలెం, దెందేరు, గులివిందాడ, గనిశెట్టిపాలెం, గొల్లలపాలెం, చింతలపాలెం, దేశపాత్రునిపాలెం, మంగళపాలెం గ్రామ సంఘాలలో గుర్తించిన ఈ - నారీ లకు మహిళా సంఘాల ఐబి, బ్యాంకు లింకేజ్, ఫైనాన్స్, జెండర్ మొదలగునవి ఈ నారీ లు చేయవల్సినవి,జ౯ా లు ఆయా సంఘాల మహిళలు జీవనోపాదులు చేయాలని వివ రించిరి. ఈ శిక్షణా కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షులు ప్రసన్న,సిసి లు అప్పలస్వామి, అప్పలనాయుడు, భారతి, పద్మావతి, విఓఏ లు పాల్గొనిరి.

## ఉపాధ్యాయులు విద్యార్థినిలతో బాధ్యతగా వ్యవహారించాలి

**అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు అవగాహనా సదస్సు లో ఎస్ ఐ**



లక్క వరపు కోట జనవరి 22 ప్రభాత వార్త

మండలం లోని ప్రభుత్వ ప్రవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినిలలతో ఉపాధ్యాయులు బాధ్యత గా ప్రవర్తించి వారిని మంచి మార్గం లో నడిచేలా చూడాలి అని ఆలా కాకుండా విద్యార్థిని లతో అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస నవీన్ పడాల్ హెచ్చరించారు. స్థానిక ఏం ఈ ఓ కార్యాలయం లో గురువారం ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో ఆయా ప్రభుత్వ ప్రవేటు స్కూల్ల ఎచ్ ఏం లతో ఎస్ ఐ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినిలను తమ పిల్లలుగా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. అలా కాకుండా విపరీతమైన చేష్టలు చేసిన వారిపై పోక్సో కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు. అలాగే పాఠశాలలో విద్యార్థినిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్లపై కూడా అవగాహనా సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. పిల్లలపై ఎటువంటి అఘాయిత్యాలకు పాల్పడినా వదిలిపెట్టబోమని హెచ్చరించారు.ఉపాధ్యాయులు అందరు చెడ్డ వారు కాదని ప్రస్తుతం అక్కడ క్కడ జరుగుతున్న సంఘటనలు దృష్టిలో పెట్టు కొని ఈ సూచనలు చేస్తున్నామని విద్యా ర్థినిలకు సెల్ఫ్ డిఫెన్స్ అపరిచితులతో ఎలా వ్యవహరించాలి అలాగే ప్రస్తుతం బయట జరుగుతున్న సంఘటనలు తదితర విషయాలు విద్యార్థిని లకు తెలిపే కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని ఎస్ ఐ తెలిపారు

**ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్**
(యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాచే స్పాన్సర్ చేయబడిన ప్రభుత్వ సంస్థ)
కంటోన్మెంట్ బ్రాంచ్, విజయనగరం రీజియన్

**అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియజేస్తూ 30 రోజుల అమ్మకం ప్రకటన (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)**

**HL A/c No:73186369132 (Old) &637730000053598 (New)**

వీరికి:
**ఋణగ్రహీత:** శ్రీమతి పిల్లి విజయ, భర్త : పిల్లి ఈశ్వరుడు, **సహ-ఋణగ్రహీత:** శ్రీ పిల్లి ఈశ్వరుడు, తండ్రి : సత్యనారాయణ, **తనఖాదారు : 1. శ్రీమతి పిల్లి విజయ,** భర్త: ఈశ్వరుడు, **2. శ్రీ పిల్లి ఈశ్వరుడు,** తండ్రి : సత్యనారాయణ, **కెవైసి చిరునామా:** డి.నెం.3-47, శెట్టి బలిజ రామాలయం వీధి, ఇనపర్రు, పశ్చిమగోదావరి, ఆంధ్రప్రదేశ్ - 534320. **ఆస్తి చిరునామా:** ఫ్లాట్ నెం.ఎఫ్-7, శ్రీ సాయి గణపతి నివాస్, ఎఎస్ఆర్ నగర్ లే అవుట్, పెదతడివాడ గ్రామం, డెంకాడ మండలం, విజయనగరం జిల్లా - 535006

**విషయము: ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, కంటోన్మెంట్ బ్రాంచ్కు చెల్లించవలసిన బకాయి మొత్తము రాబట్టుకొనుటకు SARFAESI యాక్ట్ 2002 క్రింద శ్రీమతి పిల్లి విజయ, భర్త: పిల్లి ఈశ్వరుడు & శ్రీ పిల్లి ఈశ్వరుడు, తండ్రి : సత్యనారాయణ వారికి చెందిన ఆస్తి విక్రయించుట**

**ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, కంటోన్మెంట్ బ్రాంచ్,** వారికి మీరు బకాయిలు చెల్లించవలసినదిగా కోరుతూ సెక్యూరిటైజేషన్ మరియు రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం **తేది.22-08-2025న డిమాండ్ నోటీసును** జారీ చేసినారు. నిర్దేశించిన సమయంలో, నిర్ణీత వ్యవధిలో మీరు పేర్కొన్న నోటీసును పాటించడంలో విఫలమైనందున అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6/8తో చదివే చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం స్థిరాస్తిని **తేది.15-11-2025న** స్వాధీనం చేసుకున్నారు.

**ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, కంటోన్మెంట్ బ్రాంచ్,** వారు సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తరువాత కూడా మీరు బ్యాంకుకు చెల్లించవలసిన మొత్తాన్ని చెల్లించలేదు. కావున ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజుల తరువాత ఆన్లైన్ మోడ్ ద్వారా దిగువ పేర్కొన్న ఆస్తిని విక్రయించడం కొరకు ఇ-వేలం నిర్వహించాల్సిన సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.

కావున, మీరు బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తాన్ని విక్రయ నోటీసును ప్రచురించే తేదీకి ముందు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలతో పాటు బ్యాంక్ చెల్లించినట్లయితే ఆస్తి అమ్మకం పై తదుపరి చర్యలు తీసుకోబడదు మరియు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ ఆస్తిని విడిపించుకోవచ్చు.

**స్థిరాస్తి వివరములు**
విజయనగరం-535006, డెంకాడ మండలం, పెద్దతడివాడ గ్రామం, ఎఎస్ఆర్ నగర్ లే అవుట్ వద్ద సర్వే నెం.120/1, 120/5 నుండి 11, 121/1 పార్ట్, ప్లాట్ నెం.లు 24,25,28,29 లోని 800 చ॥గ॥లు ఖాళీ స్థల విస్తీర్ణం మొత్తంలో 28 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణంతో నిర్మించిన ఆర్సిసి స్లాబ్ భవనం మొదటి అంతస్తు నందు బిల్టప్ ఏరియా 800 చ॥అ॥లు (కామన్ ఏరియాలు, మెట్లుతో సహా) విస్తీర్ణంతో గల ఫ్లాట్ నెం.ఎఫ్-7 యావత్తు ఆస్తి శ్రీమతి పిల్లి విజయ మరియు శ్రీ పిల్లి ఈశ్వరుడు గార్లకు చెందినది. **ఆస్తికి హద్దులు: తూర్పు :** ప్లాట్ నెం.26 & 27, **దక్షిణం :** లే అవుట్ రోడ్డు, **పడమర :** ప్లాట్ నెం.23 & 30, **ఉత్తరం :** లే అవుట్ రోడ్డు. **ఫ్లాట్ నెం.ఎఫ్-7కు హద్దులు: తూర్పు :** కామన్ కారిడార్, **దక్షిణం :** ఫ్లాట్ నెం.ఎఫ్-6, **పడమర :** ఓపెన్ ప్రదేశం, **ఉత్తరం :** ఫ్లాట్ నెం.ఎఫ్-8.

తేది : 19.01.2026
ప్రదేశం : విజయనగరం
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ తరపున

శ్రీకాకుళం వార్త



## ప్రకృతి సేద్య పొలాలకు జియో ట్యాగ్ చేయాలి:ప్రాజెక్ట్ మేనేజర్ సత్యన్నారాయణ



సంతబొమ్మాళి, జనవరి 22 ప్రభాతవార్త :

నేచరల్ మిషన్ ఆన్ నేచరల్ ఫార్మింగ్‌లో భాగంగా ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయం చేయడానికి ఆసక్తి చూపుతున్న రైతుల క్షేత్రాలను సిబ్బంది తప్పనిసరిగా ఉర్వియాప్‌లో భూమి వివరాలను జియో ట్యాగ్ తప్పనిసరిగా చేయాలనే ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ పూజారి సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఐసీటీ శివకృష్ణ పరివేక్షణలో ఉర్వీ యాప్‌లో డేటా ఎంట్రీ ప్రక్రియ అలాగే జియో ట్యాగ్ వివరాలు నమోదు తదితర అంశాలను సిబ్బందితో చేయించారు. సంతబొమ్మాళి మండలం తాళ్లవలస గ్రామంలో సీడీఫ్ రవి ఆధ్వర్యంలో సిబ్బందికి క్షేత్రస్థాయిలో ఉర్వి యాప్‌లో ట్యాగ్ ఏ విధంగా చేయాలో గురువారం శిక్షణ ఇవ్వడం జరిగినది. డీపీఎం పూజారి సత్యనారాయణ, మార్కెటింగ్ మాస్టర్ టైలర్ శోభన్‌బాబు, ఎఫ్ ఎం టి ఉష, షణ్ముఖరావు, ఐ సి ఆర్ పిలు విజయ్, గౌరీ, వేణమ్మ, రైతులు పాల్గొన్నారు.

## సరస్వతిదేవి పూజ



కంచిలి, జనవరి 22 ప్రభాతవార్త:

మాఘమాసం పంచమి పర్వదినం సందర్భంగా సరస్వతీ దేవి పూజా కార్యక్రమం ఎంపీపీ పాఠశాల అర్జునాపురం హెచ్ఎం బుడ్డెపు కామేష్‌రెడ్డి, ఉపాధ్యాయుడు గౌరినాయుడు, వాలంటీర్ ప్రేమ్, తల్లిదండ్రులు, సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు.

## వాడబలిజ సంక్షేమం కోసం కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

### రాష్ట్ర మత్స్యశాఖ మంత్రికి వినతిపత్రం



సంతబొమ్మాళి, జనవరి 22 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాడబలిజ కులస్తుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేకంగా వాడబలిజ సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వాడబలిజ మత్స్యకార నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు రాష్ట్ర మత్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు తన క్యాంపు కార్యాలయంలో కలిసి గురువారం వినతిపత్రం అందించారు. వాడబలిజ కులస్తులు సంప్రదాయంగా చేపల వేటను వృత్తిగా చేపట్టిన మత్స్యకారులుగా శ్రీకాకుళం జిల్లా డొంకూరు గ్రామం నుంచి తిరుపతి జిల్లా తడ గ్రామం వరకు సముద్ర తీర గ్రామాల్లో, అలాగే కృష్ణా, గోదావరి నదీ ప్రవాహక ప్రాంతాల్లో అధిక సంఖ్యలో నివసిస్తున్నారని తెలిపారు. మత్స్యకార వృత్తిలో వాడబలిజలే అత్యధిక జనాభా కలిగిన కులమని వినతి పత్రంలో పేర్కొన్నారు. తీర ప్రాంతాల్లో సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జెట్టీలు, షిప్పింగ్ హార్బర్లు, కోల్డ్ స్టోరేజీలు లేకపోవడం, అభివృద్ధి పేరుతో ఏర్పాటు చేసిన ఫ్యాక్టరీల కాలుష్యం కారణంగా జలజీవరాశులు గ్రుడ్డు దశలోనే నాశనం అవుతున్నాయని తెలిపారు. దీంతో ఉపాధి కోల్పోయి అప్పుల పాలవుతూ, కొందరు వలస బాట పట్టాల్సి వస్తోందన్నారు. తుఫానులు, అల్పపీడనాలతో జీవనం అస్తవ్యస్తమైందని, ఆర్థిక ఇబ్బందుల కారణంగా తమ యువతకు సరైన విద్య అందించలేక పోతున్నామని, చదువుకున్న యువకులకు కూడా తీర ప్రాంతాల్లోని ఫ్యాక్టరీల్లో ఉద్యోగాలు కల్పించడం లేదని వాడబలిజ నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా వాడబలిజి నాయకులు మంత్రికి తాము ఎదుర్కొంటున్న సమస్యలు వివరించారు. దీనికి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సానుకూలంగా స్పందించి, వాడబలిజ మత్స్యకారుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మరువాడ సర్పంచ్ ప్రతినిధి సూరాడ దాసురాజు, సంతబొమ్మాళి మండల డైరెక్టర్ సూరాడ ధనరాజు, జిల్లా మత్యకార సహకార సంఘం డైరెక్టర్ గంట లోకేష్, మేఘవరం నీటి సంఘం ఉపాధ్యక్షులు మెరుగు నూకయ్య, సూరాడ క్రిష్ణారావు మరియు వాడబలిజి కులపెద్దలు పాల్గొన్నారు.

## సవర గోయిదిలో కాలి బూడిదైన పూరిల్లు

### -సర్వం కోల్పోయానని కన్నీరు మున్నేరుగా విలపిస్తున్న చంద్రమ్మ



సీతంపేట, జనవరి 22 ప్రభాతవార్త

సీతంపేట మండల పరిధిలో ఉన్న సవర గోయిదిలో బుధవారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన సవర చంద్రమ్మకు చెందిన పూరి ఇల్లు అగ్నికి ఆహుతి అయింది. ఈ అగ్ని ప్రమాదం సమయంలో చంద్రమ్మ కుమారుడు రవి అత్తవారింటికి వెళ్ళాడు. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో చంద్రమ్మ పక్క ఇంటిలో రాత్రి పడుకుంది. రాత్రి 12 గంటల సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన ఒక్కసారి అగ్గి జ్వాలలు ఎగిరి పడటంతో పెద్ద పెద్ద కేకలు వేయడంతో గ్రామస్తులు అందరూ లేచి అగ్గి మంటలను ఆపే ప్రయత్నం చేశారు. అప్పటికే ఇల్లు పూర్తిగా కాలిపోయిందని గ్రామస్తులు స్పష్టం చేశారు. శాశ్వత ఇల్లు కట్టుకుందామని చంద్రం కుమారుడు రవి ఇటీవల వలస వెళ్లి తీసుకువచ్చిన 1,50,000 రూపాయల నగదు, ధాన్యం, తిండి గింజలు, భూమి హక్కు పత్రాలు, అన్నీ రకాల బ్యాంక్ పాస్ పుస్తకాలు అగ్నిలో పూర్తిగా కాలిపోయావని చంద్రమ్మ కన్నీరుగా విలపించారు. ఈ విషయం తెలుసుకున్న టీడీపీ ఇన్చార్జ్ పడాల భూదేవి జరిగిన సంఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తరపున రావలసిన నష్టపరిహారాన్ని అందజేయడానికి తన వంతు కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ఆదేశాలు మేరకు జనసేన నాయకులు ఇమరక పవన్ సంఘటన స్థలాన్ని చేరుకుని చంద్రమ్మను ఓదార్చారు. అవసరమైన నిత్యవసర సరుకులను అందజేశారు.

## వాసుదేవపట్నం సచివాలయం తనిఖీ చేసిన ఎంపీడీఓ



సంతకవిటి, జనవరి 22 ప్రభాతవార్త:

మండలంలో వాసుదేవపట్నం గ్రామ సచివాలయాన్ని గురువారం ఎంపీడీవో సురేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. సచివాలయం సిబ్బంది ఇతర పనులకు వెళ్లినట్లయితే మూమెంట్ రిజిస్టర్‌పై నమోదు చేయాలని సూచించారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. సమయపాలన పాటించాలని చెప్పారు. సమయపాలన పాటించుకుంటే చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## ఐటిడిఏలో కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రీవెన్స్

సీతంపేట, జనవరి 22 ప్రభాతవార్త :

సీతంపేట ఐటిడిఏ ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో శుక్రవారం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో బీబీ మిశ్రా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం జరగుతుంది. ప్రజల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రజా గ్రీవెన్స్ సద్వినియోగం చేసుకోవాలని స్పష్టం చేశారు. అన్ని శాఖలకు చెందిన అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలన్నారు.

## ఫోక్సో చట్టంపై అవగాహన సదస్సు



సంతకవిటి, జనవరి 22 ప్రభాతవార్త

ఫోక్సో చట్టంపై అవగాహన సదస్సును గురువారం సంతకవిటి మండలంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో రూరల్ సీఐ అందరి హెడ్మాస్టర్లతో నిర్వహించారు. ఇందులో భాగంగా చిన్న పిల్లలపై జరిగిన నేరాలు వాటి నివారణకు చేయవలసిన చర్యల గురించి చర్చించారు. మైనర్ బాలికలను వేధిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని విద్యార్థులకు హెచ్చరించారు. అలాగే విద్యార్థులకు గుడ్ టచ్ అలాగే బ్యాడ్ టచ్ గురించి చర్చించారు. రూరల్ సీఐ హెచ్.ఉపేంద్ర, స్థానిక ఎస్సై ఆర్.గోపాలరావు, ఇతర పాఠశాల హెచ్ఎంలు, ఎంఈఓ 1, ఎంఈఓ 2, పాల్గొన్నారు.

## జీడిమామిడి రైతులు జాగ్రత్తలు పాటించండి : హార్టికల్చర్ ఆఫీసర్ పి.మాధవీలత

కంచిలి, జనవరి 22 ప్రభాతవార్త



మండలం జాదుపూడి గ్రామంలో వ్యవసాయ అధికారులు, హార్టి కల్చర్ ఆఫీసర్ పి.మాధవీ లత ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జీడిమామిడి పూత దశలో ఉన్నందున రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు, కొబ్బరికి సోకుతున్న పురుగు, తెగుళ్ల నివారణపై రైతులకు పలు సూచనలు చేశారు. జీడి చిగురు పూత దశల్లో ఉన్నందున టీదోమ, తేయాకు దోమ ఆశించే ప్రమాదం ఉందని హార్టికల్చర్ ఆఫీసర్ మాధవీలత అన్నారు. టీదోమ పిల్ల, తల్లి పురుగులు జోడిమామిడి లేత కొమ్మలను, పూత రెమ్మలను ఆశించి రసాన్ని పీల్చడంతో ఎర్రని జిగురు బిందువులు పూత రెమ్మలపై నల్లని కండె ఆకారపు మచ్చలు ఏర్పడతాయన్నారు. పూత మాడిపోయి రాలిపోతుందని, దీంతో దిగుబడి తగ్గి, చెట్టంత చూడిపోయినట్లు అవుతుందని తెలిపారు. దీని నివారణకు చిగురు, పూత, గింజ దశల్లో మందులను పిచికారి చేయడంతో టీదోమను నివారించవచ్చని చెప్పారు. పూత దశలో లామ్డాసైహలోత్రిన్ 0.6 మి.లీ లేదా క్లోరిపైరిఫోస్ 2 మి.లీ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. అలాగే గింజ బఠాణీ సైజులో ఉన్నప్పుడు నీటిలో ప్రొపెనోఫాస్ 1 మి.లీ కలిపి 10 నుంచి 25 రోజుల వ్యవధిలో పిచికారి చేయాలని తెలిపారు. అకు, పూత గూడు కట్టు, తామర, కాయ గింజ తినే పురుగు నివారణకు 2 మి.లీ డైమిథోయేట్ మందును నీటిలో కలిపి విచికారి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిలక చినబాబు, గ్రామ పెద్దలు, రైతులు, వీఏఏ భారతి, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి -ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన



ఆముదాలవలస, జనవరి 22 (ప్రభాతవార్త)

ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. గురువారం 15 వార్డులో పశు ఆరోగ్య కేంద్రం వద్ద శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ పాడి రంగంలో అభివృద్ధి సాధించాలంటే పశువులు ఆరోగ్యంగా ఉండాలన్నారు. అప్పుడే ఉత్పాదకత పెరిగి రైతు ఆర్థికంగా బలోపేతం అవుతారన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా జిల్లాలో ఈనెల 19వ తేదీ నుండి 31వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో ఉచిత పశు వైద్య ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తుందన్నారు. పశుపోషకుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. పశు పోషకులకు నాణ్యమైన వైద్య సేవలు, వ్యాధి నివారణ, అవగాహన కార్యక్రమాలు ఉచితంగా అందిస్తామన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమ కోసం అమలు చేస్తున్న వివిధ వ్యవసాయ పశుసంవర్ధక శాఖ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రవికుమార్ సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా దూడల ప్రదర్శన ఏర్పాటు చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా పార్టీ అధ్యక్షుడు మొదలవలస రమేష్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, పిఎసిఎస్ అధ్యక్షులు సిమ్మ మాధవి, సంపదరావు మురళీధర్, కె.వి రాజ్యలక్ష్మి, బోయిన సునీత, ఎన్ని శ్రీదేవి, కూన ఆంజనేయులు, నాగళ్ళ మురళీధర్, ఏ డి నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితునికి రూ.16,000వేలు సాయం



కంచిలి, జనవరి 22 ప్రభాతవార్త:

కంచిలి మండలం పద్మతుల గ్రామానికి చెందిన ఇబ్రహీమ్ అనే వ్యక్తికి యాక్సిడెంట్ కారణంగా కాలు విరిగి ఆపరేషన్ చేయించుకున్నారు. వీరి ఆర్థిక పరిస్థితి చాలా దీనంగా ఉండడంతో ఆర్థిక సహాయం అవసరమని తెలుసుకున్న గ్రామస్తులు మరియు అబ్దుల్ కలాం ఫౌండేషన్ సంయుక్తంగా 16000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మరియు గ్రామ పెద్దలు యువత పాల్గొన్నారు.

## సమస్యలు నేరుగా తెలుసుకునేందుకే ప్రజా దర్బార్ : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, జనవరి 22 (ప్రభాతవార్త):

నేరుగా ప్రజల సమస్యలు తెలుసుకుని తక్షణం పరిష్కార చర్యలు చేపట్టేందుకే ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో గురువారం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజాసేవలో భాగంగా ప్రత్యక్షంగా ప్రజలు సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఫోన్‌లో ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాల అమలులో పారదర్శకతకు ప్రాధాన్యమిస్తామని మంత్రి తెలిపారు. ప్రజాసంక్షేమమే మా లక్ష్యమని, అందరికీ అందుబాటులో ఉండే విధంగా సేవలను మరింత బలోపేతం చేస్తామని అన్నారు. ప్రజాదర్బార్‌లో వచ్చిన సమస్యలను ఆయా శాఖల అధికారులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. లేదంటే ఆ సమస్యపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులదే అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజలు, నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## మండల స్థాయి ఆటల పోటీల విజేతలు వీరే



వీరఘట్టం, జనవరి 22 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రిపబ్లిక్ డేను పురస్కరించుకొని పాఠశాల స్థాయి విద్యార్థులకు దేశభక్తికి సంబంధించి పాత, కొత్త పాటలను, రెండు విభాగాలలో మండల స్థాయి పోటీలను గురువారం స్థానిక ఎమ్మార్సీలో విద్యాశాఖ అధికారులు డి. గౌర్నాయుడు, ఆర్.ఆనందరావుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలకు గాను మండలంలోని నాలుగు క్లస్టర్ల పరిధిలో నుండి క్లస్టర్‌కు ఒక్కో విభాగానికి ఒక్కొక్కరు చొప్పున బుధవారం ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఒక్కో క్లస్టర్ నుండి ఇద్దరు చొప్పున మొత్తంగా 8 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. ఈ పోటీల్లో కొత్త పాటలు విభాగంలో నడిమికెల్ల జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఎనిమిదవ తరగతి చదువుతున్న సిహెచ్ ఆరాధ్య ప్రథమ స్థానంలో నిలవగా, పాత పాటల విభాగంలో వీరఘట్టం జిల్లా పరిషత్ హై స్కూల్‌లో 9వ తరగతి విద్యార్థి ఎం.హైమావతికి ప్రథమ స్థానం లభించిందన్నారు. వీరు ఈ నెల 24వ తేదీన జరిగే జిల్లాస్థాయి పోటీలకు హాజరు కావలసి ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ హెడ్మాస్టర్ సి.హెచ్.రత్నాకరరావు, నడిమికెల్ల హై స్కూల్ హెడ్మాస్టర్ మురళి, ఉపాధ్యాయులు, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధిలో వీరఘట్టం ముందుండాలి



వీరఘట్టం, జనవరి 22 ప్రభాతవార్త :

అన్ని రంగాల అభివృద్ధిలో వీరఘట్టం మండలం ముందుండాలని ఇందుకు మీరంతా ప్రత్యేకంగా కృషి చేయాలని ఎంపీడీవో బి.వెంకటరమణ అన్నారు. గురువారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి అంశంపైన కార్యదర్శులు దృష్టి సారించాలని, గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగాలని ఆయన అన్నారు. ముఖ్యంగా 'గ్రామ ముస్తాబు, కుటుంబ ముస్తాబు, ఇంటి పన్ను మరియు అక్షర ఆంధ్ర' అంశములపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గ్రామాలకు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలపై దృష్టి సారించి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని కార్యదర్శులను ఆయన ఆదేశించారు.

## విద్యార్థులకు దేశభక్తి గీతాల పోటీలు



పాతపట్నం, జనవరి 22 ప్రభాతవార్త:

మండలంలోని రౌతులక్ష్మీపురం ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పడాల శంకరరావు అధ్యక్షతన పాతపట్నంకు చెందిన రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారశెల్లి రామ రాజు ఆధ్వర్యంలో విద్యార్థులకు దేశభక్తి గీతాలు మరియు స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్రలపై వక్తృత్వ పోటీలు గురువారం నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు స్వర్గీయ పారశెల్లి శ్రీరాములు, స్వర్గీయ పారశెల్లి అప్పలస్వామిల జ్ఞాపకార్థం విద్యార్థులకు అవసరమైన విద్యాసామాగ్రిని అంద జేశారు. ఉత్తమ విద్యార్థి సింగం జ్యోతికి వెయ్యి రూపాయలు ట్రస్ట్ తరపున బహుకరించారు. అలాగే పాఠశాల అభివృద్ధికి ఐదువేల రూపాయలను అతిథుల చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయులకు అంద జేశారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న సర్పంచ్ ప్రతినిధి అంపోలు మధు, ఎంపి టిసి ప్రతినిధి ఆర్.వెంకట్రావు, మండల విద్యాశాఖ అధికారి 2 సిహెచ్ తిరుమలరావు మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన విద్యా సామాగ్రిని పంపిణీ చేయడం, ఉత్తమ విద్యార్థికి నగదు పురస్కారం ఇవ్వడం, పాఠశాల అభివృద్ధికి నిధులు ఇవ్వడం అభినందనీయమని ట్రస్ట్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ పి.సుజాత, వైస్ చైర్మన్ పి.పద్మ, ఎ.మన్మథరావు, ఎస్.లోకేశ్వం రావు, ఉపాధ్యాయులు ఎ.ఆదినారాయణ, డి.వరలక్ష్మిదేవి, ఎల్.హేమలత, డి.పుష్పావతి, కె.దేవరాజు, బి.చిన్నబాబు, ఎ.రమేష్ కుమార్, కె.లక్ష్మి, ఎన్.పద్మ, పి.హరికృష్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పంట వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి :జిల్లా వ్యవసాయాధికారి త్రినాథ్ స్వామి



రణస్థలం, జనవరి 22 ప్రభాతవార్త :

రైతులంతా పంట వివరాలను ఈ పంటలో నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి కె.త్రినాద్ స్వామి సూచించారు. మండలంలోని అర్జునవలస, సంచాం గ్రామాల్లో రైతు సేవ కేంద్రాలలో ఈ పంట నమోదు ప్రక్రియను ఆయన పరిశీలించారు. అనంతరం రైతుల పొలంలోకి వెళ్లి ఈ పంట నమోదు ఏవిధంగా చేస్తున్నారో పరిశీలించారు. రైతులంతా రబీలో సాగు చేస్తున్న అన్ని పంటల వివరాలను ఫిబ్రవరి 20 తేదీలోగా ఈ పంటలో నమోదు చేసుకోవాలని కోరారు. రైతు సేవా కేంద్రాల సిబ్బందితో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ఈ పంట నమోదు వేగవంతం చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో మండల వ్యవసాయ అధికారి డి.విజయభాస్కర్, గ్రామ వ్యవసాయ సహాయకులు ఉన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారికి జరిమానా

సీతంపేట, జనవరి 22 ప్రభాతవార్త :

సీతంపేట పోలీసులు ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలో పట్టుబడిన ముగ్గురికి రూ.2500లు చొప్పున జరిమానా, మరొకరికి మూడు రోజులు జైలు శిక్ష విధిస్తూ పాలకొండ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ గురువారం తీర్పు చెప్పినట్లు సీతంపేట ఎస్సై వై.అమ్మన్నరావు తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ఆయన పేర్కొన్నారు.

## శోభ పంచాయతీలో ఉచిత పశు వైద్య శిబిరం



పాతపట్నం, జనవరి 22 ప్రభాతవార్త :

మండలంలోని శోభ పంచాయతీ పరిధిలోని రామకృష్ణాపురం, బైదలాపురం, మామిడిపల్లి గ్రామాల్లో సీది పశువైద్యాధికారిణి డాక్టర్ బి.శ్రీవాణి ఆధ్వర్యంలో గురువారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 170 మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేయగా, 30 ఆవులకు చూడు తనిఖీలు మరియు శస్త్ర చికిత్సలు చేసి, 200 కోళ్లకు వ్యాధినిరోధక టీకాలు వేశారు. ఈ గ్రామాల్లో మేకల సంపద ఎక్కువగా ఉన్నందున పశు బీమా పథకం తప్పనిసరిగా వినియోగించు కోవాలని డాక్టర్ శ్రీవాణి తెలిపారు.ఈ కార్యక్రమంలో శోభ పంచాయతీ రైతులు మరియు పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.


## రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టండి



ఇచ్ఛాపురం, జనవరి 22 ప్రభాతవార్త:

రత్తకన్న ఎల్‌సి గేట్ వద్ద రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని జెడ్ఆర్‌యుసిసి సభ్యులు శ్రీనివాస్ రౌళో, డిఆర్‌యుసిసి సభ్యులు కట్టా సూర్యప్రకాశ రావు, రైల్వే సాధన కమిటీ చైర్మన్, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ కొండ శంకర్‌రెడ్డిలు కోరారు. ఈ మేరకు ఇచ్ఛాపురంలో పర్యటించిన ఈస్ట్‌కోస్ట్ రైల్వే ఖుర్దా డివిజన్ డిఆర్ఎం అలోక్ త్రిపాఠికి వినతిపత్రాలు అందజేశారు. రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణంతో పాటు రత్తకన్న ఎల్‌సీ గేటు, బాహుదానది వద్ద రెండు అండర్ పాసెజ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ పర్యటనలో సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ అనిల్‌కుమార్, సీనియర్ డీఈఎన్ ఫంకజ్‌కుమార్, డివిజనల్ ఇంజనీర్ అభిషేక్‌కుమార్‌లు హాజరయ్యారు. బత్తుల తిరుమలరావు, డి.గోపాల్, వల్లంపాటి కృష్ణప్రసాద్, పాల్గొన్నారు. జాడుపూడి రైల్వేస్టేషన్ వద్ద అండర్ పాసెజ్ పూర్తి చేయాలని జాడుపూడిలో బరంపురం-విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్‌కు హాల్ట్ మంజూరు చేయాలని కోరారు.

## అనారోగ్యంతో ఉపాధ్యాయుడు మృతి



వీరఘట్టం, జనవరి 22 ప్రభాతవార్త

మండలంలోని విక్రమపురం గ్రామానికి చెందిన నడుకూరు రామకృష్ణ అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. ఈయన సీతంపేట మండలంలో ఎస్ జి టి టీచరుగా పనిచేస్తున్నారు. ఈయనకు భార్య గిరిజతో పాటు కుమార్తె అమృత, కుమారుడు నితీష్‌లు ఉన్నారు. ఈయన మృతితో ఉపాధ్యాయ సంఘాలు ఉపాధ్యాయులు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

## డ్రైవర్ల అప్రమత్తతే ప్రయాణికులకు శ్రీరామరక్ష

కోటబొమ్మాళి, జనవరి 22 (ప్రభాతవార్త):



డ్రైవర్ల అప్రమత్తత ప్రయాణికులకు శ్రీరామరక్ష అని టెక్కలి డివిజన్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ డాక్టర్ బి.సంజీవరావు అన్నారు. గురువారం రోడ్డు భద్రత మాసోత్సవాలును పురస్కరించుకొని జాతీయ రహదారిలో 'శిక్షణతో భద్రత సాంకేతికతతో పరివర్తన 2026 నేషనల్ రోడ్డు సేఫ్టీ' స్లోగన్‌తో డ్రైవర్లకు శిక్షణతో అవగాహన కల్పించారు. ప్రతి వాహన డ్రైవర్ సరైన రీతిలో వాహనాలు నడిపి ప్రయాణికులను వారి వారి గమ్యస్థానానికి క్షేమంగా చేర్చాలని సూచించారు. రోజురోజుకు పెరుగుతున్న ప్రమాదాలను నివారించే బాధ్యత డ్రైవర్ల చేతుల్లోనే ఉందని తెలిపారు. వాహనం నడిపే సమయంలో మద్యానికి దూరంగా ఉండాలని, మీ చూపు అంతా రోడ్డుపై ఉండాలని, ప్రయాణికుల ప్రాణాలు మీ గుప్పెట్లో ఉన్నట్లు భావించాలని తెలిపారు. ఈ సందర్భంగా పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిమ్మాడకు చెందిన వై.రాజు, పలు ఆటో యూనియన్ నేతలు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశం



మెలియాపుట్టి జనవరి 21 ప్రభాతవార్త

స్థానిక కమల కళ్యాణ మండపంలో జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశం పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంకు పాతపట్నం జనసేన పార్టీ నియోజకవర్గ నాయకురాలు కొరికాన భవాని మరియు శ్రీకాకుళం జిల్లా నాయకులు, సూడా చైర్మన్ కొరికాన రవికుమార్ పాల్గొన్నారు. మండలం చెందిన పలువురు జనసేన తెలుగుదేశం బిజెపి నేతలు ఆయన దృష్టిలోకి సమస్యను తీసుకెళ్లారు. అయితే మండల వ్యాప్తంగా జరిగిన కొన్ని కార్యక్రమాల్లో బిజెపి జనసేన నేతలకు సమాచారం ఇవ్వకుండా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందని, పవన్ కళ్యాణ్ ఆదేశాల ప్రాప్తికి ప్రతి జనసైనికుడు పనిచేసి ప్రజల సమస్యలను తమ దృష్టికి తీసుకు వస్తున్నప్పటికీ కూటమి ప్రభుత్వంలో జనసేన నాయకులకు సరైన ఆదరణ లేదని వాపోయారు. కొరికాన రవికుమార్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో జనసేన పెద్ద పార్టీ అని, మనం మరొకరికి బానిస కాకూడదని తెలియజేశారు. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలు అదేవిధంగా అసెంబ్లీ ఎన్నికలు కూడా జనసేన పూర్తిస్థాయిలో పోటీలో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఏ సమస్యలైనా కమిటీ సభ్యులు ద్వారా తెలియజేస్తే ఆ సమస్యలపై పరిష్కారం కొరకు పనిచేస్తామని మరియు మరియు మండలంలో వివిధ పంచాయితీకమిటీ సభ్యులు నుండి సుమారు పదిమంది కమిటీ సభ్యులుగా ఏర్పడాలని సూచించారు. ఈ కమిటీ సభ్యులే భవిష్యత్తులో బూత్ కమిటీ సభ్యులుగా పార్టీ ముందుకు నడిపించుటకు ఉపయోగపడతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంకు బిజెపి నాయకులు సలానా రాఘవరావు, నక్క వెంకట్రావు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు దుఃఖ బాలరాజు, ప్రశాంత్, చంటి, కిరణ్ మరియు మండల జనసేనపార్టీ నాయకులు హాజరయ్యారు.

## పోలిపల్లి పైడి తల్లి అమ్మవారి జాతరకు ముహూర్తం ఖరారు



రాజాం, జనవరి 22 ప్రభాతవార్త


ఉత్తరాంధ్ర ఇలవేల్పు కొంగు బంగారంగా పిలవబడుతున్న రాజాం పట్టణంలో వెలిసియున్న శ్రీ పోలిపల్లి పైడితల్లి 100వ జాతర మహోత్సవాలకు ముహూర్తం ఖరారు చేసినట్లు ఆలయ ఈవో బలివాడ మాధవరావు తెలిపారు. అమ్మవారికి యాత్రకు సంబంధించి ముందుగా ముహూర్త రాట ఈ నెల 25న వేస్తున్నట్లు తెలిపారు. అమ్మవారి జాతర ఫిబ్రవరి 22 నుంచి మొదలై మూడు రోజులపాటు ఘనంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సంవత్సరం 100వ యాత్ర కావడంతో ఆలయ కమిటీ సభ్యులతో సంప్రదింపులు చేసి వైభవంగా జరిపించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

## పియం సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి : విద్యుత్ శాఖ ఏఈ సోమేశ్వరరావు



వీరఘట్టం, జనవరి 22 ప్రభాతవార్త :

సోలార్ పీఎం సూర్య ఘర్ పథకాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకొని తద్వారా లబ్ధి పొందాలని స్థానిక విద్యుత్ శాఖ ఏఈ కోట్ల సోమేశ్వరరావు అన్నారు. ఆయన గురువారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మూడు కిలో వాట్స్ యూనిట్‌కు సంబంధించి సుమారు రెండు లక్షల ఇరవై వేల రూపాయలు ఖర్చు అవుతుందని, ఇందులో ప్రభుత్వం 72,000 సబ్సిడీని అందజేస్తుందని ఆయన అన్నారు. ఈ మొత్తం అమౌంట్ బ్యాంకు ద్వారా రుణం కూడా లభిస్తుందని, దీన్ని ప్రతి నెల వాయిదాల పద్ధతి ద్వారా అప్పును తీర్చుకునే సదుపాయం కూడా ఉందన్నారు. దీని ద్వారా 360 యూనిట్లు జనరేట్ అవుతుందని, ఇందులో వినియోగదారులు వారికి కావలసిన విద్యుత్‌ను ఉపయోగించుకోగా, ఏమైనా విద్యుత్ మిగిలితే దానిని యూనిట్ రెండు రూపాయల తొమ్మిది పైసల వంతున వినియోగదారుడి నుండి ట్రాన్స్‌కో కొనుగోలు చేస్తుందన్నారు. వినియోగదారులకు ఇది ఎంతో సౌకర్యంగా ఉంటుందని ఆయన చెబుతూ, విద్యుత్ ఆదాతో పాటు విద్యుత్ బిల్లు కూడా తగ్గడమే కాకుండా, పర్యావరణాన్ని పరిరక్షించిన వాళ్ళు అవుతారని ఏ ఈ అన్నారు. మండలంలో ఇంతవరకు 43 సోలార్ యూనిట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే ఆర్ డి ఎస్ ఎస్ పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు సోలార్ ప్యానల్స్‌ను క్యాటగిరి 1 ఇళ్లకు ఏర్పాటు చేయడం జరుగుతుందని, అయితే ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్నటువంటి వారికి మాత్రమే వీటిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీనివల్ల త్రీఫేస్‌తో 24 గంటలు విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అలాగే మరమ్మతులకు గురైన స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన చెబుతూ, ఏబీసీ స్విచ్ లను అవసరమైన మేరకు త్వరితగతిన ఏర్పాటు చేయడం జరుగుతుందని ఏఈ సోమేశ్వరరావు తెలిపారు. నిరంతరము నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసేందుకు తాము తమ సిబ్బందితో కృషి చేస్తున్నామని, ఇందుకు ప్రజలు కూడా తమకు సహకరించాలని ఆయన కోరారు.



# శారదా జయంతి శ్రీ పంచమి



'శ్రీ' అనే శబ్దం శక్తి స్వరూపాన్ని వివరిస్తుంది. 'విద్' ధాతువునుండి విద్యాశబ్దం ఏర్పడుతోంది మరియు దీని ముఖ్యార్థం జ్ఞానముగా చెప్పు కోవచ్చును. జ్ఞానాన్ని పరబ్రహ్మ రూపంగా కూడా చెప్పుకోవచ్చును. సకల శుభకార్యము లందు **"దేవీం వాచమజనయన్త దేవాః"** అనే ఋగ్వేదమంత్రంతో ప్రారంభిస్తారు. అంటే శుభ కార్యక్రమానికి ముందుగా వాక్కునకు నమస్కరిస్తారు. ఉచ్చారణా దోషాలు కలుగకుండా ప్రార్థన చేస్తారు. ఉచ్చారణా దోషాలు లేని వాక్కు అద్భుత ఫలితానిస్తుంది. పరమాత్మ తత్వాన్ని గ్రహించటానికి పర మాత్మ జ్ఞానము అవసరం. జ్ఞాన సముపార్జ నకు మానసిక ఏకాగ్రత ముఖ్యము. మానసిక ఏకాగ్రతకు ధ్యానము ప్రధానము. ధ్యానానికి విద్య మూలం. విద్య అంతర్ముఖ, బహిర్ముఖ ఉద్దీపన కలుగచేస్తుంది. సక కళలకు, విద్యకు అధిదేవత శ్రీసరస్వతీదేవి. వివిధ పురాణాలలో సరస్వతీ ఆవిర్భావం గురించి వివిధ కథనాలు కనబడతాయి. గాయత్రీ ఉపాసలో కూడా సరస్వతీదేవి ప్రస్తావన కనబడుతుంది. సరస్వతీదేవిని గాయత్రిమాతగా భావిస్తూ ప్రార్థన చేస్తారు. **"సర్వవర్ణే మహాదేవి సన్ధ్యావిద్యే సరస్వతి", 'సరస్వతీ మావాహయామి....", "సరస్వ త్యై నమః....."** అంటూ నమస్కరిస్తారు."సరస్వతీ నమస్తుభ్యం వరదే కామరూపిణి, విద్యారంభం కరిష్యామి." అంటూ విద్యా భ్యాసము ప్రారంభిస్తారు. అగ్నికార్యక్రమాలలో సరస్వతీదేవి ప్రార్థన కనిపిస్తుంది. ఋగ్వేదంలో కూడా సరస్వతీదేవి ప్రస్తావన కలదు. ఈ విధంగా సరస్వతీదేవి ప్రస్తావన అన్ని జ్ఞాన సముపార్జన కార్యక్రమాలలో, పిత్రుకార్యములలో, దేవతా పూజా విధానాలలో కనిపిస్తుంది. సరస్వతీ కటాక్షం లేకుండా ఎటువంటి జ్ఞాన సముపార్జన జరుగదు. జ్ఞానసము పార్జన లేని జీవితం వ్యర్థ మోతుంది.సరస్వతీదేవి పరమసాత్వికమూర్తి. ఆమె వీణ ధరించి, పుస్తకం చేబూని, హంసవాహనముపై ధవళ వస్త్రాలం కరణలో, నిర్మలం గా, ప్రశాంతంగా దర్శనమిస్తుంది. "హంస"ను పరబ్రహ్మంగా కీర్తిస్తారు. పదకవితా పితామహ్యుడైన అన్నమాచార్యుడు శ్రీవేంకటేశ్వరుని హంసగా అభివర్ణిస్తాడు.

'దిబ్బలువెట్టుచు దేలినదిదివో
ఉబ్బునీటిపై నొక
హంసా"
"పాలు
నీరు
నేర్పరచి పాల లో నోలాడె నిదె
వొకహంసా"

అంటా సంకీర్తన ఆలపించాడు.హంసకు పాల నుండి నీటిని వేరుపరచే అద్భుత మైన శక్తివుంది. అంటే మంచిని గ్రహించి, చెడును విస్మరించటం అని దీని అర్థం. "సరస్వతి" అనే పదం "తనను తాను తెలుసుకునే శక్తి" అని కూడా చెప్పవచ్చును. ఈ శక్తి జ్ఞానులకు మాత్రమే సాధ్యం. అటు వంటి జ్ఞానానికి, సర్వ కళలకు అధిదేవతైన శ్రీసరస్వతీ దేవి మాఘ శుద్ధ పంచమినాడు జన్మించినట్లుగా చెబు తారు. మాఘమాసం శశిర ఋతువులో వచ్చినప్పటికి, వసంత ఋతువుకు స్వాగత సన్నాహాలు ప్రారంభమవుతాయి. ఇదే రోజును శ్రీపంచమి గాను, మదనపంచమిగాను, వసంతపంచమిగాను కూడా జరుపు కుంటారు. సర స్వతీదేవిని బ్రహ్మ తనకు తోడుగా ఉండటానికి సృజించాడని, విష్ణువు సృజించాడని విష్ణుపురాణంలోను, దుర్గామాత సృజించినదని దేవీభాగ వతంలోను కనబడుతుంది. ఏది ఏమైనా సరస్వతి దేవి చదువుకు, జ్ఞానానికి అధిష్ఠాన దేవత. అందు వలన ఆదేవి సకల చరాచర బ్రహ్మాండ ములో పూజలందుకుంటున్నది. వసంతపంచమి రోజున వయోభేధం లేకుండా అందరూ సరస్వతీ పూజలు చేస్తారు. ముఖ్యంగా పిల్లలచేత పూజలు నిర్వహిస్తారు. దీనివలన వారికి మంచి విద్యాబుద్ధులు అలవడ తాయని నమ్మిక. ఉదయాన్నే కాలకృత్యాలు నెరవేర్చుకుని, అభ్యంగ నస్నాన మాచరించి, మంచి దుస్తులు ధరించాలి. గృహము ను మామిడి ఆకులతో, ఫలపుష్పాలతో అలంకరించాలి. పూజా గృహమును కూడా శోభాస్కరంగా అలంకరించాలి. సరస్వతీదేవిని ఉచితా సనముపై ప్రతిష్ఠించి, సుగంధ ద్రవ్యముతో అభిషే కించి, చక్కని వస్త్రాలంకృతిని చేసి, తాజా పుష్పములతోను, మంచి గంధముతోను, ధూప దీపములతో షోడశోపచారములతో పూజనిర్వ హించాలి. పూజలో పిల్లల యొక్క పుస్తకములు, కలము మొదలగు వాటిని ఉంచి పూజ చేయాలి. తరువాత ఆమెకు ప్రీతిపాత్రమైన మధుర పదార్థములు నివేదనచేసి, నీరాజన మంత్ర పుష్పములు సమర్పించాలి. సకల విద్యలు అలవడుటకై భక్తిశ్రద్ధలతో ప్రార్థన చేయాలి. ఇదే రోజున పిల్లల చేత అక్షరాభ్యాసము కూడా చేయిస్తారు. తోటి పిల్లలకు పలకలు , పెన్సిళ్ళు వంటి పంచిపెడ తారు. ఈ విధివిధానము వలన సరస్వతీదేవి కరుణించి చల్లని చూపుల తో అనుగ్రహిస్తుంది.సరస్వతీదేవి కరుణతో విశేష జ్ఞానము, వాక్సుద్ధి, మంత్రసిద్ధి, జ్ఞానసిద్ధి, ధారణాసిద్ధి, మేధాసిద్ధి కలిగి సర్వత్రా జయప్రదం కావాలని ఆకాంక్షి స్తూ ప్రార్థన చేద్దాం.

**- డాక్టర్ దేవులపల్లి పద్మజ**

# నిస్సహాయ మహిళలకు చేయూతనిస్తూ..



**బిడ్డ పుట్టిన 14 రోజులకే ఆమె జీవన పోరాటం మొదలైంది. శారీరక, మానసిక సంఘర్షణలతో కుమిలిపోలేదామె. పరి స్థితు లతో పోరాడటం నేర్చుకుంది. తన కాళ్లమీద తను నిలబడటమే కాకుండా... తనలాంటి నిస్సహాయ మహిళలకు చేయూతనిస్తోంది కారుణ్య గుణవతి. ఆమె గురించి తెలుసుకుందాం..**

సమస్యల నుంచే చాలాసార్లు పాఠాలు నేర్చుకుంటాం. అవే భవిష్యత్తులో మన తీరు తెన్నులు ఎలా ఉండాలో నిర్దేశిస్తాయి. నాన్న .. ఓ వర్క్‌షాప్‌లో పనిచేసేవారు. అమ్మ మేము ఇద్దరం పిల్లలు. నాన్న జీతంతోనే ఇల్లు గడిచేది. దాంతో చదువుకోవడానికి కష్టమైంది. పదో తరగతి పూర్తవుతూనే నేను పార్ట్ టైం ఉద్యోగాల కోసం వెతకడం మొదలుపెట్టా. కానీ మేము ఉండే ప్రాంతంలో ఉద్యోగావకాశాలు చాలా తక్కువ. ఆడపిల్లల్ని చేర్చుకోవడమూ అరుదే. అందుకే ట్యూషన్లు చెబుతూ చదువుకునేదాన్ని. అలా బీఈ ఎలక్ట్రానిక్స్ పూర్తిచేశా. ఓ ప్రైవేట్ కంపెనీలో ప్రెజెంటేషన్ ఉద్యోగం సంపాదించా.. కెరియర్లో వృద్ధి కోసం దూరవిద్యలో ఎంబీఏ కూడా పూర్తిచేశా.

**అంకుర స్థాపన...** పని, చదువు ఇవే లోకంగా గడిపా. అంత లోనే పెళ్లి అన్నారు. బాధ్యత కదా అని పెళ్లికి ఒప్పుకొన్నా. అది మొదలు అన్నీ సమస్యలే. ఆర్థికంగా ఎన్నో కష్టాల్ని ఎదుర్కొన్నా కారుణ్య ప్రసవమైన 14 రోజులకే ఉద్యోగ వేటలో పడ్డాను. అన్నీ విఫలయత్నాలే. అయినా పట్టుగా 2021లో 'రఫెల్ క్రియేటివ్స్' అంకురాన్ని స్థాపించి... కంపెనీలు, ఉత్పత్తుల కు బ్రాండింగ్, మన తీర మార్కెటింగ్, ప్రొడక్ట్ రీచ్ వాటిల్లో సేవలందించడం మొదలుపెట్టా. రెండు సెకండ్ హ్యాండ్ నా విషం ల్యాప్‌టాప్‌లతో, ఇద్దరు విని యోగదార్లతో నా ప్రయాణం మొదలైంది. శారీరకంగా, మానసికంగా గడవకముందే విదేశీ క్లయింట్లను సంపాదించుకునే స్థాయికి చేరుకున్నారు. ఇప్పుడు నెలకు రూ.4 -5 లక్షలు సంపాదిస్తున్నా, ప్రస్తుతం రఫెల్ క్రియేటివ్స్‌కి 500మంది స్థిర వినియోగ దార్లు ఉన్నారు. 15 మందికి ఉపధీ కల్పిస్తున్నా.

**ఊహించని మలుపు...**మా చుట్టు పక్కల గ్రామాల్లో ఉపాధి కోసం బిడి చుట్టే మహిళలు ఎక్కువ. మా పిన్ని కూడా ఆ పనే చేసేవారు. టిబి సోకి చాలా ఇబ్బందులు పడ్డారామె. దాంతో ఈ రంగంలో ఉన్న ఉద్యోగం మహిళలకు సహాయం చేయాలని నిశ్చయించుకున్నా వాళ్లకి అవగాహన కల్పించడానికి వాయిస్ అప్ తెనాకాశీ అనే సంస్థలో భాగమయ్య, దీనిద్వారా చుట్టుపక్కల గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం మొదలు పెట్టారు. అయితే, ఈ పని వాళ్లకి ఉపాది, మరో ప్రత్యామ్నాయం చూపిస్తేనే కదా... వాళ్లు చేయకుండా ఉండేది. అందుకే 2023 నుంచి స్థానిక మహిళలకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం ప్రారంభించాం.'



కొట్రవై' అనే సంస్థను స్థాపించి దానిని నిర్వహించడం ప్రారంభించాం. ఇది నాకు అదనపు భారం అవుతుందని తెలుసు! కానీ మహిళలు, అమ్మాయిలు ఆర్థిక సాధికారత సాధించాలనే లక్ష్యంతో పనిచేయడం మొదలుపెట్టా. ఓ రకంగా మల్టీ టాస్కింగ్ కూడా కాదు. అంతకన్నా ఎక్కువగానే పనిచేశా. శిక్షణలోనూ స్టైపెండ్ రూపంలో కొంత మొత్తం ఇస్తున్నాం. దాంతో మహిళలకు ఆర్థిక భారం తగ్గి దృష్టి కేంద్రీకరించగలుగు తున్నారు. ప్రస్తుతం ఈ సంస్థ ఆధ్వర్యంలో టెంకాయ చిప్పలతో గృహాలంకరణ వస్తువులు, టెర్రాకోట నగలు, హెల్త్ మిక్స్ లాంటి ఆహార ఉత్పత్తులు, అద్దాల ఫ్రేములు, వాటర్ బాటిళ్లు తయారుచేస్తున్నారు. వీట నిర్వహిస్తున్న మా వెబ్‌సైట్ ద్వారా అమ్ముతున్నాం. విదేశాలకీ ఎగుమతులు చేస్తున్నాం. ఈ సేవల్ని ఇంకా విస్తరించే లక్ష్యంతో అడుగులు వేస్తున్నా .

## పాప్‌కార్న్ సులువుగా ..



సినిమాకి వెళ్లాలంటే ఇంటర్వెల్లో పాప్‌కార్న్ ఉండాల్సిందే లేదంటే.. ఏదో వెలితిగా, చక్కగా ఉంటుంది. ఈ పేలాలు థియేటరుకే పరిమితం కాదు. ఇంట్లోనూ ఇష్టంగా తినేస్తాం. అంత ఇష్టమైన పాప్‌కార్న్ బయట కొనుక్కుంటే. ప్యాకెట్ తెరిచాక వెంటనే తినేయాలి. లేదంటే క్రిస్పీనెస్ ఉండదు. సాగినట్లవు తాయి. అంత కంటే ముఖ్యంగా.. అవి నిలవుండేం దుకు రసాయనాలు ఉపయోగిస్తారు. అలాంటి ఇబ్బందులు లేకుండా ఇంట్లోనే చేసుకుంటే బాగుంటుంది కదూ! ఎలాగంటారా.. ఎండు మొక్కజొన్న గింజలు కొన్నిటిని ఒక పాత్రలోకి తీసుకుని.. అందులో ఆలివ్ నూనె లేదా వెన్న, కొంచెం ఉప్పు వేసి కలియ తిప్పాలి. వీటిని అవెన్‌కు అనుకూలమైన పేపర్ బ్యాగ్‌లో వేసి, చివర్లో మూసేయాలి. ఇప్పుడు అవెన్‌లో పెట్టి, నిమిషం పాటు ఉంచితే సరి. ఘుమఘుమలాడే వేడి వేడి పాప్‌కార్న్ సిద్ధం. ఇక తిని ఆనందించడమే తరువాయి.

## మొటిమలు కనిపించకుండా..



ముఖం మీద మొటిమలను దాచడానికి మేకప్ వేసుకునేటప్పుడు కొన్ని మెలకువలు పాటించాలి. లేదంటే మొటిమలు మరింత స్పష్టంగా కనిపించే ప్రమాదం ఉంది. మొటిమలను దాచే మేకప్ మెలకువలు ఇవే!

**మాయిశ్చరైజర్:** మేకప్ చర్మం మీద సమంగా అంటుకోవాలంటే, మొదట ముఖాన్ని శుభ్రంగా కడిగి, మాయిశ్చరైజర్ పూసుకోవాలి. జిడ్డు చర్మం కలిగిన వాళ్లు మాయిశ్చరైజర్ వాడకూడదు.

**ప్రైమర్:** మేకప్‌కు ముందు అనుసరించవలసిన చిట్కా ఇది. మేకప్ ఉత్పత్తులు చర్మంలోకి ఇంకిపోకుండా ప్రైమర్ తోడ్పడు తుంది. హెచ్చుతగ్గులు లేకుండా మేకప్ చర్మం మీద పరుచుకోవడానికి వీలుగా, ప్రైమర్ చర్మాన్ని సిద్ధం చేస్తుంది.

**కరెక్టర్:** మొటిమలను కరెక్టర్‌తో కనిపించకుండా చేయవచ్చు. ఇందుకోసం ఎర్రగా ఉండే మొటిమల మీద ఆకుపచ్చని కరెక్టర్ అద్ది, పైన కన్‌సీలర్ అద్దుకోవాలి. ఇలా చేయడంవల్ల మొటిమ ఎరుపు రంగు తగ్గి, చర్మంలో కలిసిపోతుంది. మొటిమ ఎరుపు రంగులో లేకపోతే, నేరుగా కన్‌సీలర్‌నే అద్దవచ్చు. కన్‌సీలర్‌ను మొటిమ మీద అద్దాలే తప్ప, రుద్దకూడదు.

**మేపక్ సెట్టింగ్:** ఫౌండేషన్ పూసుకున్న తర్వాత కొన్ని నిమిషా లు ఆగాలి. ఆ తర్వాత ప్రెస్‌డ్ లేదా లూజ్ పౌడర్‌ను అద్దుకోవాలి. తర్వాత ఫినిషింగ్ స్ప్రే కూడా వాడుకోవచ్చు.

**మచ్చలను దాచాలంటే... :** ఫేస్ ప్రైమర్‌తో మేకప్ మొదలు పెట్టాలి. తర్వాత ప్రైమర్, కన్‌సీలర్, అంతిమంగా ఫౌండేషన్, లూజ్ పౌడర్ వాడాలి. మచ్చలు నల్లగా లేదా ఎర్రగా ఉంటే, కలర్ కరెక్టర్‌ను వాడుకోవచ్చు.

## ఎగ్‌ప్లాంట్ పిజ్జా



కావలసిన పదార్థాలు

ఎగ్‌ప్లాంట్ (పెద్ద వంకాయ): ఒకటి, టమాట: ఒకటి, పిజ్జా సాస్: అర కప్పు, తురిమిన చీజ్: అర కప్పు, పార్స్లీమెన్: పావు కప్పు, లివ్స్: పావు కప్పు, ఆలివ్ ఆయిల్: అర కప్పు, కొత్తిమీర తురుము: కొద్దిగా.

తయారీ విధానం: ఎగ్‌ప్లాంట్‌ను కాస్త మందంగా గుండ్రటి ముక్కల్లా కోయాలి. కోసిన ముక్కల్ని ఒక ప్లేట్‌పై పరిచి పైనుంచి ఆలివ్ ఆయిల్ వేసి పదిహేను నిమిషాల పాటు 180 డిగ్రీల వద్ద ఒవెన్‌లో బేక్ చేయాలి. బేక్ అయిన ముక్కలపై పిజ్జా సాస్, చీజ్ తురుము, పార్స్లీమెన్ వేసి పైనుంచి ముక్కలు చేసిన ఆలివ్స్, సన్నగా, గుండ్రంగా కోసిన టమాట ముక్కలు పెట్టి మరో పదినిమిషాలు బేక్ చేయాలి. చివరగా పైనుంచి కొత్తిమీర చల్లుకుంటే వేడివేడిగా నోరూరించే ఎగ్‌ప్లాంట్ పిజ్జా సిద్ధం.

# 'హ్యాపీ రాజ్' ప్రోమో విడుదల

ఆసక్తికరమైన టైటిల్



అనౌన్స్‌మెంట్ నుంచే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించి సినీ వర్గాల్లో చర్చల్లో నిలుస్తున్న చిత్రం 'హ్యాపీ రాజ్'. ప్రమోషన్స్ పరంగా వినూత్నంగా వెళ్తున్న చిత్ర యూనిట్ తాజాగా అధికారిక ప్రోమో విడుదల చేసింది. రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ చేతుల మీదుగా విడుదలైన తెలుగు ప్రోమో.. సినిమా స్టోరీ ఎలా ఉండబోతోందో చెప్పకనే చెప్పేసింది. డిఫరెంట్ స్టైల్ మేకింగ్ తో విడుదలైన కొద్ది సమయంలోనే సోషల్ మీడియా వేదికలో ఈ వీడియో వైరల్ అయింది. జయవర్ధన్ నిర్మిస్తున్న ఈ చిత్రం, బియాండ్ పిక్చర్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం.1గా రూపొందుతోంది. అన్ని వర్గాల ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి మారియా ఎలాంచెజియన్ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా విడుదల చేసిన ప్రోమోలో కనిపించే ప్రతి ఫ్రేమ్ కూడా వైవిధ్యంతో కూడి ఉండి ఆకర్షిస్తోంది. సినిమాలో జీవీ ప్రకాశ్ కుమార్‌టైటిల్ పాత్రలో నటిస్తున్నారు. రిఫ్రెషింగ్ విజువల్స్, లైట్ హ్యూమర్, హాయిగా సాగే టోన్‌తో ఈ చిత్రం ప్రేక్షకులకు ఒక మంచి సినిమా అనుభూతిని అందించబోతోందనే నమ్మకాన్ని ప్రోమో బలంగా కలిగిస్తోంది

## తెర

## "హాలో ఇట్స్ మీ" టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల



నటుడు రాజశేఖర్ మాట్లాడుతూ, నేను షగ్నతో గతంలో ఓ షార్ట్ ఫిలిం చేశాను. అందులో నాది ఆమెకు ఫాదర్ రోల్. అప్పటి నుంచి డాడీ అని పిలుస్తుంటుంది. ఈ చిత్రంలో మంచి క్యారెక్టర్‌లో నటించే అవకాశం రావడం హ్యాపీగా ఉంది. మా తల్లిదండ్రి రాజశేఖర్ అని పేరు పెడితే, ఈ కళామతల్లి శుభోదయం సుబ్బారావు అనే పేరు పెట్టింది. అన్నారు. నటుడు డా. భద్రమ్ మాట్లాడుతూ, హాలో ఇట్స్ మీ చిత్రంలో నటించడం సంతోషంగా ఉంది. వరుణ్ సందేశ్‌తో నేను గతంలో నింద అనే మూవీలో నటించాను. ఆయన పర్ ఫార్మెన్స్‌కు ఆశ్చర్యపోయాను. ఈ సినిమాలో కూడా ఆయన నటనకు పేరొస్తుంది అన్నారు. నటి నందిని మాట్లాడుతూ నటిగా నా ఫస్ట్ మూవీ ఇది. తొలి చిత్రమే నా ఫేవరేట్ హీరో వరుణ్ సందేశ్‌తో కలిసి నటించడం హ్యాపీగా ఉంది. డీవోపీ బ్రహ్మతేజ మరిపూడి మాట్లాడుతూ, ఈ చిత్రాన్ని షగ్న అన్నీ తానై వన్ మ్యాన్ ఆర్మీలా రూపొందించింది.. ప్రొడ్యూసర్ సందీప్ మాట్లాడుతూ, షగ్న హీరోయిన్‌గా, దర్శకురాలిగా ఈ మూవీకోసం చాలా కష్టపడింది. హీరోయిన్‌గా తన క్యారెక్టర్ పర్ ఫార్మ్ చేస్తూనే, సినిమాను డైరెక్ట్ చేయడం అంటే సులువు కాదు. వరుణ్‌ని మేము ఇష్ట పడతాం. ఆయన ప్రాజెక్ట్ లోకి వచ్చాక మా ఎగ్జైట్ మెంట్ రెట్టింపు అయ్యింది.నింద దర్శకుడు రాజేశ్ జగన్నాథం మాట్లాడుతూ, ఒక యంగ్ హీరోయిన్ తనునటిస్తూ, దర్శకత్వం చేయడం చాలా అరుదు. షగ్నను మనమంతా అప్రిషియేట్ చేయాలి.సంజీవ్, సందీప్, సంకీర్త్ ఎంతో ప్యాషనేట్ ప్రొడ్యూసర్స్. వాళ్లతో నేను ఆత్రేయపురం బ్రదర్స్ అనే సినిమా చేస్తున్నాను. హీరోయిన్, డైరెక్టర్ షగ్న శ్రీ వేణున్ మాట్లాడుతూ డైరెక్టర్‌గా ఇది నా మొదటి సినిమా. మంచి కథా కథనాలతో సినిమా చేస్తున్నాను. ప్రతి అబ్బాయి, అమ్మాయికి ఈ మూవీ రిలేట్ అవుతుందని అన్నారు. హీరోవరుణ్ సందేశ్ మాట్లాడుతూ, నా రీసెంట్ ప్రాజెక్ట్ నయనం అందరి ఆదరణ పొందుతోంది. ఇటీవల వరుసగా థ్రిల్లర్స్ చేస్తూ వస్తున్నాను. అలాంటి టైమ్‌లో హాలోఇట్స్ మీతో ఒక మంచి ఫ్యామిలీ, లవ్ మూవీ చేస్తున్నాను. ఇది క్లీన్ ఫ్యామిలీ మూవీ. యువతీ యువకులు ఒకరినొకరు అపార్థం చేసుకోవడం వల్ల ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అనేది షగ్న బ్యూటిఫుల్ గా ఈమూవీలో చూపించారని అన్నారు.

# 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్ర బృందానికి పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు



నాలుగు దశాబ్దాలకు పైగా సినీ ప్రయాణంలో మెగాస్టార్ చిరంజీవి ఎన్నో సంచలనాలు సృష్టించారు. తాజాగా ఖీమన శంకర వరప్రసాద్ గారుఖీతో మరోసారి సరికొత్త రికార్డులు నెలకొల్పారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్ టైన్ మెంట్స్ పతాకాలపై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల నిర్మించిన ఈ చిత్రం, సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాలో విక్టరీ వెంకటేష్ ప్రత్యేకపాత్ర పోషించడం విశేషం. మెగా అభిమానులతో పాటు, అన్ని వర్గాల ప్రేక్షకులు మెచ్చేలా మలిచిన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం, బాక్సాఫీస్ దగ్గర కాసుల వర్షం కురిపి స్తోంది. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా రూ.300 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను సాధించి, చిరంజీవి సినీ ప్రయాణంలో అతి పెద్ద విజయంగా నిలిచింది. ఈ నేపథ్యంలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌కి చెందిన పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్,'మన శంకర వరప్రసాద్ గారు' చిత్ర బృందానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపింది. "మెగా బ్లాక్‌బస్టర్ విజయాన్ని సాధించిన సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి గారికి, అలాగే 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్ర యూనిట్ మొత్తానికి హృదయ పూర్వక శుభాకాంక్షలు.నాలుగు దశాబ్దాలకు పైగా చిరంజీవి గారు ప్రజల హృదయాలకు అత్యంత దగ్గరగా నిలుస్తూ.. అదే తపన, అదే ఉత్సాహంతో తన నటన, హాస్యం, నృత్యాల ద్వారా ప్రేక్షకులను నిరంతరం అలరిస్తున్నారు. ఆయన అద్భుతమైన సినీ ప్రస్థానంలో ఇది మరో విజయవంతమైన చిత్రంగా నిలిచింది.



# అడవి శేష్ 'డెకాయిట్' షూటింగ్ పూర్తి


మృణాల్ ఠాకూర్ మార్చి 19న తెలుగు, హిందీలో థియేటర్లలో రిలీజ్ వరుస బ్లాక్‌బస్టర్‌లతో దూసుకు పోతున్న అడవి శేష్ ఇప్పుడు తన ప్రతిష్టాత్మకమైన చిత్రం 'డకాయిట్'తో అలరించబోతున్నారు. ఈ చిత్రంతో షానియల్ డియో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఇందులో మృణాల్ ఠాకూర్ కథానాయికగా నటిస్తుండగా, ప్రముఖ దర్శకుడు అనురాగ్ కశ్యప్ ఒక ముఖ్య పాత్ర పోషిస్తున్నారు.ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ చివరి దశలో ఉంది. తాజాగా మృణాల్ ఠాకూర్ తన పాత్రకు సంబంధించిన షూటింగ్‌ను పూర్తి చేసుకున్నారు. ఒక భారీ షెడ్యూల్‌లో తన షూటింగ్ ఫినిష్ చేశారు. చిత్ర బృందం ఆమెకు ఘనంగా సెండ్ ఆఫ్ ఇచ్చింది, ఆమె అన్ని ప్రమోష నల్ యాక్టివిటీస్ భాగమవుతారు. ఆమె తన పాత్రకు తెలుగు, హిందీ రెండు భాషలలో డబ్బింగ్ కూడా చెబుతున్నారు.ఇటీవల, చిత్ర నిర్మాతలు రిలీజ్ చేసిన సినిమా టీజర్ కు అద్భుతమైన స్పందన లభించింది. శేష్ డిఫరెంట్ అవతార్, రఫ్ లుక్‌ల, మాస్ యాటిట్యూడ్‌తో అందరినీ ఆకట్టుకున్నారు.



# ఆత్రేయపురం బ్రదర్స్ మూవీ ప్రారంభం

ఒక్కప్పటిలా లేవు రోజులు.. ట్రెండ్ మారింది. అందుకు తగ్గట్టుగా ఆడియన్స్ ఆలోచనలు, టేస్ట్ కూడా మారిపోయాయి. కాబట్టి ప్రేక్షకులు కనెక్ట్ అయ్యే కొత్త కొత్త కథలతోనే మేకర్స్ సినిమాలు ప్లాన్ చేస్తున్నారు. అలాంటి ఓ వైవిధ్యభరితమైన స్టోరీ తీసుకొని, ఇప్పటితరం ఆడియన్స్ కోరుకునే అన్ని అంశాలతో ఆత్రేయపురం బ్రదర్స్ అనే సినిమా రూపొందిస్తున్నారు డైరెక్టర్ రాజేష్ జగన్నాథం. '2' సినిమాస్, ది ఫెర్వేంట్ ఇండీ ప్రొడక్షన్స్ బ్యానర్లపై VSK సంజీవ్, వంగపల్లి సందీప్, వంగపల్లి సంకీర్త్, ప్రవీణ్ గద్దె, రాజేష్ గద్దె,రాకేష్ గద్దె నిర్మాతలుగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో రాజీవ్ కనకాల,గవిరెడ్డి, సన్నీ పత్సా, రఘు బాబు, గీత్ సాయిని, నేహా పఠాన్, సిద్దార్థ్ గొల్లపూడి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా హైదరాబాద్ లోని అన్నపూర్ణ స్టూడియోస్ ఈ సినిమా పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డైరెక్టర్ వశిష్ట, డైరెక్టర్ అనుదీప్, డైరెక్టర్ ఆదిత్య హాసన్, డైరెక్టర్ ప్రవీణ్ కాండ్రేగుల హాజరయ్యారు. ముహూర్తపు సన్నివేశానికి వశిష్ట క్లాప్ కొట్టగా.. విజయ్ కనకమేడల కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ప్రవీణ్ కాండ్రేగుల, ఆదిత్య హాసన్ స్క్రిప్ట్ అందించార డైరెక్టర్ అనుదీప్ మొదటి సన్నివేశానికి గౌరవ దర్శకత్వం వహించారు.

# 'పేట రౌడీ' బర్త్‌డే పోస్టర్ లాంచ్




వీకే క్రియేషన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెంబర్-2గా తెరకెక్కుతున్న చిత్రం 'పేట రౌడీ'. ఇటీవల ఈ చిత్రాన్ని జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి ఆలయంలో పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభించారు. మాక్ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని కళ్యాణి కర్తనాథ నిర్మిస్తున్నారు. వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఈ మాస్ లవ్ ఎంటర్ టైనర్‌పై ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది.హీరో చంటి పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రానికి సంబంధించిన స్పెషల్ బర్త్‌డే పోస్టర్‌ను ఆనంద్ గ్రూప్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత ఎల్. ఆనంద్ కుమార్ చేతుల మీదగా ఆవిష్కరించారు. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన ఫైట్ సీక్వెన్స్ షూటింగ్ పూర్తయ్యిందని, త్వరలోనే మూవీ గ్లింప్స్‌ను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు చిత్ర బృందం తెలిపింది.ఈ చిత్రానికి అదనపు స్క్రీన్‌ప్లే కేవీర్ అందించగా, మాటలు-పాటలు భాష్యశ్రీ రాశారు. సినిమాటోగ్రఫీని వై.ఎస్. కృష్ణ నిర్వహిస్తు న్నారు. లైన్ ప్రొడ్యూ సర్లుగా ఇటీకర్లపల్లి మహేష్ కుమార్, దంతు లూరి పృథ్వీరాజ్ వ్యవహరి స్తున్నారు. ఫైట్ మాస్టర్‌గా : జాషువ, ఎడిటర్ : శివ శర్వాణి పీఆర్‌ఓగా గణేష్ పనిచేస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని చిత్ర బృందం తెలిపింది.

23-01pg10exOGLE.qxdo/p:23-01pg10exOGLE.qxd 1/1/02 6:15 AM Page 1



## ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో దూసుకుపోతున్న అల్కరాజ్

### బాంబ్రీ జోడీ నిష్క్రమణ




**న్యూఢిల్లీ:** కెరీర్ గ్రాండ్‌స్లామ్‌ను పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రపంచ నంబర్ 1 కార్లోస్ అల్కరాజ్ ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో యానిక్ హాన్‌ఫ్‌మాన్‌తో జరిగిన ఉత్కంఠభరితమైన 78 నిమిషాల ప్రారంభ సెట్‌లో బ్రేక్ డౌన్ నుండి బయటపడి తన రెండవ వరుస సెట్ల విజయాన్ని నమోదు చేశాడు. ఇదే సమయంలో మిక్స్‌డ్ డబుల్స్‌లో యుకీ భాంబ్రి జోడీ తొలి రౌండ్‌లోనే నిష్క్రమించింది. పురుషుల డబుల్స్‌లో శ్రీరామ్ బాలాజీ రెండో రౌండ్‌కు చేరుకున్నాడు. అల్కరాజ్ గురువారం మెల్‌బోర్న్‌లో హాన్స్‌ఫమాన్‌పై 2 గంటల 44 నిమిషాల్లో 7-6 (4), 6-3, 6-2 తేడాతో తన రెండవ విజయాన్ని సాధించాడు. హాన్స్‌ఫమాన్ మొదటి సెట్‌లో 3-1తో ఆధిక్యంలో ఉండి, 5-5తో రెండు బ్రేక్ పాయింట్లతో ఉండగా, అల్కరాజ్ తన కెరీర్‌లో అత్యంత కఠినమైన మొదటి సెట్‌ను ఆడాడు. తరువాత రాడ్ లావర్ అరీనాలో అల్కరాజ్ నాలుగు వరుస పాయింట్లను సాధించే ముందు టైబ్రేక్‌లో 4/3 ఆధిక్యాన్ని సాధించాడు. అలాగే మిక్స్‌డ్ డబుల్స్‌లో భారత్‌కు చెందిన భాంబ్రీ-నికోల్ మెలిచార్ మార్టినెజ్ జోడీ తొలి రౌండ్‌లోనే ఓడిపోయింది. ఈ ఇండోఅమెరికన్ ద్వయం ఆరో సీడ్ టిమ్ పుట్జ్-జాంగ్ షుయ్ జోడీపై 4-6, (3) 6-7 తేడాతో ఓడిపోయింది. ఇక శ్రీరామ్ బాలాజీ కూడా పురుషుల డబుల్స్ రెండో రౌండ్‌కు భాగస్వామి నీల్ ఒబెర్లేట్నర్‌తో కలిసి దూసుకెళ్లాడు. ఇండోఆస్ట్రేలియా జంట జోర్డాన్ థాంప్సన్ మరియు పియరీ హెర్బెట్‌పై 7-6 (4), 3-6, 7-6 (8) తేడాతో విజయం సాధించింది.

## టాటా స్టీల్ చెస్ టోర్నీలో

## గుకేశ్ తొలి విజయం

### అర్జున్ మొదటి ఓటమి




**న్యూఢిల్లీ:** టాటా స్టీల్ చెస్ టోర్నమెంట్ 2026లో ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ దొమ్మరాజు గుకేశ్ రౌండ్ 5లో మొదటి విజయాన్ని నమోదు చేయగా, ఐదవ రౌండ్‌లో ఎరిగైసి అర్జున్ తన తొలి ఓటమిని చవిచూశాడు. ఓడించి, గుకేష్ గురువారం 51 ఎత్తుగడల పాటు జరిగిన ఈ పోరులో గుకేష్ తన ప్రత్యర్థి డైవాన్ న్గుయెన్ చేసిన తప్పిదాన్నే సద్వినియోగం చేసుకుని అతన్ని ఓడించి ఐదు రౌండ్లలో 3 పాయింట్లకు చేరుకున్నాడు. గత సంవత్సరం టోర్నమెంట్‌లో రన్నరప్‌గా నిలిచిన గుకేష్, టోర్నమెంట్‌లో వరుసగా నాలుగు డ్రాలతో తన ప్రచారాన్ని ప్రారంభించాడు. అతను జావోఖిర్ సిందరోవ్, జోర్డెన్ వాన్ ఫారెస్ట్, అర్జున్ ఎరిగైసి, ప్రజ్ఞానంద రమేష్‌బాబులతో ఒక్కొక్కటి డ్రాగా ఆడాడు.

ఐదవ రౌండ్‌లో గుకేష్ ఒక ముఖ్యమైన విజయాన్ని నమోదు చేశాడు. ఐదవ రౌండ్‌లో హోమ్ ఫేవరెట్ అనిష్ గిరి చేతిలో ప్రజ్ఞానంద వైట్ పావులతో డ్రాగా ముగిసింది. అలాగే అర్జున్ నోడిర్బెక్ అబ్దుసత్తోరోవ్‌లపై వరుసగా రెండు ఓటములతో తన ప్రచారాన్ని ప్రారంభించిన ఇప్పుడు వరుసగా మూడు గేమ్‌లను డ్రా చేసుకున్నాడు. అర్జున్ ఐదవ రౌండ్‌లో తెల్లటి పావులతో వ్లాదిమిర్ ఫెడోసీవ్ చేతిలో తన తొలి ఓటమిని చవిచూశాడు.











## మహిళల ప్రీమియర్ లీగ్‌లో..

# రన్స్ మోనార్క్‌లు


### టాప్ 5 లో స్మృతి మంధాన

**న్యూఢిల్లీ:** మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపిఎల్)లో పరుగుల వరద పారించడం అతి కొద్ది మందికే సాధ్యపడుతుంది. డబ్ల్యూపిఎల్ చరిత్రలో అత్యధిక వ్యక్తిగత పరుగులు చేసిన పలువురు బ్యాటర్లు తమ తమ జట్ల గెలుపునకు కీలకమయ్యారు. ఇటువంటి టాప్ 5 జాబితాలో భారత్‌కు చెందిన స్టార్ ప్లేయర్ స్మృతి మంధాన కూడా ఉంది. డబ్ల్యూపిఎల్ చరిత్రలో అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించి అగ్రస్థాయిలో ఉన్న రికార్డు ఆస్ట్రేలియాకు చెందిన జార్జియా వోల్ పేరిట ఉంది. లక్నోలో (2025) రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుతో జరిగిన మ్యాచ్‌లో యుపి వారియర్జ్ తరపున ఆమె 56 బంతుల్లో అజేయంగా 99 పరుగులు చేసి 12 పరుగుల తేడాతో మ్యాచ్‌ను గెలిపించింది. ఆమె ఇన్నింగ్స్‌లో 17 ఫోర్లు మరియు ఒక సిక్సర్ ఉన్నాయి. బ్రాబోర్న్ స్టేడియంలో గుజరాత్ జెయింట్స్‌తో (2023) జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు తరపున ఆడుతున్నప్పుడు న్యూజిలాండ్ ఆల్ రౌండర్ సోఫీ డివైన్ కేవలం ఒక పరుగు తేడాతో సెంచరీ మిస్ చేసుకుంది. 189 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో, డివైన్ కేవలం 36 బంతుల్లో 99 పరుగులు చేసింది. ఆమె తొమ్మిది ఫోర్లు, ఎనిమిది సిక్సర్లతో బెంగుళూరు ఎనిమిది వికెట్ల తేడాతో విజయం సాధించడంలో సహాయపడింది. ముంబైలోని బ్రాబోర్న్ స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుతో (2023) జరిగిన మ్యాచ్‌లో యుపి వారియర్జ్ తరపున ఆస్ట్రేలియా ప్లేయర్ అలిస్సా హీలీ 47 బంతుల్లో 96 పరుగులు చేసి అజేయంగా నిలిచింది. ఆమె 18 ఫోర్లు మరియు ఒక సిక్సర్‌తో యుపి వికెట్ కోల్పోకుండా 139 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. లక్నోలోని ఎకానా క్రికెట్ స్టేడియంలో యుపి వారియర్జ్‌తో (2025) జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ జెయింట్స్ తరపున ఆస్ట్రేలియా ప్రొఫెషనల్ క్రికెటర్ బెత్ మూనీ 59 బంతుల్లో అజేయంగా 96 పరుగులు చేసింది. మొదట బ్యాటింగ్ చేసిన గుజరాత్ ఐదు వికెట్లకు 186 పరుగుల భారీ స్కోరు చేసింది. మూనీ 17 ఫోర్లు కొట్టి కేవలం నాలుగు పరుగుల తేడాతో తన సెంచరీని కోల్పోయింది. గుజరాత్ 81 పరుగుల తేడాతో గెలిచినందున ఆమెను ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపిక చేశారు. డబ్ల్యూపిఎల్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోర్ల జాబితాలో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు కెప్టెన్ స్మృతి మంధాన ఐదవ స్థానంలో ఉంది. నవీ ముంబైలో ఢిల్లీ క్యాపిటల్స్‌తో (2026) జరిగిన మ్యాచ్‌లో ఆమె 96 పరుగులు చేసి 74 నిమిషాలు అద్భుతంగా ఆడింది. బెంగుళూరు గ్రేస్ హారిస్‌ను ఒక పరుగు కోసం ప్రారంభంలోనే కోల్పోయింది. కానీ మంధాన మరియు జార్జియా వోల్ కలిసి జట్టును పెద్ద విజయానికి నడిపించారు.

## ఇండోనేసియా మాస్టర్స్

## క్వార్టర్స్‌లోకి సింధు, లక్ష్య






**న్యూఢిల్లీ:** రౌండ్‌ఆఫ్16 మ్యాచ్‌లలో వరుస గేమ్‌ల విజయాలు సాధించడం ద్వారా భారత షట్లర్లు పివి సింధు, లక్ష్య సేన్ ఇండోనేషియా మాస్టర్స్ 2026 క్వార్టర్ ఫైనల్స్‌లోకి ప్రవేశించారు. జకర్తాలో గురువారం నాడు అరగంటకు పైగా జరిగిన పోటీలో లక్ష్య 21-10, 21-11 తేడాతో హాంకాంగ్‌కు చెందిన జాసన్ గుణవన్‌పై విజయం సాధించాడు. అలాగే రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత అయిన సింధు 43 నిమిషాల్లోనే ముగిసిన ప్రీక్వార్టర్ ఫైనల్‌లో సుపరిచితమైన ప్రత్యర్థి డెన్మార్క్‌కు చెందిన లైన్ క్జెర్‌ఫెల్ట్‌పై 21-19, 21-18 తేడాతో విజయం సాధించింది. ఇప్పటివరకు జరిగిన ఆరు హోరా హోరీ మ్యాచ్‌ల్లో డేన్ క్రీడాకారిణిపై సింధు ఐదవ విజయం సాధించింది. ఈ ఫలితంతో సింధు ఆరో మహిళా సింగిల్స్ క్రీడాకారిణిగాను, మరియు కెరీర్‌లో500 విజయాలు సాధించిన తొలి భారతీయురాలిగా నిలిచింది. ఇప్పటివరకు 732 మ్యాచ్‌లు ఆడిన ఆమె విజయశాతం 68.3 గా ఉంది. సింధు తదుపరి టోర్నమెంట్ టాప్ సీడ్ మరియు ప్రపంచ 4వ ర్యాంక్‌లో ఉన్న చైనాకు చెందిన చెన్ యు ఫీతో తలపడనుంది. సింధు మరియు ఫీ ఇప్పటివరకు 13 సార్లు తలపడ్డారు. మరియు మొత్తం రికార్డులో 7-6తో స్వల్ప ఆధిక్యంలో ఉన్నారు. ఫీ పై భారత క్రీడాకారిణి చివరి విజయం 2019లో సాధించింది.



## అఫ్ఘాన్‌దే టి20 సిరీస్

### వెస్టిండీస్‌పై 39 పరుగుల తేడాతో గెలుపు

**న్యూఢిల్లీ:** వచ్చే నెలలో జరిగే టి20 ప్రపంచ కప్ కోసం అఫ్ఘానిస్తాన్ జట్టు సిద్ధమవుతున్న సమయంలో మిస్టరీ స్పిన్నర్ ముజీబ్ ఉర్ రెహమాన్ హ్యాట్రిక్ సాధించాడు. వెస్టిండీస్ పై జరిగిన మ్యాచ్ లో 39 పరుగుల తేడాతో గెలుపొందింది. తొలి మ్యాచ్‌లో 38 పరుగుల తేడాతో ఓడిపోయిన వెస్టిండీస్ 18.5 ఓవర్లలో 150 పరుగులకే ఆలౌటైంది. ముజీబ్ 21 పరుగులకు 4 వికెట్లు పడగొట్టి టీ20ల్లో హ్యాట్రిక్ సాధించిన మూడో ఆఫ్ఘన్ బౌలర్‌గా నిలిచాడు. వెస్టిండీస్ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న తర్వాత, దర్విష్ రసూలి తన అర్ధ సెంచరీని 39 బంతుల్లో 68 పరుగులు చేయగా, సెదికుల్లా అటల్ 53 పరుగులు చేశాడు. దీంతో ఆఫ్ఘనిస్తాన్ 4 వికెట్లకు 189 పరుగులకు పరిమితమైంది. ముజీబ్ ఎవిన్ లూయిస్‌ను లెగ్‌బిఫోర్ వికెట్‌కు ట్రాప్ చేసి, జాన్సన్ చార్లెస్‌ను అవుట్ చేశాడు. దీంతో వెస్టిండీస్ 8 ఓవర్లలో మూడు వికెట్లకు 38 పరుగులు మాత్రమే చేసింది. టాప్ స్కోరర్ కెప్టెన్ బ్రాండన్ కింగ్ (50) లాంగ్‌ఆన్‌లో ఔట్ అయ్యాడు. తర్వాత క్వెంటిన్ సాంప్సన్‌ను క్లీన్ బౌల్డ్ చేయడం ద్వారా 4 వికెట్లు పడగొట్టాడు. షిమ్రాన్ హెట్మెయర్ (46) రాణించాడు. అయితే ఫజల్హాక్ ఫరూఖీ (2) భారీ షాట్ కొట్టడానికి ప్రయత్నించి విఫలమయ్యాడు. ఫాస్ట్ బౌలర్ అజ్మతుల్లా ఒమర్జాయ్ 20 పరుగులకు 2 వికెట్లు పడగొట్టగా, ఫరూఖీ 11వ ర్యాంకర్ రామన్ సిమండ్స్‌ను అవుట్ చేసి, ఇంకా ఏడు బంతులు మిగిలి ఉండగానే ఆఫ్ఘనిస్తాన్‌కు సిరీస్‌ను కైవసం చేసుకున్నాడు. అలాగే ఆఫ్ఘనిస్తాన్ ఓపెనింగ్ జోడీ రహ్మానుల్లా గుర్బాజ్ (1), ఇబ్రహీం జాద్రాన్ (22) పవర్ ప్లేలోనే నిష్క్రమించారు. కానీ రసూలి, అటల్ పేస్, స్పిన్ రెండింటిలోనూ ఆధిపత్యం తో 115 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఒమర్జాయ్ అజేయంగా 26 పరుగులు చేయగా, స్పిన్నర్ గుడకేష్ మోతీ చివరి ఓవర్లో 19 పరుగులు చేశాడు.

## 78% క్షీణించిన ఇండిగో నికర లాభం




**న్యూఢిల్లీ,జనవరి 22:** ఇండిగోమాతృసంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ త్రైమాసిక ఫలితాల్లో కంపెనీ రూ.549.1 కోట్ల నికరలాభం సాధించింది. గత ఏడాది ఇదేకాలంలో రూ.2448.8 కోట్ల లాభంతో పోలిస్తే 78శాతం క్షీణించింది. కొత్తగా వచ్చిన లేబర్‌కోడ్‌లు గత ఏడాది డిసెంబరులో తలెత్తిన విమాన సర్వీసుల లోటుపాట్లు వంటివి నికరలాభాలపై ప్రభావంచూపించాయి. కొత్త కార్మికచట్టాల అమలుకు రూ.969కోట్లు కార్యకలాపాల అంతరాయాల కారణంగా రూ.577 కోట్లు ఖర్చయిందని కంపెనీ ఎక్స్ఛేంజిలకు నివేదికిచ్చింది. ఈ త్రైమాసికంలో రూ.1546 కోట్లు అదనపు భారంపడిందని కంపెనీ వెల్లడించింది.ఇక కరెన్సీ లావాదేవీలకు సంబంధించి డాలర్‌ఆధారిత భవిష్యత్తు చెల్లింపులకోసం రూ.1035కోట్లను డిసెంబరు త్రైమాసికంలో మినహాయించినట్లు ఇండిగో వెల్లడించింది. మొత్తం రాబడులు రూ.24,540.6 కోట్లుగా ఉంది. గత ఏడాది ఇదే కాలంలో రూ.22,992.8 కోట్లతోపోలిస్తే కొంతమేర మెరుగుపడింది. ప్రయాణీకులకు గుడ్‌విల్ గెశ్చర్‌కింద టికెట్‌కు పదివేలు చెల్లించింది. డిజిసిఎ ఇండిగోకు రూ.22 కోట్ల జరిమానా విధించడంతోపాటు రూ.50 కోట్లు బ్యాంక్ గ్యారంటీ చెల్లించాలని ఆదేశించింది. ఫిబ్రవరి 10వరకూ శీతాకాలం షెడ్యూలులో 10శాతం కోతపెట్టింది. ఈ ప్రభావం డిసెంబరుత్రైమాసిక ఫలితాల్లో కనిపించింది. మరో త్రైమాసికంలోకూడా ఈ ప్రభావం కనిపిస్తుందని ఇండిగో మాతృసంస్థ ప్రకటించింది.



### రికార్డు పతనం నుంచి

## స్వల్ప రికవరీ

### 91.60కి చేరిన డాలర్ వర్సెస్ రూపాయి

**ముంబయి, జనవరి 22:** రికార్డు స్థాయి కనిష్టంనుంచి నుంచి భారత రూపాయి గురువారం రికవరీ అయింది. గ్రీన్‌లాండ్‌కు సంబంధించిన అంతర్జాతీయ ఉద్రిక్తతలు తగ్గడంతో మార్కెట్ సెంటిమెంట్‌కు కొంత ఊరట లభించింది. ఫలితంగా డాలర్‌తో రూపాయి మారకం విలువ 11 పైసలు బలపడి 91.60 వద్ద ట్రేడ్ అవుతోంది. సమీప భవిష్యత్తులో రూపాయి ఒడిదొడుకులు కొనసాగే అవకాశం ఉన్నప్పటికీ, ఇటీవలి కాలంలో ఉన్నంత వేగంగా పతనం ఉండకపోవచ్చని డీబీఎస్ బ్యాంక్ అంచనా వేసింది. డీబీఎస్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సీనియర్ ఎకనమిస్ట్ రాధికా రావు మాట్లాడుతూ అంతర్జాతీయ, దేశీయ అంశాలు కలిసి రూపాయిపై ఒత్తిడి పెంచాయని తెలిపారు. ప్రపంచ మార్కెట్లలో భయాలను సూచించే వీఐఎక్స్ సూచీ పెరగడం, అంతర్జాతీయంగా భౌగో ళిక రాజకీయ ఉద్రిక్తతలు, బాండ్ ఈల్డ్స్ పెరగడం వంటివి రూపాయిని బలహీనపరిచాయి. ఈ నేపథ్యంలో గ్రీన్‌లాండ్ ఉద్రిక్తతలు తగ్గడం మార్కెట్లకు ఊరటనిచ్చే అంశంఅని ఆమె వివరించారు. మరోవైపు యూరోపియన్ యూనియన్‌తో కీలక వాణిజ్య ఒప్పందం వచ్చే వారం ఖరారయ్యే అవకాశం ఉండటం, దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో అమెరికాతో వాణిజ్య చర్చలపై సానుకూల సంకేతాలు రావడం కూడా మార్కెట్లకు కలిసొచ్చే అంశాలుగా ఉన్నాయి. దేశీయంగా ఆర్థిక వృద్ధి బలంగా ఉన్నప్పటికీ రూపాయి ఒత్తిడికి గురవుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి రెండు త్రైమాసికాల్లో సగటు వృద్ధి 8 శాతంగా నమోదైంది. మొత్తం ఆర్థిక సంవత్సరానికి వృద్ధి రేటు 7.5 శాతానికి పైగా ఉంటుందని అంచనా. విదేశీ పెట్టుబడులు తరలిపోవడం ప్రధాన ఆందోళనగా మారింది. ఈక్విటీ మార్కెట్ల నుంచి ఈ ఏడాది ఇప్పటికే 3 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వెనక్కి వెళ్లాయి. దీంతో కరెంట్ అకౌంట్ లోటు జీడీపీలో 1.01.2 శాతం వద్ద అదుపులోనే ఉన్నప్పటికీ, మూలధన ప్రవాహాలపై ఒత్తిడి తప్పదని డీబీఎస్ అంచనావేసింది.

## బ్యాంకులకు 4 రోజులు సెలవులు!

**న్యూఢిల్లీ, జనవరి 22:** కొత్త ఏడాది ప్రారంభమైంది. జనవరి మాసంలో ఏదైనా వస్తువులు కొనుగోలు చేయాలంటే సంక్రాంతి పండగకు ఊరు వెళ్లి వచ్చిన తర్వాత చూసుకోవచ్చని భావించే వారికి బ్యాంకులనుంచి వరుస సెలవులు కొంత ఆటంకం కలిగిస్తున్నాయి.




ఎందుకంటే బ్యాంకులకు వరుసగా నాలుగు రోజులు సెలవులు రానున్నాయి. జనవరి 24 నుంచి 27వ తేదీ వరకు వరుసగా బ్యాంకులు మూతపడనున్నాయి. ఈనెల 24న నాలుగో శనివారం, 25న ఆదివారం, 26న గణతంత్ర దినోత్సవం, 27న సమ్మె కారణంగా బ్యాంకులు బంద్. ఆర్థిక లావాదేవీల నిమిత్తం వినియోగదారులు కాస్త అలర్ట్ అయి బ్యాంక్ పనులను చూసుకోవాలని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. 24 నుంచి 26వ వరకు బ్యాంకు సెలవులంటే ఓకే.. కానీ 27న బ్యాంకుల బంద్ ఎందుకనే ప్రశ్న సర్వత్రా ఉత్పన్నమవుతోంది. తమకు వారంలో ఐదు పనిదినాలు కల్పించాలని బ్యాంక్ సిబ్బంది కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నారు. అందులో భాగంగా ఆరోజున దేశవ్యాప్తంగా బ్యాంక్‌ల బంద్‌కు పిలుపునిచ్చాయి బ్యాంకింగ్ సంఘాలు. ఈ విషయమై గతంలోనే బ్యాంక్ ఉద్యోగులు పలుమార్లు సమ్మె చేపట్టారు. చర్చలు జరిగినా వారి డిమాండ్ మాత్రం నేటికీ నెరవేరలేదు. ఈక్రమంలోనే మంగళవారం మరోసారి సమ్మెకు దిగనున్నారు. విదేశీ మారక ద్రవ్య మార్కెట్, ద్రవ్య మార్కెట్, స్టాక్ ఎక్స్ఛేంజీలు శనివారాల్లో పని చేయవు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు సైతం శనివారం పని చేయవు. ఈ నేపథ్యంలో బ్యాంకులు వారంలో ఐదు రోజులు పని దినాలను ఎందుకు అమలు చేయవని కేంద్రాన్ని యఎఫ్‌బీయూ(యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్) సూటిగా ప్రశ్నిస్తోంది.

## డిఎల్ఎఫ్ నికరలాభం 1203.36 కోట్లు

**న్యూఢిల్లీ,జనవరి 22:** రియాల్టీ దిగ్గజం డిఎల్ఎఫ్ గురువారం మూడోత్రైమాసికంలో నికరలాభం రూ.1203.36 కోట్లు ఆర్జించినట్లుప్రకటించింది. గత ఏడాది 1058.73 కోట్లకంటే 14శాతంపెరిగినట్లు ప్రకటించింది. త్రైమాసికం వారీగాకూడా రెండుశాతంపెరిగింది. కంపెనీ రాబడులు కూడా 32శాతంపెరిగి 1528.71 కోట్లనుంచి 2020.22కోట్లకు చేరాయి. రాబడులు క్రమానుగతంగా రాబడులు 23 శాతంపెరిగినట్లు ప్రకటించింది. మంచి బిజినెస్ జరగడంతోపాటు రికార్డు వసూళ్లు ఈత్రైమాసికంలో సంస్థను పటిష్టంచేసింది. తొమ్మిదినెలల కాలంలో పటిష్టమైన ప్రగతినిసాధించినట్లుప్రకటించింది నగదు మిగులు రూ.3876 కోట్లుగా ఉందని ఈత్రైమాసికంలో మేం లక్ష్యాలు సాధించామన్నారు. స్థూల రుణస్థాయి కూడా జీరో చేసుకోగలిగామన్నారు. నికరంగా మా నగదు స్థాయి రూ.11,660 కోట్లుగా ఉందని కంపెనీ బిఎస్ఇ ఫైలింగ్‌లో తెలిపింది. ఈత్రైమాసికంలోనే కొత్తగా రూ.419 కోట్ల అమ్మకాల బుకింగ్‌లు జరిగాయని, వార్షిక లక్ష్యాలను కూడా సులువుగా సాధించుకోగలమన్న ధీమాను కంపెనీ ప్రకటించింది. కొత్త ఉత్పత్తుల ఆఫర్లుతోపాటు ఉన్న వాటిని మరింత సమర్థవంతంగా క్లియర్‌చేస్తున్నట్లు డిఎల్ఎఫ్ వెల్లడించింది.




**వాణిజ్యం**




## 300% పెరిగిన ఎన్పీసిఐ 'భీమ్' యాప్ లావాదేవీలు

**న్యూఢిల్లీ, జనవరి 22:** ప్రభుత్వ స్థాయిలోపని చేస్తున్న చెల్లింపుల యాప్ భీమ్‌పై ప్రజల నమ్మకం పెరురగుతోంది. నెలవారీ లావాదేవీలు గత ఏడాది 300శాతం వృద్ధిని నమోదు చేసాయి. జాతీయ చెల్లింపులసంస్థనుంచి విడుదలయిన భీమ్ సర్విసెస్ డేటా ప్రకారం భీమ్ యాప్‌లో నెలవారీ లావాదేవీలు గత ఏడాది 165.1 మిలియన్లకు పెరిగింది. గత ఏడాది భీమ్ సగటు నెలవారీ లావాదేవీల పెరుగుదల 14శాతం ఉంది. డిసెంబరు నాటికి మొత్తం రూ.20,854కోట్లపైచిలుకు లావాదేవీలు చేసింది. అంతకుముందు ఏడాదితోపోలిస్తే లావాదేవీల సంఖ్య 390శాతంపెరిగితే లావాదేవీల విలువల్లోకూడా 120శాతానికి పెరిగింది. కస్టమర్లు రోజువారి చిన్నచిన్న చెల్లింపులకు మాత్రమే కాకుండా అధిక విలువలున్న లావాదేవీలకు కూడా భీమ్‌ను ఎక్కువ ఉపయోగిస్తున్నారని తెలుస్తోంది. ఎన్‌పిసిఐ భీమ్ సర్వీసెస్ ఎండి సిఇఒ లలిత్‌నటరాజ్‌మాట్లాడుతూ భీమ్ చెల్లింపుల యాప్ అందరికీ సురక్షితమైన సౌకర్యవంతమైన లావాదేవీలతో అందుబాటులోకి వచ్చిందని, మరింత మెరుగ్గా సెక్యూరిటీ భరిత డిజిటల్ చెల్లింపులుందించేందుకు భీమ్‌ను అప్‌డేట్‌చేసామని,ఇంటర్నెట్ కనెక్టివిటీ తక్కువ ఉన్న ప్రాంతాల్లోకూడా భీమ్ సులువుగా వినియోగించుకోవచ్చని సిఇఒ తెలిపారు.




## నష్టాల నుంచి లాభాల్లోకి సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబయి, జనవరి 22:** స్టాక్ మార్కెట్లలో మూడు రోజుల నష్టాలకు గురువారం బ్రేక్ పడింది. దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాలతో ముగిశాయి. అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు, తగ్గుముఖం పట్టిన భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను బలపరిచాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి, సెన్సెక్స్ 397.74 పాయింట్లు పెరిగి 82,307.37 వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 132.4 పాయింట్లు లాభపడి 25,289.9 వద్ద ముగిసింది. యూరోపియన్ యూనియన్ దేశాలపై ఫిబ్రవరి 1న టారిఫ్‌లు విధించబోమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడం మార్కెట్లకు కలిసొచ్చింది. గ్రీన్‌లాండ్‌పై నాటోతో భవిష్యత్ ఒప్పందానికి ఒక ఫ్రేమ్‌వర్క్ కుదిరిందని, భారత్‌తో గొప్ప వాణిజ్య ఒప్పందం కుదురుతుందని ఆయన చేసిన వ్యాఖ్యలు కొనుగోళ్లను ప్రోత్సహించాయి. బీఎస్ఈలో అదానీ పోర్ట్స్, బీఈఎల్, ఎస్బీఐ, టాటా స్టీల్ వంటి హెవీవెయిట్ షేర్లలో కొనుగోళ్ల ఆసక్తి కనిపించింది. మరోవైపు, ఇటర్నల్, టైటాన్, మారుతీ సుజుకీ, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు నష్టాలతో ముగిశాయి. రంగాల వారీగా చూస్తే, నిఫ్టీ రియల్టీ, కన్జూమర్ డ్యూరబుల్స్ మినహా అన్ని రంగాల సూచీలు లాభాల్లోనే ఉన్నాయి. నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్, నిఫ్టీ మీడియా సూచీలు 2 శాతానికి పైగా పెరిగి టాప్ గెయినర్స్‌గా నిలిచాయి. బ్రాడర్ మార్కెట్లలోనూ ఇదే సానుకూల ధోరణి కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఇండెక్స్ 1.34 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.76 శాతం చొప్పున పెరిగాయి. బిఎస్ఇలో మిడ్‌క్యాప్‌సూచీ 1.28శాతం,స్మాల్‌క్యాప్‌సూచీ 1.13శాతం చొప్పున పెరిగాయి. బిఎస్ఇలో 2951 కంపెనీలషేర్లు పెరిగాయి. 1280 షేర్లు క్షీణించాయి. 161 కంపెనీలషేర్లుమాత్రం స్థిరంగా కొనసాగాయి. డాలరుతో రూపాయి మారకం విలువలు 91.60గా కొనసాగింది. అంతకుముందురోజు 90.65తో పోలిస్తే స్వల్పంగా బలపడింది. ఎంసిఎక్స్‌లో గోల్డ్ ఫ్యూచర్స్ ఫిబ్రవరి ఐదునాటి సెటిల్మెంట్లు రూ.1,51,469గా నిలిచాయి. కమోడిటీ మార్కెట్లలో బ్రెంట్‌ముడిచమురు ఫ్యూచర్స్ 71స ఎంట్లు నష్టపోయి బ్యారెల్‌కు 64.53 డాలర్లుగా కొనసాగింది. ఫార్మారంగంలో డా.రెడ్డి ల్యాబ్స్ 5.34శాతంపెరిగింది. కంపెనీ నికరలాభం క్షీణించినా షేర్లు దూసుకుపోయాయి. ర్యాడికో ఖైతాన్‌కూడా 5.69శాతం, బ్యాంక్ ఆఫ్ ఇండియా 5.62శాతం, జీ ఎంటరటైన్‌మెంట్స్ 3.86శాతం చొప్పున పెరిగాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.